epaper.vaartha.com
WWW.VAARTHA.COM
f : fb.com/vaartha

Published from Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

విజయవాడ

6-7-2024 శనివారం
సంపుటి: 30 సంచిక: 157
పేజీలు: 12 వెల: 6.50


# ఆర్థికసాయం అందించండి



శుక్రవారం న్యూఢిల్లీలో కేంద్రమంత్రి నిర్మలా సీతారామన్‌కు పుష్పగుచ్ఛం అందిస్తున్న సీఎం చంద్రబాబు

## కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలాసీతారామన్‌ను కోరిన సిఎం చంద్రబాబు

## అమరావతి అభివృద్ధి, ప్రభుత్వ భవనాల నిర్మాణానికి సహకరించాలని వినతి

## కేంద్రబడ్జెట్‌లో ఎపికి నిధులు పెంచాలని కోరిన సిఎం

## గడ్కరీ, శివరాజ్‌సింగ్ చౌహాన్, మరికొందరు కేంద్రమంత్రులతో భేటీ

**విజయవాడ,జూలై5,ప్రభాతవార్తప్రతినిధి:** అప్పులు భారంతో ఉన్న ఆంధ్ర పదేశ్‌ను అన్ని విధాలుగా ఆదుకోవాలని రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌కు స్వయంగా విజ్ఞప్తి చేసారు. పోలవరం ప్రాజెక్టు, అమరావతి రాజధాని నగరంతో పాటు వెనుబడిన ప్రాంతాలకు నిధులు కేటాయించాలని కోరారు. ఢిల్లీలో శుక్రవారం కుడా ముఖ్యమంత్రి చంద్రబాబు పర్యటన కొనసాగింది. ఈ రోజు ఆయన కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌ను కలిసి, రాష్ట్ర ఆర్థిక పరిస్థితులు, అవసరతలు, ఆయా ప్రాజెక్టు నిధులు, విభజన వాటాలు తదితరం శాలపై ఆమెకు వినతి పత్రం సమర్పించారు. దాదాపు 50 నిమిషాల పాటు ఆమెతో బేటీ అయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2014-2019 మధ్యకాలంలో ఎన్డీఏ ప్రభుత్వ కాలంలో రాష్ట్రం బాలారిష్టాలను అధిగమిస్తూ అభివృద్ధి పథంలో ఆత్మ విశ్వాసంతో అడుగులు వేసిన విషయాన్ని చంద్రబాబు నిర్మలాసీతారామన్‌తో ప్రస్తావించారు. 2019-24 మధ్య అధికారంలో ఉన్న జగన్ ప్రభుత్వం రాష్ట్రాన్ని అధోగతి పాలు చేసిందన్నారు. ఆ ప్రభుత్వ దుష్పరిపాలన కారణంగా రాష్ట్రం ఎన్నో ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటుందన్నారు. ప్రభు త్వరంగ సంస్థలన్ని ఆర్థిక సంక్షోభాన్ని చవిచూ స్తున్నాయన్నారు, నగర, పట్టణ, గ్రామీణాభివృద్ధి పూర్తిగా కుంటుపడిందన్నారు. రహదారుల పరిస్థితి దారుణంగా ఉందన్నారు. 2023-24లో రాష్ట్ర అప్పులు జీఎస్‌డీపీలో 33.32శాతానికి చేరకున్నాయన్నారు. 2019-20లో అది 31.02శాతమే ఉందని గుర్తు చేసారు. రాష్ట్రానికి ప్రస్తుతం ఉన్న ఆర్థిక అవసరాలను ఆమెకు వివరించారు, ఏపీకి నిదులు కేటాయింపులు ఎందుకు పెంచాల్లో తమకు వినతిపత్రంలో సవివరంగా తెలిపినట్లు చంద్రబాబు నిర్మలా సీతారామన్‌కు తెలిపారు. పెండింగ్‌లో ఉన్న విభజన అంశాలను పరిష్కరించాలని నిర్మలా సీతారామన్ సీఎం చంద్రబాబు కోరారు. గత ప్రభుత్వం రాష్ట్రాభివృద్ధి కోసం దీర్ఘకాలిక ప్రణాళికతో పనిచేయకపోవడం వల్ల ఆంధ్రప్రదేశ్ దారుణంగా దెబ్బతిన్నట్లు తెలిపారు. వ్యక్తిగత ప్రయోజనాల కోసం సహజ వనరుల దోపిడీ, మానవ వనరుల అభివృదిని గత ప్రభు త్వం విస్మరించిందన్నారు. ఆదాయాలు పడిపోయి అప్పులు భారీగా పెరిగిపోయినట్లు చంద్రబాబు నిర్మలా సీతారామన్ దృష్టికి తీసుకుని వెళ్ళారు. పోలవరం ప్రాజెక్టు, ఇతర జలవనరులు, రహదారులు, రాజధాని నిర్మాణం గత ప్రభుత్వం విస్మరించిందన్నారు. దీని వలన చాలా నష్ట పోయామన్నారు. రాష్ట్ర ఆదాయం కంటే జీతాలు, పింఛన్లు, అప్పులు చెల్లింపులు పెరిగిపోయాయన్నారు. దీని వల్ల మూలధన వ్యయం కోసం ప్రభుత్వంవద్ద ఆర్థిక వనరులు లేకుండా పోయాయని ఆర్థిక మంత్రికి చంద్రబాబు తెలిపారు. మద్యంపై భవిష్యత్తులో వచ్చే ఆదాయాన్ని కూడా తాకట్టు పెట్టి అప్పటి రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక వ్యవస్థను కొలుకోలేని స్థితికి తీసుకొని వచ్చిందన్నారు. >>2



శుక్రవారం లండన్‌లోని 10 డౌనింగ్ స్ట్రీట్ వద్ద సతీమణితో కలిసి కీర్‌స్టార్మర్ విజయ దరహాసం

# బ్రిటన్‌లో 'లేబర్'కు జై

## సాధారణ ఎన్నికల్లో కంగుతిన్న కన్సర్వేటివ్‌లు

## ప్రధాని పదవికి రిషి సునాక్ రాజీనామా

## సునాక్ కేబినెట్‌లోని పలువురు మంత్రులు ఓటమి

## కొత్తనేతగా కీర్ స్టార్మర్

## బకింగ్‌హామ్ ప్యాలెస్ నుంచి ప్రకటన రాగానే ప్రధానిగా స్టార్మర్ బాధ్యతల స్వీకారం

**లండన్, జులై 5:** బ్రిటన్ పార్లమెంటుకు జరిగిన ఎన్నికల్లో లేబర్ పార్టీ అనూహ్య విజయం సాధించింది. ఇప్పటివరకూ అధికారంలో ఉన్న కన్సర్వేటివ్స్ భారీ ఓటమి చవిచూసారు. రిషిసునక్ పాలన యంత్రాంగం ప్రజలకు రుచించలేదు. మొత్తం 650 స్థానాలకు జరిగిన ఎన్నికల్లో లేబర్ పార్టీ 412 స్థానాల్లో విజయం సాధించింది. కన్సర్వేటివ్స్ 121 స్థానాల్లో విజయం సాధించారు. ఎల్డీ పార్టీ 71 స్థానాల్లోను, ఎస్ఎన్‌పి తొమ్మిది, ఎస్ఎఫ్ ఏడు, ఇతరులు 28 స్థానాల్లో గెలిచారు. 2019 నాటి ఎన్నికల్లో లేబర్ పార్టీకి వచ్చిన స్థానాలకంటే అదనంగా 211 స్థానాలు వచ్చాయి. అలాగే కన్సర్వేటివ్స్‌కు మాత్రం 250 స్థానాలు తగ్గాయి. అదేవిధంగా లిబరల్‌డెమొక్రాట్స్‌కు 63 స్థానాలు పెరిగాయి. అదేవిధంగా ఎస్ఎన్‌పీకి 38 స్థానాలు తగ్గాయి. ఎస్ఎఫ్ స్థానాలు యధాతథంగా ఉంటే ఇతరులు 28 >>2

| మొత్తం సీట్లు - 650 | |
|---|---|
| లేబర్ పార్టీ | 412 |
| కన్సర్వేటివ్స్ | 121 |
| లిబరల్ డెమొక్రాట్స్ | 71 |
| స్కాటిష్ నేషనల్ పార్టీ | 9 |
| సిన్‌ఫీన్ | 7 |
| ఇతరులు | 28 |

# నేడు రేవంత్‌తో బాబు భేటీ

## విభజన సమస్యలపై చర్చించనున్న ఇద్దరు సిఎంలు

## తెలంగాణతో ఇంకా అపరిష్కృతంగా ఉన్న పలు సమస్యలు

## హైదరాబాద్‌లోని ప్రజాభవన్‌లో జరగనున్న సమావేశం

**విజయవాడ,జూలై5,ప్రభాతవార్తప్రతినిధి:** తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రుల కీలక భేటీకి హైద రాబాద్ ప్రజాభవన్‌లో ఈ నెల 6న జరుగుతుంది. అత్యంత ప్రాధాన్యతాంశాల్లో ఒక నిర్ణయం తీసుకునే దిశలో ఈ సమావేశం జరుగుతుంది. ఇందుకు అవసరమైన దస్త్రాలతో అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు. ఇరు రాష్ట్రాల సీఎంలు ఇప్పటికే తమ, తమ రాష్ట్రాల సమస్యలపై ఢిల్లీల్లో పర్యటించారు. కీలకంశాలను కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకుని వెళ్ళారు. ఈ క్రమంలో ఏపీ సీఎం చంద్రబాబు, టీజీ సీఎం రేవంత్‌రెడ్డి తమ రాష్ట్రాల పరిధిలోని పలు అంశాలపై కీలకంగా చర్చించి పరిష్కరించుకోనున్నారు. శనివారం సాయంత్రం 6 గంటలకు ప్రజాభవన్‌లో ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి సమావేశం కానున్నారు. విభజనకు సంబంధించి అపరిష్కృతంగా ఉన్న అంశాలపై ముఖ్యమంత్రులు భేటీ కావడం ఇదే మొదటి సారి, ప్రధానంగా షెడ్యూల్ 9, షెడ్యూల్ 10 లో ఉన్న సంస్థల విభజనపై చర్చించే అవకాశముంది. విద్యుత్ సంస్థలకు సంబందించి రెండు రాష్ట్రాల మధ్య బకాయిలపై చర్చించే అవకాశముంది. దాదాపు రూ.24వేలకోట్లు ఏపీ ప్రభుత్వం చెల్లించాల్సి ఉందని తెలంగాణ చెబుతోంది. కానీ, రూ.7వేల కోట్లు తెలంగాణ తమకు చెల్లించాల్సి ఉందని ఏపీ పట్టుబడుతోంది. కాంగ్రెస్ ప్రభుత్వం బాధ్యతలుచేపట్టిన తర్వాత విభజనకు సంబంధించి పెండింగ్‌లో ఉన్న అంశాలపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రత్యేనక దృష్టి సారించారు. మార్చి నెలలో సీఎం చొరవతో ఢిల్లీలో ఏపీ భవన్‌కు సంబంధించిన విభజన వివాదం పరిష్కారమైంది. ఇటీవలే మైనింగ్ కార్పొరేషన్‌కు సంబంధించిన నిధల పంపిణీకి సంభందించిన చిక్కుముడి కూడా వీడిపోయింది. ఇప్పటి వరకు విభజన వివాదాలపై రెండు రాష్ట్రాల అధికారుల మధ్యదాదాపు 30సమావేశాలు జరిగాయి. షెడ్యూల్ 9లో ఉన్న మొత్త 91 సంస్థల ఆస్తులు, అప్పులు, నగదు నిల్వల పంపిణీపై కేంద్ర హోం శాఖ షీలాబేడీ కమిటీ వేసింది. వీటిలో 68 సంస్థలకు సంభందించి అభ్యంతరాలేమీ లేవు. మిగతా 23 సంస్థల పంపిణీపై రెండు రాష్ట్రాల మధ్య ఏకాభిప్రాయంకుదరలేదు. పదో షెడ్యూల్‌లో ఉన్న 142సంస్థల్లో తెలుగు అకాడమీ, తెలుగు యూనివర్సిటీ, అంబేద్కర్ యూనివర్సిటీ వంటి 30 సంస్థల పంపిణీపై ఇంకా వివాదాలున్నాయి.





కేంద్ర విమానయానశాఖ మంత్రి రామ్మోహన్‌నాయుడుకి వినతి పత్రం అందిస్తున్న రాష్ట్రమంత్రి భరత్

## విజయవాడ, కర్నూలు మధ్య త్వరలో విమానాలు

### మంత్రి టిజి.భరత్

**విజయవాడ, జులై 5, ప్రభాతవార్త :** రాష్ట్రరాజధాని అమరావతి నుండి కర్నూలుకు త్వరలో విమానసర్వీసులు ప్రారంభించేందుకు సన్నాహాలు చేస్తున్నట్లు రాష్ట్రపరిశ్రమలశాఖా మంత్రి టి.జి.భరత్ తెలిపారు. ఈమేరకు న్యూఢిల్లీలో కేంద్ర పౌరవిమానయాన శాఖా మంత్రి కింజారపు రామ్మోహననాయుడును కలిసి వినతి పత్రం అందచేసారు. కర్నూలు విమానసౌకర్యం కల్పించటంతోపాటు కర్నూలువిమానాశ్రయంలో నైట్‌ల్యాండిగ్ సౌకర్యం కల్పించాలని రామ్మోహన్‌నాయుడుకు విజ్ఞప్తి చేసారు. కర్నూలుకు విమానసౌకర్యం కల్పిస్తే ఓర్వకల్లులోని పారిశ్రామిక >>2

# ఎపి పునర్నిర్మాణమే కీలక లక్ష్యం

## కేంద్రం నుంచి సంపూర్ణ సహకారం లభిస్తుందని ఆశిస్తున్నా: ఢిల్లీలో సిఎం చంద్రబాబు

**విజయవాడ,జూలై5,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పునర్నిర్మాణమే తమ ముందున్న కీలక లక్ష్యమని ఏపీ సీఎం నారా చంద్రబాబు నాయుడు స్పష్టం చేసారు. అయిదేళ్ళపాటు ఆ దిశలో తమ అడుగులు ముందుకు వేస్తామన్నారు. ఇందుకు కేంద్రం నుంచి తమకు సంపూర్ణ సహకారం లభిస్తోందన్న ఆశాభావంతో ఉన్నామన్నారు. ఢిల్లీ పర్యటన ముగింపు సందర్భంగా శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ పదే. పదే జగన్ ప్రస్తావన తీసుకుని రావడం తమకు ఇష్టం లేకున్నా, ప్రజలకు వాస్తవాలు చెప్పక తప్పడంలేదన్నారు. అయిదేళ్ళ జగన్ పాలనలో సరిదిద్దలేనంతగా రాష్ట్రానికి అన్ని రంగాల్లో నష్టంజరిగిందన్నారు. దక్షిణాదిలో ఏ రాష్ట్రానికి లేని గొప్పవనరులు మా రాష్ట్రానికి ఉన్నాయన్నారు. నదుల అనుసంథానం >>2

## గృహ నిర్బంధంలో రైల్వే ఉన్నతాధికారి

### సిబిఐ సోదాల్లో భారీ ఎత్తున నగదు, బంగారం లభ్యం

### అరెస్టు కోసం రైల్వేజిఎం అనుమతి కోరిన సిబిఐ

**గుంతకల్లు, జులై 5:** దక్షిణమధ్యరైల్వే గుంతకల్లు డివిజన్ అత్యున్నత హోదాలో పనిచేస్తున్న ఉన్నతాధికారిని సిబిఐ అదుపులోకి తీసుకునేందుకు జనరల్‌మేనేజర్ అనుమతి మంజూరుచేసినట్లు అభిజ్ఞవర్గాల సమాచారం. గురువారం సిబిఐ అదుపులోకి తీసుకున్నా ఐదుగురు సిబ్బంది ఇచ్చిన సమాచారం మేరకు డివిజన్‌లో పనిచేస్తున్న అత్యున్నత ఉన్నతాధికారి నివాసం నుంచి వస్తున్న సమాచారం మేరకు రెండు కిలోల బంగారం భారీ ఎత్తున నగదు లభించిందని తెలుస్తోంది. ఇదిలా ఉంటే సిబిఐ అదుపులో ఉన్న నిందితులు ఇచ్చిన సమాచారంమేరకు సిబిఐ అధికారులు డివిజన్‌లో పనిచేస్తున్న అత్యున్నత ధికారిని అదుపులోకి తీసుకుని విచారించేందుకు జనరల్‌మేనేజర్ అనుమతి కోరగా ఆయన మంజూరు చేసినట్లు సమాచారం. గతంలో గుంతకల్లు డివిజన్‌లో పనిచేసి సికింద్రాబాద్‌కు ఇటీవల బదలీ అయిన ఒక ఇంజనీరింగ్ కేడర్ ఉన్నతాధికారిని కూడా విచారణనిమిత్తంప్రత్యేక వాహనంలో గుంతకల్లుకు రప్పిస్తున్నారు. ప్రస్తుతం గుంతకల్లు రైల్వే ఉన్నతాధికారి గృహనిర్బంధంలోఉన్నట్లు తెలుస్తోంది. ఇప్పటికీ ఆయన ఇల్లు కార్యాలయం అన్నింటా సిబిఐ సోదాలుచేస్తోంది. కిలోల కొద్దీ బంగారం, భారీ ఎత్తున నగదు ఇప్పటికే స్వాధీనంచేసకున్న అధికారులు ఆయన్నుఅదుపులోకి తీసుకుని మరింతగా విచారించాలని జనరల్‌మేనేజర్ అనుమతి పొందినట్లు తెలుస్తోంది.

# కృష్ణా ఆయకట్టుకు ఆగస్టు దాకా నీరు అసాధ్యం

## రాష్ట్ర జలవనరుల మంత్రి నిమ్మల రామానాయుడు



**విజయవాడ, జూలై5, ప్రభాత వార్తప్రతి నిధి:** కృష్ణా డెల్టాఆయకట్టుకు ఆగస్టు వరకు సాగునీరు అందివ్వడం సాధ్యం కాదని ఏపీ జలవనరుల శాఖా మంత్రి నిమ్మల రామానాయుడు స్పష్టం చేసారు. శుక్రవారం సచివాలయంలో ఇరిగేషన్ అధికారులతో సమీక్షను నిర్వహించారు. అనంతరం ఆయన పబ్లిసిటిసెల్‌లో మీడియాతో మాట్లాడుతూ .రైతులకు సాగునీరు అందించే విషయంలో నిర్దిష్ట ప్రణాళికతో ముందుకు వెళ్ళనున్నట్లు తెలిపారు. పులిచింతల ప్రాజెక్టులో గతంలో 40 టీఎంసీలు నిల్వ ఉంచుకుని వాడుకునే వాళ్ళమన్నారు. పులిచింతల రిజర్వాయరులో అరటీఎంసీ కుడా నీరు లేదన్నారు. పట్టిసీమ ద్వారా కృష్ణా డెల్టాకు కొంచెం మంచినీరు. సాగునీరు ఇవ్వగలుగుతున్నా మన్నారు. ఐదేళ్ళగా నిర్వహణ సరిగ్గా లేనందున పట్టిసీమ మోటార్లు పనిచేయడం లేదన్నారు. ఎంతో దూరదృష్టితో సీఎం చంద్రబాబు ఈ ప్రాజెక్టును నిర్మించారన్నారు. అయితే కేవలం కక్ష సాధింపు వైఖరిలో జగన్ ప్రభుత్వం ఈ ప్రాజెక్టును మూలనపెట్టే ప్రయత్నం చేసిందన్నారు. చివరికి వర్షాభావ పరిస్థితుల్లో ఈ పట్టిసీమ ఎత్తిపోతలే దిక్కు అయిందన్నారు. జగన్ పరిపాలన వల్ల జలవనరుల శాఖ బాగా నష్టపోయిందన్నారు. అసమర్ధపాలన వల్ల సాగునీటి ప్రాజెక్టులు 20 ఏళ్ళు వెనక్కి వెళ్ళాయని ఆరోపించారు. పెండింగ్ ప్రాజెక్టు పనులు ప్రాధాన్యత క్రమంలో పూర్తి చేస్తామన్నారు. పోలవరం ప్రాజెక్ట్ మన జీవనాడి అన్నారు. కేంద్ర సహకారంతో ఈ ప్రాజెక్టును నిర్మించే దిశలో సీఎం చంద్రబాబు ప్రయత్నిస్తున్నారన్నారు. తెలుగుదేశం ప్రభుత్వ హయంలో పోలవరం 72శాతం పూర్తయితే, వైకాంగ్రెస్ ప్రభుత్వ హయంలో కేవలం 3.84శాతం పనులే జరిగాయి. పోలవరానికి కేంద్రం ఇచ్చిన నిధుల్లో రూ.3,385 కోట్లు మళ్ళించారు. తెలుగుదేశం హయంలో పోలవరం పనులకు ప్రశంసలు దక్కాయి. గిన్నిస్ బుక్ రికార్డు పనుల సందర్భంలో లభించింది. ఏజెన్సీ మార్చకపోతే 2020 నాటికే ప్రాజెక్టు పూర్తయింది. జగన్ ప్రభుత్వం నిర్లక్ష్యంతో విద్యుత్తు ఉత్పత్తి కోల్పోయాం, దీని ద్వారా రూ.3వేల కోట్లు నష్టపోయామన్నారు. పోలవరం ఆలస్యంతో రైతులకు రూ.45వేల కోట్లు నష్టం జరిగిందని వివరించారు. అంతరాజతీయ ,దేశీయ నిపుణుల సాయంతో సమస్యని అధిగమిస్తామన్నారు. కేంద్ర ప్రభుత్వ తోడ్పాటుతో సవాళ్ళు అధిగమిస్తామన్నారు. ప్రాజెక్టు కట్టడం కంటే మరమ్మత్తు ఇంకా కష్టమైన పని, పోలవరం కోసం మేం పడిన శ్రమను జగన్ వృధా చేసారు., అర్హత లేనివారికి అధికారం వస్తే అరాచకాలే జరుగుతాయన్నారు., కాఫర్ డ్యామ్ ఎక్కడ ఉందో తెలియని వారు మాపై విమర్శలు చేసారన్నారు. పోలవరంపై సీఎం చంద్రబాబు శ్వేత పత్రం విడుదల చేసారన్నారు. విదేశీ నిపుణులు పరిశీలించాన్నారు. వారు డయాఫ్రం వాల్ తిరిగి కట్టాలంటున్నారన్నారు. ప్రాజెక్టు ఎంత కాలంలో బాగు చేయగలమో నిపుణులే తేల్చాలన్నారు. జగన్ అరాచకంతో నిపుణులు కుడా భయపడే పరిస్థితి వచ్చింది. పోలవరంలో తప్పులు చేసిన అధికారులన్ని మారుస్తున్నామన్నారు. ఇరిగేషన్ ప్రత్యేక కార్యదర్శి సాయిప్రసాద్, సలహాదారులు వెంకటేశ్వరరావు, ఈఎన్‌సి, ఎస్ఈలు ఈ సమీక్షా సమావేశంలో పాల్గొన్నారు.



# డిప్యూటీ సిఎం పవన్ వారాహి దీక్షపూర్తి

**అమరావతి, జూలై 5,ప్రభాతవార్త ప్రతినిధి:**సమాజ క్షేమాన్ని, దేశ సౌభాగ్యాన్ని కాంకిస్తూ రాష్ట్ర డిప్యూటీ సిఎం పవన్‌కళ్యాణ్ చేపట్టిన వారాహి ఏకాదశ దిన దీక్ష వారాహి అమ్మవారి ఆరాధాన, కలశోద్వాసన క్రతువుతో పరిసమాప్తమైంది. ప్రదోషకాలానా వేదపండితుల మంత్రోచ్ఛారణల మధ్యదీక్షాబద్దులైన పవన్ వారాహి మాతకు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఏక హారతి, ద్వి హారతి, త్రి హారతి, చతుర్ధ, పంచ, నక్షత్ర హారతులను అమ్మవారికి సమర్పించారు. చివరగా, కుంభ హారతితో వారాహి ఏకాదశ దిన ఆరాధన సంపూర్ణంఅయ్యింది. వేదపండితులుబ్రహ్మశ్రీ కోసిగంటి సుధీర్‌శర్మ, హరనాధ్ శర్మ, వేణుగోపాల శర్మ పూజా క్రతవు పూర్తిచేసి ఆశీర్వచనాలు అందజేశారు.

**చాతుర్మాస దీక్ష:**

డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్ చాతుర్మాస దీక్ష చేయనున్నారు. గృహస్తాచారరీతిలో ఈ దీక్షను తలపెడుతున్నారు. అధికారిక కార్యకలాపాలు కొనసాగిస్తూనే శుభతిథుల్లో మాత్రం దీక్షవస్త్రాలను ధరిస్తారు. దీక్షా కాలంలో సాత్వికాహారం మాత్రమే ఆయన స్వీకరించనున్నారు.

# జగన్‌తో ముద్రగడ, మహేష్ రెడ్డి భేటీ

**విజయవాడ,జూలై5,ప్రభాతవార్తప్రతినిధి:** కాపులను వెనుకబడిన తరగతుల జాబితాలో చేర్చాలంటూ ఉద్యమాలు నిర్వహించిన ఆ సామాజిక వర్గ నేత మాజీ సీఎం జగన్‌ను కలుసుకున్నారు. ఆయనతో పాటు మాజీ ఎంఎల్ఏ కాసు మహేష్‌రెడ్డి జగన్‌ను కలుసుకున్నారు. ఇటీవల బెంగుళూరు నుంచి తాడేపల్లిలోని తమ కార్యాలయానికి చేరుకున్న జగన్‌ను అందుబాటులో ఉన్న నేతలతో సమావేశమవుతున్నారు. ఆయా జిల్లాల నేతలకు ఒడిన నేతలకు ఆయన కౌన్సిలింగ్ చేస్తున్నారు. పార్టీ నుంచి బయటకు వెళ్తున్నారని కొందరు నేతలు ఆయన దృష్టికి తీసుకుని వస్తున్నారు. వెళ్ళేవారిని ఆపాలన్న ఆగరు, కాబట్టి ఆ దిశలో ఆలోచించవద్దని జగన్ చెబుతున్నారు. ఈ నేపథ్యంలో పిఠాపురంలో పవన్ కల్యాణ్ గెలిస్తే తన పేరు చివర రెడ్డి చేర్చుకుంటానన్న కాపు నేత ముద్రగడ పద్మనాభం అన్నట్లుగానే గెజిట్ పరంగా తన పేరును కాపుల నుంచి తీవ్ర వ్యతిరేక వ్యక్తమవుతున్న పద్మనాభరెడ్డిని మార్చుకున్నారు. తనకు ఎవ్వరులేని ఆయన వ్యాఖ్యానించినట్లు కథనాలు >>2



శుక్రవారం రాజధాని అమరావతిలో ఎమ్మెల్యే,ఎమ్మెల్సీ నివాస గృహాలను పరిశీలిస్తున్న స్పీకర్ అయ్యన్నపాత్రుడు

# ఎమ్మెల్యే, ఎమ్మెల్సీల క్వార్టర్లు 9నెలల్లో పూర్తి

## స్పీకర్ అయ్యన్నపాత్రుడు

**సచివాలయం,జూలై 5,ప్రభాతవార్త:** ఎమ్మెల్యే, ఎమ్మెల్సీల క్వార్టర్ల భవనాలను 9నెలల్లో పూర్తి చేయాలని రాష్ట్ర శాసన సభాపతి చింతకాయల అయ్యన పాత్రుడు సిఆర్డీఏ అధికారులను కోరారు. శుక్రవారం అసెంబ్లీ కమిటీ హాల్లో సిఆర్డీఏ, అసెంబ్లీ అధికారులతో అసెంబ్లీ భవనం, ఆ ప్రాంగణంలోని మీడియా పాయింట్‌తో కూడిన అనెక్సా భవనం నిర్వహణ, రాయపూడిలో నిర్మాణంలో ఉన్న ఎమ్మెల్యే, ఎమ్మెల్సీల క్వార్టర్ల భవన సముదాయాలపై ఆయన సమ న్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా స్పీకర్ మాట్లాడుతూ ఎమ్మెల్యే, >>2

6-7pg2exHMNWJQE.qxd:6-7pg2exHMNWJQE.qxd 01/01/01 7:56 AM Page 1






శుక్రవారం న్యూఢిల్లీలో కేంద్రమంత్రులు రాజ్‌నాథ్‌సింగ్, జెపి నడ్డాతో భేటీ అయిన సిఎం చంద్రబాబు

# ఆర్థికసాయం అందించండి

>> ప్రజావసరాలు తీర్చడానికి ప్రస్తుతం ఆర్థిక వనరులు లేని పరిస్థితి తలెత్తిం దన్నారు.కేంద్ర ప్రభుత్వం ఆర్థికంగా చేయూతను ఇవ్వకపోతే ఈ సవాళ్ళు నుంచి బయటపడటం కష్టమని ఆర్థిక మంత్రికి సీఎం చంద్రబాబు తెలిపారు.గాడి తప్పిన ఏపీ ఆర్థిక పరిస్థితి బాగుపడాలంటే కేంద్ర సహకారం తప్పని సరి అన్నారు.ఈ నెల్లో ప్రవేశపెట్టే కేంద్ర ఆర్థిక ప్రణాళికలో ఏపీకి నిధులు భారీగా కేటాయించాలని కోరారు.సీఎం చంద్రబాబుపై విజ్ఞప్తిపై కేంద్రమంత్రి నిర్మలా సీతారామన్ సానుకూలరీతిలో స్పందించారు. వీలైనంత వరకు కేంద్రం నుంచి రాష్ట్రానికి ఆర్థిక భరోసా అందిస్తామని ఆమె వాగ్దానం చేసారు. నిర్మలా సీతారామన్‌ను ఏపీ సీఎం చంద్రబాబు రాష్ట్ర ప్రభుత్వం తరపున సముచితరీతిన సత్కరించి,వెంకటేశ్వరస్వామి ప్రతిమను అందించారు.సీతారామన్‌తో చంద్రబాబు నిర్వహించిన బేటీలో ఏపీకి చెందిన కేంద్రమంత్రులు కింజరపు రామ్మోహన్‌నాయుడు, పెమ్మసాని చంద్రశేఖర్, రాష్ట్ర ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్,మంత్రి బిసి జనార్ధన్‌రెడ్డి,పలువురు ఎన్టీఏ ఎంపీలు పాల్గొన్నారు.ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నిన్న ప్రధాన మంత్రి నరేంద్రమోడీ, హోంమంత్రి అమిత్‌షా,వాణిజ్య శాఖా మంత్రి పీయూష్ గోయల్, రహదారులు రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కరీ, వ్యవసాయ గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్, పట్టణాభివృద్ధి, గృహనిర్మాణం, ఇంధనశాఖ మంత్రి మనోహర్‌లాల్ ఖట్టర్, పెట్రోలియం శాఖా మంత్రి హర్‌దీప్‌సింగ్‌పురి,16వ ఆర్థిక సంఘం చైర్మన్ అరవింద్ పనగడియాలతో వరుసగా సమావేశమయ్యారు.రాష్ట్రాన్ని ఆర్థిక సహకారంతో పాటు పలు రంగాల్లో కేంద్ర సహకారాన్ని అభ్యర్ధించారు. రాష్ట్రానికి స్వల్ప కాలానికి రాష్ట్రానికి ఆర్థికంగా చేయూత నివ్వడం. పోలవరం ప్రాజెక్టు నిర్మాణం పునః ప్రారంభానికి సత్వర చర్యలు తీసుకోవడం,అమరావతి రాజధాని ప్రాంతంలో ముఖ్యమైన మౌలిక వసతులు, ప్రభుత్వ భవనాల సముదాయం పూర్తి సమగ్ర ఆర్థిక సాయం అందించడం, పారిశ్రామిక అభివృద్ధికి ప్రోత్సాహకాలు ఇవ్వడం. రాష్ట్రాలకు మూలధన వ్యయం అందించే ప్రత్యేక పథకం కింద ఆంధ్రప్రదేశ్‌కు అదనపు కేటాయింపులు జరపడం, రహదారులు,వంతెనలు, మంచినీరు.సాగునీరు ప్రాజెక్టులు పూర్తయ్యేలా చూడటం,బుందేల్‌ఖండ్ ప్యాకేజీ తరహాలో రాష్ట్రానికి వెనుకబడిన ప్రాంతాలీకు మద్దతు పలకడం. దుగ్గరాజపట్టణం పోర్టు పూర్తి చేసేలా రాష్ట్రానికి చేయూతను అందించడం వంటి అంశాలపై ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ,ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌లకు అందించిన విజ్ఞాపన పత్రాల్లో కీలకంగా అభ్యర్ధించారు.

## విజయవాడ, కర్నూలు మధ్య త్వరలో విమానాలు

>> వాడలోని పారిశ్రామికవేత్తకు రాకపోకలు సాగించేందుకు అనువుగా ఉంటుందని, తద్వారా ఓర్వకల్లు పరిసర ప్రాంతాల్లో పరిశ్రమల స్థాపనకు పారిశ్రామికవేత్తలు ముందుకు వస్తారని భరత్ తెలిపారు. భరత్ విజ్ఞప్తికి సానుకూలంగా స్పందించిన మంత్రి విజయవాడ-కర్నూలు మధ్య విమానసర్వీసులు త్వరలోనే ప్రారంభిస్తామని, సంవత్సర కాలంలో కర్నూలో నైట్ ల్యాండింగ్ ఏర్పాట్లు చేయిస్తామని కేంద్రమంత్రి హామీ ఇవ్వటంతోపాటు ఈమేరకు పనులు ప్రారంభించాలని మంత్రి ఆధికారులను ఆదేశించినట్లు భరత్ తెలిపారు. కర్నూలుకు పరిశ్రమలు తీసుకువచ్చేందుకు కృషిచేస్తున్నట్లు మంత్రి భరత్ ఈసందర్భంగా తెలిపారు.**ముంబాయికి మరో విమానసర్వీసు :** రాష్ట్రరాజధాని అమరావతి నుండి దేశ ఆర్థికరాజధాని ముంబాయికి మరో విమానసర్వీసు అందుబాటు లోకి రానుంది. ఈమేరకు అగష్టు 16వతేదీ నుండి ఈరెండు పట్టణాల మధ్య నేరుగా విమానసర్వీసులు నడిపేందుకు ఇండిగో సంస్థ ముందుకు వచ్చింది. 180సీట్లుండే విమానం సాయంత్రం 6.30గంటలకు ముంబాయిలో బయలుదేరి రాత్రి 8.20గంటలకు గన్నవరం చేరుకుంటుంది. తిరిగి రాత్రి 9 గంటలకు ఇక్కడి నుండి బయలుదేరి రాత్రి11 గంటలకు ముం బాయి చేరుకుంటుందని ఇండిగో ప్రకటించింది.కాగా ఇప్పటికే ఎయిరిండియా సంస్థ ముంబాయి-విజయవాడ మధ్య ప్రతి రోజూ విమానసర్వీసు నడుపుతుంది.

## ఎపి పునర్నిర్మాణమే కీలక లక్ష్యం

>> తో అద్భుతాలు సాధించవచ్చునన్నారు. గోదావరి నుంచే మొత్తం దక్షిణాది రాష్ట్రాలకు నీరు ఇవ్వొచ్చునన్నారు. కేంద్రం నుంచి ఎటువంటి పదవులు ఆశించలేదన్నారు. వాజ్‌పాయ్ ప్రభుత్వంలోను పదవులు ఆశించలేదన్నారు. ఏడు మంత్రి పదవులు తీసుకోవాలని అప్పట్లో వాజ్‌పాయ్ కోరినా అంగీకరించలేదన్నారు. ఎన్డీయే ఉన్నందున అప్పుడు స్పీకరు పదవి తీసుకున్నామన్నారు.ఇప్పుడు కుడా ఎన్డీయే ఇచ్చిన రెండు మంత్రి పదవులతో సంతోషంగానే ఉన్నామన్నారు.జగన్ పాలనతో అమరావతిపై జనాకర్షణ తగ్గిందన్నారు. రాజధానికి పూర్వవైభవం తీసుకుని రావడమే మా ప్రభుత్వ ప్రధాన లక్ష్యమన్నారు. అక్కడ 135 ప్రభుత్వ కార్యాలయాలు ఏర్పాటు కానున్నాయన్నారు. రాజధానికి అసవరమైన మౌలిక వసతులన్ని కల్పిస్తున్నామన్నారు. అమరావతిలో ఐకానిక్ బిల్డింగ్‌సహా అన్ని పూర్తి చేస్తామన్నారు. తొలుత నిర్మాణంలో ఉన్నవాటికి ప్రాధాన్యతను ఇస్తామన్నారు. రాష్ట్రంలో కుల గణన స్థానంలో నైపుణ్య గణన చేస్తామన్నారు. నైపుణ్యగణనకు త్వరలోమార్గదర్శకాలు విడుదలచేస్తామ న్నారు. మానవ వనరులే పెట్టుబడిగా సంపద సృష్టిస్తామన్నారు. స్వల్ప,మధ్య, ధీర్ఘకాలిక లక్ష్యాలతో ఉపాధి కల్పిస్తామన్నారు.పీపీపీ నమూనా స్థానంలో పీ-4విధానం తెస్తామన్నారు.దావోస్ పెట్టుబడుల సదస్సుకు తప్ప కుండా హాజరవుతానన్నారు.మళ్ళీ జగన్ వస్తే ఎలాఅని పెట్టుబడు దారులు అడుగుతున్నారు. డెవిల్‌ను నియంత్రించాం.ఇకపై ఎవ్వరికి ఇబ్బంది ఉండదన్నారు. ప్రజలుకు ఇచ్చినవాగ్దానాల న్నింటిని అమలు చేస్తుందన్నారు. కేంద్ర సహకా రంతో రాష్ట్రాన్ని ప్రపంచస్థాయిలో అభివృద్ధి చేస్తామన్నారు.

## జగన్‌తో ముద్రగడ, మహేష్‌రెడ్డి భేటీ

>> ప్రచారంలోకి వచ్చాయి.ఈ క్రమంలో ఆయన జగన్ పిలుపు మేరకు కలుసు కున్నారు.వారి మధ్య సంభాషణ ఏమీ జరి గిందనే అధికారికంగా రాలేదు.మహేష్‌రెడ్డి ప్రభుత్వ అక్రమ కేసులకు పాల్పడుతుందని జగన్‌కు ఫిర్యాదు చేసారు.ఇక వీటికి స్వస్తి చెబుదాం, తీవ్రంగానే ప్రతిఘటిద్దామని జగన్ ఆయనతో వ్యాఖ్యానించినట్లు సమాచారం.

## కేంద్రమంత్రులు రాజ్‌నాధ్‌సింగ్,జెపి నడ్డాతో చంద్రబాబు భేటీ

**విజయవాడ,జూలై5,ప్రభాతవార్తప్రతినిధి:** కేంద్ర సహకారంతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నిర్దిష్ట వ్యవధిలో అభివృద్ధి చెందుతుందని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. ఆయన శుక్రవారం ఢిల్లీలో కేంద్రమంత్రులు రాజ్‌నాథ్‌పింగ్,జెపీ నడ్డాలతో వేర్వేరుగా వారి కార్యాలయాల్లో బేటీ అయ్యారు.ఈ సందర్భంగా ఆయన వారితో రాష్ట్రానికి సంబంధించిన వివిధ అంశాలపై చర్చించారు.తమకు అన్ని విధాలుగా కేంద్రం నుంచి సహకారం అవసరమన్నారు. ఇందుకు కేంద్రమంత్రులు సహకరించాలన్నారు.వైద్య ఆరోగ్య రంగాల్లో ప్రభుత్వానికి సహకారం అందించాలన్నారు.రాష్ట్రంలో నూతన వైద్యకళాశాలల ఏర్పాటుతో పాటు ఆధునీక వైద్యసదుపాయాలను అందించాలన్నారు.కేంద్ర ప్రభుత్వం నుంచి తగిన చేయూతను రాష్ట్రానికి అందించే విధంగా సహకరించాలని కోరారు. కేంద్రమంత్రి రామ్‌దాస్ అఠావలెతోను చంద్రబాబు బేటీ అయ్యారు.ఫిక్కీ చైర్మన్, ప్రతినిధులను సీఎం చంద్రబాబు కలువనున్నారు. భారత్‌లో జపాన్ రాయబారితో చర్చలను ఆయన జరిపారు.

THE GOVERNMENT OF BODOLAND
Results of 05/07/2024
M.R.P. ₹.10/-
DrawDate on:05/07/24

NAGARAJA SERIES Dr No:1
1st Prize Rs.5000/- NA 097924
2nd Prize Rs.1000000/- 117825
3rd Prize Rs.7000/- 10401
4th Prize Rs.3500/-
06251 12698 17870 31826 53971
62861 66061 68317 75123 77423
5th Prize Rs.200/-
0024 0173 0566 1434 1838
2943 5688 5790 5856 8908
6th Prize Rs.100/-
0925 3030 4552 4955 5009
5064 5204 5825 7943 9413
7th Prize Rs.50/-
039 148 205 397 463
501 677 782 899 992
8st Prize Rs.100000/- 097924
9st Prize Rs. 50000/- 97924
10st Prize Rs. 30000/- 7924
11st Prize Rs. 1000/- 924
12st Prize Rs. 100/- 24
13st Prize Rs. 10/- 4

SINGAM SERIES Dr No:1
1st Prize Rs.5000/- SC 883597
2nd Prize Rs.1000000/- 528659
3rd Prize Rs.7000/- 80603
4th Prize Rs.3500/-
03866 06686 17556 21125 44585
48920 62774 74239 77468 81992
5th Prize Rs.200/-
0049 0416 0668 1342 5202
5224 5686 6187 6889 7079
6th Prize Rs.100/-
2104 2402 3234 3329 4275
4992 5664 6330 7481 8647
7th Prize Rs.50/-
002 100 299 341 419
590 616 750 829 926
8st Prize Rs.100000/- 883597
9st Prize Rs. 50000/- 83597
10st Prize Rs. 30000/- 3597
11st Prize Rs. 1000/- 597
12st Prize Rs. 100/- 97
13st Prize Rs. 10/- 7

DrawDate on:05/07/24

KUIL SERIES Dr No:1
1st Prize Rs.5000/- KJ 518444
2nd Prize Rs.1000000/- 354454
3rd Prize Rs.7000/- 43632
4th Prize Rs.3500/-
16913 25191 30655 38757 41474
45756 87497 87538 91587 92763
5th Prize Rs.200/-
0916 1057 1317 1656 3271
3328 7144 8042 8931 9306
6th Prize Rs.100/-
0092 0586 1370 1922 4513
5732 6057 6699 7124 8550
7th Prize Rs.50/-
064 126 270 365 428
598 660 783 863 961
8st Prize Rs.100000/- 518444
9st Prize Rs. 50000/- 18444
10st Prize Rs. 30000/- 8444
11st Prize Rs. 1000/- 444
12st Prize Rs. 100/- 44
13st Prize Rs. 10/- 4

ROSA SERIES Dr No:1
1st Prize Rs.5000/- TC 681486
2nd Prize Rs.1000000/- 433555
3rd Prize Rs.7000/- 57893
4th Prize Rs.3500/-
06068 09891 13984 17783 27829
34012 34707 49820 53094 76226
5th Prize Rs.200/-
0164 0436 2628 3153 4736
5314 6394 6543 6545 9846
6th Prize Rs.100/-
0036 2141 2376 3946 4119
7377 8095 8169 9399 9707
7th Prize Rs.50/-
040 102 238 383 465
514 621 732 811 967
8st Prize Rs.100000/- 681486
9st Prize Rs. 50000/- 81486
10st Prize Rs. 30000/- 1486
11st Prize Rs. 1000/- 486
12st Prize Rs. 100/- 86
13st Prize Rs. 10/- 6

DrawDate on:05/07/24

DEAR SERIES Dr No:1
1st Prize Rs.5000/- DK 321150
2nd Prize Rs.1000000/- 936499
3rd Prize Rs.7000/- 52914
4th Prize Rs.3500/-
03523 04854 20208 27988 32563
48892 50221 71893 79152 83922
5th Prize Rs.200/-
1695 2945 3797 4183 5305
5488 6353 7877 8097 8599
6th Prize Rs.100/-
0428 0776 1416 1736 1920
5735 7266 7491 8671 8916
7th Prize Rs.50/-
052 118 224 371 457
549 696 731 898 934
8st Prize Rs.100000/- 321150
9st Prize Rs. 50000/- 21150
10st Prize Rs. 30000/- 1150
11st Prize Rs. 1000/- 150
12st Prize Rs. 100/- 50
13st Prize Rs. 10/- 0

ABBLE SERIES Dr No:1
1st Prize Rs.5000/- DE 361992
2nd Prize Rs.1000000/- 347732
3rd Prize Rs.7000/- 70916
4th Prize Rs.3500/-
08983 13736 26760 28891 43470
59402 63629 83113 96063 96925
5th Prize Rs.200/-
0147 0680 1139 3402 3805
4053 5154 6139 9053 9865
6th Prize Rs.100/-
0660 1160 1571 1623 3756
4581 4603 7246 8402 8883
7th Prize Rs.50/-
079 123 286 311 463
587 645 798 895 904
8st Prize Rs.100000/- 361992
9st Prize Rs. 50000/- 61992
10st Prize Rs. 30000/- 1992
11st Prize Rs. 1000/- 992
12st Prize Rs. 100/- 92
13st Prize Rs. 10/- 2

THE GOVERNMENT OF BODOLAND
Results of 05/07/2024
M.R.P. ₹.2/-
DrawDate on:05/07/24

THANGAM SERIES Dr No:1
1st Prize Rs.100000/- 921758
2nd Prize Rs.7000/- 55165
3rd Prize Rs.3500/-
07882 11049 11409 26499 32169
37589 41368 42640 81238 96232
4th Prize Rs.200/-
0656 3488 3530 4195 5188
5615 6002 8272 8796 9684
5th Prize Rs.100/-
0120 1184 2756 2759 3675
6040 6792 7164 8460 8973
6th Prize Rs.50/-
058 111 295 342 492
517 650 763 861 995

NALLANERAM SERIES Dr No:1
1st Prize Rs.100000/- 252864
2nd Prize Rs.7000/- 27153
3rd Prize Rs.3500/-
15459 22016 27545 45105 46831
66148 70847 72954 82174 82423
4th Prize Rs.200/-
2856 3029 3708 5220 5757
6084 6450 6568 6807 8622
5th Prize Rs.100/-
0020 0792 1242 1857 1952
2121 3531 5712 7499 8333
6th Prize Rs.50/-
086 184 218 394 454
509 609 702 840 995

DrawDate on:05/07/24


KUMARAN SERIES Dr No:1
1st Prize Rs.100000/- 178417
2nd Prize Rs.7000/- 59151
3rd Prize Rs.3500/-
04378 11748 15647 45252 65122
70541 73755 74810 89981 90969
4th Prize Rs.200/-
1841 1891 1935 2633 4264
4444 4766 7677 8472 8510
5th Prize Rs.100/-
0996 1383 2819 3650 3694
4820 5065 6292 6542 7422
6th Prize Rs.50/-
053 114 284 318 407
515 697 741 811 942

VISHNU SERIES Dr No:1
1st Prize Rs.100000/- 236315
2nd Prize Rs.7000/- 46542
3rd Prize Rs.3500/-
04712 08247 14771 16915 37496
41100 43270 60081 62231 65585
4th Prize Rs.200/-
1033 1692 3558 4285 5366
5920 6288 9026 9212 9514
5th Prize Rs.100/-
0142 0957 1013 1196 2680
3564 4641 8104 9345 9638
6th Prize Rs.50/-
007 154 250 397 444
548 643 748 865 953

DrawDate on:05/07/24

SWARNALAXMI SERIES Dr No:1
1st Prize Rs.100000/- 126908
2nd Prize Rs.7000/- 61210
3rd Prize Rs.3500/-
15278 26107 37325 37573 48381
59573 61594 72599 83226 94968
4th Prize Rs.200/-
1311 1486 1507 1902 2057
4555 5372 6333 6386 7538
5th Prize Rs.100/-
2696 4518 4549 4777 5940
7220 9037 9246 9922 9976
6th Prize Rs.50/-
013 171 259 379 418
548 660 703 820 928

LION SERIES Dr No:1
1st Prize Rs.100000/- 836813
2nd Prize Rs.7000/- 82163
3rd Prize Rs.3500/-
14498 25658 36273 47820 58544
58983 69798 71275 82809 93413
4th Prize Rs.200/-
0560 1141 1385 2546 3674
4305 5643 5838 8995 9352
5th Prize Rs.100/-
0123 1911 2470 3434 5154
5673 5747 5927 7124 9725
6th Prize Rs.50/-
054 102 233 325 422
597 677 751 814 925



శుక్రవారం లండన్‌లోని ప్యాలెస్‌లో కింగ్ చార్లెస్‌తో కరచాలనం చేస్తున్న లేబర్ పార్టీ అధినేత స్టార్మర్

# బ్రిటన్‌లో 'లేబర్'కు జై

>> స్థానాల్లో గెలిచారు. గతం కంటే 14 స్థానాల్లో అదనంగా ఇతరుల సంఖ్యపెరిగింది. లేబర్‌పార్టీ చీఫ్ కీర్‌స్టార్మర్ బ్రిటన్ రాజును కలిసి ఎన్నికల వివరాలను అందించనున్నారు. ఆ తర్వాతనే 10 డౌనింగ్ స్ట్రీట్‌నుంచి స్టార్మర్ దేశప్రజలనుద్దేశించి ప్రసంగిస్తారు. అంతకుముందే ప్రస్తుత ప్రధాని రిషిసునక్ తన ఓటమిని అంగీకరిస్తూ ప్రధానిగా రాజీనామాచేసి లేబర్‌పార్టీ అధినేతను అభినందించారు. అలాగే తాను ఇకపై కన్సర్వేటివ్‌పార్టీ నాయకుడిగా కూడా వైదొలుగుతానని, అయితే తక్షణమే కాదని స్పష్టంచేసారు. మీ కోపం నేను తెలుసుకున్నానని ఆయన ప్రజలనుద్దేశించి ప్రత్యేక వ్యాఖ్యలుచేసారు.

14 ఏళ్లపాటు సాగిన కన్సర్వేటివ్‌ప్రభుత్వంపై ప్రజలకు ఆసక్తి తగ్గిపోయినట్లు ఈ ఎన్నికలు రుజువుచేసాయి. సార్వత్రిక ఎన్నికల్లో లేబర్ పార్టీ వెల్లువలాంటి విజయం సాధించింది. మాజీ ప్రధాని లిజ్‌ట్రస్ లాంటి కీలక నాయకులు కూడా ఓటమి చవిచూసారు. లిబరల్ డెమొక్రాట్లకు కొంతమేలు జరిగితే మరోచిన్న పార్టీ ఎస్ఎన్‌పి కొన్ని డజన్ల స్థానాలు నష్టపోయింది. ఎన్నికల్లో ఫలితాలు వెలువడినవెంటనే కీర్‌స్టార్మర్ తన సతీమణితో కలిసి బ్రిటన్‌రాజు కింగ్‌ఛార్లెస్‌ను కలిసి ప్రభుత్వం ఏర్పాటుకు చర్చలు జరిపారు. బకింగ్‌హామ్ ప్యాలెస్‌నుంచి ప్రకటన రాగానే కీర్‌స్టార్మర్‌ప్రధానిగా బాధ్యతలు స్వీకరిస్తారు. ఈసందర్భంగా స్టార్మర్ మాట్లాడుతూ వెల్లువలాంటి విజయం గత చరిత్రలో ఎన్నడూలేనివిధంగా లేబర్‌పార్టీని వరించిందని, ఈ విజయంతోపాటు తనపై అతిపెద్ద బాధ్యతలను కూడా ఉంచిందని స్టార్మర్ తమ పార్టీ మద్దతు దారులనుద్దేశించి ప్రసంగిస్తూ చెప్పారు. కాగా బ్రిటన్ యూరోపియన్ యూనియన్‌నుంచి నిష్క్రమించిన తర్వాత ఏర్పడిన పరిణామాలు బ్రిటన్ ఆర్థికవృద్ధిని కట్టడిచేసాయనే చెప్పాలి.కన్సర్వేటివ్స్ పాలనలోనే బ్రిటన్ యూరోపియన్ యూనియన్‌నుంచి విడిపోవాలని ధృఢసంకల్పంతో వచ్చింది, డేవిడ్‌కామెరాన్ రిఫరెండమ్ నిర్వహించడంతో బ్రెగ్జిట్‌కే ఎక్కువ శాతం ఆమోదం తెలిపారు. కామెరాన్ తర్వాత సీనియర్ కన్సర్వేటివ్‌లు థెరాస్సమే పాలనలోకి వచ్చినా ఆమె కూడా స్వల్పకాలంలోనే వైదొలగాల్సి వచ్చింది. ఆతర్వాత బోరిస్ జాన్సన్ ప్రధానిగా పాలనపగ్గాలు చేపట్టి బ్రెగ్జిట్ అమలుచేస్తామని హామీలిచ్చారు. మొత్తంగా చూస్తే ఇపుడు లేబర్‌పార్టీ శకం ప్రారంభం అయింది.

ప్రజలు స్పష్టమైన తీర్పు ఇవ్వడంతోబ్రిటన్‌లో ఇక మరోపార్టీ తన పాలనపగ్గాలుచేపట్టేందుకు మార్గం ఏర్పడింది.

## ఎవరీ కీర్ స్టార్మర్ ?

యునైటెడ్ కింగ్‌డమ్(యుకె) ప్రధాన ప్రతిపక్షంగా కొనసాగిన లేబర్ పార్టీకి అధ్యక్షుడుగా కీర్ స్టామర్మర్ కొనసాగుతున్నారు. అంతకుముందు ఆయన మానవహక్కుల న్యాయవాదిగాను, పబ్లిక్‌ప్రాసిక్యూటర్‌గా కూడా పనిచేసారు. 50 ఏళ్లబ్రిటన్ చరిత్రలో 61 ఏళ్ల వృద్ధప్రధాని ఇపుడు పాలనపగ్గాలుచేపడుతున్నారు. పార్లమెంటుకు కూడా కీర్‌స్టార్మర్ కేవలం తొమ్మిదేళ్లక్రితమే ఎన్నికయ్యారు. సతీమణితోపాటు ఇద్దరు సంతానంతో ఉన్న కీర్‌స్టార్మర్ ఇతర రాజకీయనాయకులకు భిన్నంగా తనకంటూ ప్రత్యేక సిద్ధాంతాలతో పనిచేసారు.

లండన్‌కు సమీపంలోని చిన్న పట్టణంలో ఆర్థికసమస్యలతో సతమతం అవుతున్న నలుగురు సోదరుల కుటుంబంలో ఒకరిగా పెరిగాడు. 1963లో జన్మించిన స్టార్మర్ ఒక టూల్ మేకర్; నర్సు దంపతులకు జన్మించాడు. లేబర్‌పార్టీ మొట్టమొ దటినేత కీర్ హార్డీ పేరుతో ఆయనకు ఆపేరు కీర్‌స్టార్మర్‌గా నామకరణం చేసారు.


స్టార్మర్ సతీమణి నేషనల్ హెల్త్ సర్వీస్‌లో ఆక్యుపేషనల్ హెల్త్‌విభాగంలో పనిచేసారు. ఇంగ్లండ్‌వేల్స్‌కు డైరెక్టర్ ఆఫ్ పబ్లిక్‌ప్రాసిక్యూషన్స్‌గా నియమి తులయ్యారు. లేబర్ ప్రధానమంత్రి గార్డన్ బ్రౌన్ హయాంలోనే ఆయన ప్రధాని అయ్యారు.

విపరీత ఖర్చులు చేసిన కుంభకోణంలో ఎంపిలపైనా స్టార్మర్‌ప్రాసిక్యూషన్ నిర్వహించారు. ఫోన్‌హ్యాకింగ్; ఇంగ్లండ్‌లో దాడులకు పాల్పడుతున్న యువతపైనా ప్రాసిక్యూషన్ నిర్వహించడం ద్వారా వెలుగులోకి వచ్చారు.

## ఎమ్మెల్యే,ఎమ్మెల్సీల క్వార్టర్లు 9నెలల్లో పూర్తి

>>ఎమ్మెల్సీల క్వార్టర్ల భవనాలను ఎట్టిపరిస్థితుల్లో 9నెలల్లోగాపూర్తిచేసి ఇవ్వాలని సిఆర్డీఏ అధికారులను కోరారు.గత ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరి కారణంగా అమరావతి రాజధాని ప్రాంతంలో ఎమ్మెల్యే,ఎమ్మెల్సీల నివాస భవన సముదాయాలతో పాటు ఇతర భవనాలు,పనులు ఎక్కడివి అక్కడే నిలిచి పోవడంతో వాటికి సంబంధించిన మెటీరియల్ అంతా తుప్పు పట్టిపోయే పరిస్థితులు నెలకొన్నాయన్నారు. అంతేగాక వాటిని పూర్తిచేసేందుకు అయ్యే అంచనా వ్యయం కూడా పెరిగి పోయిందని స్పీకర్ అయన్నపాత్రుడు పేర్కొన్నారు.ముఖ్యంగా అసెంబ్లీకి సంబంధించిన ప్రత్యేక గ్రంధాలయాన్ని అక్కడ ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందని ఆదిశగా తగిన చర్యలు తీసుకోవాలని అసెంబ్లీ సెక్రటరీ జనరల్ పిపికే రామాచార్యులను స్పీకర్ అయ్యన్నపాత్రుడు ఆదేశించారు.అంతేగాక వివిధ అసెంబ్లీ కమీటీల చైర్మన్‌లకు కూడా ఈ భవనంలో రూమ్‌లను ఏర్పాటు చేయడంతో పాటు అసెంబ్లీకి వచ్చేవారికి సౌకర్యవంతగా ఉండే విధంగా చిన్న క్యాంటిన్‌ను కూడా ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకోవాలని స్పీకర్ అయ్యన్న పాత్రుడు అధికారులకు సూచించారు.ఈ సమావేశంలో సిఆర్డిఏ కమీషనర్ కాటమనేని భాస్కర్ మాట్లాడుతూ 2019నాటికి ఎమ్మెల్యే,ఎమ్మెల్సీల క్వార్టర్లకు సంబంధించి 77శాతం పనులుపూర్తయ్యాయని వివరించారు.మిగతా పనులుపూర్తిచేసి ఆ భవనాలను పూర్తి స్థాయిలో అందుబాటులోనికి తెచ్చేందుకు యుద్ధప్రాతిపదికన పనులు చేపడతామని అన్నారు.చాలా వరకు ఫినిషింగ్ పనులే పెండింగ్‌లో ఉన్నందుకు త్వరితగతిన పనులు నిర్వహిస్తామని తెలిపారు.9మాసాల్లో పనులు పూర్తి చేసేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటామని చెప్పారు.అదేవిధంగా శాశ్వత అసెంబ్లీ భవనం అందుబాటులోనికి వచ్చేలోగా ప్రస్తుతం ఉన్న అసెంబ్లీ భవనం నిర్వహణను పూర్తిస్థాయిలో మెరుగు పర్చేందుకు అన్ని చర్యలు తీసుకుంటామని వివరించారు.అలాగే అనెక్సా భవనంలో కూడా సౌకర్యాలను మెరుగుపరేచెందుకు చర్యలు తీసుకుంటామని కమీషనర్ కె.భాస్కర్ చెప్పారు.అనంతరం స్పీకర్ అయ్యన్న పాత్రుడు అధికారులతో కలసి అనెక్సా భవనాన్ని పరిశీలించారు.ఈ సమావేశంలో అసెంబ్లీ సెక్రటరీ జనరల్ పిపికే రామాచార్యులు,ఎమ్మెల్యేలు టి.శ్రావణ్‌కుమార్, విష్ణుకుమార్‌రాజు, అసెంబ్లీ అధికారులు విజయరాజు, పివి సుబ్బారెడ్డి, వనితారాణి ,సిఆర్డీఏ సిఇ ఎన్ ఆర్కె ప్రసాద్, ఈఈ వినోద్, డిఈఈ త్రినాధ్ ఇతర అధికారులు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో ఆస్పత్రుల ఏర్పాటుపై 'ఎం-42' ఆసక్తి: మంత్రి సత్యకుమార్



**విజయవాడ,జూలై5,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో పుష్కల వనరులు, అపార అవకాశాలు ఉన్నాయని..ఇక్కడ పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు రావాలని అబుదాబికి చెందిన ఎం-42 సంస్థ ప్రతినిధులకు వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ ఆహ్వానం పలికారు. మంగళగిరిలోని వైద్య ఆరోగ్య శాఖ ప్రధాన కార్యాలయంలో ఆ సంస్థ హెడ్ ఆఫ్ గ్లోబల్ పార్టనర్‌షిప్ లారెన్స్ నేతృత్వంలోని బృందంతో మంత్రి సమావేశమయ్యారు. రాష్ట్రం లో బల్క్ డ్రగ్ పార్క్ మొదటి స్థానంలో ఉం దని, సుమారు 170 ఎకరాల్లో విస్తరించి ఉన్న మెడ్‌టెక్ జోన్, మూడు ఎకనామిక్ జోన్లలో పెట్టుబడులు పెట్టేందుకు అనువైన వాతావరణం ఉందని వివరించారు.సింగిల్ విండో విధానం ద్వారా సహకారం అందిస్తామని,ప్రభుత్వ పరంగా రాయి తీలు ఉంటాయని వారికి తెలిపారు. ముబదల హెల్త్‌గ్రూపు ఎం-42 పేరుతో 20 దేశాల్లో కార్యకలాపాలు సాగిస్తోంది. ఈ సందర్భంగా మంత్రి విలేకరు లతో మాట్లాడారు. అమరావతి ప్రాంతంలోని హెల్త్ సిటీలో గానీ, ఎంపిక చేసిన తొమ్మిది మున్సిపాలిటీల్లోని హెల్త్ హబ్‌ల్లో గానీ ఎం-42 పెట్టుబడులు పెట్టే అవకాశం ఉందని పేర్కొన్నారు. ముఖ్యంగా ఆస్పత్రుల ఏర్పాటుపై ఆ సంస్థ ప్రతినిధులు ఆసక్తి కనబరిచారని వెల్లడించారు.

## ఎర్రచందనం అక్రమ రవాణాను అణచివేయాలి: డిప్యూటీ సీఎం పవన్

**విజయవాడ.జూలై5,ప్రభాతవార్తప్రతినిధి:** ఎర్రచందనం అక్రమ రవాణాను నిర్దాక్షిణ్యంగా అణచివేయాలని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కొణిదెల స్పష్టం చేసారు. తగిన నిఘా పెడితే ఈ స్మగ్లింగ్ వ్యవహారంలో కీలక పాత్రదారులను గుర్తించడం సులువవుతుందన్నారు.ఈ కేసుల్లో కింగ్ పిన్‌లుగా వ్యవహరించే వారిని పట్టుకోవడం పట్ల శ్రద్ధ చూపించాలన్నారు.శుక్రవారం ఎర్రచందనం అక్రమ రవాణా అంశంపై అధికారులతో సమీక్షించారు.ఈ సందర్భంగా ఇటీవల కడప జిల్లాలో జగనన్న కాలనీలో పట్టుబడిన రూ.1.06 కోట్లు విలువ చేసే ఎర్రచందనం డంప్ వివరాలను అధికారులు ఆయనకు తెలిపారు.ఈ సందర్భంగా పవన్ మాట్లాడుతూ కలప స్మగ్లింగ్‌ను నియంత్రించాలన్నారు. మన రాష్ట్రం నుంచి ఇతర రాష్ట్రాలకు తరలింపబడుతూ పట్టుబడిన ఎర్రచందనం వెనక్కు తెచ్చుకోవాలన్నారు.దీంతో పాటు నేపాల్‌లో ఉన్న ఎర్రచందనం దుంగలను వెనక్కు తేవాలన్నారు.అటవి సంపదను పరిరక్షించే దిశలో దృష్టి పెట్టాలన్నారు.అడవుల పరిరక్షణపై పూర్తి స్థాయి శ్రద్ధ పెట్టాలన్నారు.

## వారం - వర్జ్యం

తేది : 06-07-2024, శనివారం,
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
ఆషాఢమాసం, ఉత్తరాయనం,
గ్రీష్మ ఋతువు, శుక్లపక్షం,
శు.పాడ్యమి తె.4.26
పునర్వసు తె.4.47
వర్జ్యం సా.4.26-6.05
దు.ఉ.5.46-7.27
శుభసమయం : ఉ.7.30-8.20,
సా.6.30-7.15
రాహుకాలం - ఉ.9.00-10.30

## వార్తాఫలం

**మేషం :** కుటుంబ సభ్యులలో ఏర్పడిన వివాదాలు పరిష్కరించుకొంటారు. ఉద్యోగులకు పదోన్నతులు పొందుతారు.

**వృషభం :** బంధువులను కలిసి ఉల్లాసంగా గడుపుతారు. విందు, వినోదాలు. యత్నకార్యసిద్ధి.

**మిథునం:** సంఘంలో ఆదరణ పొందుతారు. ముఖ్యమైన వ్యవహారాలలో విజయం సాధిస్తారు.

**కర్కాటకం :** ఋణాలు కొంత వరకు తీరుస్తారు. గృహనిర్మాణ ఆలోచనలలో తొందరపాటు వద్దు.

**సింహం:** పరిచయాలు పెరుగుతాయి. ప్రముఖుల నుండి ఆహ్వానాలు అందుకొంటారు.

**కన్య :** నూతనోత్సాహంతో ముందుకు సాగుతారు. ఆర్థిక పరిస్థితి మెరుగు పడుతుంది.

**తుల :** బంధువులతో ఏర్పడిన వివాదాలు పరిష్కరించుకొంటారు. గృహనిర్మాణ ఆలోచనలు నిదానంగా సాగుతాయి.

**వృశ్చికం:** మిత్రుల నుండి ఒత్తిడులు పెరిగిన అధిగమిస్తారు. దూర ప్రయాణాలు లాభిస్తాయి.

**ధనుస్సు:** సన్నిహితుల నుండి శుభవార్తలు వింటారు. ఆర్థిక పరిస్థితి మెరుగుపడుతుంది.

**మకరం:** పనుల్లో ఆటంకాలు ఏర్పడిన అధిగమిస్తారు. దూర ప్రాంతాల నుండి వచ్చిన ఆహ్వానాలు ఆశ్చర్యపరుస్తాయి.

**కుంభం :** కుటుంబంలో శుభకార్యాల ప్రస్తావన వుంటుంది. ఆర్థిక పరిస్థితి అభివృద్ధి సాధిస్తారు.

**మీనం :** వ్యవహారాలలో ఆటంకాలు ఎదురైన మిత్రుల సాయం అందు తుంది.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# ప్రధానమంత్రి అవార్డుల ఎంపికపై కలెక్టర్ సమీక్ష



మాట్లాడుతున్న ఏలూరు కలెక్టర్

**ప్రభాతవార్త: ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా:** ప్రధానమంత్రి అవార్డులు -2023 కోసం జిల్లాలోని వివిధ శాఖల అధికారులు కేంద్ర పరిశీలన బృందానికి అందించిన సమాచారాన్ని జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి శుక్రవారం అధికారులను అడిగి తెలుసుకున్నారు. స్థానిక కలెక్టరేట్‌లో శుక్రవారం పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్‌లో శ్రేష్టత కోసం ప్రధాన మంత్రి అవార్డులు-2023 ఎంపికలో భాగంగా జిల్లాలో గత నెలలో పర్యటించిన కేంద్రంబృందం పరిశీలించిన అంశాలు సంబంధిత శాఖల అధికారులు కేంద్ర బృందానికి సమర్పించిన నివేధికలపై అధికారులతో జిల్లా కలెక్టర్ వెట్రిసెల్వి సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ ప్రధానమంత్రి అవార్డులు-2023 కోసం కేంద్రబృందం క్షేత్రస్థాయిలో పర్యటించి కేంద్రప్రభుత్వం అమలు చేస్తున్న పలు సంక్షేమ పథకాల అమలు తీరును సంబంధిత వ్యక్తిగత లబ్ధిదారుల ద్వారా సమాచారం సేకరించిందన్నారు. కేంద్రబృందం జిల్లాలోని ప్రధానమంత్రి ఆవాస్ మోజన, హర్ గర్ జల్ యోజన, మిషన్ ఇంధ్రధనుష్, ప్రధానమంత్రి జన్‌ఆరోగ్యయోజన, పిఎం ముద్రయోజన, ప్రధానమంత్రి పోషణ యోజన తదితర పథకాలు అమలు చేస్తున్న సంబంధిత శాఖల అధికారులు కేంద్రబృందం క్షేత్రస్థాయిలో పర్యటించి పరిశీలించిన అంశాలను, ఆయా పథకాల అమలుపై కేంద్ర బృందానికి తాము అందించిన సమగ్ర సమాచారాన్ని కలెక్టర్‌కు తెలియజేసారు. సమావేశంలో హౌసింగ్ పీడి కె.రవికుమార్, ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్‌ఈ ఎన్.వి.వి.నత్యనారాయణ, డిఎంహెచ్ డా.శర్మిష్ట, డీఇఓ అబ్రహాం, డీఎస్‌ఓఆర్ ఎస్.ఎస్.రాజు, ఐసిడిఎస్ పీడీ పద్మావతి, జిల్లా పరిశ్రమల కేంద్రం జిఎం ఆదిశేషు, ఎల్‌డిఎం నీలాద్రి తదితరులు పాల్గొన్నారు.

# డిప్యూటీ సిఎం పవన్ ఓఎస్డీగా కడప ఆర్డీవో మధుసూదన్

**విజయవాడ, జూలై 5, ప్రభాతవార్త ప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌కు పర్సనల్ సెక్రెటరీ (ఓఎస్డీ)గా కడప ఆర్డీవో మధుసూదన్‌ను నియమించారు. కడపతో పాటు ధర్మవరం ఆర్డీవోగా కూడా పనిచేశారు మధుసూదన్ ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం ఇచ్చిన ఆర్డీవో మధుసూదన్ తనను నియమించినందుకు ధన్యవాదాలు తెలిపారు. ఇక పవన్ కల్యాణ్ ఓఎస్డీగా బాధ్యతలు తీసుకున్నారు మధుసూదన్. కాగా, సార్వత్రిక ఎన్నికల్లో కూటమి విజయం సాధించిన తర్వాత డిప్యూటీ సీఎంతో పాటు కీలక శాఖలు తీసుకున్నారు. జనసేన అధినేత పవన్ కల్యాణ్ వరుసగా తన శాఖలపై సమీక్షా సమావేశాలు నిర్వహిస్తోన్న ఆయన గత ప్రభుత్వ హయాంలో జరిగిన పనులు, ఉన్న నిధులు..చేయాల్సిన పనులపై చర్చిస్తున్నారు.

# మచిలీపట్నంలో రూ.60వేల కోట్లతో బిపిసిఎల్ రిఫైనరీ ఏర్పాటు

**విజయవాడ, జూలై 5, ప్రభాతవార్త ప్రతినిధి:** కృష్ణా జిల్లా మచిలీపట్నంలో భారత్ పెట్రోలియం రిఫైనరీ రూ.60 వేల కోట్లతో ఏర్పాటుకానుంది. దిల్లీ పర్యటనలో భాగంగా ముఖ్యమంత్రి చంద్రబాబు కంద్ర పెట్రోలియం శాఖ మంత్రి హర్‌దీప్‌సింగ్ పురితో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా మచిలీపట్నంలో బీపీసీఎల్ రిఫైనరీ ఏర్పాటు చేయాలని సూత్రప్రాయంగా నిర్ణయించారు. ఇది నాలుగేళ్లలో పూర్తవుతుంది. ఇందుకు సంబంధించిన అధికారిక ప్రకటన త్వరలోనే రానుంది. రిఫైనరీ ఏర్పాటుకు సుమారు 2-3 వేల ఎకరాల భూమి అవసరమని కేంద్ర మంత్రి సూచించగా మచిలీపట్నంలో అందుబాటులో ఉందని, ఇంకా కావాలన్నా ఇస్తామని మచిలీపట్నం జనసేన ఎంపీ వల్లభనేని బాలశౌరి వివరించారు. దీనిపై కేంద్ర మంత్రి పురి, చంద్రబాబు సానుకూలంగా స్పందించారు.

మచిలీపట్నం అయితే అన్ని విధాలా అనుకూలంగా ఉంటుందని...రాజధాని దగ్గరగా ఉండటంతో పాటు పోర్టు కూడా అందుబాటులో ఉంటుందని చెప్పారు. మచిలీపట్నంలో బీపీసీఎల్ రిఫైనరీ ఏర్పాటు ద్వారా ఈ ప్రాంతం ఎంతో అభివృద్ధి చెందుతుందని..భారీ ఎత్తున ఉపాధి అవకాశాలు లభించే అవకాశం ఉంటుందని బాలశౌరి వివరించారు.



# విద్యుత్ తీగలు తెగిపడి గేదెలు మృతి

**రాజవొమ్మంగి, జూలై 5, ప్రభాతవార్త** అల్లూరి జిల్లా రాజవొమ్మంగి మండలం జెడ్డంగి మదేరు ఆనకట్ట ఒడ్డున వ్యవసాయ పంపు సెట్‌కు విద్యుత్‌ను సరఫరా చేసే విద్యుత్ లైను వైరు తెగిపడటంతోనాలుగు పాడి గేదెలు మాడి మసైపోయాయి. వివరాల్లోకి వెళ్ళితే జెడ్డంగి చైతన్యనగర్‌కు చెందిన గిరిజన రైతు కాకూరి వెంకటేశ్వర్లుకు చెందిన మూడు పాడిగేదెలు, మరో వ్యక్తి ఎ.బాబ్జికి చెందిన ఒక పాడిగేదె గత నాలుగు రోజులుగా ఇంటికి రాకపోవడంతో అన్ని గ్రామాల్లో వెతకడం ప్రారంబించారు. శనివారం స్థానికులు సమాచారం మేరకు మదేరు వాడు ఒడ్డున గల ఓపోలంలో విద్యుత్‌షాక్‌కు గురై చనిపోయినట్లు గుర్తించారు. ప్రమాద ప్రాంతాన్ని రాజవొమ్మంగి ఏఇ చిన్నబాబు, సిబ్బందితో కలిసి చూసారు. విద్యుత్‌షాక్ వల్లే గేదెలు చనిపోయినట్లు ప్రభాతవార్త ఫోన్‌లో వివరణ కోరగా వెల్లడించారు. విద్యుత్ షాక్ వల్లే నాలుగు పాడిగేదెలు చనిపోయినట్లు మరణ ధ్రువీకరణ చేయడం జరిగిందని రాజవొమ్మంగి పశువైద్యాధికారి డా.తరుణ్‌కుమార్‌ప్రభాతవార్తకు వివరణ ఇచ్చారు. పోస్టుమార్టమ్ చేయడానికి కూడా అవకాశం లేదని డా.తరుణ్‌కుమార్ అన్నారు. పాడిగేదెలు చనిపోవడంతో జీవనాధారం పోయిందని రైతులు వెంకటేశ్వర్లు, బాబ్జి విలపిస్తున్నారు. ఒక్కో గేదె విలువ రూ 80 వేలు ఉంటుందని రైతులు కన్నీటి పర్యంతమవుతున్నారు.

# అమరావతి నిర్మాణానికి టిడిపి ఎంపి కలిశెట్టి అప్పలనాయుడు విరాళం



చంద్రబాబునాయుడికి అమరావతి నిర్మాణానికి విరాళం అందిస్తున్న ఎంపీ అప్పలనాయుడు

**విజయవాడ, జూలై 5, ప్రభాతవార్త ప్రతినిధి:** విజయనగరం ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు అమరావతి నిర్మాణానికి తన వంతు విరాళాన్ని సీఎం చంద్రబాబునాయుడికి అందజేశారు. ఎంపీగా అందుకున్న తొలి జీతం రూ.1.57 లక్షల చెక్కును ఏపీ సీఎం చంద్రబాబుకు అందించారు. ఢిల్లీలో తెలుగుదేశం ఎంపీల సమావేశాన్ని చంద్రబాబు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీలందరి సమక్షంలో ఈ చెక్కును అప్పల నాయుడు చంద్రబాబు అందజేసారు. అందజేశారు. దీంతో ఎంపీ అప్పల నాయుడిని చంద్రబాబు అభినందించారు. సమయస్ఫూర్తితో వ్యవహరిస్తున్నారని కితాబిచ్చారు.

# విద్యుదాఘాతంతో భార్యాభర్తలు మృతి!

**మెంటాడ (ఉమ్మడి విజయనగరం జిల్లా) జూలై 5 ప్రభాతవార్త:** ఉమ్మడి విజయనగరం జిల్లా మెంటాడ మండలంలో విషాదం చోటు చేసుకుంది. విద్యుదాఘాతంతో భార్యాభర్తలు మృతి చెందారు. మండలంలోని మీసాలపేట గ్రామంలో శుక్రవారం ఉదయం ఈ దుర్ఘటన చోటు చేసుకుంది. కె.ఈశ్వరరావు అనే వ్యక్తి శుక్రవారం ఉదయం పొలంలోకి నీరు కట్టడానికి వెళ్ళి విద్యుత్ తీగలు తగలడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. ఈ విషయం తెలియని ఈశ్వరరావు భార్య ఆదిలక్ష్మి భర్త ఇంకా ఎందుకు రాలేదోనని పొలానికి వెళ్ళింది. పొలంలో భర్త పడి ఉండడాన్ని గమనించి లేపుదామని తాకగా విద్యుత్ షార్ట్‌సర్క్యూట్‌తో ఆమె కూడా అక్కడికక్కడే మృతి చెందింది. మృతి చెందిన దంపతులకు ఒక కుమార్తె, ఒక కుమారుడు ఉన్నారు.

# శ్రీవారి ఆభరణాలపై భక్తుల్లో అనుమానాలు

## తిరుమలను వైఎస్సార్సీ అధర్మక్షేత్రంగా మార్చింది - బిజెపి భానుప్రకాష్‌రెడ్డి మండిపాటు



**తిరుమల, జులై 5 ప్రభాతవార్త ప్రతినిధి:** దేవదేవుడు తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి ఆభరణాలు భద్రతపై భక్తుల్లోఅనుమానాలు వున్నాయని, హైకోర్టు సిట్టింగ్ జడ్జితో విచారణ చేయించాలని బిజెపి రాష్ట్రఅధికార ప్రతినిధి జి.భానుప్రకాష్‌రెడ్డి డిమాండ్ చేశారు. ప్రపంచ హిందూ ధార్మికసంస్థ తిరుమలను గతవైసిపి ప్రభుత్వం, వైసిపి నేతలు అధర్మక్షేత్రంగామార్చేశారని ధ్వజమెత్తారు. దర్శన టిక్కెట్ల నుండి ఇంజనీరింగ్ పనుల వరకు అన్నింటిలోనూ వైసిపి నేతలు అక్రమాలకు పాల్పడ్డారని ఆరోపించారు. వందలకోట్ల రూపాయలు కమీషన్‌ల రూపంలోదండుకున్నారని, గతంలో టిటిడి చైర్మన్‌గా పనిచేసిన భూమన కరుణాకర్‌రెడ్డిపై తనకు నమ్మకం లేదని, కావున సిట్టింగ్ జడ్జితో విచారణ చేయాలన్నారు. ఇదే విషయంగా రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నట్లు తెలిపారు. శుక్రవారం ఉదయం స్వామివారి దర్శనానంతరంఆలయం వెలుపల మీడియాతో మాట్లాడారు.

# న్యాయ సంహితతో సమయానుకూల న్యాయం

## కొత్త చట్టాల పై అవగాహన అవసరం

**శ్రీకాళహస్తి జూలై 5 ప్రభాతవార్త:** భారత దేశంలో కొత్తగా వచ్చిన చట్టాలతో సమయాన కూల న్యాయంతో పాటు మహిళలు, పిల్లలపై జరిగే పైశాచికత్వానికి సంబంధించి వెంటనే న్యాయం జరుగుతుందని భారత దేశపు అదనపు సొలిసిటర్ జనరల్ నరసింహాశర్మ అన్నారు. భారత దేశంలో కొత్తగా అమలులోకి వచ్చిన మూడు చట్టాలకు సంబంధించి ఆయన ఏర్పేడులోని తిరుపతి ఐఐటిలో విద్యార్థులకు అవగాహన సదస్సును నిర్వహించారు. ఇక్కడి



ఐఐటి క్యాంపస్‌లో మాట్లాడుతున్న సొలిసిటర్ నరసింహాశర్మ

విద్యార్థులకు చదువుతో పాటు జీవితంలో ఉపయోగపడే అంశాలనై డైరెక్టర్ సత్యనారాయణ కార్యక్రమాలు నిర్వహిస్తు న్నారు. ఈ నేపధ్యంలో శుక్రవారం క్యాంపస్‌లో కొత్తగా రూపొందించబడి ఈ నెల 1 నుంచి అమలులోకి వచ్చిన మూడు క్రిమినల్ చట్టాలకు సంబంధించి ప్రత్యేక అవగాహన సదస్సును ఏర్పాటు చేసారు. మనకు పాత చట్టాలతో పాటు భారత ప్రభుత్వం మూడు కొత్త చట్టాలను స్వతహాగా రూపొందించి అమలు చేసిందని వాటిపై ప్రతి ఒక్కరికి అవగాహన ఉండాలని సొలిసిటర్ జనరల్ నరసింహాశర్మ అన్నారు. శుక్రవారం సొలిసిటర్ జనరల్ నరసింహాశర్మ తిరుపతి ఐఐటిని సందర్శించి క్రిమినల్ చట్టాల పై ప్రసంగించారు. భారతీయ న్యాయ సంహిత 2023, భారతీయ సాక్ష్యా అధినయం, భారతీయ సురక్ష సంహిత మూడు కొత్త చట్టాలపై లక్షణాలను వివరించారు. వీటిపై విద్యార్థి దశ నుంచే అవగాహన కల్గి ఉండాలని పిలుపు నిచ్చారు.

ఇది భారతీయ శిక్షాస్మృతి, 1860 క్రిమినల్ ప్రొసిజర్ కోడ్, 1970 స్థానంలో ఉందని, ఇండిన్ ఎవిడెన్స్ యాక్ట్ 1872ను కొత్త చట్టాల ద్వారా తీసు కొచ్చని మార్పుల గురించి తెలియజెప్పారు. కొత్త చటాలకు సంబంధించి విద్యార్థులకు వివరిస్తూ పాత చట్టాల స్థానంలో కొత్త చట్టాలు రూపొం దించబడ్డాయి. కొత్త చట్టాలతో ఒక్కొక్క అంశా నికి సంబంధించి వివరిస్తూ సమయా ను కూలంగా న్యాయం అందించటం జరుగు తుం దన్నారు. అంతేకాక పిల్లలు, మహిళలపై జరిగే నేరాలకు సంబంధించి ఆందోళన పెరిగింది.

# పరనిందలోమునిగి పరమాత్ముని ఆంతర్యాన్ని విస్మరిస్తున్నాం :హాఫీజే ఖుర్ ఆన్ రేహాన్

**శ్రీకాళహస్తి, జూలై 5 ప్రభాతవార్త** మనిషి పరమాత్ముని ఆంతర్యాన్ని విస్మరించి పరనిందలో మునిగి మానసిక ప్రశాంతాన్ని కొల్పోతున్నామని హాఫీజే ఖుర్ ఆన్ రేహాన్ సాహెబ్ అన్నారు. శుక్రవారం జామియా మస్‌జిద్‌లో జరిగిన ప్రత్యేక ప్రార్థనల సందర్భంగా ఆయన ఇస్లాం మతం వ్యాప్తికి మహమ్మద్ ప్రవక్త చేసిన కృషిని ఆయన ఆచరించిన విధి విధనాలను వివరించారు. మనిషికి సర్వాంతర్యామి అయిన అల్లాహ్ తన ఆరాధన కోసం సృష్టించాడని అయితే ఇహలోకంలో మనిషి జీవించుటకు సకల సౌఖ్యాలను అందించాడన్నారు. అయితే మనిషి సృష్టిలో తానే సర్వ శక్తుడని విర్రవీగిపోతున్నాడన్నారు. అయితే ఈ సృష్టిని నడుపుతున్నది సర్వాంతర్యామి అనే భావాన్ని విస్మరించి వ్యవహారిస్తున్నారన్నారు. అల్లాహ్‌మీద నమ్మకం, ఆతనే సృష్టిని నడుపుతున్నాడనే భావాన్ని విస్మరించటం వల్ల కష్టాలు, కన్నీళ్లు అనుభవిస్తున్నారన్నారు. అల్లాహ్ మీద నమ్మకం ఉండాలన్నారు. ఈ సృష్టిని పరిపాలించగల శక్తి ఒక్క అల్లాహ్ ఉందని ఆతనే సమాజాన్ని నడిపిస్తుడనే తాము నిమిత్తమాత్రులనే వాస్తవాన్ని గ్రహించాలన్నారు. ఇక మనిషి నిత్యం పరనిందలో సతమతమౌతున్నాడని ఈ విధానాన్ని విడనాడాలన్నారు. ఎవరైనా నేను అందరిక కన్నా తక్కువ అని భావిస్తాడో మనం ఎంత తెలుసుకున్నా ఎదుటి వారితో తక్కువే అనే భావం కల్గి ఉన్నపుడు జీవిత రహస్యాన్ని తెలుసుకోగల్గుతాడన్నారు.

# తిరుమల సమాచారం

## ఏడుకొండలస్వామికి ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తులతో రుచికర అన్నప్రసాదాలు



**ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:** నిత్యకల్యాణ చక్రవర్తి...కలియుగ ప్రత్యక్షదైవమ్ తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి భోజనప్రియుడుగా కూడా ఖ్యాతిచెందాడు. భక్తులు ప్రియంగా సమర్పించే ఆహారపదార్థాలను స్వామివారు ఇష్టంగా ఆరగిస్తారని విశ్వాసం ఉంది. అదే విశ్వాసంతో స్వామికి ఆలయంలో పరిచారకులు, అర్చకులు నిత్యం రుచిగా శుచిగా తయారుచేస్తున్న అన్నప్రసాదాలను స్వామివారు ఆరగించిన తరువాత భక్తులకు ప్రసాదంగా పంపిణీ చేస్తుంటారు. ఇందుకోసం తిరుమల తిరుపతి దేవస్థానమ్ ఆలయంలో నైవేద్యప్రసాదాల తయారీకి సేంద్రీయ పద్దతిలో ప్రకృతి వ్యవసాయంతో పండించి ఉత్పత్తిచేసిన ఆహారపదార్థాను వినియోగిస్తున్నారు. గత రెండేళ్ళుగా తిరుమల ఆలయంలో ఇదే విధానం అమలవుతోంది. నిత్యనైవేద్యం, ఇతర ప్రసాదాలు తయారీకి అవసరమైన 12 రకాల ఆహారపదార్థాల ఉత్పత్తులు బియ్యం, శనగలు, బెల్లం, కందిపప్పు, పెసలు, పసుపు, వేరుశనగ, మిరియాలు, ధనియాలు, ఆవాలు, చింతపండు, ఉద్దిపప్పు మార్కెటింగ్ చేసుకుంటున్నారు. ప్రకృతి వ్యవసాయం చేస్తున్న రైతుల ద్వారా రాష్ట్రరైతు సాధికారసంస్థ కొనుగోలుచేస్తే, ఆ సంస్థ నుంచి మార్క్‌ఫెడ్ కోనుగోలుచేసి తగిన విధంగా టిటిడికి సరఫరా చేస్తోంది. శ్రీవేంకటేశ్వర స్వామికి వైఖానస ఆగమోక్తంగా ఆనంద నిలయంలో మూడుపూటలా నివేదించే పలు రకాల నైవేద్య ప్రసాదాలను గోఆధారిత వ్యవ సాయంతో పండించిన పంటల ఆహారపదా ర్థాలతోనే తయారుచేసి నివేదిస్తు న్నారు. ఆలయంలోపల కట్టెలపొయ్యిమీదే నైవేద్యప్రసాదాలు అర్చకులు తయారుచేస్తారు. తయారుచేసిన పలురకాల అన్నప్రసాదాలు, ప్రసాదాలు 50రకాలకుపైగా నైవేద్యాలు అర్చకులు భక్తితో సమర్పిస్తుంటారు. ఈ నైవేద్యప్రసాదాలనే ఉదయం, మధ్యాహ్నం, సాయంత్రం వేళల్లో వెంకన్నను దర్శించుకున్న భక్తులకు పాలు, వెన్న, చక్కెర, అలాగే బెల్లంపొంగలి, చక్కెరపొంగలి, కదంబం, పులిహోర, నెయ్యిపొంగలి, దద్దోజనం, మిరియాల పొంగలి, చిన్న లడ్డులను అందిస్తుంటారు. వివిధ ఆర్జితసేవల్లో కూడా స్వామివారికి నైవేద్యంగా వడ, దోస, జిలేబీ, పెద్దలడ్డూలు, మురుకు, పెద్దవడ, అప్పం, పోలీలు, మేవా(పంచామృతం) ,శుద్ధన్నం, పాయసం ,నువ్వుల వంటి నైవేద్యప్రసాదాలు సమర్పణ భక్తితో జరుగుతుంది. ఇదేగాక స్వామివారికి ప్రకృతిసిద్దంగా దేశీయ గోవుల నుంచి సేకరించిన పాలు, వెన్న, నెయ్యిని స్వామివారి అభిషేకం, సుప్రభాత సేవలో వినియోగిస్తున్నారు. ఇందుకు తిరుమల, తిరుపతిలోని టిటిడి గోశాలల్లో దేశీయ గోవులను సంరక్షిస్తున్నారు. ఈ గోవుల నుంచి రోజువారీగా సేకరించిన 4వేల లీటర్ల పాలు, దానినుంచి సేకరించిన వెన్న, నెయ్యిని నైవేద్యంగా వినియోగిస్తున్నారు. రోజుకు తిరుమల ఆలయంతోబాటు ఉప ఆలయాల్లో, నైవేద్యాల తయారీకి 60కిలోల స్వచ్ఛమైన దేశీయ గోవు నెయ్యిని కూడా దేశీయగోవుల నుంచి సేకరిస్తున్నారు.

ఏటా టిటిడికి శ్రీవారి లడ్డూప్రసాదాల తయారీ కోసం 7వేల టన్నుల శనగలు, 896టన్నుల రెడ్‌గ్రామ్‌దాల్, 215 టన్నుల బ్లాక్‌గ్రామ్‌దాల్, 474టన్నుల బెల్లం, 54టన్నుల ధనియాలు, 25టన్నుల పసుపు, 237 టన్నుల సోనామసూరి బియ్యం ,22టన్నుల జీలకర్ర, 83టన్నుల ఎండు మిర్చి, 284టన్నుల పెసరపప్పు, 25టన్నుల శనగకాయలు అవసరం. టిటిడి ఇఒ జె. శ్యామలరావు స్వామివారికి ముప్పూటలా దిట్టం ప్రకారమే నైవేద్యం సమర్పించేందుకు పూర్తిస్థాయిలో చర్యలు తీసుకున్నారు.

## నవీముంబైలో శ్రీవారి ఆలయం పనులు వేగవంతం

### - ఎస్వీ ఉన్నతపాఠశాలలో మెరుగైన విద్యాబోధన

### - టిటిడి ఇఒ శ్యామలరావుతో రేమాండ్స్ అధినేత సింఘానియా



**తిరుమల, జులై 5 ప్రభాతవార్త ప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవమ్ శ్రీవేంకటేశ్వర స్వామి సేవలు, కైంకర్యాలను దేశ వాణిజ్యరాజధాని నవీముంబై వాసులకు చేరువచేయడానికి ఆలయాన్ని నిర్మిస్తున్నామని, ఈ పనులు వేగవంతం చేస్తామని రేమాండ్స్ గ్రూప్ సిఎండి గౌతమ్ హరి సింఘానియా తెలిపారు. ఇందుకోసం రేమాండ్స్ గ్రూప్ సంస్థలు పూర్తిసహాయ సహకారాలన్నందిస్తున్నాయన్నారు. నవీ ముంబైలో బాలాజీ మందిర్ నిర్మాణం, తిరుమల ఎస్వీ ఉన్నతపాఠశాలలో సింఘానియా ఎడ్యుకేషనల్ ట్రస్ట్ ద్వారా మెరుగైన విద్యాబోధన, అధునాతన పరికరాలు సమకూర్పు తదితర వాటిపై శుక్రవారం ఉదయం టిటిడి ఇఒ జె.శ్యామలరావు, రేమాండ్స్ అధినేత సింఘానియా సుదీర్ఘంగా చర్చించారు. ఉదయం తిరుమల శ్రీవారి అభిషేకసేవలో పాల్గొన్న సింఘానియా అనంతరం అతిధిగృహంలో టిటిడి ఇఒతో కలసి పలు అంశాలపై చర్చించారు. శ్రీవారి అభిషేకసేవలోపాల్గొన్న సింఘానియాకు వేదాశీర్వచనం అందజేసి,

టిటిడి ఆలయ అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు. దేశవ్యాప్తంగా ఉన్న భక్తులకు చేరువచేయడంలో భాగంగా ఆయా చోట్ల ఆలయాలను దాతల సహకారంతో తిరుమల తిరుపతి దేవస్థానమ్ నిర్మిస్తున్న విషయం విదితమే.

## 9,16 తేదీల్లో విఐపి బ్రేక్ దర్శనాలు రద్దు

### - ఆ రెండు రోజులు సిఫార్సు లేఖలు తేవద్దు

**తిరుమల, జులై 5 ప్రభాతవార్త ప్రతినిధి:** ఆణిమాసంలో కలియుగవైకుంఠవాసుడు తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామికి ఎంతో విశిష్టత ఉన్న ఆణివార ఆస్థానం నిర్వహించడంఆనవాయితీ. ఈ పర్వదినం ముందు మంగళవారం ఆలయంలో కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం చేపడతారు. ఈనెల9వతేదీ మంగళవారం వెంకన్న ఆలయంలో కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం ,16వతేదీ మంగళవారం ఆణివార ఆస్థానం జరగనుంది. ఈ రెండు ప్రత్యేక రోజుల్లో ఆలయంలో విఐపి బ్రేక్ దర్శనాలు రద్దుచేశారు. దీనికి ముందు సోమవారం 8వతేదీ విఐపి బ్రేక్ దర్శనాల సిఫార్సు లేఖలు తీసుకురావద్దని టిటిడి విజ్ఞప్తి చేసింది. అలాగే 15వతేదీ సోమవారం కూడా 16వతేదీ విఐపి బ్రేక్ దర్శనాలకు సంబంధించి సిఫార్సు లేఖలు స్వీకరించబోమని టిటిడి వెల్లడించింది. భక్తులు ఈ విషయాలను గమనించి టిటిడికి సహకరించాలని విజ్ఞప్తి చేసింది.

## భక్తులకు మెరుగైన సౌకర్యాలకు సేవలు :టిసిఎస్ ఛైర్మన్ చంద్రశేఖరన్

**తిరుమల, జులై 5 ప్రభాతవార్త ప్రతినిధి:** శ్రీవారి దర్శనార్థమ్ దేశవిదేశాలనుండి వస్తున్న భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు అవసరమైన సేవలందిస్తామని టాటా గ్రూప్ సంస్థల ఛైర్మన్ ఎన్,చంద్రశేఖరన్ తెలిపారు. ఇప్పటికే తమసంస్థ టిటిడిలో ఇతోధిక సేవలందిస్తున్నామన్నారు. శుక్రవారం వేకువజామున శ్రీవారి అబిషేకసేవలోపాల్గొన్న టిసిఎస్ ఛైర్మన్ స్వామివారి ఆశీస్సులందుకున్నారు. టిటిడి ఆలయ అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు. ఆయనతోబాటు టిసిఎస్ అధ్యక్షుడు రాజన్న ఉన్నారు.

# పరిశ్రమదారుల్లో నమ్మకాన్ని పెంపొందించేలా చర్యలు

## -ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖ అధికారులకు మంత్రి లోకేష్ ఆదేశం

**అమరావతి, జూలై 5, ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో ప్రస్తుతం ఉన్న ఐటి, ఎలక్ట్రానిక్స్ కంపెనీలతోపాటు కొత్తగా రావటానికి ఆసక్తి చూపే పరిశ్రమదారుల్లో నమ్మకాన్ని పెంపొందించటానికి అధికారులు చర్యలు చేపట్టాలని రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ ఆదేశించారు. ఉండవల్లిలోని నివాసంలో ఐటి అండ్ ఎలక్ట్రానిక్స్ శాఖల ప్రస్తుత స్థితి, కొత్త పరిశ్రమల ఏర్పాటుకు గల అవకాశాలపై శుక్రవారం సాయంత్రం మంత్రి సమీక్ష చేశారు. రాష్ట్రంలో కొత్తగా ఐటి, ఎలక్ట్రానిక్స్, పరిశ్రమలను ఆకర్షించటానికి మెరుగైన విధానాలతో నూతన ఐటి పాలసీని తీసుకురానున్నామని, ఇందుకోసం ఇన్వెస్టర్స్ ఫ్రెండ్లీ ప్రణాళికలు రూపొందించాలని సూచించారు. ఐటి, ఎలక్ట్రానిక్స్ రంగంలో పెట్టుబడుల పర్యవేక్షణకు గతంలో (2019కు ముందు) ఉన్న పోర్టల్‌ను మరింత మెరుగ్గా తీర్చిదిద్ది అందుబాటులోకి తీసుకురావాలని అన్నారు. విశాఖపటననంలో ఐటి పరిశ్రమల ఏర్పాటుకు అందుబాటులో ఉన్న ప్లగ్ అండ్ ప్లే ఇన్ ఫ్రాస్ట్రక్చర్‌పై నివేదిక ఇవ్వాలనిఅధికారులను కోరారు. అదేవిధంగా విశాఖ, పరిసరాల్లో కొత్తగా పరిశ్రమలు ఏర్పాటు చేసేందుకు ఆసక్తి చూపే పరశ్రమదారులకు ఏ మేరకు భూమి అందుబాటలో ఉందో పూర్తి వివారలతో నివేదిక ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. ఐటి, ఎలక్ట్రానిక్స్ రంగ పరిశ్రమదారులతో సమావేశమై వారి సమస్యలు, అవసరాలను తెలుసుకుని పరిష్కరించాలని, పారిశ్రామికవేత్తలతో స్నేహపూర్వకంగా వ్యవహరించాలని అన్నారు. ఈ సమావేశంలో ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల కార్యదర్శి కోన శశిధర్, జెడి (ప్రమోషన్స్) సూర్జిత్ సింగ్, ఆంధ్రప్రదేశ్ ఇన్నోవేషన్ సొసైటీ సిఇఒ ఆనిల్‌కుమార్, ఎపిటా జనరల్ మేనేజర్ విజయకాంత్ తదితరులు పాల్గొన్నారు.



శుక్రవారం ఉండవల్లిలో సమీక్షా సమావేశంలో మంత్రి లోకేష్

MUNICIPAL CORPORATION :: TIRUPATI

The Commissioner, Municipal Corporation, Tirupati invites Tender on e-Procurement platform from the "eligible contractors" for the following Works.

| IFBNo. | Name of the work | No of Works | ECV amount in Rupees in Crores |
|---|---|---|---|
| IFB No: 01 to 15/MP lads & GEN/24-25/To, Date:-07-2024 | Construction of Community Hall, Providing Street lighting, Repairs and Rennovation, Laying of 160 mm dia HDPE water pipeline, Providing Cement Concrete Ramp and Purchase of A4 Paper Bundles. | 15 Works | 107.61 |
| Total | | 15 Works | 107.61 |

" For particulars please contact Municipal Engineer during office working hours(or) see e- Procurement market place: https://tender.apeprocurement.gov.in

Sd/-xxxx
Commissioner
Municipal Corporation, Tirupati.

వార్త

అవినీతికి పాల్పడే వారికి చివరకు మిగిలేది ఆవేదనా, అవమానాలే.

-సి. సిమ్సన్

# 'కల్తీ' కాపలాదారులపై చర్యలేవి?

మానవుడికే కాదు పశుపక్ష్యాదులకు ఆరోగ్యానికి సంకటంగా మారుతున్న కల్తీని నిరోధించేందుకు పాలక పెద్దలు చేస్తున్న ప్రయత్నాలు ఏ మాత్రం ఫలించడం లేదు. దేశంలో రానురాను కల్తీ పెరిగిపోతున్నది. తాగే నీటిలో కల్తీ, పప్పులో కల్తీ, ప్రాణాపాయం నుండి కాపాడే మందుల్లో కల్తీ, చివరకు పౌష్టికాహారంగా వయసుతో ప్రమేయం లేకుండా పసిపిల్లల నుండి వృద్ధుల వరకు సేవించే పాలల్లో కల్తీ. అదీ ఇది అని తేడా లేకుండా మొత్తం కల్తీమయంగా మారిపోతున్నది. మనిషి మనుగడనే ప్రశ్నార్థం చేసే సూచనలు కన్పిస్తున్నాయి. తాజాగా హైదరాబాద్ నగరంలో భారీ ఎత్తున నకిలీ, నాసిరకం మందులు గురువారం పట్టుబడ్డాయి. ఏకంగా నకిలీ ఔషధాలు తయారు చేసే కర్మాగారాన్నే సైబరాబాద్‌పోలీసులు డ్రగ్‌కంట్రోల్ విభాగం అధికారులు మూకుమ్మడిగా దాడులు చేసి ఈ నకిలీ ఔషధాలను తయారుకు ఉపయోగిస్తున్న ముడిసరుకులతో పాటు యంత్రాలను కూడా స్వాధీనం చేసుకొని నిందితులును అదుపులోకి తీసుకున్నారు. దాదాపు యాభై లక్షల రూపాయల విలువ కలిగిన ఈ నకిలీ మందులు మార్కెట్లోకి పోయి ఉంటే ఎన్నివేల మంది ఆరోగ్యాలను హరించి ఉంటాయో. అంతేకాదు ఎంతకాలం నుంచి ఈ కర్మాగారం నడుస్తున్నదో, ఎన్ని కోట్ల రూపాయల నకిలీ మందులు మార్కెట్లోకి వెళ్లాయో చెప్పలేని పరిస్థితి. సరఫరా అవుతున్న నకిలీ నాసిరకం మందుల్లో పదిశాతం కూడా పట్టుబడడం లేదనేది అందరికీ తెలిసిందే. ఇంత ప్రమాదకరంగా మారుతున్నా, పొగ మంచులా అంతటా విస్తరించినా అడిగేవారు, అడ్డగించేవారు కరవైపోతున్నారు. ఒకరకంగా చెప్పాలంటే అవినీతికి, కల్తీకి అవినాభావ సంబంధం ఉంది. పెరుగుతున్న అవినీతికి రెట్టింపు స్థాయిలో కల్తీ విస్తరిస్తుంది. దీనిని అరికట్టేందుకు ఎన్నో చట్టాలున్నాయి. ఆ చట్టాలు అమలు చేసి కల్తీ జరగకుండా నిరోధించేందుకు దేశవ్యాప్తంగా లక్ష లాది మంది అధికారులు ఉన్నారు. ఇది మూడోకంటికి తెలియకుండా జరగడం లేదు. బహిరంగ రహస్యమే. అనేక హోటళ్లలో కల్తీ ఇష్టానుసారంగా చేస్తున్నారు. కల్తీ అడ్డుకట్ట ప్రమాణాల చట్టం 2006 తీసుకువచ్చినా అమలు విషయంలో పట్టించుకునేవారు లేరు. అది ఎన్నో ప్రమాదాలను ఉద్దేశిస్తున్నది. భారత ఆహార భద్రత ప్రమాణాల ప్రాధికార సంస్థ ఎఫ్ఎస్ఎస్ఎ అమలు గూర్చి దాదాపు మరిచిపోయారనే చెప్పొచ్చు. మార్కెట్లో విక్రయించే ఆహార పదార్థాల తయారీకి ఎఫ్ఎస్ఎస్ఎ అనుమతి తప్పనిసరి. కానీ వ్యాపార సంస్థలేవీ అనుమతులు తీసుకోవడం లేదు. అలాగే ఎన్నో చట్టాలను పట్టించుకోవడం లేదు. 1947 వంటనూనెల నియంత్రణ చట్టం, 1955 నిత్యావసర సరుకుల నియంత్రణ చట్టం, 1992పాల ఉత్పత్తుల నియంత్రణ చట్టం అమలుకు నోచుకోవడం లేదు. అన్నింటికంటే ముఖ్యంగా 1954 నాటి ఆహార కల్తీ నిరోధక చట్టాన్ని పూర్తిగా మరిచిపోయారనే చెప్పొచ్చు. ఇక్కడా అక్కడా అనికాదు దేశవ్యాప్తంగా ఈ కల్తీ విజృంభించిపోతున్నది. ఈకల్తీ ద్వారా రకరకాల రుగ్మతలకు గురవుతున్నారు. ముఖ్యంగా గుండె, నరాలు, ఎముకలు, మూత్రపిండాలు, మెదడు, చర్మసంబంధిత సమస్యలు విస్తరిస్తున్నాయి. కల్తీకాటుకు యేటా ప్రపంచ వ్యాప్తంగా దాదాపు డెబ్భైలక్షల మంది వరకు రకరకాల వ్యాధుల బారినపడుతుంటే అందులో ఐదు లక్షల మందిపైగా మరణిస్తున్నట్లు చెప్తున్నారు. అన్నింటికంటే బాధాకరంగా ఇలా మరణించిన వారిలో ముప్ఫైశాతానికి మించి ఐదేళ్లలోపల ఉన్నబాలబాలికలే. ఇక పాలల్లో కల్తీ ఇటీవల కాలంలో బాగా పెరిగిపోయినట్లు చెప్తున్నారు. డిమాండ్‌కు తగినట్లు ఉత్పత్తి లేకపోవడంతో ఆ వ్యత్యాసాన్ని పూడ్చేందుకు రకరకాల మార్గాల్లో కృత్రిమ పాలను తయారు చేస్తున్నారు. చక్కెర, ఉప్పు, గంజిపొడి, బియ్యం పిండి, యూరియా, గ్లూకోస్, హైడ్రో జిన్ పెరాక్సైడ్, కాస్టిక్‌సోడా, వంటసోడా, డిటర్జెంట్, మైలమన్ పొడి, నూనె తదితర పదార్థాలతో కల్తీ పాలను తయారు చేస్తున్నారు. ఈ కల్తీపాలను తాగితే అజీర్తి సమ స్యలతో ప్రారంభమై కడుపునొప్పితోపాటు మూత్రపిండా లు, కాలేయం, నాడీ వ్యవస్థపై ప్రభావం పడుతుందని వైద్యనిపుణులు హెచ్చరిస్తున్నారు. రసాయనికాలతో కూడిన పాలు దీర్ఘకాలం తీసుకుంటే కేన్సర్ వచ్చే అవకాశం కూడా ఉందంటున్నారు. ఇలాంటి ఎన్నో కారణాలతో పాలు కల్తీ అయిపోతున్నాయి. ఈ పాల ద్వారా చేసే రకరకాల తీపిపదార్థాలు కూడా కలుషితమైపోతున్నాయి. భారతదేశానికి సంబంధించి ఎన్నో సందర్భాల్లో సర్వోన్నత న్యాయస్థానం కల్పించుకున్న పరిస్థితులు కూడా ఏర్పడ్డాయి. దేశ ప్రజలకు విక్రయించే పాలల్లో అరవై శాతంపైగా కల్తీయేనన్న వాస్తవాన్ని సాక్ష్యాత్తు జాతీయ ఆహార భద్రతా ప్రమాణాల మండలి ఏనాడో వెల్లడించింది. అప్పట్లో దేశంలో వివిధప్రాంతాల్లో తనిఖీ నిర్వహిస్తే అధిక శాతం కల్తీ బయటపడింది. ఇలాంటి సందర్భాల్లో సర్వోన్నత న్యాయస్థానం కల్పించుకొని ఇంత పెద్ద సమస్యపై పాలకులు ఏం చేస్తున్నారో చెప్పమంటూ నిలదీసి అడిగింది. ఈ దురాగాతాలను నివారించడంలో విఫలమ వుతున్న అధికారగణంపై ఎలాంటి చర్యలు తీసుకుంటు న్నారంటూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను సుప్రీంకోర్టు ప్రశ్నిం చిన సందర్భాలున్నాయి. ఇప్పటికైనా పాలకులు కల్తీ విష యంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాల్సిన అవసరం ఉంది. కొత్తచట్టాల సంగతి దేవుడెరుగు. ఉన్న చట్టాలను త్రికరణ శుద్ధిగా అమలు చేసేందుకు ప్రయత్నం చేయాలి. దీంట్లో మాముళ్ల కోసమో అలక్ష్యంతోనో లేక ఇతర కారణాలతోనో ఈ కల్తీని నిరోధించడంలో విఫలమవుతున్న అధికారులపై పటిష్టమైన చర్యలుతీసుకోవాల్సిన అవసరం ఉంది.



మనలో చాలా మందికి ఏమీ తెలియదు. తెలిసిన కొద్దిపాటి జ్ఞానంతో మనల్ని మనం గొప్పగా ఊహించుకుంటాం. ఇదే మన అజ్ఞానం.

సోక్రటీస్



ఒక గొప్ప జాతిగా మారాలనుకున్న దేశ ప్రజలకు సామూహిక క్రమశిక్షణ అన్నది అత్యావశ్యకమైన నిబంధన.

మహాత్మాగాంధీ

## ప్రజావాక్కు



### అజ్ఞానం, అహంకారం, అలసత్వంతో విషాదం

ఉత్తరప్రదేశ్ హత్రాస్‌జిల్లాలో ఒక స్థానిక మత గురువు బోలే బాబా నిర్వహించిన ఒక సభలో తొక్కిసలాట జరిగి 121మంది మృతి చెందారని, 300మంది గాయపడ్డారని వచ్చిన వార్త తీవ్రంగా కలిచివేసింది. ఇది నివారింపదగ్గ పెనువిషాదం. ఏ కార్యక్రమంలోనైనా అదుపుతప్పిన రద్దీ ఏర్పడితే ఆస్థాయిలో ప్రమాదం కూడా పొంచి ఉంటుంది. అలాంటి ప్రమాదాల్ని జరగకుండా నివారించడానికి పలు మార్గదర్శకాలున్నాయి. వాటినిపాటించాల్సిన నిర్వాహకుల్లో ఏంకాదులే అన్న అహంకారం, పాటించేటట్లు చూడాల్సిన అధికారుల్లోఅలసత్వం ఏదిఎటొచ్చినా నష్టపోయేది మేమేకదా అనితెలియాల్సిన ప్రజల్లోఅజ్ఞానం ఇవన్నీకలిసి అమాయకప్రాణాలుగాలిలో కలిసిపోయాయి. ఈఘోరానికిప్రభుత్వమే బాధ్యతవహించాలి. నిర్వాహకుల్నిశిక్షించాలి.

-డా.డి.వి.జి.శంకరరావు, పార్వతీపురం

### చిరుతల బాధ తొలగించాలి

ఇటీవలకాలంలో తిరుమల కొండ మెట్ల దారిలో చిరుతల సంచారం ఎక్కువైంది. స్వామిని దర్శించుకోవడానికి భక్తులు తిరుపతికి వచ్చిమెట్ల దారిగుండా తిరుమలకు చేరుకొని మొక్కులు తీర్చుకుంటారు. ప్రశాంతంగా దైవదర్శనం చేసుకోవాలనే కోరిక ప్రతి ఒక్కరిలో ఉంటుంది. ఈ మధ్య కాలంలో కాలినడక మార్గంలో చిరుతలసంచారం ఎక్కువైంది. అటవీ శాఖ అధికారులు బంధించి జూపార్క్‌కు తరలించినా అడపాదడపా మరల వస్తూనే ఉన్నాయి. భక్తులకు రక్షణ ఏది? కొండపై చిరుతల సంఖ్యను తగ్గించాలి.

-సరికొండ రవిప్రకాశ్‌రాజు, సూర్యాపేటజిల్లా

### ఫీజులు తగ్గించాలి

నేడు పోటీప్రపంచంలో కార్పొరేట్ విద్యాకీలకంగా మారింది. పిల్లల భవిష్యత్తు మంచిగా ఉండాలని తల్లిదండ్రులు అప్పులు చేసి చదివిస్తున్నారు. దాని చనువుగా తీసుకుని ప్రైవేట్ స్కూల్ కాలేజీలు లక్షలలో ఫీజులువసూలు చేస్తున్నారు. దీంతో చిరువ్యాపారులు, దినసరి కూలీలు ప్రైవేట్ ఉద్యోగులువంటి వారు తమ పిల్లలకు నాణ్యమైన విద్య అందించడానికి ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నారు. వీటిని దృష్టిలోపెట్టుకుని ప్రైవేట్ స్కూల్ కాలేజ్‌లలో ఫీజులను నియంత్రించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి.

-మిద్దె సురేష్, నాగర్ కర్నూల్‌జిల్లా

### ప్రత్యామ్నాయం చూపాలి

ప్రతియేటా ప్రపంచవ్యాప్తంగా 80 లక్షలమంది పొగాకు బారిన పడి మరణిస్తున్నారు. ప్రపంచంలో కేన్సర్‌ద్వారా మరణిస్తున్న వారిలో 25 శాతం మందికి పొగాకు కారణం అవుతోంది అని ఇటీవలే ఐక్యరాజ్యసమితి తాజా గణాంకాలు వెల్లడిస్తున్నాయి. విస్తృతమైన సోషల్ మీడియా, స్ట్రీమింగ్ ప్లాట్‌ఫారమ్ ప్రచారాల ద్వారా యువకులు పొగాకుఉత్పత్తుల ఆకర్షణకుఎక్కువగా గురవుతున్నారు. ఇది వారి ఆరోగ్యానికి ముప్పుగా పరిణమించింది. చాలా దేశాలలో 13-15 ఏళ్ల వయస్సుగల పిల్లలు పొగాకు, నికోటిన్ ఉత్పత్తులను ఉపయోగిస్తున్నారని ఆయా దేశాలు సర్వేలు చెపుతున్నాయి. పొగాకుపరిశ్రమ కూడా యువతే లక్ష్యంగా రకరకాల ఉత్పత్తులను మార్కెట్‌లోకి తెస్తోంది. పరిస్థితి తీవ్రతను గమనించిన భారత్‌సహ అనేక దేశాలు బహిరంగ ప్రదేశాల్లో పొగతాగడాన్ని నిషేధించాయి. ధూమపాన వ్యసనం, ఇతరత్రా పొగాకు ఉత్పత్తుల వినియోగం ఉచ్చునుంచి బాధితుల్ని బయటపడేయడం ఎంత ముఖ్యమో పొగాకు రైతుల్ని ప్రత్యామ్నాయ పంటల సాగువైపు మళ్లించడం అంతే కీలకం.

-సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

### డ్రెయిన్లు బాగు చేయించాలి!

ఈ నెలలో వానలు సమృద్ధిగా పడతాయని వాతావరణ శాఖ ఇప్పటికే సమాచారం ఇచ్చిన నేపథ్యంలో ప్రభుత్వం యుద్ధ ప్రాతిపదికన నగరాలు, పట్టణాలు, పల్లెల్లో వర్షపు నీరు ఎక్కడా నిలిచిపోకుండా డ్రెయిన్లు బాగు చేయించాలి. రాష్ట్రమంతా డ్రెయిన్లు వ్యర్థపదార్థాలతో నిండిపోయిన దుర్భర పరిస్థితి నెలకొంది. అధికారులు ఏమాత్రం అలసత్వం చూపినా ప్రజాజీవనంపై తీవ్ర ప్రభావం చూపుతుంది. ఇప్పటికే సీజనల్ వ్యాధులతో ప్రజలు అల్లాడుతున్నారు. పాలనలో కొంత మార్పు కనపడుతున్నా పారిశుద్ధ్య చర్యలు మరింత వేగవంతం కావాలి.

-గరిమెళ్ల రామకృష్ణ, ఏలూరు, ఏలూరుజిల్లా

### పరిష్కారం చూపాలి

ఆంధ్రప్రదేశ్‌లోని ఎమ్మెల్యేలు ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించడం కోసం తమ ఇళ్లవద్ద, ఆఫీసుల వద్ద ప్రతీ గురువారం ఒక కౌంటర్‌పెట్టి ప్రజా సమస్యలు స్వీకరించి వాటిని ఆన్‌లైన్ చేసి అర్జీలు ఇచ్చిన వారికి అకనాలెడ్జ్‌మెంటు ఇచ్చి ప్రజాసమస్యలు పరిష్కరించేందుకు కృషి జరపాలి. నెలకోమారు అధికారులతో సమీక్షలు జరిపి ప్రజా సమస్యలు పరిష్కరించినప్పుడే పాలకులపై నమ్మకం ఏర్పడుతుంది. ఈ

-శీరాపు శ్రీనివాసరావు, విజయనగరం జిల్లా

**ఎడిట్ పేజీకి..**

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు e-mail: editpage@vaartha.com

# మిస్టరీగానే మిస్సింగ్ కేసులు

**ఆకస్మికంగా ఎవరైనా అదృశ్యమైతే నెలల తరబడి, యేళ్ల తరబడి ఆచూకీ తెలియకపోతే ఆ కుటుంబం అనుభవిస్తున్న నరకయాతన మాటల్లో వర్ణించలేం. చనిపోయారో, బతికి ఉన్నారో తెలియదు. బతికి ఉంటే ఎలా ఉన్నారు? ఎలాంటి కష్టాలు అనుభవిస్తున్నారు? తిరిగి వస్తారా? రారా? తదితర ఆలోచనలతో కుటుంబం అనుభవించే మానసిక క్షోభ వర్ణనాతీతం. కొన్ని కుటుంబాలు గుడులు, గోపురాల చుట్టూ తిరుగుతుంటాయి. కనిపించిన ప్రతి స్వామీకి బాబాకు మొక్కుతుంటారు. అంజనం వేసి జాడ చెప్పేవారి ఆచూకీ తెలుసుకొని ఆశ్రయిస్తున్నారు. ఆ బాబాలు చెప్పేదంతా అమలు చేస్తున్నారు. దీనికి ఎంత డబ్బు ఖర్చు చేస్తున్నారో చెప్పలేం.**

దామెర్ల సాయిబాబ

దేశంలో రోజురోజుకు పెరిగిపోతున్న మిస్సింగ్ కేసుల పట్ల సర్వత్రా ఆందోళన వ్యక్తమవుతున్నది. ఈ కేసుల దర్యాప్తులో అధికారులు అంతగా శ్రద్ధచూపడం లేదనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. వీటిపై పటిష్టమైన చట్టం లేకపోవడం కూడా మరో కారణంగా చెప్తున్నారు. అదృశ్యమైన వారిలో అధికసంఖ్యలో పిల్లలు, మహిళలు ఉండడం తీవ్ర ఆందోళన కలిగిస్తున్నది. గత మూడేళ్లలో పది లక్షల అరవై వేల మందివరకు మహిళలు అదృశ్యమయ్యారని గతయేడాది జులైలో కేంద్ర హోంశాఖ సహాయమంత్రి రాజ్యసభలో వివరించారు. ఒక గౌరవ సభ్యుడి ప్రశ్నకు సమాధానం ఇస్తూ విస్తుపోయే విషయాలు వెల్లడించారు. జాతీయ నేరరికార్డుల బ్యూరో గణాంకాలప్రకారం దేశవ్యాప్తంగా మూడేళ్లలో రెండు లక్షల ఇరవైఒక్కవేల మంది మహిళలు, బాలికలు అదృశ్యం కాగా, తెలంగాణలో ముప్పైనాలుగువేల నాలుగు వందల మంది మహిళలు, ఎనిమిదివేల మంది బాలికలు అదృశ్యమయ్యారు. ఆంధ్రప్రదేశ్‌లో ఇరవైరెండువేల రెండు వందల డెబ్భైఎనిమిది మంది మహిళలు, ఏడువేల తొమ్మిది వందల మంది బాలికలు అదృశ్యమైనట్లు వెల్లడించారు. యేడాది యేడాదికి ఈ అదృశ్యాల సంఖ్య పెరిగిపోతున్నది. 2015-16 మధ్యకాలంలో బాలల అదృశ్య ఘటనలు పదహారు శాతం పెరిగినట్లు రికార్డులే వెల్లడిస్తున్నాయి. అయితే కేంద్ర మంత్రి రాజ్యసభలో వివరించిన వివరాలను విభేదిస్తూ ఆనాటి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పోలీసు డైరెక్టర్ జనరల్ రాజేంద్రనాథ్ రెడ్డి వివరణ ఇచ్చారు. అదృశ్యమైనవారిలో అధికశాతం తిరిగి వస్తున్నారని, వారు అలా తిరిగి వచ్చిన విషయాన్ని బాధిత కుటుంబాలు పోలీసులకు తెలియచేయక పోవడంవల్లనే రికార్డుల్లో అదృశ్యాల సంఖ్య పెరిగిపోతున్నదని వివరించారు. ఆ అంకెలు అంతగా వాస్తవం కాకపోయినా నలభైశాతం మంది మాత్రం తిరిగిరావడం లేదని అధికారులు కూడా అంగీకరిస్తున్నారు. అదృశ్యమైన వారిలో కొందరు చిన్నారులు అక్రమరవాణా ముఠా చేతికి చిక్కుతుండగా, మరికొందరు వ్యభిచారకూపాల్లో మగ్గిపోతున్నారు. మధ్యప్రదేశ్‌లో అన్ని రాష్ట్రాలకంటే ఎక్కువగా మహిళలు అదృశ్యమైనట్లు గణాంకాలు స్పష్టం చేస్తున్నాయి. 2021 నుంచి 2024 వరకు మూడేళ్ల మధ్యకాలంలో ముప్పైఒక్కవేల మంది మహిళలు, బాలికలు అదృశ్యమైనట్లు కాంగ్రెస్ ఎమ్మెల్యే మాజీ హోంమంత్రి బాలాబచ్చన్ అడిగిన ప్రశ్నకు రాష్ట్ర శాసనసభలో వివరాలు వెల్లడయ్యాయి. మధ్యప్రదేశ్‌లో సగటున రోజుకు ఇరవై ఎనిమిది మంది మహిళలు, ముగ్గురు బాలికలు అదృశ్యమ వుతున్నట్లు ఆ గణాంకాలు స్పష్టం చేస్తున్నాయి. ఈ అదృశ్యమైన కేసులను చేధించడంలో పోలీసులు అంత శ్రద్ధ చూపడం లేదనే వాదనలకు జరుగుతున్న సంఘటనలు బలం చేకూరుస్తున్నాయి. పరిస్థితి తీవ్రతను అర్థంచేసుకున్న దేశంలోని అనేక న్యాయస్థానాలు సంబంధిత అధికారులకు ఆదేశాలు ఇచ్చిన సందర్భాలు కూడా ఉన్నాయి. కోర్టులు జోక్యం చేసుకున్నప్పుడు పోలీసులు ఆగమేఘాలపై ప్రత్యేకబృందాలతో దర్యాప్తు తప్పిపోయిన వారిని న్యాయస్థానాల్లో హాజరుపరిచిన సంఘటనలు కూడా ఎన్నోఉన్నాయి. అలాగే మొన్న కాకినాడ జిల్లాలో ఒక బాలిక అదృశ్యమైంది. ఆమె కుటుంబ సభ్యులు ఎందరిచుట్టు తిరిగినా, ఎన్ని విజ్ఞ ప్తులు చేసినా ఫలితం లేకుండాపోయింది. ఈ విషయాన్ని ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ ముఖ్యమంత్రి పవన్‌కళ్యాన్ దృష్టికి తీసుకువెళ్లడంతో ఆయన సంబంధిత అధికారులకు స్పష్టమైన ఆదేశాలు ఇవ్వడంతో హుటాహుటిన ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి దర్యాప్తు చేయడంతో ఆ అమాయక బాలిక జమ్మూలో ఉన్నట్లు పోలీసులు గుర్తిం చారు. తీసుకువచ్చే ఏర్పాట్లు చేస్తున్నారు. దీంతో న్యాయ స్థానాలైనా లేక అధికారంలో ఉన్న పెద్దలైనా

## ఒక్క మాట

పట్టించుకుంటే తప్ప ఫలితంఉండదనే విశ్వాసం సామాన్యుల్లో రానురాను పెరిగిపోతున్నది. కోటి ఆశలతో అల్లారు ముద్దుగా పెంచుకుంటున్న చిన్నారులు ఆకస్మికంగా అదృశ్యమైతే కన్నవారి క్షోభ మాటలకు అందదు. అలాగే ఇంటి ఇల్లాలో, ఇంటి పెద్దో మిస్సయితే ఆ కుటుంబమంతాఎంతటి దుఃఖ సముద్రంలో మునిగిపోతుం దో వేరే చెప్పక్కర్లేదు. తమ బిడ్డలు, కుటుంబ సభ్యులు ఎక్కడఎటువంటి అవస్థలు పడుతున్నారనే ఆందోళన వారిని నిరంతరం కలచివేస్తూ గుండెలను పిండివేస్తూనే ఉంటుంది. దేశవ్యాప్తంగా ఎన్నోవేల కుటుంబాలు కళ్లల్లోఒత్తులు పెట్టుకుని ఎదురు చూస్తున్నాయి. అనారోగ్యంతోనో, ప్రమాదంలోనో, లేక ఇతర కారణాలతో మరణిస్తే బాధఉంటుంది. కానీ కాలంగడిచే కొద్దీ రోజువారీ కార్యక్రమాల్లో నిమగ్నంకావడం, ఇతరపనుల ఒత్తిడితో క్రమేపీ ఆ బాధను మరిచి పోతారు. ఆ వ్యక్తి లేని లోటును పూర్తిగా మరచిపోతారని చెప్పలేంకానీమృతిచెందిన వ్యక్తులకు సంబంధించిన జ్ఞాపకాలను అప్పుడప్పుడు నెమరవేసుకుంటూనే ఉంటారు. కొన్నివర్గాల్లో అయితే చనిపోయిన రోజును గుర్తుంచుకొని తిథిలాంటి కార్యక్రమాలు పిండప్రదానం వంటివి చేస్తుంటారు. ఇంకొందరు ప్రముఖులు, రాజకీయ నాయకులు తదితరులు అయితే వర్ధంతి కార్యక్రమాల పేరున సభలు, సమావేశాలు పెట్టివారి తీపిజ్ఞాపకాలను గుర్తు చేసుకుంటారు. కానీ ఆకస్మికంగా ఎవరైనా అదృశ్యమైతే నెలలతరబడి, యేళ్లతరబడి ఆచూకీ తెలియకపోతే ఆ కుటుంబం అనుభవిస్తున్న నరకయాతన మాటల్లో వర్ణించలేం. చనిపోయారో, బతికి ఉన్నారో తెలియదు. బతికి ఉంటే ఎలా ఉన్నారు? ఎలాంటి కష్టాలు అనుభవిస్తున్నారు? తిరిగి వస్తారా? రారా? తదితర ఆలోచనలతో కుటుంబం అనుభవించే మానసిక క్షోభవర్ణనాతీతం. కొన్ని కుటుంబాలు గుడులు, గోపురాలచుట్టూ తిరుగుతుంటాయి. కనిపించిన ప్రతి స్వామీకి బాబాకు మొక్కుతుంటారు. అంజనం వేసి జాడ చెప్పేవారి ఆచూకీ తెలుసుకొని ఆశ్రయిస్తున్నారు. ఆ బాబాలు చెప్పేదంతా అమలు చేస్తున్నారు. దీనికి ఎంత డబ్బు ఖర్చుచేస్తున్నారో చెప్పలేం. పోలీసుల దృష్టికి రాని కేసులు కూడా ఎన్నో ఉన్నాయి. కొన్ని కారణాలతో పోలీసులకు ఫిర్యాదు చేయడానికి వెనుకంజ వేస్తున్నారు. ముఖ్యంగా యువతులు అదృశ్యమైనప్పుడు తమ కుటుంబగౌరవప్రతిష్టలకు ఎక్కడభంగం కలుగుతుందోననే భయం వారిని పక్కవారికి కూడా తెలియకుండా జాగ్రత్తపడుతున్న సంఘటనలు ఎన్నో ఉన్నాయి. పోయిన యువతి తిరిగివచ్చినా వివాహం, తదితర విషయాల్లో సమస్యలు వస్తాయని, రాకపోయినా మిగిలిన వారికి పెళ్లి సంబంధాలు కుదరడంలో ఇబ్బందులు ఉంటాయని నోరు విప్పలేకపోతున్నారు. ఇలాఎన్నో కేసులు నమోదు కావడం లేదు. నమోదు అయిన కేసులను కూడా పోలీసులు అంతగా పట్టించుకోవడంలేదు. వారికున్న పనుల ఒత్తిడి, ప్రాధాన్యత దృష్ట్యా వీటిపైదృష్టి సారించలేకపోతున్నారు. అసలే సిబ్బంది కొరతతో ఉన్న పోలీసు విభాగానికి నేరాల తోపాటు ముఖ్యంగా అన్నింటికంటే మించి విఐపి భద్రత లాంటికార్యక్రమాలు పెరగడంతో వీటిపై శ్రద్ధచూపడంలేదు. అయితే ఎవరైనా విఐపినో లేక వారి కుటుంబ సభ్యుల్లో మిస్ అయినప్పుడుమాత్రం పట్టించుకుని దర్యాప్తు చేస్తున్న ట్లు కన్పించినా ఫలితాలు రావడం లేదు. సీనియర్ కాంగ్రెస్‌నాయకుడు జి వెంకటస్వామి మనవడు వికాస్‌అదృశ్యమై న కేసులో రాష్ట్రపోలీసులు ఆనాడు ప్రతిష్టాకరంగా తీసుకున్నారు. ఆ తర్వాత ఆకేసును సిబిఐకి అప్పగించారు. అయినా ఇప్పటికీ ఆ బాలుని ఆచూకీ కనుక్కోలేకపోయారు. ట్రాన్స్‌పోర్టు విభాగంలో అడిషనల్ కమిషనర్‌గా పదవీ విరమణ చేసిన సైదులు ఇంటినుండివెళ్లి అదృశ్యమయ్యాడు. ఆయనకుటుంబ సభ్యులు కాళ్లకు బలపం కట్టుకొని అప్పటి హోంమంత్రి, ముఖ్యమంత్రి, ఉన్నతాధికారుల చుట్టూతిరిగినా ఇప్పటికీ ఆచూకీ లేదు. అంతకుముందు కరీంనగర్ జిల్లాలో ఒక పోలీ సు సబ్‌ఇన్‌స్పెక్టర్ తన కుమారుడితోసహా అదృశ్యమైపోయా డు. ఇలా ఎందరో అదృశ్యమయ్యారు. ఇప్పటికీ అదృశ్యాలు నిత్యం జరుగుతూనేఉన్నాయి. ఆ కుటుంబాలు అనుభవిస్తున్న బాధవర్ణనాతీతం. భర్త బతికి ఉన్నాడో లేదో చెప్పలేరు. ముత్తైదువుగా ఉండాలో లేదో తెలియని అయోమయం. ఏ శుభకార్యాలకు వెళ్లినా అవమానాలు తప్పవు. ఇవన్నీ ఒకరోజు కాదు, రెండు రోజులుకాదు యేళ్ల తరబడి వేలాది కుటుంబాలు అనుభవిస్తున్న మానసిక వేదన ఎలా ఉంటుందో వేరే చెప్పక్కర్లేదు. ఇక అదృశ్యమైన వ్యక్తికిసంబంధించి వారసత్వపు హక్కుల ధృవీకరణ పత్రం పింఛన్ లాంటివి అంత సులభంగా రావు. చట్టప్రకారం ఏడు సంవత్సరాలు ఎదురుచూడాల్సిందే. ఇప్పటికైనా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఈవిషయంలో శ్రద్ధ చూపాలి. అవసరమైతే చట్టంలో మార్పులు చేసి మరింత పదును పెట్టాలి. పోలీసు శాఖలో దీనికో ప్రత్యేక సెల్ ఏర్పాటు చేయాలి. ●

# మత్తుకు బానిసలవుతున్న యువత!

మోటె చిరంజీవి

గంజాయి మత్తుకు పల్లె యువత చిత్తు అవుతోంది. పట్టణ, మండల సరిహద్దు గ్రామాలతోపాటు గ్రామాల్లోని శివారు ప్రాంతాలు, పడావుపడిన భూముల్లో, పాడుపడ్డ బావుల సమీపాల్లో, చెరువుగట్టుల వద్ద అడ్డాలుగా మార్చుకుని గంజాయి, బోనోఫిక్స్ ఇతర మత్తుపదార్థాలను సేవిస్తున్నారు మత్తు ప్రేమికులు. వాట్సాప్‌లో ప్రత్యేక గ్రూపులు క్రియేట్ చేసుకొని సమాచారాన్ని చేరవేసుకుంటున్నారు. చదువుకుని ఉద్యోగం చేస్తున్న యువకులే లక్ష్యంగా దందా చేస్తున్నారు. ముందు ఉచితంగా అలవాటు చేసి ఆ రొంపలోకి దింపుతున్నారు. గంజాయి ఆశచూపి విద్యార్థులు, యువతీ, యువకులు లక్ష్యంగా వల వేస్తున్నారు. ముందుగా కళాశాలల్లో ఇద్దరు ముగ్గురు యువకులకు ఉచితంగా అలవాటు చేసి, బానిసలుగా మార్చి, మిగితా వారికి వీరితో సరఫరా చేయిస్తున్నట్లు సమాచారం. పట్టణాల్లో పోలీసుల నిఘా అధికంగా ఉండటం వల్ల పచ్చని పల్లెలవైపు పరుగులు తీస్తున్నారు. తల్లిదండ్రులు బయటకు చెప్పుకోలేక కుమిలిపోతున్న సంఘటనలు కనపడుతున్నాయి. పాఠశాల, కళాశాలల్లో ఇది ఎక్కువైంది. మత్తులో యువకులు ఓవర్ స్పీడ్‌తో రోడ్డు ప్రమాదాల్లో ప్రాణాలు కూడా కోల్పోవడం జరుగుతుంది. చిన్నతనంలోనే కుటుంబానికి శోకాన్ని మిగులుస్తున్నారు. గంజాయి మాఫియా ఇంటర్, డిగ్రీ, బిటెక్, పి.జి విద్యార్థులే లక్ష్యంగా కొన్ని గ్రామాలను, గ్రామశివారులో ఉన్న గుట్టలను, అడ్డంగా చేసుకొని వ్యాపారానికి దిగారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. యువకులే మత్తుపదార్థాలు విక్రయిస్తున్నట్లు కూడా తెలుస్తోంది. గంజాయి సరఫరా చేస్తున్న వ్యక్తులు పోలీసులకు నిత్యం ఏదో ఒక చోట పట్టుబడుతున్నారు. ఈ విధంగా పట్టుబడి తమ విలువైన జీవితాన్ని నాశనం చేసుకుంటున్నారు. మత్తుకు అలవాటుపడిపోయిన యువకులు నేరాలకు అలవాటు పడిపోతున్నారు. గంజాయి మత్తుకు పల్లె యువత చిత్తు అవుతోంది. యువత లక్ష్యాన్ని మరిచి మత్తులో సులువుగా సంపాదించేందుకు మత్తు పదార్థాలు వ్యక్తులుగా మారుతున్నారు. సరదాగా ప్రారంభమై తర్వాత అలవాటుగా మారి అనేక నేరాలకు తెగబడుతున్నారు. ఇటీవల జరుగుతున్న చాలా నేరాలకు ఈ మధ్య ప్రధానకారణం. దీంతోనే యువత గొడవలు, కొట్లాటలకు ఎగబడుతున్నారు. పాన్‌షాపులు, హోటళ్లు, ఐస్‌క్రీమ్ షాపులు, సోడబండ్లు, ఆటో అడ్డాల వద్ద గంజాయి విక్రయాలు గుట్టుచప్పుడు కాకుండా జరుగుతున్నాయనేది నిర్వివాదాంశం. సిగరెట్, పాన్ మసాలా, చాక్లెట్ వంటి వివిధ రూపాల్లో లభిస్తుందని, యువత మత్తులో బానిసలుగా మారడమే కాకుండా ఆర్థికంగా తీవ్రంగా నష్టపోతున్నారు. పేదవాళ్లు, కార్మికుల సంగతి పక్కన పెడితే రిసార్టులు, ఫామ్‌హౌస్‌లు, క్లబ్బులలో కూడా గంజాయి వినియోగం సాగుతుందని వినికిడి. గంజాయి మెదడుపై ప్రత్యక్ష ప్రభావాన్ని చూపుతుంది. ఎక్కువ మోతాదులో తీసుకుంటే మెదడు సరిగ్గా పనిచేయడం మానేస్తుంది. అతిగా గంజాయి తీసుకున్నవారు దృష్టిని కోల్పోవడం ప్రారంభమవుతుంది. అలాగే రక్తపోటు కూడా పెరుగుతుంది. దీంతో గుండెపోటు వచ్చేప్రమాదాలు కూడా ఉన్నాయంటున్నారు వైద్యనిపుణులు. కళ్లు ఎర్రగా కనిపించడం ప్రారంభిస్తాయి. శ్వాసకోశ సమస్యలు పెరిగే ప్రమాదం కూడా ఉంది. ఒకరితో ఒకరు స్నేహం చేస్తూ గంజాయి వ్యసనాన్ని అంటురోగంగా చేసుకుంటూమత్తే ప్రపంచంగా యువత గంజాయికి బానిసవుతుంది. బానిసలుగా మారిన యువకుల శరీరాకృతి సైతం మారిపోయి మానసిక రోగులుగా విచిత్రంగా వ్యవహరిస్తున్నారు. యువత పక్కదారి పడుతున్న నేపథ్యంలో తల్లిదండ్రులు అప్రమత్తంగా లేకపోతే అనేక ప్రమాదాలు జరిగే పరిస్థితులు ఉన్నాయి. ●

# అధికార పక్షానికి ఇక దీటైన విపక్షం

డాక్టర్ తిరునహరి శేషు

పద్దెనిమిదోవ లోక్‌సభ తొలి సమావేశం తొలి రోజు నుండే అధికార ప్రతిపక్షాల మధ్య వివాదాలతో ప్రారంభమైంది. ప్రొటెమ్ స్పీకర్ ఎంపికలో ప్రభుత్వం పార్లమెంటరీ సంప్రదాయాలు పాటించలేదని విపక్షాలు ఆరోపించడం, డిప్యూటీ స్పీకర్ పదవిని ప్రతిపక్షాలకు కేటాయిస్తామనే హామీ ప్రభుత్వం నుండి రాకపోవడంతో 50సంవత్సరాల తర్వాత స్పీకర్ పదవి ఏకగ్రీవం కాకుండా ఎన్నిక జరిగిందనే విషయాన్ని గమనించాలి. గత రెండు లోక్‌సభలకు భిన్నంగా ఈ లోక్‌సభ కనిపిస్తుంది. ఈ లోక్‌సభలో ప్రతిపక్షాల బలం గణనీయంగా పెరగడమే కాదు దశాబ్దం తర్వాత కాంగ్రెస్ పార్టీ ప్రతిపక్షపార్టీ హోదా పొందటం, ప్రతిపక్ష నాయకుడిగా రాహుల్‌గాంధీ ఎంపిక కావడంతో సభలో అధికార పక్షాన్ని విపక్షం కూడా దీటుగా ఎదుర్కోబోతుందనే సంకేతాలు కనిపిస్తున్నాయి. భాగస్వామ్య పక్షాల బలం ప్రభుత్వాన్ని నడపాల్సి రావడం, సభలో బలమైన ప్రతిపక్షాన్ని ఎదుర్కోవాల్సి రావడం మోడీ ప్రభుత్వానికి సంకటస్థితి అనే చెప్పాలి. లోక్‌సభ సాక్షిగా భవిష్యత్తులో పాత ప్రధానికి కొత్త విపక్ష నేతకు మధ్య జరగబోయే రాజకీయ పరిణామాలు ఎంత వేడి పుట్టించబోతున్నాయో ఈ లోక్‌సభ ప్రారంభ సమావేశాలలో స్పష్టంగా కనిపించిందనే చెప్పాలి. లోక్‌సభ సమావేశాలలో ప్రతిపక్ష నేతగా ఎంపికైన రాహుల్ గాంధీ సెంటర్ ఆఫ్ ఎట్రాక్షన్‌గా నిలిచారనే చెప్పాలి. రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై చర్చ సందర్భంగా లోక్‌సభలో రాహుల్ గాంధీ తన ప్రసంగంతో ఆకట్టుకున్నారనే చెప్పాలి. ఇప్పటికే ఐదు పర్యాయాలు లోక్‌సభకు ఎన్నికైన రాహుల్ గాంధీ మొదటిసారి ప్రతిపక్ష నేతగా సభలో దేశం ఎదుర్కొంటున్న అనేక సమస్యలను లేవనెత్తిన తీరు, ప్రభుత్వంపై చేసిన పదునైన విమర్శలతో రాహుల్ గాంధీ తన బాధ్యతను సమర్థవంతంగా నెరవేర్చారనే అభిప్రాయంవ్యక్తం అవుతుంది. అగ్నివీర్ స్కీం వలన సైన్యంలో చేరే యువతకి నష్టం జరుగుతుందని, రైతు రుణమాఫీ చేయాలని, రైతు ఉద్యమాల పట్ల ప్రభుత్వం వ్యవహరించిన తీరు, మణిపూర్ అల్లర్లు, ధరల పెరుగుదల వలన సామాన్యులు పడుతున్న ఇబ్బందులు, ప్రశ్నాపత్రాల లీక్, నీట్ అంశం, కార్పొరేట్ శక్తుల ప్రయోజనాల కోసం నోట్ల రద్దు, రాజ్యాంగంపై జరుగుతున్న దాడి లాంటి అంశాలపై రాహుల్ మాట్లాడిన తీరు ఆలోచింపచేసే విధంగానే ఉంది. మణిపూర్ దేశంలో అంతర్భాగమని, మణిపూర్ అల్లర్లు దేశ ప్రతిష్టను దెబ్బతీశాయని అగ్నివీర్ పథకం సైన్యం రూపొందించింది కాదుఅని, ప్రధానమంత్రి ఆలోచన నుండి పుట్టినదని, వెట్టిచాకిరి చేయించుకొని అవసరం తీరాక వదిలించుకునే పథకమని రాహుల్ గాంధీ సభలో చేసిన విమర్శలు పరీక్షపత్రాల లీక్‌తో విద్యార్థులు పరీక్షల పట్ల నమ్మకాన్ని కోల్పోయారని, నీట్ లాంటి పరీక్ష ధనవంతుల పిల్లల కోసం తీసుకువచ్చారని, రైతులను ఉగ్రవాదులుగా ముద్రవేసిన తీరుని సభలో ప్రభుత్వ వైఖరిని రాహుల్ గాంధీ ఎండగట్టారనే చెప్పాలి. రాహుల్‌గాంధీతోపాటు సభలో మహువా మొయిత్రా, కళ్యాణ్ బెనర్జీ గౌరవ్ గోగోయ్ తమ విమర్శలతో ప్రభుత్వాన్ని ఇరకాటంలో పెట్టారనే చెప్పాలి. దేశ ప్రజల తరపున పోరాడటానికి దేశం ఎదుర్కొంటున్న సమస్యలను సభలో లేవనెత్తడానికి తన్ను తాను నిరూపించుకోవడానికి భవిష్యత్తు నేతగా ఎదగడానికి ప్రతిపక్షనేత పదవి రాహుల్ గాంధీకి ఒక సాధనంగా ఉపయోగపడుతుందనడంలో సందేహం లేదు. రాహుల్ గాంధీ కూడా ఒక సాధారణ లోక్‌సభ సభ్యునిగా కాకుండా ఒక బాధ్యతాయుతమైన ప్రతిపక్షనేతగా కొన్ని భావోద్వేగ సెంటిమెంటుతో ముడిపడి ఉన్న సున్నితమైన విషయాలపై మాట్లాడే సందర్భంలో ప్రజల మనోభావాలు దెబ్బతినకుండా, వివాదాలకు తావు ఇవ్వకుండా మాట్లాడాలి. ప్రపంచంలోనే అత్యంత ప్రభావంతమైన మోడీ లాంటి వాళ్లని ఎదుర్కోవాలంటే రాహుల్ గాంధీ మరింత విషయ పరిజ్ఞానాన్ని పెంచుకోవాలి. రాజకీయాలకు తావులేకుండా ప్రజల సమస్యలు అవసరాల ప్రాతిపదికగా మొక్కవోని దీక్షతో ధైర్యంతో పోరాడాలి. లోక్‌సభలో తన ప్రభుత్వంపై ప్రతిపక్షం చేసిన ఆరోపణలకి సమాధానం చెప్పే సమయంలో మోడీలో మునుపటి గాంభీర్యత స్పష్టత కనబడలేదనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. సభలో విపక్ష నాయకుడు లేవనెత్తిన సమస్యలకి, ఆరోపణలకి ప్రధాని సూటిగా సమాధానం చెప్పలేకనే రాహుల్ గాంధీని హిందూ ద్రోహిగా, వ్యతిరేకిగా చిత్రీకరించడానికి చేసిన ప్రయత్నాలు, ఎత్తుగడలు పెద్దగా సఫలీకృతం కాలేదు. హిందువులది హింసాత్మక వైఖరని రాహుల్‌గాంధీ అన్నారని, రాహుల్ గాంధీ హిందూ వ్యతిరేకిగా అపరిపక్వత కల చిన్న పిల్లవాడి మనస్తత్వం కలిగిననేతగా ముద్రవేయాలని ప్రధాని మాట్లాడిన తీరు కానీ సభ మొత్తంలో రాహుల్ గాంధీని, కాంగ్రెస్‌నే టార్గెట్ చేసిన తీరుతో రాహుల్ గాంధీ ఇమేజ్‌ని ప్రధాని మరింత పెంచారనే చెప్పాలి. గత దశాబ్దకాలంపాటు ఎదురులేకుండా ప్రభుత్వాన్ని నడిపిన మోడీ భవిష్యత్తులో ఇంటా బయటా అనేక సవాళ్లు ఎదుర్కోబోతున్నారు. గతంలోలాగా ఏకపక్ష నిర్ణయాలు తీసుకునే వెసులుబాటు ప్రభుత్వానికి కనిపించడం లేదు. మిత్రపక్షాలను సంతృప్తిపరుస్తూ బలమైన ప్రతిపక్షాలను సభలోనూ క్షేత్రస్థాయిలోనూ ఎదుర్కోవటం దేశ సమస్యలను పరిష్కరించడం మోడీకి అంత తేలికైన విషయం కాదు. మహారాష్ట్ర, హర్యానా, జార్ఖండ్, బీహార్ రాష్ట్రాల శాసనసభ ఎన్నికల తరువాత జాతీయ రాజకీయ సమీకరణాలలో మార్పువచ్చే అవకాశం లేకపోలేదు. జమిలీ ఎన్నికలు, ఉమ్మడి పౌరస్మృతి లాంటి అంశాలు దేశవ్యాప్తంగా కులగణన, రిజర్వేషన్లు, రైతు సమస్యలు, నిరుద్యోగం, ధరల పెరుగుదల, ప్రైవేటీకరణ, కార్పొరేటీకరణ లాంటి అంశాలపై ప్రతిపక్షాలు ప్రభుత్వాన్ని ఇరుకున పెట్టవచ్చు. భాగస్వామ్య పక్షాల మద్దతుతో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసి పాత ప్రధాని బలమైన ప్రతిపక్షానికి నేతృత్వం వహిస్తున్న కొత్త ప్రతిపక్ష నేతని ఎలా ఎదుర్కో బోతున్నారనేది రాజకీయ ఆసక్తికరమైన అంశం. పాలక ప్రతిపక్షాలు దేశ ప్రయోజనాలు కాపాడగలిగితే ప్రజాస్వామ్యం మరింత పరిఢవిల్లుతుంది. రాజకీయాలు రాజకీయ ఆరోపణలు ఎలాఉన్నా దేశవిశాల ప్రయోజనాలనుకాపాడటంలో పాలకప్రతిపక్షాలు ముందుండాలి. ●



## నందిగామ కమ్యూనిటీ వైద్యశాలలో డయాలసిస్ యూనిట్ ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యేకి వినతి

నందిగామ, జులై 5, ప్రభాతవార్త: నగర పంచాయితీ వారు ఇంకుడు గుంతల ఆవశ్యకతను ప్రసార మాధ్యమాల ద్వారా ప్రజలను చైతన్యపరచి ప్రతి ఇంటితో ఇంకుడు గుంతలను ఏర్పాటు చేసే విదంగా మరియు నందిగామ కమ్యూనిటీ హెల్త్ సెంటర్ (ప్రభుత్వ ఆసుపత్రి)లో డయాలసిస్ యూనిట్ ఏర్పాటుకు చర్యలు చేపట్టాలని ఎమ్మెల్యే తంగిరాల సౌమ్యకు కాకతీయ అపోలో విద్యాసంస్థల అధినేత



కాసా రవీంద్ర నాథ్, పర్యావరణ పరిరక్షణ సమితి అధ్యక్షులు రామిరెడ్డి శ్రీధర్, సభ్యులు రాయపాటి రవీంద్ర వినతిపత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా వారు ఎమ్మెల్యే తో మాట్లాడుతూ భూగర్భ జలాలు తగ్గిన కారణంగా, బోర్ వెల్స్ ఎండిపోవడం వలన, నీటి ఎద్దడి ఎక్కువగా ఉందని వివరించారు. కొన్ని ప్రాంతాల్లో ఎనిమిది వందల నుండి తొమ్మిది వందల అడుగులు బోర్ వెల్ వేసినప్పటికి నీరు రాక ఇబ్బందులు పడుతున్న పరిస్థితులు ఉన్నాయన్నారు. మునేటిలో ప్రతి సంవత్సరం చాలా నీరు వృధాగా వెళ్లి కృష్ణానదిలో కలుస్తుందని, చెక్ డ్యాం నిర్మాణం జరిగితే కొంతవరకు నీటి నిల్వ చేసి భూగర్భజలాలు పెంచుకోవచ్చని సౌమ్యకు వివరించారు. దీనిపై ఎమ్మెల్యే స్పందిస్తూ, 2014-19 టీడీపీ హయాంలో సీఎం చంద్రబాబు నాయుడు ఇంకుడు గుంతల ఏర్పాటును ఒక ఉద్యమంగా చేసి ప్రతి నీటి బొట్టును ఒడిసిపట్టి వాటర్ లెవల్స్ పెంచుకునే విధంగా చేసి చూపించారని కానీ, 2019 తరువాత వైసీపీ ప్రభుత్వం ఆ కార్యక్రమాలను నిర్వీర్యం చేసిందన్నారు. నందిగామ కు నీటి కష్టాలు తీర్చేందుకు మునేటిపై చెక్‌డ్యాం నిర్మాణ ప్రతిపాదనలు తమ దృష్టిలో ఉన్నాయని జూన్‌లో జరిగిన అసెంబ్లీ సమావేశాల కార్యక్రమం సందర్భంగా జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడుకి వివరించడం జరిగిందని సౌమ్య తెలిపారు. కాగా కూటమి మేనిఫెస్టోలో ప్రతి ఇంటికి నీరు కార్యక్రమం వంటి పథకాలు ఉన్నాయని ఆ దిశగా కార్యక్రమాలు జరుగుతాయని ఇంకుడు గుంతల అంశంతో పాటు నందిగామ ఆసుపత్రిలో డయాలసిస్ యూనిట్ ఏర్పాటుపై కూడా పై అధికారులు, ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళతారని తంగిరాల సౌమ్య తెలిపారు. ఈ కార్యక్రమంలో పర్యావరణ పరిరక్షణ సమితి కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## నరసింహారావుపాలెంలో వంగవీటి మోహనరంగా విగ్రహావిష్కరణ

వీరులపాడు జులై 5 ప్రభాతవార్త: మండలంలోని నరసింహారావుపాలెం గ్రామంలో వంగవీటి మోహనరంగా విగ్రహావిష్కరణ మరియు జనసేన స్తూపం నియోజకవర్గ జనసేన పార్టీ సమన్వయకర్త తంబళ్లపల్లి రమాదేవి గురువారం ఆవిష్కరించారు జులై 4 న వంగవీటి మోహనరంగా 77వ జయంతిని పురస్కరించుకొని గ్రామంలో భారీ స్థాయిలో అన్నదాన కార్యక్రమాన్ని జనసేన కార్యకర్తలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఆమె మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి శ్రీ వంగవీటి మోహన రంగా వారి 77వ జయంతి మనం అందరం జరుపుకుంటున్నాం. ప్రజల హృదయాల్లో నుంచి జన్మించిన వ్యక్తి వంగవీటి మోహనరంగా ఆయన చనిపోయి ఎన్నో




సంవత్సరాలు అయినప్పటికీ, ప్రజలు ఇంకా మర్చిపోలేని వ్యక్తి రంగా మాత్రమేనని అన్నారు. పేద ప్రజల కోసం, ముఠా కార్మిక సంఘాల కోసం రంగా ఎనలేని కృషి చేశారని తెలిపారు. నందిగామ నియోజకవర్గం క్షేత్రస్థాయిలో జనసేన పార్టీ బలోపేతానికి మరియు అభివృద్ధి అన్ని గ్రామాలలోనూ జనసేన పార్టీ జెండా దిమ్మెను ఆవిష్కరించడానికి ప్రతి ఒక్క జన సైనికులు వీర మహిళలు జనసేన నాయకులు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధికార ప్రతినిధి శ్రీ అక్కల గాంధీ, విజయవాడ పార్లమెంటరీ సమన్వయకర్త శ్రీ అమ్మిశెట్టి వాసు, జనసేన పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి శ్రీమతి కే.శివ పార్వతి, నరసింహారావు పాలెం సర్పంచ్ శ్రీమతి బొమ్మిశెట్టి దుర్గాదేవి, మైలవరం నియోజకవర్గం జనసేన పార్టీ యువ నాయకులు శ్రీ పోలిశెట్టి తేజ, వీర్లపాడు మండలం అధ్యక్షులు శ్రీ బేతనపూడి జయరాజు, నరసింహారావు పాలెం గ్రామ అధ్యక్షులు శ్రీ బోయిన శ్రీనివాస్, డా.వెంకటస్వామి, జనసేన నాయకులు జన సైనికులు వీర మహిళలు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయ సమస్యలను త్వరలో పరిష్కరిస్తా: ఎమ్మెల్యే తంగిరాల

నందిగామ జులై 5 ప్రభాతవార్త: నూతనంగా ఎన్నికైన ప్రభుత్వం విద్యా వ్యవస్థను సరిదిద్దాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని పిఆర్టియు జిల్లా అధ్యక్షులు షేక్ నవాబ్ జానీ పేర్కొన్నారు. పిఆర్టియు నందిగామ డివిజన్ పక్షాన నూతనంగా ఎమ్మెల్యేగా ఎన్నికైన తంగిరాల సౌమ్యని అధ్యాపకులు శుక్రవారం ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య ఉపాధ్యాయులను ఉద్దేశించి మాట్లాడుతూ మీ సమస్యలన్నిటిని నాకు మీరు విన్నవించడం జరిగిందని వాటిని అన్ని విధాల త్వరలో పరిష్కరించే మార్గం చూపుతానని ఎమ్మెల్యే సౌమ్య సభ ముఖంగా ఉపాధ్యాయుని ఉపాధ్యాయులకు తెలియజేశారు. ఈనాటి కార్యక్రమం పత్రిక ప్రధాన సంపాదకులు గడ్డం నారాయణరావు అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పిఆర్టియు జిల్లా అధ్యక్షులు షేక్ నవాబ్ జానీ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు రావూరి స్వామి ఆవుల రాంబాబు రాష్ట్ర ఉపాధ్యక్షులు కుంటముక్కల సత్యనారాయణ మన వివిధ మండల శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు పట్టా పంచల రామారావు కిన్నెర, రవికుమార్ గర్మిటి మొగలేశ్వరరావు సిపిఎస్ కన్వీనర్ శ్యాంబాబు జిల్లా కార్యవర్గ సభ్యులు ముల్లంగి శ్రీనివాసరావు రాధాకృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## కంచికచర్ల లో విశ్రాంత ఉద్యోగుల సంఘ సమావేశం

కంచికచర్ల జులై 5 ప్రభాతవార్త: శుక్రవారం ఉదయం కంచికచర్ల పట్టణంలోని పెన్షనర్స్ సేవా భవన్‌లో సంఘ అధ్యక్షులు సానె రామ్మోహన్ రావు అధ్యక్షతన కంచికచర్ల విశ్రాంత ఉద్యోగుల సంఘ సమావేశం జరిగింది. సమావేశంలో అధ్యక్షుడు సానె రామ్మోహన్ రావు మాట్లాడుతూ సబ్ ట్రెజరీ లో టిడియస్ కట్ చేసిన ప్రభుత్వ పెన్షనర్స్ సబ్ ట్రెజరీ ఆఫీస్ లో ఫారం 16, పెన్షన్ స్టేట్ మెంట్ తీసుకుని గడువు లోపల రిటర్న్ దాఖలు చేయాలని కోరారు. బ్యాంకులో ఫిక్సిడ్ డిపాజిట్లు ఉన్నట్లైతేవాటి మీద వడ్డీతో కలిపి 3 లక్షల రూపాయలు ఆదాయం దాటితే తప్పకుండా రిటర్న్ దాఖలు



చేయాలని, టాక్స్ పడలేదని నిర్లక్ష్యం చేయవద్దని ఆదాయం రూ.7 లక్షలు లోపల ఉంటే యు/ఎస్ 87/ఎ వల్ల రూ.25000వేలు టాక్స్ రిబేటు ఉన్నందున టాక్స్ కట్టవలసిన పని లేదని అన్నారు. కంచికచర్ల బస్ ట్రెజరీ పరిధిలోని ప్రభుత్వ పెన్షనర్స్ అందరూ ఈ విషయం గమనించాలి, ఏదైనా అనుమానం ఉంటే సంఘ కార్యాలయంలో సంప్రదించాలని కోరారు. ఈ సమావేశంలో మాక్సి విజన్ ఐ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ విజయవాడ వారు క్యాంపు నిర్వహించి కంటి పరీక్షలు నిర్వహించారు. 6 గురికి కాటరాక్ట్ ఆపరేషన్ విజయవాడలో చేస్తారని అన్నారు. ఈ సమావేశానికి కార్యదర్శి ముండ్లపాటి పోతరాజు, ట్రెజరర్ చలసాని నాగేశ్వరరావు, తాడపనేని లక్ష్మణరావు సిహెచ్ స్వర్ణలత, మొహియుద్దీన్, తదితరులు పాల్గొన్నారు.

## శాంసంగ్ శ్రేణిపై ప్రమోషన్

విజయవాడ, జులై 5, ప్రభాతవార్త: భారతదేశపు అతిపెద్ద వినియోగదారు ఎలక్ట్రానిక్స్ బ్రాండ్ శాంసంగ్ తన బెస్పోక్ ఏఐ ఆధారిత డిజిటల్ ఉపకరణాల శ్రేణిపై అద్భుతమైన ప్రమోషన్‌లను ప్రకటించింది. ఈ ఆఫర్‌లతో శామ్‌సంగ్ ఏఐని డెమోక్రటిక్ చేయడం, డిజిటల్‌ఉపకరణాలను వినియోగదారులకు మరింత అందుబాటులో ఉంచడం లక్ష్యంగా పెట్టుకుంది.

## నేడు వైకాపా కార్యకర్తల సమావేశం

పొన్నూరు, జూలై 5,ప్రభాతవార్త: ఈ నెల 8వ తేదీన దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి జయంతిని పురస్కరించుకొని చేపట్టాల్సిన కార్యక్రమాలపై దిశానిర్దేశం చేసేందుకు ఈ నెల 6వ తేదీ సాయంత్రం 4గంటలకు పార్టీ కార్యాలయంలో నియోజకవర్గస్థాయి నాయకులు, కార్యకర్తల సమావేశం నిర్వహించనున్నట్లు సమన్వయకర్త అంబటి మురళీకృష్ణ తెలిపారు.

# అమరావతి వార్త







ఘనస్వాగతం: శుక్రవారం రాత్రి హైదరాబాద్ బేగంపేట్ ఎయిర్‌పోర్ట్‌లో ఏపి సిఎం చంద్రబాబునాయుడుకు ఘనస్వాగతం పలికిన తెలంగాణ టిడిపి నేతలు,కార్యకర్తలు (అమరావతి-ప్రభాతవార్త ప్రతినిధి)

## ప్రాంగణ ఎంపికల్లో ఆర్‌విఆర్ జేసి ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులకు ఉద్యోగ అవకాశాలు

గుంటూరు విద్య,జూలై 5,ప్రభాతవార్త : ప్రముఖ అంతర్జాతీయ సాఫ్ట్‌వేర్ కంపెనీ టెక్ మహీంద్రా నిర్వహించిన ప్రాంగణ ఎంపికల్లో తమ కళాశాల్లో వివిధ విభాగాలకు చెందిన 38మంది విద్యార్థులకు రూ.3.25లక్షల ప్యాకేజీతో ఉద్యోగాలు లభించడం ఆనందదాయకమని ఆర్‌విఆర్ అండ్ జేసి ఇంజనీరింగ్ కళాశాల అధ్యక్షులు డాక్టర్ రాయపాటి శ్రీనివాస్ పేర్కొన్నారు.శుక్రవారం ఉద్యోగాలు పొందిన విద్యార్థులను కళాశాల సెక్రటరీ రాయపాటి గోపాలకృష్ణ,కళాశాల సిబ్బంది అభినందించారు.2023-24విద్యా సంవత్సరానికి కళాశాల్లోని అన్ని విభాగాల విద్యార్థులకు ఇప్పటివరకు మొత్తం 644మంది వివిధ అంతర్జాతీయ సాఫ్ట్‌వేర్ అండ్ కోర్ కంపెనీల ప్రాంగణ ఎంపికల్లో ఉద్యోగాలు లభించాయని పేర్కొన్నారు.ప్రపంచదేశాల్లో ఆర్థికమాంధ్యం వల్ల ఉద్యోగావకాశాలు తక్కువగా ఉన్న నేపథ్యంలో తమ కళాశాల విద్యార్థులకు ఉద్యోగ అవకాశాల కల్పనకు బహుళ అంతర్జాతీయ కంపెనీలు ముందుకు రావడం విద్యార్థుల ప్రతిభానైపుణ్యాలకు నిదర్శనమని కళాశాల ట్రెజరర్ డాక్టర్ కొండబోలు కృష్ణప్రసాద్ పేర్కొన్నారు.ప్రాంగణ ఎంపికలో సిఎస్‌సి విభాగం నుండి 17మంది,ఐటి విభాగం నుండి 11మంది,ఈసి విభాగం నుండి 4,సిఎస్‌బిఎస్ విభాగం నుంచి 6,మొత్తం 38మంది విద్యార్థులు ఎంపికయ్యారని ప్రిన్సిపాల్ డాక్టర్ కొల్లా శ్రీనివాస్ పేర్కొన్నారు.ఉద్యోగాలు సాధించిన విద్యార్థులను అకడమిక్ అండ్ అర్ అండ్‌డి డైరెక్టర్ డాక్టర్ కె.రవీంధ్ర,డైరెక్టర్ ఫైనాన్స్ అండ్ అడ్మినిస్ట్రేషన్ డాక్టర్ ఎన్.వి.శ్రీనివాసరావు,వివిధ శాఖల విభాగాధిపతులు,కళాశాల ట్రైనింగ్ అండ్ ప్లేస్‌మెంట్ ఆఫీసర్ సిహెచ్ శ్రీనివాసరావు తదితరులు అభినందించారు.

## కిడ్నీ ప్రభావిత చైతన్యనగర్ తండాలో నిలిచిపోయిన కృష్ణాజలాలను వెంటనే పునరుద్ధరించాలని డిమాండ్

ఎ కొండూరు, జులై 5, ప్రభాతవార్త : ఎ కొండూరు మండల చైతన్యనగర్ తండా పంచాయతీ గ్రామంలో గత 2 నెలలుగా నిలిచిపోయిన కృష్ణాజలాలను వెంటనే సరఫరా చేసి కిడ్నీ గిరిజన లంబాడా బాధితులను ఆదుకోవాలని వ్యవసాయ కార్మిక సంగం ఆధ్వర్యంలో గిరిజనులు, కిడ్నీ బాధితులు శుక్రవారం చైతన్యనగర్ తండా ఎస్టీ మహిళ గ్రామ పంచాయతీలో నిరసన ఆందోళన కార్యక్రమం చేపట్టారు. ఈ నెల 5న శుక్రవారం 'వార్త' అమరావతి ఎడిషన్‌లో కృష్ణాజలాలు రప్పించండి సార్ ! అన్న శీర్షికతో ప్రచురితమైన కథనానికి వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో కిడ్నీ గిరిజన బాధితులు గిరిజనులు చైతన్యవంతులై ఉద్యమించారు. ఈ సందర్భంగా వ్యవసాయ



కార్మిక సంఘం మండల కార్యదర్శి పానెం ఆనందరావు, సిఐటియు మండల కార్యదర్శి జెట్టి వెంకటేశ్వరరావు పాల్గొని మాట్లాడుతూ మండలంలో కిడ్నీ ప్రభావిత తండాల్లో ఎస్సీ, బిసి ఓసి ఏరియాల్లో గత 2 నెలల నుండి గుత్తేదార్ కృష్ణాజలాలల సరఫరా ట్రాక్టర్లపై ట్యాంకర్ల ద్వారా నిలిపివేశాడని, గుత్తేదార్‌కు గత ప్రభుత్వం బిల్లులు చెల్లించక బకాయి ఉన్నందున గుత్తేదార్ సరఫరా నిలిపివేశాడని గిరిజన బాధితులు ఆందోళనలో నాయకుల దృష్టికి తెచ్చారు. ఈ కిడ్నీ ప్రభావిత తండా గ్రామాల్లో కృష్ణా వాటర్ సరఫరా నిలిచిపోవడంతో కిడ్నీ బాధితులు ఒళ్ళునొప్పులు, నడుం నొప్పులు ఎక్కువై సీరం క్రియాటిన్ శాతం పెరిగి డయాలసిస్ స్టేజీకి చేరుకునే ప్రమాదం ఏర్పడుతుందని వీరు ఆరోపించారు. వెంటనే కృష్ణాజలాల సరఫరా చర్యలు తీసుకొని ఆదుకోవాలని ఈ కిడ్నీ వ్యాధి భవిష్యత్ తరాలకు సోకకుండా ఇబ్రహీపట్నం ఫెర్రి నుండి తిరువూరు నియోజకవర్గానికి కృష్ణాజలాల పైప్ లైన్‌లు ఏర్పాటు చేసి గాలిలో కలిసిపోతున్న కిడ్నీ బాధితులకు మందులు పెన్షన్‌లు మంజూరు చేసి ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇంకా ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘ నాయకురాలు జమలమ్మ, ఎస్‌ఎస్‌ఐ జిల్లా ఉపాధ్యక్షుడు కుమార్ నాయక్, సోనికి, నాగేసు, రాజు, దానమ్మ, రాధ తదితరులు పాల్గొన్నారు. 'వార్త' కథనానికి స్పందించిన వ్యవసాయ కార్మిక సంఘం సిఐటియు నాయకులను 'వార్త' యాజమాన్యాన్ని గిరిజన లంబాడాలు అభినందించారు.

## వోక్స్‌వాగన్ చారిత్రాత్మక మైలురాయి

విజయవాడ, జులై 5, ప్రభాతవార్త : దేశంలోని అతిపెద్ద స్ప్రెడ్ ఆటోమొబైల్ సంస్థల్లో ఒకటైన అతిపెద్ద ఆటోమొబైల్ గ్రూప్‌లో భాగమైన పిపిఎస్ మోటార్స్ 40వేల వోక్స్‌వాగన్ వాహనాలను విక్రయించడం ద్వారా ఒక చారిత్రాత్మక మైలురాయిని చేరుకుందని, తద్వారా ఈ రికార్డ్ నమోదు చేసిన భారతదేశపు మొట్టమొదటి బహుళ రాష్ట్ర డీలర్‌గా అవతరించినట్లు వెల్లడించింది.

## హిందూ ఫార్మసీ విద్యార్థుల ప్రతిభ

గుంటూరు విద్య,జూలై 5,ప్రభాతవార్త : ఆచార్యనాగార్జున విశ్వవిద్యాలయం నిర్వహించిన 4,5సంవత్సరాల ఫార్మా డి పరీక్షా ఫలితాల్లో హిందూ ఫార్మసీ కళాశాల విద్యార్థులు ప్రతిభ చూపారని ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.వి.నాగభూషణం తెలిపారు.ఫార్మా డి 4వ సంవతసరం పరీక్షలకు 29మంది విద్యార్థులు హాజరుకాగా 10మంది డిస్టింక్షన్,16మంది ప్రథమశ్రేణిలో ఉత్తీర్ణత సాధించినట్లు తెలిపారు.

## ప్రైమ్ సభ్యులకు బ్లాక్ బస్టర్ వినోదం

అమరావతి, జులై 5, ప్రభాతవార్త : గొప్పడీల్స్ ప్రముఖ బ్రాండ్స్ నుండి కొత్త ఆవిష్కరణలు చిన్న మరియు మధ్యస్థమైన వ్యాపారాలు బ్లాక్ బస్టర్ వినోదం మరియు ఇంకా ఎన్నో వాటితో ఆనందాన్ని గుర్తించడానికి ప్రైమ్ సభ్యులు సిద్ధంగా ఉన్నారు. 450 ప్రముఖ భారతదేశపు మరియు అంతర్జాతీయ బ్రాండ్స్ ఇంటెల్ శాంసంగ్ వన్‌ప్లస్, వోనర్, ఐక్యూవోవో, బజాజ్, అగారో, ఇకోవాక్స్, లావా, క్రాంప్టన్, సోనీ, మోటోరోల, బోట్, వీయు, ఫైర్‌బోల్ట్, హెచ్‌పి, అసూస్, టైటాన్, హైసెన్స్, ట్రిడెంట్, ఏసర్, లెనోవో, అమెరికన్ టూరిస్టర్ ఇంకా ఎన్నో వాటి నుండి వేలాది కొత్తఉత్పత్తులు విడదలయ్యాయి.

## మంత్రి నారాయణకు అభినందన

అమరావతి, జూలై 5, ప్రభాతవార్త ప్రతినిధి: ఎపి మునిసిపల్ టౌన్‌ప్లానింగ్ అసోసియేషన్ నేతలు పురపాలక శాఖ మంత్రి నారాయణను కలిసి అభినందనలు తెలిపారు. ఈమేరకు మంత్రి నారాయణ



స్పందిస్తూ... ఉద్యోగుల సమస్యలు ఉన్న ఎడల నేరుగా కలిసి తెలియజేస్తే వెంటనే పరిష్కరిస్తానని హామీనిచ్చారు. దీనిపై ఎంప్లాయిస్ అసోసియేషన్ సంతోషం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షుడు కె.వెంకటేశ్వరరావు, ఉపాధ్యక్షుడు సత్తార్,, జనరల్ సెక్రటరీ పి.మోహన్‌బాబు, కోశాధికారి వెంకటకృష్ణ, అసోసియేట్ ఉప అధ్యక్షుడు హరిదాసు, జోనల్ ప్రెసిడెంట్ వసీం బేగ్, ఇతర సభ్యులు రంగప్రసాద్, మధుసూదన్, వెంకటరావు, రమణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర టిడిపి అధ్యక్షుడు 'పల్లా'ను కలిసిన తెలుగుయువత

విజయవాడ, జూలై 5, ప్రభాతవార్త ప్రతినిధి: రాష్ట్ర మంత్రి కొల్లు రవీంద్ర ఆదేశాల మేరకు రాష్ట్ర తెలుగుయువత ఉపాధ్యక్షునిగా నియమితులైన డాక్టర్ హసీమ్ బేగ్ శుక్రవారంరాష్ట్రటిడిపి అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావును మర్యాదపూర్వకంగా కలిశారు. కార్యక్రమంలో సిరాజుదీనదన్, మసానతన్, రామ్ తుల్లా, తస్లీమ్ బేగ్, 15వ డివిజన్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## ప్రజా వేదికను ఏర్పాటు చేయమంటావా జగన్: ఎమ్మెల్యే బ్రహ్మానందరెడ్డి

మాచర్ల, జూలై 5 ప్రభాతవార్తః నీకు దమ్ముంటే మాచర్లకు రా జగన్.. మీ సుద్ధపూజ మాచర్లలో చేసిన అన్యాయాలు, అక్రమాలు ఆధారాలతో చూపిస్తా.. ప్రజా వేదిక ఏర్పాటు చేయమంటావా అంటూ మాచర్ల శాసనసభ్యుడు జూలకంటి బ్రహ్మానందరెడ్డి శుక్రవారం పులివెందుల ఎమ్మెల్యే జగన్‌మోహన్‌రెడ్డికి సవాల్ విసిరారు. పట్టణంలోని నెహ్రూనగర్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. జగన్‌తో నీతులు చెప్పించుకునే మేము లేమన్నారు. రాష్ట్రంలో బడుగు, బలహీన వర్గాలపై దాడులు జరుగుతున్నప్పుడు చిరునవ్వులు చిందించిన జగన్ తన ముఠాలోని కబ్జాకోరుకు అన్యాయం జరిగిందని మాట్లాడడం సిగ్గు చేటన్నారు. యువతను గంజాయికి బానిసలను చేసి వైసీపీ నేతలు కోట్లు గడించారన్నారు. ప్రజలకు మంచి చేసినా ఓడిపోయామని చెప్పడం జగన్ దివాలాకోరుతనానికి నిదర్శనమన్నారు. అమరావతిపై కక్ష కట్టి భవన నిర్మాణ రంగానికి చెందిన ఎంతో మంది పేదల పొట్టగొట్టారని ఆవేదన వ్యక్తం చేశారు. రైతుల గురించి మాట్లాడే అర్హత జగన్‌కు లేదన్నారు. రూ. 3500 కోట్లతో ధరల స్థిరీకరణ నిధి ఏర్పాటు చేస్తామని చెప్పిన జగన్ ఎంత మంది రైతులను ఆదుకున్నారో చెప్పాలన్నారు.

## ప్యారెజియాఖాన్‌కు స్టేట్ మైనార్టీ డెవలప్‌మెంట్ చైర్‌పర్సన్ పదవి పట్ల అతానిజాంబాబా హర్షం

అమరావతి,జులై 5, ప్రభాత'వార్త' : మహారాష్ట్రలోని నాగపూర్ షరీఫ్‌లో వేంచేసివున్న హుజూర్ హజరత్ సయ్యద్ ముహమ్మద్ బాబా తాజుద్దీన్ తాజుల్ ఔలియా నాగపూర్ మహాత్ముల దర్బార్ చైర్మన్ జనాబ్ ప్యారెజియాఖాన్‌ను మహారాష్ట్ర స్టేట్ గవర్నమెంట్ మైనార్టీ డెవలప్‌మెంట్ చైర్‌పర్సన్‌గా



నియమించినందుకు ఏపి స్టేట్ గుంటూరు జిల్లా వేమూరు నియోజకవర్గం జంపని ఎఎబిఎస్‌టిఎ దర్బార్ చైర్మన్ అతా ముహమ్మద్ నిజాముద్దీన్ నిజామిషాతాజ్ ఖాదరీ (అతానిజాంబాబా) శుక్రవారం జనాబ్ ప్యారెజియాఖాన్‌కు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా అతానిజాంబాబా జనాబ్ ప్యారెజియాఖాన్ కేంద్రప్రభుత్వంలో మైనార్టీ మినిష్టర్‌గా బాధ్యతలు స్వీకరించి పదవులకు వన్నె తీసుకొని రావాలని అతానిజాంబాబా ప్రత్యేకంగా ప్రార్థించారు. జనాబ్ ప్యారె జియాఖాన్ ఎఎబిఎస్‌టిఎ దర్బార్, జంపని షరీఫ్‌ను సందర్శించారు. అతానిజాంబాబా వీరిని ఆశీర్వదించారు.

## నానో ఎరువుల వాడకానికి ఇఫ్కో ప్రోత్సాహం

విజయవాడ, జూలై 5, ప్రభాతవార్త : నానో ఎరువుల వాడకాన్ని భారత ప్రధాని అందిస్తున్న ప్రోత్సాహంతో నానో ఎరువుల వాడకాన్ని ప్రోత్సహించడానికి, నానో ఫెర్టిలైజర్ యూసేజ్ ప్రొమోషన్ మహాబియాన్ను జూలై 1 నుండి ప్రారంభించినట్లు ఇఫ్కో సంస్థ ప్రతినిథులు ఒక ప్రకటనలో తెలిపారు. ఇఫ్కో ద్వారా 800 గ్రామాల రైతులకు ఇఫ్కో ద్వారా నానో యూరియా ప్లస్, నానో డిఏపి, సాగరికలను 25శాతం రాయితీ ఇస్తామన్నారు. రైతులు తక్కువ ధరలకు పిచికారీ చేసే సౌకర్యం లభిస్తుందన్నారు. ఈ మోడల్ నానో గ్రామాల్లో పంట నాణ్యత, ఉత్పత్తి పెరగడంపై రైతులకు అవగాహన కల్పిస్తారన్నారు. ఈ మెగా ప్రచారంలో భాగంగా ఇఫ్కోలోని 36వేల మంది సభ్య సహకార సంఘాలు, ఇతర సహకార సంఘాల ద్వారా 6 కోట్ల నానో ఎరువుల బాటిళ్లను అందజేయాలని ప్రణాళికగా తెలిపారు.

## బాపట్లలో బుల్లితెర నటీనటుల సందడి

గుంటూరు, జూలై 5, ప్రభాతవార్త :జీతెలుగు సీరియల్స్ అమ్మాయిగారు. జానకీరామయ్య గారి మనమరాలు నటీనటులు తమ అభిమానులను నేరుగా కలిసే అవకాశం కలగడంతో ప్రేక్షకులు హర్షామోదాలు వ్యక్తం చేశారు. నటి గౌతమి వ్యాఖ్యాతగా వ్యవహరించిన ఈ కార్యక్రమం ఆద్యంతం వినో దాన్ని అందించింది. సీరియల్స్ నటీనటులు అదిరిపోయేలా ఎంట్రీ కార్యక్రమం అలరించింది. బాపట్ల ఎమ్మెల్యే నరేంద్ర వర్మ హాజరైనారు. డ్రామా జూనియర్స్ పిల్లలు ప్రముఖ నటులు చిరంజీవి, బాలకృష్ణ మేనరిజంతో చేసిన అల్లరి అందరినీ కడుపుబ్బా నవ్వించింది. ఈ కార్యక్రమాన్ని ఆదివారం రాత్రి 7 గంటలకు జీ తెలుగు లో వీక్షించాలని జి తెలుగు ప్రతినిథులు వెల్లడించారు.

## గోద్రేజ్ నూతన శ్రేణి

అమరావతి, జూలై 5, ప్రభాతవార్త:తమ చానెల్ భాగస్వామ్యులు కోసం నిర్వహించిన కార్యక్రమంలో మూడు కొత్త ఉత్పత్తులను ప్రకటించినట్లు గోద్రేజ్ ఆగ్రోవెట్ సంస్థ ప్రతినిథులు ఒక ప్రకటనలో తెలిపారు. మొక్కజొన్న, వరికి సంబంధించి ప్రస్తుతమున్న హైబ్రిడ్ విత్తనాల ఫోర్ట్‌ఫోలియోను మరింత పటిష్టం చేస్తూ కంపెనీ మొక్కజొన్నలో జిఎంహెచ్ 6034, జిఎంహెచ్4110లను, వరిలో నవ్యను ప్రవేశపెడుతున్నామన్నారు. తద్వారా ఆర్‌అండ్‌డి సామర్థ్యాలను పూర్తిస్థాయిలో వినియోగించుకోవడంపై ప్రతికూల వాతావరణ పరిస్థితులను మరింతగా ఎదుర్కొనే హైబ్రీడ్లను ఉత్పత్తి చేయడంపై, భారత రైతాంగానికి సేవలందించడం, వారి అభ్యున్నతికి తోడ్పడంలో తమకు గల నిబద్ధతను పునరుద్ఘాటించారు.

## డైసన్ నుండి ఎయిర్‌స్ట్రెయిట్‌నర్ ఆవిష్కరణ

అమరావతి, జూలై 5, ప్రభాతవార్త :రోజువారి సాంకేతికతను మెరుగుపరచి ఎయిర్‌స్ట్రెయిట్‌నర్‌ను మార్కెట్లో విడుదల చేస్తున్నట్లు డైసన్ సంస్థ ప్రతినిథులు ఒక ప్రకటనలో తెలిఒపారు. గాలితో తడిగా వున్న జుట్టును ఆరబెడుతూనే, చిక్కులు లేకుండా నిటారుగా చేసేలా రూపొందించామన్నారు. ఇందులో ఎటువంటి హాట్‌ప్లేట్లుండవన్నారు

## మైనార్టీ విద్యార్థులకు ఏపి టెట్ ఉచిత శిక్షణ

గుంటూరు విద్య,జూలై 5,ప్రభాతవార్త : మైనార్టీల ప్రాంతీయ విద్యాభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో ఏపి టెట్‌కు సన్నద్ధమవుతున్న మైనార్టీ విద్యార్థులకు పొన్నూరురోడ్డులోని ఆంధ్ర ముస్లీం కళాశాల్లో ఉచిత శిక్షణ కల్పిస్తున్నట్లు సంస్థ డిప్యూటీ డైరెక్టర్ ఎం.డి మసాన్‌వలి తెలిపారు. ముస్లీం,క్రైస్తవ,పార్శీ,సిక్కు,జైన,బౌద్ధ అభ్యర్థులకు ఉర్దూ,తెలుగు,ఆంగ్ల మాధ్యమాల్లో ఉచిత శిక్షణ కల్పిస్తామని పేర్కొన్నారు.ఈనెల 8నుంచి జరగనున్న ఉచిత శిక్షణకోసం టెట్-2024ఆన్‌లైన్ దరఖాస్తు ఫారం జిరాక్స్ ఆధార్,కుల,ఆదాయ దృవీకరణ పత్రాలతోపాటు రెండు పాస్‌పోర్టు సైజ్ ఫోటోలతో ఆంధ్ర ముస్లీం కళాశాల్లో సంప్రదించాలని సూచించారు.

## 7న మహ్మద్ రఫీ మ్యూజికల్ నైట్

తెనాలి, జులై 5 ప్రభాతవార్త : అమరగాయకుడు మహ్మద్ రఫీ వర్ధంతిని పురస్కరించుకుని స్థానిక కొత్తపేటలోని రామకృష్ణ కవి కళాక్షేత్రంలో ఈనెల 7వ తేదిన మహ్మద్ రఫీ మ్యూజికల్ నైట్ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు సంకీర్తనా కల్చరల్ అసోసియేషన్ నిర్వాహకులు ప్రముఖ పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ కె.పురుషోత్తమరావు శుక్రవారం మీడియా సమావేశంలో తెలిపారు. సంగీత విభావరిలో మహ్మద్ రఫీ ఆలపించిన సినీ గేయాలను ఆలపించేందుకు పలువురు ప్రముఖ గాయనీ, గాయకులు వస్తున్నట్లు తెలిపారు. సంగీత అభిమానులు, మహమ్మద్ రఫీ పాటల అభిమానులు పాల్గొని మ్యూజికల్ నైట్ జయప్రదం చేయాలన్నారు.

## భగవన్నామస్మరణతోనే భవబంధ విమోచనం

తెనాలి, జులై 5 ప్రభాతవార్త : కలియుగంలో భగవన్నామస్మరణను మించిన సాధన మరోకటి లేదని నాధముని సాంప్రదాయమైన హరినామస్మరణనను భాగవతం ద్వారా బమ్మెర పోతన, కంచర్ల రామదాసు, త్యాగరాజుస్వామి నామస్మరణకు ప్రాధాన్యత కల్పించిన ఆధ్యులని హరికథ విద్వాంసులు ముప్పవరపు వెంకట సింహాచల శాస్త్రి భాగవతార్ భక్తరామదాసు హరికథా గానం ద్వారా ఆహుతులైన ప్రేక్షకులను అలరించారు. స్థానిక కొత్తపేటలోని పెన్షనర్స్ అసోసియేషన్ హాల్‌లో శ్రీసీతారామ గాన సభ శాస్త్రీయ సంగీత ఉత్సవాలు భక్తరామదాసు హరికథతో ముగిశాయి.

july 6MN 6 PG-GNT.qxd:july 6MN 6 PG-GNT.qxd 01/01/01 7:18 AM Page 1



## ప్రజాస్వామ్యానికి పనికిరాని జగన్‌రెడ్డి : పత్తిపాటి

చిలకలూరిపేట, జులై5, ప్రభాతవార్త: ఇటీవల ఎన్నికల పోలింగ్‌లో ఈవీఎం ధ్వంసం చేసి అడ్డొచ్చిన వారి నెత్తి పగులగొట్టిన నేరానికి జైలుకు వెళ్లిన మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లిని వెనకేసుకొస్తూ మాజీ ముఖ్యమంత్రి జగన్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై మాజీమంత్రి, చిలకలూరిపేట ఎమ్మెల్యే ప్రత్తిపాటి తీవ్రస్థాయిలో మండిపడ్డారు. శుక్రవారం ప్రత్తిపాటి నివాసంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ప్రత్తిపాటి మాట్లాడుతూ జగన్‌రెడ్డి ఓడిపోయిన తర్వాత మొదటిసారిగా బయటకు



వస్తూనే జైలులో తన యాత్రలు ప్రారంభించడం, అది కూడా డాన్ పరామర్శతో తన ఓదార్పులకు శ్రీకారం చుట్టడంబట్టే అతడి విపరీత మనస్తత్వాన్ని మరోసారి ప్రజల ముందు జగన్ బయటపెట్టుకున్నాడని ప్రత్తిపాటి ఎద్దేవా చేశారు. ఎన్నికల క్రతువులో అత్యంత కీలకమైన ఈవిఎంలను పగలగొట్టింది కాక, అదేదో ఘనకార్యంలా మాట్లాడటం చూస్తూంటే జగన్ అసలు ప్రజాస్వామ్యానికి పనికిరాని వ్యక్తిలా కనిపిస్తున్నాడని అగ్రహం వ్యక్తం చేశారు. ఐదేండ్ల అధికారమే అండగా మాచర్ల, పల్నాడు ప్రాంతంలో పిన్నెల్లి సోదరులు చేసిన దారుణాలు, అవినీతి, అక్రమాలపై లోకం కోడై కూస్తున్నా వాళ్లేదో అమాయక చక్రవర్తులు, అన్యాయంగా కేసులు పెట్టారని మాట్లాడటం అత్యంత హస్యాస్పదంగా ఉందని అన్నారు. ప్రజల్ని బెదిరించడం, దాడులు చేయడం, హత్యలు, ఖనిజ వనరుల లూటిపై పిన్నెల్లి చేసిన నేరాలన్ని రుజువైతే జీవితకాలం అతడు జైల్లోనే గడపాల్సి ఉంటుందన్నారు. కూటమి ప్రభుత్వం నిజంగా వేదించాలనో, కక్ష సాధించాలనో అనుకుంటే ఈ పాటికే ఒక్క వైకాపా నాయుడు కూడా బయటకు తిరిగే పరిస్థితి ఉండదని, జైళ్లన్నీ కిక్కిరిసి ఉండేవని అన్నారు. కానీ విశాల దృక్పదం, రాష్ట్ర బ్రాండ్ ఇమేజ్ కోసం ఆలోచిస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు అలాంటి వాటికి దూరంగా ఉండాలని, ఇప్పటికే అందరికీ స్పష్టమైన ఆదేశాలు ఇచ్చిన విషయాన్ని ఈ సందర్భంగా ప్రత్తిపాటి గుర్తుచేశారు. ఏ రౌడియిజం, గూండాయిజం, అరాచకాల్ని ప్రజలు తిరస్కరించారో కూడా గ్రహించకుండా జైలులోనే తన మలివిడత ప్రయాణం మొదలు పెట్టడం దురదృష్టకర సంఘటన అని ప్రత్తిపాటి అభివర్ణించారు. మాటల్లో మాత్రం మేకపోతు గాంభీర్యం ప్రదర్శిస్తున్న ఇదే జగన్ అండ్ కో పిసిబి ఫైల్స్ దగ్ధం, ఇన్నర్‌రింగ్ రోడ్ ఫైల్స్ కాల్చివేత సహా మరెన్నో విభాగాల్లో ఆధారాలు మాయం, ధ్వంసం ద్వారా తమ భయాన్ని బయట పెట్టుకుంటున్నారన్నారని ప్రత్తిపాటి తెలిపారు. అయితే వారు ఎన్నిచేసినా ఐదేండ్ల పాపాలకు వైకాపా నాయకులు, వారికి తోడుగా నిలిచిన దారి తప్పిన అధికారులు ఎవరూ తప్పించుకోలేరని ప్రత్తిపాటి హెచ్చరించారు.

## ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేసిన వారికి జగన్ వంతపాడటం సిగ్గుచేటు : బాలాజీ



చిలకలూరిపేట, జులై5, ప్రభాతవార్త: పోలింగ్ బూత్‌లో చొరబడి ఈవియం పగులగొట్టి ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేసిన పిన్నెల్లి రామకృష్ణారెడ్డికి జగన్ వంతపాడటం సిగ్గుచేటని జనసేన పార్టీ సెంట్రల్ ఆంధ్రా కో కన్వీనర్ పెంటేల బాలాజీ విమర్శించారు. శుక్రవారం తన కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ పిన్నెల్లి మంచివాడు, సౌమ్యుడు అని జగన్ చెప్పడం సిగ్గుచేటని, కులమత ప్రాంతాలేవి చూడమని చెప్పిన జగన్‌కు 11 సీట్లే ఎందుకు వచ్చాయో, పోలింగ్ కేంద్రంలో చొరబడి ఈవియంను పగులకొట్టేటంత మంచితనం ఉన్న ఆయన ఇప్పుడు ఎందుకు ఓడిపోయారో ఆత్మవిమర్శ చేసుకోవాలని అన్నారు. ఎన్నికల్లో ఘోర పరాజయం పొందినా జగన్‌లో మార్పు రాలేదని, ప్రజా తీర్పును గౌరవించేం దుకు ఆయనింకా సిద్దపడలేదని అన్నారు. జగన్ సమయం కేటాయించడం సరికాదని అన్నారు. ప్రజా తీర్పును గౌరవిస్తూ, ప్రభుత్వానికి నిర్ణయాత్మకమైన సలహాలిస్తూ ప్రజా మద్దతు పొందాలని హితవు పలికారు.

## ఇన్నర్‌వీల్ నూతన అధ్యక్షురాలిగా ప్రమాణం చేసిన గట్టు సరోజని

చిలకలూరిపేట, జులై4, ప్రభాతవార్త: చిలకలూరిపేట ఇన్నర్‌వీల్ క్లబ్ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకార మహోత్సవం శుక్రవారం స్థానిక రోటరి కమ్యూనిటిహాల్ నందు జరిగింది.
క్లబ్ నూతన అధ్యక్షురాలిగా గట్టు సరోజని, కార్యదర్శిగా నార్నె జయలక్ష్మీ, మరియు వారి కార్యవర్గం ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా క్లబ్ పూర్వాధ్యక్షురాలు మారెళ్ల ఇందిర, కమిటి సభ్యులు నూతన కార్యవర్గ సభ్యులను అభినందించారు. కార్యక్రమానికి ముఖ్య అతిధిగా ఇన్నర్‌వీల్ మాజీ జిల్లా చైర్మన్ కోలా విజయలక్ష్మీ పాల్గొన్నారు. అనంతరం సీనియర్ డాక్టర్స్ అయిన డాక్టర్ కందిమళ్ల జయమ్మ, డాక్టర్ గట్టు రంగారావు, డాక్టర్ పేర్ని కృష్ణమోహన్‌లను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఇన్నర్ వీల్ క్లబ్ ఫాస్ట్ ప్రెసిడెంట్స్, మరియు క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

## నూతనంగా ఆటో డ్రైవర్స్ యూనియన్ కార్యవర్గం ఎన్నిక

చిలకలూరిపేట, జులై5, ప్రభాతవార్త: ఎపి ఆటోడ్రైవర్స్ అండ్ వర్కర్స్ యూనియన్ టిడ్కో పాయింట్ నూతన కమిటి ఎన్నిక శుక్రవారం స్థానిక సిపియం కార్యాలయంలో జరిగింది.
నూతన కమిటి గౌరవాధ్యక్షురాలిగా నాగబైరు రామసుబ్బాయమ్మ, అధ్యక్షులుగా పేలూరి రామారావు, ఉపాధ్యక్షులుగా ఎన్ కృష్ణ, కార్యదర్శిగా గంగవరపు ఏసుబాబు, సహయ కార్యదర్శిగా కుప్పం వెంకటేశ్వర్లు, కోశాధికారిగా శివ ప్రసన్నాంజనేయులును కమిటి సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు బొంతా భగత్‌సింగ్ తదితరులు పాల్గొన్నారు.

## అన్ని సచివాలయాలలో ఉపముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ ఫోటో ఏర్పాటు చేయాలి

చిలకలూరిపేట, జులై5, ప్రభాతవార్త: అన్ని సచివాలయాలలో ప్రభుత్వ ఆదేశాల మేరకు రాష్ట్ర ఉపముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ చిత్రపటాన్ని ఏర్పాటుచేయాలని జనసేన పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త తోట రాజారమేష్ మున్సిపల్ కమీషనర్ చక్కల గోవిందరావును కోరారు. ఈ మేరకు శుక్రవారం పవన్‌కళ్యాణ్ చిత్రపటాన్ని మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేయాలని కోరుతూ కమీషనర్‌కు చిత్రపటాన్ని అందచేశారు. అనంతరం మాట్లాడుతూ పట్టణంలో ట్రాఫిక్ సిగ్నల్స్ సమస్య తీవ్రంగా ఉందని వెంటనే ట్రాఫిక్ సిగ్నల్స్ ఏర్పాటు చేయాలని కమీషనర్‌ను కోరారు. అదే విధంగా శాసనసభ్యులు ప్రత్తిపాటి సహకారంతో పట్టణంలో శానిటేషన్, వీధి దీపాలు, నీటి సరఫరా సమస్య లేకుండా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ డిఈ తోట వెంకటరమణ, జనసేన పార్టీ పట్టణ అధ్యక్షులు మునీర్ హసన్, మణికంత తదితరులు పాల్గొన్నారు.

## గణపవరం జిల్లా పరిషత్ హైస్కూల్‌లో మధ్యాహ్న భోజనం తనిఖీ చేసిన జిల్లా విద్యాశాఖాధికారి

నాదెండ్ల, జులై5, ప్రభాతవార్త: మండలంలోని శ్రీ కెల్లంపల్లి భద్రాచలం జిల్లా పరిషత్ హైస్కూల్‌లో శుక్రవారం మండల విద్యాశాఖాధికారి యం వెంకటేశ్వర్లు హైస్కూల్‌లో నిర్వహించబడుతున్న మధ్యాహ్న భోజనాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆయన విద్యార్థులతో కలిసి భోజనం చేసి సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం స్కూల్ రికార్డులతో పాటు విద్యార్థులకు పాఠ్యాంశాలు భోదించే విధానాన్ని కూడా పరిశీలించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్‌యం ఐ కృష్ణానాయక్, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఆర్టీసి బస్టాండ్ వద్ద ఆర్‌టిసి బస్‌ను ఢీ కొన్న కంటైనర్ ఆర్‌టిసి డ్రైవర్ మృతి

చిలకలూరిపేట, జులై5, ప్రభాతవార్త: పట్టణంలోని ఆర్‌టిసి బస్టాండ్ వద్ద జాతీయ రహదారిపై శుక్రవారం ఉదయం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఆర్‌టిసి డ్రైవర్ మృతిచెందాడు. వివరాలిలా ఉన్నాయి. బస్‌డిపో ఎదురుగా చిలకలూరిపేట డిపోకి చెందిన బస్‌ను లారీ ఢీకొనడంతో జాతీయ



రహదారిపై ట్రాఫిక్ నిలిచిపోయింది. అదే సమయంలో నరసరావుపేట డిపోకు చెందిన బస్ సాధారణంగా వెళ్లవలసిన దారిలో ట్రాపిక్ జాం అవ్వడంతో, బస్ డిపోనుంచి బస్‌ను డ్రైవర్ వ్యతిరేక దిశలో తీసుకువెళ్లడమే కాకుండా రాంగ్ రూట్‌లో అవతలి రోడ్డు మీదకు వెళ్లడం జరిగింది. అదే సమయంలో ఒంగోలు నుంచి వస్తున్న కంటైనర్ వేగంగా బస్‌ను కుడివైపు ఢీ కొట్టడంతో బస్ అద్దాలలో నుంచి బస్ డ్రైవర్ ముందుకు దూసుకువచ్చి కంటైనర్ కిందపడి అక్కడికక్కడే మరణించాడు. కాగా మృతుడు నరసరావుపేట డిపోకి చెందిన ఖాదర్ మస్తాన్‌బాబా (54)గా గుర్తించారు. బస్‌లో ఉన్న మరో నలుగురు ప్రయాణీకులకు స్వల్పగాయాలయ్యాయి. చిలకలూరిపేట డిపో మేనేజర్ రాంబాబు ఈ సంఘటనపై పట్టణ పోలీస్ స్టేషన్‌లో పిర్యాదు చేశారు. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## నేడు నాదెండ్ల మండలంలో విద్యుత్ నిలిపివేసే ప్రాంతాలు

నాదెండ్ల, జులై5, ప్రభాతవార్త: మండలంలోని గణపవరం సెక్షన్ పరిధిలోని సాతులూరు, చందవరం, డైరీ ఫాం పరిశ్రమ ప్రాంతాలలో కొత్త లైన్ల మరమ్మత్తుల కారణంగా శనివారం ఉదయం 9గంటలనుండి 11 గంటలవరకు విద్యుత్ నిలిపివేయబడుతుందని, అదే విధంగా చిలకలూరిపేట పట్టణంలో టౌన్2 పరిధిలో ఉదయం 9గంటలనుండి మధ్యాహ్నం 11 గంటల వరకు పండరీపురం, మార్కండేయనగర్, సుగాలీకాలనీ, శాంతినగర్, ఆది ఆంధ్రా కాలనీ మరియు పరిసర ప్రాంతాలలో విద్యుత్ లైన్ల మరమ్మత్తుల కారణంగా విద్యుత్ సరఫరా నిలిపివేయబడుతుందని శుక్రవారం విద్యుత్ డిఈఈ ఆర్ అశోక్ కుమార్ తెలిపారు. వినియోగదారులు సహకరించవలసినదిగా ఆయన కోరారు.

# పల్నాడు జిల్లా వార్త



## పల్నాడు జిల్లా ప్రగతిలో ప్రథమ కలెక్టర్ శివశంకర్ చెరగనిముద్ర

నరసరావుపేట, జూలై 5 ప్రభాతవార్త : పల్నాడు జిల్లా ప్రగతిలో ప్రథమ కలెక్టర్ శివశంకర్ చెరగనిముద్ర వేశారు. ప్రత్యేకమైన పల్నాడు జిల్లాకు లోతేటి శివశంకర్ కలెక్టర్‌గా వచ్చి తనదైన శైలిలో రెండేళ్ళ పాటు సేవలందించారు. తన స్టైల్‌లో ఆయన జిల్లాను అన్ని రంగాలలో ముందుకు తీసుకెళ్ళారు. ఐఏఎస్‌గా ఆయన ఉన్నప్పటికీ సాధారణ ప్రజల అధికారిగా మెలిగారు. ప్రతి ఒక్కరితోనూ కలెక్టర్ తమవాడనిపించుకున్నారు. పాలనలో ప్రజలకు చేరువగా ఉన్నారు. జిల్లా నలుమూలల నుండి ప్రజలు తమ సమస్యలను నేరుగా ప్రభుత్వానికి తెలియజేసేందుకు ప్రతి సోమవారం ప్రత్యేక స్పందన కార్యక్రమ నిర్వహణతో పాటు వచ్చినవారికి ఉచిత భోజన సదుపాయం



సైతం కల్పించారు. అదే విధంగా అత్యంత ప్రతిష్ఠాత్మకమైన రెడ్డిరాజుల సామ్రాజ్యం, కొండవీటి కోటను అభివృద్ధి చేసేందుకు ఎంతో కృషి చేశారు. ఆంధ్రా, గోల్కొండగా ప్రసిద్ధిగాంచిన కొండవీడును వేదికగా పండుగ నిర్వహించారు. అదే విధంగా నెల నెల సాహితీ మేళా నిర్వహించి తెలుగుభాష, సాహిత్యాల పట్ల అసక్తి కలిగించేలా ప్రోత్సహించారు. అంధుల కోసం ప్రత్యేకంగా ప్రతి నెల 4వతేదీన సమస్యలను అర్జీల రూపంలో స్వీకరించారు. అదే విధంగా నవోదయం పేరిట ఎస్.సి, ఎస్.టి.లకు ఆర్ధికంగా చేయూతనందించారు. ప్రభుత్వ పాఠశాల విద్యను ప్రోత్సహిస్తూ పదవ తరగతి టాపర్స్‌కు అభినందన కార్యక్రమం ఏర్పాటు చేశారు. పల్నాడు జిల్లా గేయాన్ని, లోగోను, ఆవిర్భావ స్మారక చిహ్నాన్ని కలెక్టరేట్‌లో ఏర్పాటు చేశారు. కాఫీ విత్ క్లాప్ మిత్ర మిషన్స్ శోభాకృత పల్నాడు వర్మీ పొలానికి బలిమి, సంక్రాంతి సంబరాలు, బంగారుతల్లి వంటి ఎన్నో కార్యక్రమాలను ఆయన తనదైన శైలిలో ఏర్పాటు చేసి ప్రజా కలెక్టర్‌గా ప్రజల మనస్సుల్లో నిలిచిపోయారు.

## వైకాపా ప్రజా తీర్పును తప్పుబట్టడం శోచనీయం : టిడిపి

నరసరావుపేట, జూలై 5 ప్రభాతవార్త : వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీకి ప్రజలు ఓట్లతో బుద్ధిచెప్పినా వారి తీరు మారడం లేదని తెలుగుదేశంపార్టీ రాష్ట్ర కార్యదర్శి నాగోతు శౌరయ్య అన్నారు. శుక్రవారం ఆయన తన కార్యాలయంలో మాట్లాడారు. ప్రజాస్వామ్యాన్ని, ఎన్నికల వ్యవస్థను అవమానించేలా, అవహేళన చేసేలా మాజీ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి వైఖరి కనిపిస్తుందన్నారు. వివిధ కేసుల్లో



జైల్లో ఉన్న మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డిని పరామర్శించిన తర్వాత మీడియాతో వారు మాట్లాడిన తీరు తీవ్ర అభ్యంతరకరం అన్నారు. ఈవిఎంలు పగులకొట్టి విధుల్లో ఉన్న పోలీస్ అధికారిపై దాడి చేసి ఇష్టానుసారంగా దౌర్జన్యాలు చేసి జైల్లో ఉన్న వ్యక్తికి వత్తాసుపలుకుతూ మాట్లాడటం విడ్డూరంగా ఉందన్నారు. పల్నాడు నియోజకవర్గాన్ని తన గుప్పెట్లో పెట్టుకోవాలని అరాచకాలు చేసినవారికి చట్టం శిక్షలు వేస్తే అటువంటి వారికి ఏ విధంగా మద్దతు తెలుపుతారని ప్రశ్నించారు. ప్రజల్లో వైకాపా పట్ల వ్యతిరేకత లేదంటూ అబద్దాలు చెప్పి ఓటమిని గౌరవంగా అంగీకరించకపోవడం వారి వైఖరికి అద్దం పడుతుందన్నారు. భవిష్యత్తులోనూ వైకాపాను ప్రజలు ఎంతమాత్రం ఆమోదించరని టిడిపి రాష్ట్ర కార్యదర్శి నాగోతు శౌరయ్య అన్నారు.

## రోడ్లపై గుంతలు కనిపించకూడదు : ఎమ్మెల్యే డాక్టర్ అరవింద్‌బాబు

నరసరావుపేట, జూలై 5 ప్రభాతవార్త : రోడ్లపై గుంతలు కనిపించకూడదని ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు అధికారులకు ఆదేశాలిచ్చారు. శుక్రవారం పట్టణంలోని పలు ప్రాంతాల్లో అధికారులతో కలిసి ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా అధికారులకు పలు సూచనలు చేశారు.



పట్టణంలోని ప్రధాన మార్గాలలో రోడ్లు గుంతలుగా ఉంటే ఎలా అని ప్రశ్నించారు. పట్టణంలోని మల్లమ్మసెంటర్, ఫ్లైఓవర్, బాబాపేట తదితర ప్రాంతాలలో రోడ్లు అధ్వాన్నంగా ఉన్నాయన్నారు. చిత్రాలయ రోడ్డులో అడుగుకు ఒక గుంత ఉందన్నారు. గత ప్రభుత్వం రోడ్ల నిర్మాణాలను, మరమ్మత్తులను గాలికి వదిలేసిందని విమర్శించారు. ఇసుక, మద్యం వంటివి అమ్ముకొని జేబులు నింపుకోవడంపై ఉన్న శ్రద్ధ అభివృద్ధి పనులపై లేకపోవడం వైకాపా వైఖరి అన్నారు. పాలకులుగా అర్హత లేదనే వైకాపాను ప్రజలు ఓడించారన్నారు. ప్రజల గురించి ఖచ్చితంగా ఆలోచన చేయాలని, అధికారులు ప్రజా అవసరాలకు సంబంధించి ప్రత్యేక దృష్టి నిలపాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు వెంట పార్టీ నాయకులు కపలవాయి విజయ్‌కుమార్, దేశిరెడ్డి చిన్నపరెడ్డి, క్రాంతికుమార్‌లతో పాటు కమిషనర్ సి.రవిచంద్రారెడ్డి, అధికారులు ఉన్నారు.

## పల్నాడు బస్టాండ్‌కు పూర్వ వైభవం : ఎమ్మెల్యే డాక్టర్ అరవింద్‌బాబు

నరసరావుపేట, జూలై 5 ప్రభాతవార్త : పల్నాడు బస్టాండ్‌కు పూర్వ వైభవం తీసుకువస్తామని ఎమ్మెల్యే డాక్టర్ అరవింద్‌బాబు అన్నారు. శుక్రవారం పట్టణంలోని పల్నాడు బస్టాండ్ పరిసర ప్రాంతాలను ఆయన అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రయాణికులకు అవసరమైన ప్రాంతం దశాబ్దాలుగా ఎటువంటి అభివృద్ధి లేక శిథిలావస్థకు



చేరుకుందన్నారు. త్వరలోనే బస్సు సర్వీసులను ఇక్కడి నుండి ప్రారంభించాలని ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు అధికారులకు ఆదేశాలిచ్చారు. బస్టాండ్‌కు వచ్చే ప్రజలు అనేక అవస్థలు పడుతున్నారని తెలిపారు. వీలైనంత త్వరగా ప్రయాణికుల ఇబ్బందులను తొలగించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రజా సమస్యల పరిష్కారమే తెలుగుదేశం ప్రభుత్వానికి తొలి ప్రాధాన్యత అన్నారు. ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు వెంట ఆర్టీసీ అధికారులతో పాటు పార్టీ నాయకులు కపలవాయి విజయ్‌కుమార్, వాసిరెడ్డి రవి, కొట్టా కిరణ్, బి.క్రాంతికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ వ్యవసాయశాఖ తనిఖీలు

రొంపిచర్ల, జూలై 5 ప్రభాతవార్త : వ్యవసాయశాఖ, విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు శుక్రవారం నరసరావుపేటలో విస్తృతంగా తనిఖీలు నిర్వహించారు. సుమారు రూ.4,77,400ల



విలువ చేసే విత్తనాల అమ్మకాలను వారు నిలుపుదల చేశారు. నాణ్యమైన విత్తనాలు రైతులకు అందేలా ఈ ఆకస్మిక తనిఖీలు నిర్వహించామని అధికారులు వెంకటేశ్వరరావు, ఎస్.ఐ. రవికుమార్‌లు తెలిపారు. మరో అధికారి సి.హెచ్.శ్రీనివాసరావు, విజిలెన్స్ ఎస్.ఐ.రామచంద్రయ్య మాట్లాడుతూ ట్రాన్స్‌పోర్ట్ ఏజెన్సీలను, డీలర్ షాపులను తనిఖీ చేయడం జరిగిందన్నారు. పురుగుమందులను రూ.1,26,500ల విలువ చేసే వాటిని నిలుపుదల చేశామన్నారు. విత్తనాలకు సంబంధించి రూ.4 లక్షల విలువ చేసే మొక్కజొన్న విత్తనాలను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ఈ తనిఖీలలో ఏడిప మస్తానమ్మ, ఏవో నరేంద్రబాబు, ప్రవీణ్, వరలక్ష్మి, ఏఈవో బ్రహ్మయ్య, రామిరెడ్డి, మస్తాన్‌వలి తదితరులు పాల్గొన్నారు.

## నేడు పెంపుడు జంతువులకు సీజనల్ వ్యాధులకు ఉచిత టీకాలు



యడ్లపాడు, జులై 5, ప్రభాతవార్త : సీతాకాలం అరంభం కావటంతో పెంపుడు జంతువులకు సీజనల్ వ్యాధులు సంక్రమించే అవకాశాలు అధికంగా ఉంటాయని, అటువాటికి సీజనల్ వ్యాధులు సోకకుండా ఉండేందుకు ఉచిత టీకా పంపిణీ నిర్వహించుతున్నామని యడ్లపాడు పశుసంవర్ధక శాఖా ఉపసంచాలకులు డాక్టర్ రాధాకృష్ణ శుక్రవారం తెలిపారు. యడ్లపాడు మండలంలోని అన్ని పశువైద్యశాలలో యడ్లపాడు గ్రామంలోని పశువైద్యశాలలో టీకాలు అందుబాటులో ఉన్నాయని, కావున ఈ అవకాశం పెంపుడు జంతువుల పెంపకం దారులు సద్వినియోగ పర్చుకోవాలన్నారు.

## కొండవీడు కొండలలో కాలి బూడిద అయిన మృత దేహం



యడ్లపాడు, జులై 5, ప్రభాతవార్త : మండల పరిధిలోని చెంఘీస్కాన్‌పేట గ్రామ సమీపంలోని పూలలోద్ది అంజనేయ స్వామి దేవాలయం సమీపంలోని కొండవీడు కొండల వద్ద కాలిబూడిద అయిన మృత దేహం గుర్తించిన సంఘటనకు సంబంధించి స్థానిక ఎస్సై శామ్యూల్ రాజీవ్ కుమార్ తెలుపుతున్న వివరాల ప్రకారం గ్రామానికి చెందిన గొర్రెల కాపరులు తమ గొర్రెల కాసుకోవటానికి కొండకు వెళ్లటం జరిగిందని, రాళ్ళమధ్య మృత దేహం కాలిన విషయం గుర్తించి స్థానికులకు తెలపగా వారు వెంటనే స్టేషన్‌కు సమాచారం ఇవ్వటంతో సిబ్బందితో కలసి సంఘటనా స్థలంను పరిశీలించామన్నారు. సంఘటనలో మృత దేహం పూర్తిగా కాలిపోయి ఉందని, అయితే చిన్నపాటి ఫ్లెక్సీ ముక్క, చిన్నపాటి చున్నీ ముక్క ఉన్నాయని, వీటి అధారంగా మహిళా లేక పురుషుడా అన్న విషయం పరిశీలిస్తున్నామని, సంఘటన జరిగి సుమారు మూడు లేదా నాలుగు రోజులు అయ్యి ఉంటుందన్నారు. సంఘటనకు సంబంధించి కేసు నమోదు చేసి దర్యాప్తు నిర్వహించటం జరుగుతుందన్నారు.

## నేటి నుండి పశుగ్రాస వారోత్సవాలు

యడ్లపాడు, జులై 5, ప్రభాతవార్త : నేటి నుండి పశుగ్రాస వారోత్సవాలను నిర్వహించుతున్నట్లు పశుసంవర్ధక ఉపసహాయ సంచాలకులు డాక్టర్ రాధాకృష్ణ తెలిపారు. ఈ వారోత్సవాలు 7వ తేది శనివారం నుండి 14వ తేది వరకు నిర్వహించటం జరుగుతుందని, సిఎస్‌హెచ్ 24 జోన్న విత్తనాలను రైతులకు సబ్సీడిపై అందజేయటం జరుగుతుందని, ఒక రైతుకు 25కేజీల వరకు ఇవ్వటం జరుగుతుందని, రైతు అధార్ కార్డు జిరాక్స్ తీసుకొని రావలెనని అన్నారు. ప్రభుత్వం 75శాతం రైతు 25శాతం చెల్లించటం జరుగుతుందన్నారు. ఒక కేజీ ఖరీధు 92రూపాయలని, ఇందులో రైతు ఒక కేజీకి 23రూపాయలు కట్టవల్సి ఉంటుందన్నారు. మండల పరిధిలోని యడ్లపాడు, జగ్గాపురం, తిమ్మాపురం, సొలస గ్రామాలలోని పశువైద్య శాలలో అందుబాటులో ఉన్నాయని, పూర్తివివరాలకు అయా పశువైద్యశాలలను గాని లేదా గ్రామాలలో ఉన్న రైతు సేవా కేంద్రాలలోని పశు వైద్య సహాయకుల వద్ద పూర్తి సమాచారం అందుబాటులో ఉందన్నారు.

## అమ్మ పేరుతో ఒక మొక్క నాటండి: ఎమ్మెల్యే జీ.వీ

వినుకొండ, జులై5, ప్రభాతవార్త: అమ్మ పేరుతో ప్రతి ఒక్కరు ఒక మొక్క నాటాలని ఎమ్మెల్యే జీ.వీ ఆంజనేయులు పిలుపునిచ్చారు. మున్సిపల్ కార్యాలయం ఆవరణలో మొక్కలు నాటే కార్యక్రమం శుక్రవారం చేపట్టారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే జీ.వీ ఆంజనేయులు హాజరై మొక్కలు నాటారు. ఎమ్మెల్యే జీ.వీ మాట్లాడుతూ ప్రధాని నరేంద్రమోడీ ప్రారంభించిన అమ్మ పేరుతో ఒక మొక్క నాటడం కార్యక్రమంలో ప్రతి భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. పర్యావరణ పరిరక్షణకు మానవాళి మనుగడకు మొక్కలు నాటడం ఎంతో అవసరమని గుర్తించిన ప్రధాని చేపట్టిన ఈ



కార్యక్రమం ఎంతో అభినందనీయమని కొనియాడారు. కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ దస్తగిరి, మున్సిపల్ కమీషనర్ కృష్ణవేణి, అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలు బుద్ధి చెప్పినా జగన్‌కు సిగ్గు రాలేదు

వినుకొండ, జులై5, ప్రభాతవార్త: ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తూ ఈవీఎం ధ్వంసం చేసిన మాచర్ల మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డిని జగన్ సమర్ధించడం సిగ్గుమాలిన చర్య అని ప్రజలు బుద్ధి చెప్పినా సిగ్గు రాలేదని ఎమ్మెల్యే జీ.వీ ఆంజనేయులు ఆగ్రహం వ్యక్తం చేశారు. శుక్రవారం విలేకరులతో మాట్లాడుతూ ఎన్నికల్లో ఈవీఎం ధ్వంసం చేసి ప్రజలను భయభ్రాంతులకు గురి చేసిన



పిన్నెల్లి మంచోడని కితాబివ్వడం జగన్ నీఛత్వానికి నిదర్శమన్నారు. వైకాపా అరాచకత్వానికి ప్రజలు గుణపాఠం చెప్పినా జగన్‌కు బుద్ధి రాలేదన్నారు. ఎన్డీయే ప్రభుత్వంపై, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుపై జగన్ చేసిన అనుచిత వ్యాఖ్యలు ఖండిస్తున్నామన్నారు. ఘోరంగా ఓడిపోయిన జగన్ ప్రజలకు ముఖం చూపించలేక జైలులో ఉన్న వైకాపాకు చెందిన ఖైదీలను కలుస్తున్నారని ఎద్దేవా చేశారు. ప్రజలు ఇచ్చిన అధికారాన్ని ఐదేళ్ళు దుర్వినియోగం చేసి రాష్ట్రాన్ని అన్ని విధాలుగా నాశనం చేసిన జగన్‌కు చంద్రబాబును హెచ్చరించే ధైర్యం ఉందా అని ప్రశ్నించారు. ఇప్పటికైనా బుద్ధి తెచ్చుకోవాలని హితవు పలికారు.

## లిడ్‌క్యాప్ ఆస్తులను పరిరక్షిస్తాం



దుర్గి, జులై 5, ప్రభాతవార్త : లిడ్‌క్యాప్ ఆస్తులను పరిరక్షించి రానున్న ఐదేళ్ళలో లెదర్‌పార్కును నిర్మించి చర్మకారులకు అందుబాటులోకి తీసుకొస్తామని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి జవహర్ అన్నారు. శుక్రవారం చర్మకారుల జేఏసి నాయకులు జవహర్‌ను మర్యాద పూర్వకంగా తమ సమస్యలను విన్నవించారు. ముందుగా ఆయనను శాలువాలు, పూలమాలలతో సత్కరించారు. గత పాలకుల హయాంలో చర్మకారులు నిరాధరణకు గురై ప్రభుత్వ ప్రోత్సహకాలు లేకా దీనావస్థకు చేరుకున్నారు. కేంద్రం నుంచి వచ్చిన నిధులను సైతం చర్మకారుల అభివృద్ధికి వినియోగించకుండా నిధులను మల్లింప చేసి లిడ్‌క్యాప్ సంస్థను నిరీ ర్యం చేసే దిశగా గత ప్రభుత్వం నడుచుకుందని జవహర్‌కు వివరించారు. లిడ్‌క్యాప్ వ్యవస్థ ద్వారా ఉద్యోగ, ఉపాధి అవకాశాలు మెండుగా ఉన్నాయని, లిడ్‌క్యాప్ సంస్థను ప్రోత్సహించాలని వినతిపత్రం అందచేశారు. లెదర్ ఇండస్ట్రీ అభివృద్ధి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆధ్వర్యంలో ఖచ్చితంగా జరుగుతుందని, చర్మకారులకు లబ్ధి చేకూరే విధంగా కార్యచరణ ఉంటుందని స్కిల్ డెవలప్‌మెంట్ ప్రోగ్రాం ద్వారా మాదిగ యువతి, యువకులు శిక్షణ ఇచ్చి ఉపాధి, వ్యాపార అవకాశాలు మెరుగు పరుస్తామని జవహర్ హామీనిచ్చారు. కార్యక్రమంలో చర్మకారుల జేఏసి ఎపి అధ్యక్షులు పులిమెల నాగేశ్వరరావు, లిడ్‌క్యాప్ పరిరక్షణ సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొండూరి కిశోర్‌కుమార్, బాబు జగ్జీవన్‌రావు, చర్మకారుల సంక్షేమ సంఘం నాయకులు కొండముది కృష్ణ, కూనూరి శివ, కొందుల ప్రసాద్, కల్లూరి జయరావు, కొత్తిపల్లి బిక్షాలు, చిరుకూరి కొండయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించండి



విజయపురిసౌత్, జులై 5 ప్రభాతవార్త: జులై 7న ఎమ్మార్పీఎస్ 30వ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలని ఎంఎస్‌పీ నాగార్జునసాగర్ రైట్ బ్యాంక్ అధ్యక్షుడు పలుకూరి జోసెఫ్‌బాబు మాదిగ, ఎమ్మార్పీఎస్ నాగార్జునసాగర్ రైట్‌బ్యాంక్ అధ్యక్షుడు ఎ న్.మోహన్ మాదిగ అన్నారు. విజయపురిసౌత్‌లో శుక్రవారం విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. మాచర్ల మండల పరిధిలోని నాగార్జునసాగర్, రైట్‌బ్యాంక్, చుట్టుపక్కల గ్రామాలలో ఎమ్మార్పీఎస్ 30వ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించాలన్నారు. అదేరోజు మహాజన నేత మంద కృష్ణ మాదిగ 59వ జన్మదిన వేడుకలు కూడా ఘనంగా నిర్వహించాలని కోరారు. సమాజంలో కులం పేరు చెప్పుకోవడానికి భయపడ్డ మాదిగ జాతికి ఆత్మగౌరవాన్ని తెచ్చిన ఘనత మంద కృష్ణ మాదిగకే దక్కుతుందన్నారు. మాదిగలతోపాటు సమాజంలోని అన్ని వర్గాల ప్రజల సమస్యలపై ప్రభుత్వాలపై పోరాడి వారికి అండగా ఉన్నది ఎమ్మార్పీఎస్ అని అన్నారు. ఆరోగ్యశ్రీ, ఎస్సీ, ఎస్టీ, ఉద్యోగుల్లో ప్రమోషన్లు, దివ్యాంగుల పింఛన్ల పెంపు కోసం ఉద్యమం, వృద్ధులు, వితంతువుల పింఛన్ల పెంపు కోసం కృషి చేశారన్నారు. మహిళలపై జరుగుతున్న దాడులు, అత్యాచారాలపై దోషులను శిక్షించలని ఉద్యమం, ఫాస్ట్ ట్రాక్ కోర్టులు సాధించడం, మాదిగలు, ఉపకులాల ప్రజలకు విద్య, ఉద్యోగ, రాజకీయ రంగాల్లో వాటా సాధించడానికి కృషి జరిగిందన్నారు. కార్యక్రమంలో వారి వెంట స్థానిక నాయకులు పాల్గొన్నారు.

july 6MN 7 PG - GNT.qxd:july 6MN 7 PG - GNT.qxd 01/01/01 8:12 AM Page 1



## జగన్ వ్యాఖ్యలు విడ్డూరం: డాక్టర్ రామచంద్రారెడ్డి

మాచర్ల, జూలై 5 ప్రభాతవార్తః రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి నెల్లూరులో చేసిన వ్యాఖ్యలు విడ్డూరంగా, అహంకారంగా ఉన్నాయని కాంగ్రెస్‌పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ యరమల రామచంద్రారెడ్డి అన్నారు. శుక్రవారం పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. ఐదేళ్లుగా చేసిన తప్పుడు నిర్ణయాలను సమర్థించుకుంటున్నారన్నారు. మూడు రాజధానులు, మద్యం, ఇసుక విధానాలు, ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్‌తో అన్ని వర్గాలు తీవ్రంగా నష్టపోయాయన్నారు. అప్పటి



ఎమ్మెల్యేలు నియోజకవర్గ ప్రజలను ఇబ్బందులను గురి చేశారన్నారు. ఇలాగే ఉంటే రానున్న రోజుల్లో పరిస్థితులు మరింత దారుణంగా ఉంటాయన్నారు. ఆయన వెంట కొమ్ము కోటేశ్వరరావు, షేక్ షకీర్ అలీ తదితరులు ఉన్నారు.

## ఆశావర్కర్లకు కనీస వేతనం చెల్లించాలి

మాచర్ల, జూలై 5 ప్రభాతవార్తః ఆశావర్కర్లకు కనీస వేతనం చెల్లించాలని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆంజనేయులు నాయక్ ప్రభుత్వాన్ని కోరారు. పట్టణంలోని సీఐటీయూ కార్యాలయంలో శుక్రవారం యూనియన్ అధ్యక్షురాలు చంద్రకళ అధ్యక్షతన నిర్వహించిన జనరల్ బాడీ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఆశా వర్కర్ల సమస్యలను వెంటనే పరిష్కరించాలన్నారు. యేళ్ల తరబడి అపరిష్కృతంగా ఉన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ప్రజారోగ్య సమస్యలపై ఆశా వర్కర్లు చేస్తున్న సేవలు ఎనలేనివని కొనియాడారు. సంఘటితంగా పోరాటం



చేయడం ద్వారానే సమస్యలను పరిష్కరించుకోగలమన్నారు. ఈ సమావేశంలో ఆశావర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి శివకుమారి తదితరులు పాల్గొన్నారు.

## 12న మండల పరిషత్ సర్వసభ్య సమావేశం

మాచర్ల, జూలై 5 ప్రభాతవార్తః పట్టణంలోని మండల పరిషత్ కార్యాలయంలో ఈనెల 12వ తేదీన మండల పరిషత్ సర్వసభ్య సమావేశం నిర్వహించనున్నట్లు ఎంపీడీవో సరోజినిదేవి తెలిపారు. శుక్రవారం ఆమె మాట్లాడుతూ మండల అభివృద్ధి, సీజనల్ వ్యాధుల పట్ల తీసుకోవాల్సిన చర్యలపై సమీక్ష నిర్వహించనున్నట్లు చెప్పారు. ప్రజాప్రతినిధులు, అధికారులు తప్పనిసరిగా హాజరుకావాలని కోరారు.

## సంక్షేమ హాస్టళ్ల వార్డెన్ల ఆవేదన

రెంటచింతల, జూలై 5 ప్రభాతవార్తః సంక్షేమ హాస్టళ్లను నడపడానికి వార్డెన్లు అల్లాడిపోతున్నారు. నిధులు కేటాయింపులో గత ప్రభుత్వం నిర్లక్ష్యం వహించింది. అడ్వాన్సులు లేవు.. బిల్లులు జమ కాలేదు. వెరసి వార్డెన్లకు తలకు మించిన భారంగా పరిణమించింది. విద్యార్థులను పస్తులు ఉంచలేక, నిర్వహించలేక వార్డెన్లు సతమవుతున్నారు. ఇంట్లో ఉన్న బంగారం సైతం తాకట్టు పెట్టి నిర్వహించే వారు కొందరైతే.. అప్పులు చేసి తిప్పలు పడుతున్న వారు ఇంకొందరు. దాదాపు గత నవంబరు



నుంచి డైట్ బిల్లులు రాకపోవడంతో వార్డెన్లు అల్లాడిపోతున్నారు. ఇంకెంతకాలం బరాయించాలంటూ ఉన్నతాధికారులను ఆశ్రయిస్తున్నారు. ఉన్నతాధికారులు సైతం సర్ధిచెబుతున్నారు. గట్టిగా మాట్లాడితే వేధింపులు తప్పడం లేదని పలువురు వాపోతున్నారు. మాజీ సీఎం జగన్‌మోహన్‌రెడ్డి సంక్షేమ హాస్టళ్ల బిల్లులు చెల్లించకుండా మాజీ అయ్యారు. మండలంలో సుమారు రూ. 80 లక్షల దాకా రావాల్సి ఉందని అధికారులు వాపోతున్నారు. రెంటచింతలలో బీసీ బాలుర, బాలికలు, ఎస్సీ బాలుర, బాలికలు, గిరిజన గురుకులాలు ఉన్నాయి. హాస్టళ్లలో సుమారు 750 మంది వరకు బాలబాలికలు చదువుతున్నారు. గత ప్రభుత్వం నుంచి డబ్బులు రాకపోవడంతో విద్యార్థుల కడుపు మాడ్చకుండా వ్యవహరించాలనే బావనతో అందిన చోటల్లా అప్పులు చేసి చివరకు వడ్డీలు చెల్లించాల్సిన దుస్థితికి చేరుకున్నారు. చిన్నారులకు అందించాల్సిన కాస్మోటిక్ చార్జీలు కూడా చెల్లించకపోవడంతో చింపిరి జుట్టుతోనే పాఠశాలకు వెళ్తున్నామని విద్యార్థులు వాపోతున్నారు. నూతన ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత సమస్యలన్నీ పరిష్కారం అవుతాయని వార్డెన్లు, విద్యార్థులు ఆశిస్తున్నారు.

## నేడు జంతువులకు ఉచితంగా టీకాలు

రెంటచింతల, జూలై 5 ప్రభాతవార్తః మనిషి మనుగడులో పశువులు, జంతువులు భాగమయ్యాయని, జీవనోపాది కోసం కొందరు, ఆసక్తితో కొందరు జంతువులను పెంచుతున్నారని రెంటచింతల పశువైద్యాధికారి బషీర్ తెలిపారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ జూలై 6వ తేదీన ప్రపంచ జూనోసిస్ డేను పురస్కరించుకొని పెంపుడు జంతువులకు ఉచితంగా టీకాలు అందిస్తున్నామన్నారు. ప్రపంచ వ్యాప్తంగా వ్యాపిస్తున్న అంటువ్యాధుల్లో 61 శాతం జూనోటిక్ వ్యాధులేనని ప్రపంచ ఆరోగ్య సంస్థ ఇప్పటి వరకు 250 వ్యాధులను గుర్తించిందన్నారు. మన దేశంలో ప్రాణాంతక జూనోటిక్ వ్యాధులు 15 వరకు ఉన్నాయన్నారు. ఈ వ్యాధులు ఎక్కువగా పశువుల కాపరులు, పశువైద్య వృత్తిలో ఉన్న వారికి, డెయిరీలో పనిచేసే వారికి, పాల ఉత్పత్తులు ఆహారంగా తీసుకునే వారికి, సరదా కోసం కుక్కలు, పక్షులు పెంచుకునే వారికి సోకే అవకాశం ఎక్కువగా ఉందన్నారు. ఈ వ్యాధుల భారిన పడకుండా ఉండాలంటే శుచి, శుభ్రత పాటించడం చాలా అవసరమన్నారు.

## బోర్లను సీజ్ చేసిన అధికారులు

కారంపూడి, జులై 5 ప్రభాతవార్త: కారంపూడిలోని వడ్డెర కాలనీలో కలుషిత నీరు కారణంగానే అతిసార వచ్చిందని అధికారులు గురువారం నిర్ధరించారు. కన్యకా పరమేశ్వరి దేవాలయం వద్ద బోరు, వినుకొండ రహదారిలో ఉన్న బోరు నీరు తాగడం వల్లే అతిసార రావడంతో వైద్యసేవలు అందించి, వైద్యశిబిరం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. బోర్ల నీటిని పరీక్షలకు పంపడంతో కలుషిత నీరుగా నిర్ధరణ అయినట్లు ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ వి.వెంకటేష్, ఈఓపీఆర్‌డీ సత్యప్రసాద్‌లు తెలిపారు.



బోర్లను సీజ్ చేసి ఆ ప్రాంతాల్లో ఉన్న మినరల్ వాటర్ ప్లాంటుకు నోటీసులు కూడా జారీ చేశారు. నీటి సమస్య తలెత్తకుండా ఉండేందుకు వాటర్ ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేస్తుండగా మరికొన్ని ప్రాంతాల్లో ప్రజలు నీరు రాక ఇబ్బందులు పడుతున్నారు. మరికొన్ని రోజుల తర్వాత క్లోరినేషన్ చేసి బోరు నీరు అందిస్తామని ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ వెంకటేశ్ తెలిపారు.

## బలహీన వర్గాల నాయకుడు వంగవీటి


కారంపూడి, జులై 5 ప్రభాతవార్త: పేద బడుగు బలహీన వర్గాల సంక్షేమ కోసం వంగవీటి మోహనరంగా కృషి చేశారని బాపట్ల ఎమ్మెల్యే వేగేశన నరేంద్రవర్మ అన్నారు. వంగవీటి మోహనరంగ 77వ జయంతి సందర్భంగా కారంపూడి పట్టణంలోని బస్టాండ్ సెంటర్లో రాజస్థాన్ టీస్టాల్ ముందు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వంగవీటి మోహనరంగ మన మధ్య లేకపోవడం చాలా దురదృష్టకరమన్నారు. రంగ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కారంపూడి కాపు సంఘం నాయకులు, పలిశెట్టి రాఘవ, తోట నరసింహారావు, పలిశెట్టి శ్రీనివాసరావు, పలిశెట్టి కొండలు, బొమ్మిన శ్రీనివాసరావు,



బొమ్మిన శేషగిరి, జక్కా వీరయ్య, జక్కా నరసింహారావు, పెనుగొండ బ్రహ్మం, చలవాది కొండ, చింతపల్లి రాజశేఖర్, పురంశెట్టి వెంకటేశ్వర్లు, తోట శ్రీనివాసరావు, పయ్యాల సోమయ్య, కె.రమేష్ మాచర్ల నియోజకవర్గం జనసేన సమన్వయకర్త బూసా రామాంజనేయులు, కేసనపల్లి కృష్ణబాబు, మిర్యాల వెంకటేశ్వర్లు, టీడీపీ పట్టణ అధ్యక్షులు గట్టు బాలకృష్ణ, మస్తాన్‌జానీ, సప్పిడి ర ఆము, పంగులూరి అంజయ్య, అన్నపురెడ్డి చెన్నకేశవులు రంగా అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు పుస్తకాలు, పలకలు పంపిణీ

కారంపూడి, జులై 5 ప్రభాతవార్త: మండలంలోని పెద్దకొదమగుండ్ల గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో పూర్వ విద్యార్థి గుబిలి నరసింహారావు గత ఆరేళ్లుగా విద్యార్థులకు నోట్‌బుక్స్, పలకలు, పెన్నులు ఇస్తున్నారు. ఈ సంవత్సరం కూడా వారి తండ్రి ప్రసాదరావు ద్వారా



పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు స్వరూపరాణి, ఉపాధ్యాయులు బి.సురేష్, విద్యాకమిటీ ఛైర్మన్ బండ్ల అప్పారావులు ఉన్నారు.

## పండ్లు, పూలతోటలకు ప్రాముఖ్యత

కారంపూడి, జులై 5 ప్రభాతవార్త: సన్న, చిన్నకారు రైతులు తమ పొలాల్లో పండ్లు, పూలతోటల పెంపకానికి ఉపాధి హామీ పథకం కింద ప్రాముఖ్యత ఇస్తున్నట్లు ఎంపీడీఓ ఘంటా శ్రీనివాసరెడ్డి తెలిపారు. ఈ ఏడాది రైతులు పంట, పండ్లు, పూల తోటలు పెంచాలని దీనివల్ల ఫలసాదాయం ఎక్కువ వస్తుందని తెలిపారు. మూడు సంవత్సరాల కాలంపాటు ఉపాధి హామీ పథకం కింద నిధులు కేటాయించి, ఆదాయం రైతులకు వస్తుందని తెలిపారు.

## ప్రజలకు సురక్షిత తాగునీరు సరఫరా చేయాలి

బాపట్ల, జులై5, ప్రభాతవార్త: బాపట్ల జిల్లా ప్రజలకు సురక్షిత మైన తాగునీరు సరఫరా చేయాలని జిల్లా కలెక్టర్ జె.వెంకటమురళీ తెలిపారు. స్థానిక జిల్లా కలెక్టర్ కార్యాలయంలో శుక్రవారం అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై సంబందిత అధికారులతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో 960 నివాస ప్రాంతాలు ఉన్నాయని వాటిలో మూడు లక్షల64వేల 788 ప్రజలు జీవనం సాగిస్తున్నారన్నారు. జిల్లాలో 184 మంచినీటి ట్యాంకులు ఉండగానీటిమట్టం దిగువకు చేరుతోందన్నారు. కృష్ణ పశ్చిమ డెల్టా నుంచి నీటి విడుదలకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. పట్టణ ప్రాంతాలలో ట్యాంకుల నుంచి సరఫరా చేసి తారునీరు శుద్దీకరించాలన్నారు. పంచాయితీల కింద 462 నీటి పథకాలు జిల్లా పరిషత్ కింద 31 పథకాలు, సిపిడబ్ల్యూ ఎస్ పదకాలు మరో 25 ఉన్నాయన్నారు. వాటితో పాటు మరో 5803 చేతి



పంపులు ప్రజలకు అందుబాటులో ఉన్నాయన్నారు. వర్షాకాల సీజన్లో అంటువ్యాదులు ప్రభలకుండా సురక్షిత నీటిని సరఫరా చేయాలన్నారు. నీటి కాలువలలో తూటికాడ, పూడికతీత పనులు వేగంగా చేపట్టాలన్నారు. రూ7.69 కోట్లతో 45 పనులు చేయడానికి అధికారికంగా అమోదం లబించిందన్నారు. ఈ నెల ఆగస్టు 31వ తేదివరకు డయేరియా నివారణ పై అవగాహన కార్యక్రమాలు విస్తృతంగా చేపట్టాలన్నారు. ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. 51 ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాలు, 8 సామాజిక వైద్య ఆరోగ్య కేంద్రాలు, 12 అర్బన్‌ప్రాదమిక వైద్య కేంద్రాలు 477 సచివాలయాలలో వైద్య సిబ్బంది అందుబాటులో ఉండగా ప్రజలకు మంచి వైద్యం అందించాలన్నారు జిల్లాలో 111 మంది వైద్యాధికారులు ఉండగా సిబ్బంది మంచి సేవలు అందించేలా చర్యలు తీసుకోవాలన్నారు. వ్యవసాయానికి అవసరమైన విత్తనాలు, ఎరువులు, సిద్దం చేసుకోవాలన్నారు. రైతులకు కొరత లేకుండా చూడాలన్నారు. పంచాయితీలలో పారిశుద్ధ్య కారక్రమాలు చేపట్టాలన్నారు. పంచాయితీలపై పర్యవేక్షణ చేయాలన్నారు. ఈ సమావేశంలో డిఆర్‌వో సిహెచ్ సత్తిబాబు, వివిధ శాఖల జిల్లా అదికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయులకు టీచ్‌టూల్ శిక్షణ ఎంతో ఉపయోగం

బాపట్ల, జులై5, ప్రభాతవార్త: ఉపాధ్యాయుల పనితీరు, విద్యార్థుల విధ్యాసామర్థ్యాలను పరిశీలించడానికి అభ్యసన కృత్యములను అవగాహన చేసుకోవడానికి టీచ్‌టూల్ శిక్షణ కార్యక్రమం ఎంతగానో దోహదపడుతుందని గుంటూరు రీజనల్ జాయింట్ డైరెక్టర్ ఎస్.లింగేశ్వరరెడ్డి అన్నారు. స్థానిక ఎస్ఎంజి ఉన్నతపాఠశాలలో జరుగుతున్న టీచ్‌టూల్ శిక్షణ కార్యక్రమాలను శుక్రవారం ఆయన పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ 9 రోజుల పాటు జరిగే ఈ శిక్షణ కార్యక్రమాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. శిక్షణ అనంతరం ఉపాధ్యాయులుఅయా పాఠశాలలను సందర్శించనప్పుడు స్వీయ పర్యవేక్షణ ఉండాలన్నారు. దీని ద్వారా ఉపాధ్యాయుల పని తీరు విద్యార్ధు సామర్థ్యాలను పూర్తిగా తెలుసుకునే అస్కారం ఉంటుందన్నారు. సమర్ధవంతమైన భోధన, సమర్ధవంతమైన అభ్యసన ప్రక్రికయలు, సాంకేతిక పరజ్ఞానంతో కూడిన శిక్షణను ఈ శిక్షన ద్వారా తెలుసుకున్నామని పలువులు ఉపాధ్యాయులు ఆర్‌జెడికి వివరించారు. ఈ కార్యక్రమంలో సమగ్ర శిక్ష ఎఎంఓ బిళ్ళా మోజెస్, బాపట్ల మండల విద్యాశాఖాధికారి దేవరకొండ ప్రసాద్, రిసోర్స్ పర్సన్ మహమ్మద్ అక్రమ్‌గోరి, పి.పోతురాజు, డి.రాజారావు, తదితరులు పాల్గొన్నారు.

## కలాం ఫౌండేషన్ కర్లపాలెం ద్వారా ప్రతిశుక్రవారం సేవలు

కర్లపాలెం, జులై5, ప్రభాతవార్త: అబ్దుల్ కలాం ఫౌండేషన్ కర్లపాలెం ద్వారా ప్రతి శుక్రవారం సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామని ఫౌండేషనన ప్రసిడెంట్ గ్రామ ఉప సర్పంచ్ పఠాన్ అహ్మద్ బాష తెలిపారు. కర్లపాలెం అబ్దుల్ కలాం ఫౌండేషన్ అధ్వర్యంలో కర్లపాలెం ఎంవి రాజుపాలెంలో నిరుపేద మహిళకు 10 కేజిల బియ్యం పంపిణి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పఠాన్ అహ్మద్ బాష మాట్లాడుతూ పేదలకు ప్రతి శుక్రవారం బియ్యం, నిత్యావసర సరుకులు, దుప్పట్లు, అనారోగ్యంగా ఉన్నా వారికి ఆర్ధిక చేయూత అందించడం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో షేక్ హబీబ్, షేక్ జిలాని, షేక్ బహుదూర్ బాష,



## అమ్మవారిని దర్శించుకున్న అన్నమయ్య జిల్లా కలెక్టర్ శ్రీధర్

పిట్టలవానిపాలెం, జులై05, ప్రభాతవార్త: చందోలు గ్రామంలో వెంచేసి యున్న శ్రీ బగళాముఖీ అమ్మవారి అలయానికి అన్నమయ్య జిల్లా కలెక్టర్ చామకూరి శ్రీధర్ విచ్చేసి అమ్మవారికి శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారి మీద భక్తి ప్రపత్తులతో రూ.1లక్ష రూపాయలు విరాళంగా అందించారు. ఈ సందర్భంగా కలెక్టర్ శ్రీధర్ మాట్లాడుతూ తాను పనిచేసినంత కాలంలో అనేక మార్లు శ్రీ అమ్మవారి అలయానికి కావడం జరిగిందన్నారు. అద్భుతమైనశక్తికల దేవతగా బావించి ఈ చిరు కానుక సమర్పించానన్నారు. ఈ సందర్భంగా దేవస్థానం తరుపున వేద అశీర్వచనం జరిపించి శాలువాఅమ్మవారి చిత్రపటంతో ఆలయ



కార్యనిర్వాహణాధికారి జి.నరసింహామూర్తి ఘనంగా సత్కరించారు. ఆయన వెంట పిట్టలవానిపాలెం తహశీల్దార్ కే.స్ఫూర్తి, వీఆర్వోలు వీరనాయుడు, ఆరుణకుమారి, నాగజ్యోతి, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు మెరుగైన విద్యుత్ సేవలు అందించాలి

బాపట్ల, జులై5, ప్రభాతవార్త: బాపట్ల నియోజకవర్గ ప్రజలకు రానున్న రోజుల్లో మెరుగైన, అంతరాయం లేని విద్యుత్ సరఫరా చేసే విధంగా విద్యుత్‌శాఖఅధికారులు కృషి చేయాలని బాపట్ల శాసన సభ్యులు వేగేశన నరేంద్రవర్మ అన్నారు. స్థానిక విద్యుత్ శాఖ కార్యాలయంలో సంబందిత అధికారులతో శుక్రవారం ఆయన సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు మెరుగైన విద్యుత్ సేవలు అందించాలని ,అనివార్య కారణాల వలన విద్యుత్ సరఫరా నిలిచిపోయిన సమయంలో సిబ్బంది తక్షణమే స్పందించి



మరమత్తులు చేసి విద్యుత్ అందించే విధంగా పనిచేయాలన్నారు. విద్యుత్ మొండి బకాయిలను వసూలు చేసి అదాయం పెంచాలని నిర్లక్ష్యం వహిస్తే ఉన్నతాధికారులు శాఖాపరమైన చర్యలు తీసుకుంటారన్నారు. ఇప్పటికే పట్టణ ప్రాంతంలో పురపాలక సంఘం ద్వారా అందించే మంచినీటి కోసం ఆరగంటసేపు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నామని భవిష్యత్‌లో అటువంటి సమస్య లేకుండా తాను పరిష్కారం చేస్తానన్నారు. ఎక్కడా కూడా విద్యుత్ చౌర్యం వంటివి జరగకుండా చూసుకోవాలన్నారు. నిబంధనలకు విరుద్దంగా విద్యుత్ వాడుకునే వారిపై చర్యలు తీసుకోవాలన్నారు. మీటర్లు ఇచ్చే విషయంలో గృహాల యజమానులను ఎవరిని ఇబ్బంది పెట్టొద్దని ఎవరినైనా ఇబ్బంది పెట్టారని నా దృష్టికి వస్తే సహించేది లేదన్నారు. ఈ సమావేశంలో విద్యుత్‌శాఖ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## పరిసరాల పరిశుభ్రతపై శ్రద్ధ తీసుకోవాలి

కొల్లిపర, జూలై 5 ప్రభాతవార్త: పరిసరాలు పరిశుభ్రంగా ఉండటం వలన మన ఆరోగ్యానికి భద్రత కలుగుతుందని..కావున పరిసరాల పరిశుభ్రతపై శ్రద్ధ తీసుకోవాలని ఎంపీడీఓ విష్ణుప్రసాద్ అన్నారు. మండల కేంద్రం కొల్లిపరలో ఇటీవల కురిసిన వర్షాలకు రోడ్లపై నీరు నిలబడటంతో వెంటనే స్పందిన ఎంపీడీఓ విష్ణుప్రసాద్, సర్పంచ్ పిల్లి రాధిక, కార్యదర్శి ప్రసాదు, నాయకుడు పిల్లి గంగాధరరావు పంచాయతీ సిబ్బందితో కలసి శుక్రవారం స్పెషల్‌డ్రైవ్ నిర్వహించారు. గ్రామంలో మురుగునీటిని పరిశీలించి ప్రొక్లెయిన్ ద్వారా తొలగించారు. ఈ సందర్భంగా విష్ణుప్రసాద్ మాట్లాడుతూ రోడ్లపై నైదిబ ్బలు ఉంటే గ్రామస్తులు వాటిని తీసి అధికారులకు



సహకరించాలన్నారు. గ్రామస్తులు మంచి నీటి పంపుల వద్ద మురుగునీరు నిల్వ ఉండకుండా చూచుకోవాలన్నారు. మురుగునీరు నిల్వ ఉంటే అంటువ్యాధులు వచ్చే అవకాశం ఉందన్నారు. పారిశుద్ద్యం పట్ల ప్రతి ఒక్కరూ వ్రద్ద తీసుకోవాలన్నారు. బహిరంగ మలవిసర్జన నేరమన్నారు. కార్యక్రమంలో ఈవోపిఆర్‌డి పూర్ణశంకరరావు, పంచాయతీ కార్యదర్శులు మాధురి, ఉషా తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టర్ వెంకట మురళీని మర్యాదపూర్వకంగా కలిసిన ఎస్పీ జిందాల్

బాపట్ల, జులై05, ప్రభాతవార్త: బాపట్ల జిల్లా కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన జె.వెంకటమురళీని జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ శుక్రవారం కలెక్టర్ బంగళాలో మర్యాద పూర్వకంగా కలిసి పూలమొక్కను అందించి శుభాకాంక్షలు తెలియజేసారు. అనంతంర ఇరువురు జిల్లాలో ని పరిస్థితులు, శాంతిభద్రతల గురించిన పలు అంశాలను కూలకుషంగా చర్చించుకున్నారు.



## కలెక్టర్‌ను మర్యాద పూర్వకంగా కలిసిన ఎమ్మెల్యే వేగేశన

బాపట్ల, జులై5, ప్రభాతవార్త: బాపట్ల జిల్లా నూతన కలెక్టర్‌గా బాధ్యతలు చేపట్టిన జె.వెంకటమురళీని శుక్రవారం కలెక్టర్ కార్యలయంలో బాపట్ల శాసన సభ్యులు వేగేశన నరేంద్రవర్మ మర్యాద



పూర్వకంగా కలిసి పూలమొక్కను అందించారు. అ సంద్భంగా కలెక్టర్‌కు వెంకట మురళీకి వేగేశన శుభాకాంక్షలు తెలిపారు.

## నూతన చట్టాలపై అంగన్‌వాడీలకు అవగాహన

కర్లపాలెం, జులై5, ప్రభాతవార్త: కర్లపాలెం పెద్దింటమ్మ తల్లి ఆలయ ప్రాంగణంలో బాపట్ల ఐసిడిఎస్ ప్రాజెక్టు అధ్వర్యంలో నూతన చట్టాలు(భారతీయ న్యాయ సంహిత) పై మడలంలోని అంగన్‌వాడీ కార్యకర్తలకు శుక్రవారం అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ అవగాహన కార్యక్రమంలో ముఖ్య అతిధిలుగా ఐసిపిఎస్ బాలల పరిరక్షణ లీగల్ అడ్వైజర్ మౌనిక, కౌన్సిలర్ రోజిలిన్‌లు పాల్గొని నూతన చట్టాలపై అవగాహన కల్పించారు. బాల్య వివాహాలు, దత్తతు కార్యక్రమం, మహిళలపై అత్యాచారాలు, పాక్సో చట్టాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ఐసిపిఎస్ బాలల



పరిరక్షణ అధికారి పి.పురుషోత్తమరావు, కర్లపాలెం మండల ఐసిడిఎస్ సూపర్‌వైజర్లు శేషుకుమారి, నాగమల్లేశ్వరీ, సౌజన్య, కార్యకర్తలు ,తదితరులు పాల్గొన్నారు.

## స్పందించిన అధికారులు

తాడేపల్లి, జూలై 5, ప్రభాతవార్త : బకింగ్‌హామ్ కాల్వ పక్కన దాతలు నిర్మించిన పిండ ప్రధానం చేసే షెడ్డుల్లో మద్యం గంజాయి సేవిస్తున్నారని అనే వార్తకు స్పందించిన బ్లూకోల ్ట్స(స్పెషల్ టీమ్) పోలీసువారికి స్థానికులు కృతజ్ఞతలు తెలియజేశారు. కానీ పోలీసులు అటువెళ్ళారో లేదో తిరిగి ఐదు నిమిషాల్లో మళ్ళీ అక్కడే చేరుతున్నారు. పోలీసులు రెండు మూడుసార్లు వచ్చినా మరలా అదే తంతు కొనసాగిస్తూ వెళ్ళిన పది నిమిషాలకే మళ్ళీ అదే ప్లేస్‌కి



వస్తున్నారు. ఇది మా అడ్డ మీరేం చేస్తారంటూ పోలీసులకు సవాల్ విసురుతున్న మందుబాబులు మరియు గంజాయి బ్యాచ్ గతంలో ఎన్నో సార్లు స్థానిక పెద్దలు అక్కడ నుంచి ఎని ్నసార్లు తరిమినా మళ్ళీ అక్కడికే చేరుతున్నారు. మధ్యం తాగి బాటిళ్ళు పగలగొట్టడం, అక్కడే శివాలయం చుట్టు కూరొ ్చని పేకాటలు పచ్చీసులు ఆటలు అడుతూ అడ్డాగా మలుచుకుంటున్నారు. శివాలయంలో పూజలు నిర్వహించుకోవాలన్న కాల్వ గట్టున బట్టలు ఉతికే మహిళలు, స్థానికులు భయభ్రాంతులకు గురవుతున్నారు. పోలీసులు ఈ అంశంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని స్థానికులు కోరుతున్నారు.

## ఎన్నారైలో న్యాయవాది ప్రసాద్ బ్రెయిన్ డెడ్

మంగళగిరి, జూలై 5, ప్రభాతవార్త : మంగళగిరి–తెనాలి రోడ్డులో జరిగిన రోడ్డు ప్రమాదంలో తలకు తగిలిన బలమైన గాయంతో చినకాకాని ఎన్నారై ఆస్పత్రిలోచేరిన న్యాయవాది ప్రసాద్ బ్రెయిన్‌డెడ్ అయ్యారు. జీవన్మృతుడైన ఆయన అవయవాలు ఆరుగురికి కొత్తజీవితాన్ని ఇచ్చాయి. ఆయన అవయవాలను శుక్రవారం మధ్యాహ్నం గ్రీన్‌చానల్‌ద్వారా వివిధ ప్రాంతాల్లోని ఆస్పత్రులకు ఎన్నారై యాజమాన్యం ఆధ్వర్యంలో



తరలించారు. బ్రెయిన్ డెడ్ అయిన ప్రసాద్ అవయవదానం చేస్తే మరో ఆరుగురికి ప్రాణదానంచేసి మహత్తర అవకాశం ఉంటుందని కుటుంబ సభ్యులు భావించారు. అనివార్య కారణంతో మృతిచెందిన ప్రసాద్ అవయవదానం చేయడం గొప్ప విషయమని, కుటుంబ సభ్యుల అంగీకారంతో ఎన్నారై అడ్మినిస్ట్రేటర్ మండవ విష్ణువర్థన్‌రావు సూచన మేరకు జీవన్‌దాన్ ట్రస్టుతో మాట్లాడిన మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీనివాసరావు, ఆర్గాన్ డోనేషన్ విభాగాధిపతి డాక్ ్టర్ మస్తాన్ సాహెబ్ ప్రభుత్వ అధికారుల సహకారంతో జీవన్మృతుడి గుండె, కాలేయం, ఊపిరితితు ్తలు, మూత్రపిండాలను నాలుగు అంబులెన్స్‌ల్లో ప్రాణదాతా జోహార్ అంటూ చప్పట్లు కొడుతూ గ్రీన్‌చానల్ ద్వారా విజయవాడ విమానాశ్రయానికి చేర్చారు. గుండెను తిరుపతి పదా ్మవతి ఇనిస్టిట్యూట్, కాలేయం విజయవాడలోని మణిపాల్ హాస్పటల్, ఊపిరితిత్తులు సికింద్రాబాద్ కిమ్స్ హాస్పటల్, మూత్రపిండాలు చినకాకాని ఎన్నారై ,ఆయుష్ హాస్పటల్, నేత్రాలు పెదకాకాని శంకర నేత్రాలయానికి తరలించారు.

## శ్రీకాశీ అన్నపూర్ణేశ్వరీ సేవాట్రస్ట్ సేవలు అభినందనీయం

మంగళగిరి, జూలై 5, ప్రభాతవార్త : స్థానిక శ్రీ గంగా భ్రమరాంబ సమేత మల్లేశ్వరస్వామి దేవస్థానంలో శ్రీకాశీ అన్నపూర్ణేశ్వరీ సేవా ట్రస్టు ఆధ్వర్యంలో ప్రతినెల అమావాస్య ముందు జరిగే అన్నదాన కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా టిడిపి గుంటూరు పార్లమెంట్ నియోజకవర్గ ప్రధానకార్యదర్శి పోతినేని శ్రీనివాసరావు హాజరై అన్నదాన కార్యక్రమాన్ని



ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ట్రస్టు ఆధ్వర్యంలో భక్తులకు అన్నదాన కార్య క్రమం నిర్వహించడం అభినందనీయమన్నారు. శివుని ఆశీస్సులతో అందరికీ మంచి జరగాలని ఆయన అన్నారు. శ్రీ కాశీ అన్నపూర్ణే ్శ్వరీ సేవాట్రస్ట్ చైర ్మన్ పందేటి సాంబశివరావు ఆధ్యాత్మిక సేవా కార్యక్రమాల్లో ముందుకు సాగుతున్నారని అలాగే తన భగీరథ ట్రస్ట్ ద్వారా సైతం ఎన్నో సేవా కార్యక్రమాలు అన్నదాన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని కొనియాడారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు ఆకుల ఉమామహేశ్వరరావు, ఆకుల జయసత్య, జివి నారాయణ, కర్నాటి శివ సత్యనారాయణ, జూట్రు ఏడుకొండలు, ట్రస్ట్ చైర్మన్ పందేటి సాంబశివరావు, ట్రస్ట్ ప్రతినిధులు దామర్ల వీరాస్వామి, కగ్గాశ్రీను, దామర్ల నాగరాజు, గండికోట రాజారావు, అచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాన్ని డిజిటలైజ్ చేయడంలో కెఎల్ వర్సిటి విద్యార్థిని కృషి

తాడేపల్లి, జూలై 5, ప్రభాతవార్త : కేఎల్ యూనివర్సిటీకి చెందిన పసుపులేటి చందన రాజశ్రీ, స్వేచ్ఛా సోషల్ ఇంటర్న్‌షిప్ ద్వారా కమ్యూనిటీ అభివద్ధికి విశేష కృషిచేశారు. వడ్డేశ్వరం గ్రామంలోని జెడ్పిహెచ్ పాఠశాల్లో పిల్లలకు కంప్యూటర్ల పట్ల ఆసక్తిని పెంచేందుకు చందన రాజశ్రీ నిరంతరం శ్రద్ధగా బోధిస్తూ, వాటి ఉపయోగాన్ని వివరించడం ద్వారా పిల్లల భవిష్యత్తుకు కొత్తదారులు చూపించారు. ప్రధానోపాధ్యాయుడు జి.సుబ్బారావు ఈ కృషిని గమనించి




"ఇంటర్‌నెట్, కంప్యూటర్ విద్య గ్రామ పిల్లల అభివృది ్ధకి ఎంతగానో దోహదపడుతోంది, చందన రాజశ్రీ కృషి అభినందనీయం" అని అన్నారు. చందన రాజశ్రీ గ్రామడేటాను ఓపెన్ స్ట్రీట్ మ్యాప్‌లో డిజిటైజ్ చేయడం ద్వారా భవనాలు మరియు సౌకర్యాలను మ్యాప్ చేయడం, వీధి దృశ్యాలను సంగ్రహించడం చేశారు. ఈ డేటాను పరిశోధకులు, విద్యార్థులు, కమ్యూనిటీ మరియు గ్రామస్తులు ఉపయోగించుకోవచ్చని అదనంగా ్గ్రామం గురించి వికీపిడియాలో కంటెంట్ చేర్చడం జరిగింది. గ్రామ సర్పంచ్ కత్తిక మల్లికార్జునరావు చందన రాజశ్రీ కృషిని అభినందిస్తూ, ఇలాంటి ప్రాజెక్టులు గ్రామాభివృద్ధికి ఎంతో సహకరిస్తాయి అని అన్నారు. చందన రాజశ్రీ తమ కృషితో గ్రామాన్ని డిజిటలైజ్ చేసి, భవిష్యత్తు పట్ల ఆశాభావం కలిగించారు. ఆమె చేస్తున్న ఈ ప్రాజెక్ట్, గ్రామప్రజలకు, పిల్లలకు, కమ్యూనిటికీ ఎంతగానో ఉపయోగకరంగా నిలుస్తుంది.

# 'జనక అయితే గనక' టీజర్

దిల్ రాజు ప్రొడక్షన్స్ నుంచి వస్తున్న సినిమాలు కంటెంట్ పరంగా కొత్తగా ఉండటం, ఆడియెన్స్ ఆకట్టుకుంటూ ఉండటం గమనిస్తూనే ఉన్నాం. ఈబ్యానర్ పై వచ్చిన బలగం ఎంత సెన్సేషనల్ సక్సెస్‌ను సొంతం చేసుకుందో అందరికీ తెలిసిందే. లవ్ మీ వంటి డిఫరెంట్ లవ్ స్టోరీ తర్వాత ఈ బ్యానర్‌పై వస్తోన్న చిత్రం 'జనక అయితే గనక' శిరీష్ సమర్పణలో హర్షిత్‌రెడ్డి, హన్షిత ఈ సినిమాను నిర్మించారు. వెర్సటైల్ యాక్టర్ సుహాస్ హీరోగా నటించిన ఈ చిత్రాన్ని సందీర్ రెడ్డి బండ్ల తెరకెక్కించారు. అల్రెడీ ఇప్పటి వరకు వదిలిన ఫస్ట్‌లుక్ పోస్టర్ అందరినీ ఆకట్టుకుంది. తాజాగా టీజర్ చిత్ర యూనిట్ వదిలింది. డార్లింగ్, రెబల్ స్టార్ ప్రభాస్ ఈ టీజర్‌ను సోషల్ మీడియాలో రిలీజ్ చేశారు. 'ఆ ఒక్క నిర్ణయం నా లైఫ్‌ను మార్చేసింది'.. నేను ఒకవేళ తండ్రినైతే.. నా పెళ్లాన్ని సిటీలో ఉన్న బెస్ట్ హాస్పిటల్స్‌లో చూపించాలి.. నా పిల్లల్ని బెస్ట్ స్కూల్‌లో చేర్పించాలి.. మంచి ఎడ్యుకేషన్ ఇప్పించాలి.. బెస్ట్ జీవితాన్ని ఇవ్వాలి.. బెస్ట్ ఇవ్వలేనప్పుడు పిల్లల్ని కనకూడదు.. అలాగే డైలాగ్స్.. హీరో ఫ్రస్టేషన్, మిడిల్ క్లాస్ లైఫ్ కష్టాలను ఎంతో ఫన్నీగా చూపించారు. ఫ్యామిలీ ఎమోషన్స్, కామెడీ ఇలా అన్ని అంశాలు సరైన పాళ్లలో ఉన్నాయని ఈ టీజర్ చూస్తే తెలుస్తోంది. సాయి శ్రీరామ్ సినిమాటోగ్రఫీ, విజయ్ బుల్గానిన్ సంగీతం టీజర్‌కు స్పెషల్ అట్రాక్షన్‌గా నిలిచింది. ఈ మూవీని త్వరలోనే రిలీజ్ చేయబోతున్నారు.



నటీనటులు: సుహాస్, సంగీత్, రాజేంద్రప్రసాద్, గోపరాజు రమణ తదితరులు. సాంకేతిక బృందం: బ్యానర్: దిల్‌రాజు ప్రొడక్షన్స్, సమర్పణ: శిరీష్, నిర్మాతలు: హర్షిత్‌రెడ్డి, హన్షితరెడ్డి రచన అండ్ దర్శకత్వం: సందీప్ బండ్ల, సంగీతం: విజయ్ బుల్గానిన్, డీఓపీ: సాయి శ్రీరామ్, ఎడిటర్: కోదాటి పవన్‌కళ్యాణ్, ప్రొడక్షన్ డిజైనర్: అరసవిల్లి రామ్‌కుమార్, కాస్ట్యూమ్ డిజైనర్: భరత్‌గాంధీ, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్: అకుల్ పిఆర్ఓ: వంశీ కాకా.

# 'తిరగబడరసామీ'తో తెలుగులో పరిచయం

## హీరోయిన్ మాల్వి మల్హోత్రా

యంగ్ అండ్ ప్రామెసింగ్ హీరో రాజ్ తరుణ్ హీరోగా, సక్సెస్‌ఫుల్ డైరెక్టర్ ఎఎస్ రవికుమార్ చౌదరి దర్శకత్వంలో రూపొందుతున్న హోల్సమ్ ఎంటర్‌టైనర్ 'తిరగబడరసామీ'. మాల్విమల్హోత్రా కథానాయికగా నటిస్తోంది. సురక్ష్ ఎంటర్‌టైన్‌మెంట్ మీడియా బ్యానర్‌పై మల్కాపురం శివకుమార్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఇప్పటికే టీజర్ ట్రైలర్ పాటలకు రెస్పాన్స్ వచ్చింది. త్వరలోనే సినిమా ప్రేక్షకుల ముందుకు వస్తోంది. ఈ నేపథ్యంలో హీరోయిన్ మాల్విమల్హోత్రా విలేకరుల సమావేశంలో సినిమా విశేషాలని పంచుకున్నారు.

**ముందుగా మీ గురించి చెప్పండి?**
మాది హిమాచల్ ప్రదేశ్. చదువుకోవడానికి ముంబై వెళ్లాను. అక్కడే థియేటర్ ఆర్ట్స్‌లో చేరాను. టీవీ ఇండస్ట్రీ నుంచి నా కెరీర్ మొదలైయింది. తర్వాత ఓ హిందీ ఫిల్మ్ చేసే ఛాన్స్ వచ్చింది. అలాగే ఒక మలయాళం, తమిళ్ సినిమా చేశాను. ఇది తెలుగులో నా మొదటి సినిమా.

**ఈ సినిమాలో మీరు బాలకృష్ణ అభిమానిగా కనిపిస్తారు కదా.. మీ క్యారెక్టర్ ఎలా వుంటుంది?**
చాలా ఇంట్రస్టింగ్ క్యారెక్టర్. చాలా ఎనర్జిటిక్ హైపర్ యాక్టివ్ అమ్మాయిగా కనిపిస్తాను. నా క్యారెక్టర్ కారణంగానే కథ అంతా జరుగుతుంది. ఇందులో ఫ్యామిలీ ఎలిమెంట్స్ కూడా వుంటాయి, అలాగే నాకో యాక్షన్ సీక్వెన్స్ కూడా వుంది. అది బాలకృష్ణకి రిలేట్ అయ్యేలా వుంటుంది. బాలకృష్ణ మాట్లాడినప్పుడు ఫిల్టర్ వుండదు. ఆయన మనసులో వున్నది వున్నట్లుగా మాట్లాడేస్తారు. ఇందులో నా క్యారెక్టర్ కూడా అలాగే వుంటుంది. నా క్యారెక్టర్ విమన్స్‌కి సెల్ఫ్ డిఫెన్స్ ప్రాముఖ్యతని నేర్పించేలా వుంటుంది. తొలి సినిమాలోనే యాక్షన్ సీక్వెన్స్ చేసే అవకాశం రావడం అదృష్టంగా భావిస్తున్నాను. బాలకృష్ణ సినిమాలు చూస్తుంటాను. అన్ని ఇండస్ట్రీలలో ఆయనకి హ్యూజ్ ఫ్యాన్ ఫాలోయింగ్ వుంది. ఆయన చాలా సరదాగా వుంటారు. ఆయన గత చిత్రం భగవంత్ కేసరిని చాలా ఎంజాయ్ చేశాను.

**డైరెక్టర్ ఎఎస్ రవికుమార్ చౌదరి గురించి?**
రవికుమార్ చాలా మంచి విజన్ వున్న డైరెక్టర్. తను ఏదైతే చెప్పారో సరిగ్గా అదే ఎగ్జిక్యూట్ చేశారు. ఆయనతో వర్క్ చేయడం గ్రేట్ ఎక్స్‌పీరియన్స్.

**'తిరగబడరసామీ' లో మిమ్మల్ని ఎట్రాక్ట్ చేసిన ఎలిమెంట్స్ ఏమిటి?**
ఇందులో చాలా ఎమోషన్స్, యాక్షన్, డ్రామా, రోమాన్స్, ఫన్ ఇలా ఎలిమెంట్స్ వున్నాయి. ముఖ్యంగా రాజ్ తరుణ్‌కి క్యారెక్టర్ చాలా ఇంట్రెస్టింగ్‌గా వుంటుంది. సైలెంట్‌గా మొదలై వైలెంట్‌గా మారే క్యారెక్టర్. ఆడియన్స్ ఎంజాయ్ చేసే అన్నీ ఎలిమెంట్స్ ఇందులో వున్నాయి.

**నిర్మాత మల్కాపురం శివకుమార్ గురించి?** శివ వెరీ నైస్ పర్సన్. ఫ్యామిలీ పర్సన్‌లా వుంటారు. వాళ్ల అమ్మాయి నేను మంచి ఫ్రెండ్స్ అయి పోయాం. నన్ను తెలుగు సినిమాకి పరిచయం చేసినందుకు ఆయని రుణపడి వుంటాను. **హీరో రాజ్ తరుణ్ గురించి?**
రాజ్ తరుణ్ చాలా నైస్ పర్సన్. సెట్స్‌లో చాలా ఎంటర్‌టైనింగ్‌గా వుంటారు. చాలా సపోర్టివ్. ఆయనతో వర్క్ చేయడం నైస్ ఎక్స్‌పీరియన్స్.

**జెబి మ్యూజిక్ గురించి?** చాలా అద్భుతమైన మ్యూజిక్ ఇచ్చారు. పాటలకి చాలా మంచి రెస్పాన్స్ వస్తోంది. నేపథ్య సంగీతం కూడా సీన్స్ ఎలివేట్ చేస్తోంది.

**మకరంద దేశ్‌పాండేతో కలిసి పనిచేయడం ఎలా అనిపించింది?** ఆయన గ్రేట్ యాక్టర్. చాలా వినయంగా వుంటారు. ఆయన నుంచి చాలా విషయాలు నేర్చుకున్నాను.

**తెలుగు సినిమాలు చూస్తుంటారా? ఎవరి సినిమాలో పార్ట్ అవ్వాలని కోరుకుంటారు?**
చూస్తాను. బొమ్మరిల్లు, ఏం మాయ చేశావా నా ఫేవరేట్ ఫిలిమ్స్. రీసెంట్‌గా బేబీ సినిమా చూశాను. రాజమౌళి సినిమాలంటే చాలా ఇష్టం. ఆయన సినిమాలో పార్ట్ కావడం నా కల. అలాగే మణిరత్నం సార్‌తో కూడా కలసి పనిచేయాలని వుంది.

**టాలీవుడ్‌లో మీ ఫేవరేట్ హీరో?** అందరు హీరోలుఇష్టమే. అయితే ఒక థియేటర్ ఆర్టిస్ట్‌గా యాక్టర్ కళ్లలో డెప్త్ గురించి మాట్లాడుకుంటే నాని పేరు చెప్తాను. తన కళ్లతో అద్భుతమైన ఎక్స్‌ప్రెషన్స్, ఎమోషన్స్ పలికించే యాక్టర్ తను. తనతో వర్క్ చేయడానికి ఇష్టపడతాను. అలాగే మహేష్ బాబు, అడివిశేష్ అంటే ఇష్టం.

**ఎలాంటి సినిమాలు చేయడాని కోరుకుంటారు?**
అన్ని జోనర్స్ ఇష్టమే. అయితే కథలో ప్రాధాన్యత వున్న పాత్రలు చేయడానికి ఇష్టపడతాను.



# స్ట్రీమింగ్‌కు 'బహిష్కరణ'

యాబైకి పైగా చిత్రాల్లో హీరోయిన్‌గా, విలక్షణ పాత్రల్లో మెప్పించిన నటి అంజలి. తాజాగా ఆమె ప్రధాన పాత్రలో జీ5, పిక్సల్ పిక్సల్ ఇండియా బ్యానర్‌పై రూపొందుతోన్న వెబ్ సిరీస్ 'బహిష్కరణ'. ముఖేష్ ప్రజాపతి ఈ సిరీస్ తెరకెక్కిస్తున్నారు. విలేజ్ రివేంజ్ డ్రామా జోనర్‌లో రూపొందుతోన్న ఈ సిరీస్‌లో 6 ఎపిసోడ్స్ ఉంటాయి. ఈ వెబ్ సిరీస్ జులై 19 నుంచి జీ5లో స్ట్రీమింగ్ కాబోతోంది. ఈ క్రమంలో మీడియాతో 'బహిష్కరణ' యూనిట్ ముచ్చటించింది. హీరోయిన్ అంజలి, దర్శక, నిర్మాతలు చెప్పిన విశేషాలివే..
పిక్సెల్ పిక్చర్స్‌పై. లి. అధినేత, నిర్మాత ప్రశాంతి మలిశెట్టి..'జీ5తో కలిసి పని చేయడం ఆనందంగా ఉంది. జీ5తో మాకు లోకల్ కథలను గ్లోబల్ వైడ్‌గా చెప్పగలమనే నమ్మకం ఏర్పడింది. అంజలి ఇది వరకెన్నడూ చేయనటువంటి, పోషించనటువంటి పాత్రలో కనిపిస్తారు. మా దర్శకుడు ముఖేష్ ప్రజాపతి, అసాధారణమైన కథతో, ఎంతో లోతైన ఎమోషన్స్‌తో మరెంతో ఉద్వేగభరితమైన వెబ్ సిరీస్‌నుతెరకెక్కించారు. పిక్సెల్ పిక్చర్స్‌లో కంటెంట్ కింగ్.. కాంటెక్స్ట్ గాడ్ అని నమ్ముతాం. మన సమాజంలోని వాస్తవికతలను, పరిస్థితులను ప్రతిబింబేలా ఈ సిరీస్ ఉండనుంది. జీ5 వంటి జాతీయ ప్లాట్‌ఫాంలలో ప్రాంతీయ కంటెంట్‌లకు ప్రాధ్యాన్యత పెరిగింది. మా సిరీస్ దేశ వ్యాప్తంగా అందరికీ నచ్చుతుందని భావిస్తున్నామని అన్నారు. అంజలి మాట్లాడుతూ, పుష్ప పాత్ర పోషించడం నాకు ఎంతో ఆనందంగాఉంది. ఇప్పటికీ నేను నమ్మలేకపోతున్నాను. కానీ ఈ పాత్రను చేయడంతో నాకు సంతృప్తి కలిగింది. ఒక అమాయకపు వేశ్య నుంచి అన్ని అసమానతలను ఎదుర్కొనేందుకు శక్తి, ధైర్యాన్ని కూడగట్టుకునే స్త్రీ ప్రయాణం ఇందులో అద్భుతంగా ఉంటుంది. పుష్ప అంటే ఓ మిస్టరీ. జీ5 ప్రేక్షకులు ఆమె చేసిన ప్రయాణం, ఆమెలో వచ్చిన మార్పుని చూడాలని కోరుకుంటున్నాను అని అన్నారు.



దర్శకుడు ముఖేష్ ప్రజాపతి మాట్లాడుతూ, 'బహిష్కరణలో అద్భుతమైన, శక్తివంతమైన కథ, కథనాలున్నాయి. అందులోని ప్రతీపాత్ర, ఆ ఎమోషన్స్ ఎంతో సంక్లిష్టంగా, లోతుగా ఉంటాయి. పుష్పపాత్ర.. కోల్పోవడానికి ఏమీ లేని, జీవితమంటేనే ఇంత అన్యాయంగా ఉంటుందని భావిస్తుంటుంది. అయితే అలా సముద్రంలా ప్రశాంతంగా ఉండే వ్యక్తి జోలికి పోతే వినాశం ఎలా ఎదురవుతుందో చూపించాం. పుష్ప పాత్రలో అనేక లేయర్స్ ఉంటాయి. ఎన్నికష్టాలు వచ్చినా, ఏం జరిగినా కూడా ధైర్యంగా అడుగు ముందుకు వేసి ప్రతీకారాన్ని తీర్చుకుంటుంది. అంజలి తన అసాధారణమైన నటనతో పుష్ప పాత్రకు ప్రాణం పోశారు అన్నారు.

# అక్టోబర్ 10న 'కంగువ' రిలీజ్

స్టార్ హీరో సూర్య నటిస్తున్న ప్రెసీజియస్ మూవీ 'కంగువ' అక్టోబర్ 10న దసరా పండగ సందర్భంగా ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్‌కు వస్తోంది. ఈ సినిమాను నైజా ఏరియాలో ప్రముఖ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ మైత్రీ మూవీ డిస్ట్రిబ్యూటర్స్ రిలీజ్ చేయబోతున్నారు. ఇటీవల పలు సూపర్ హిట్ చిత్రాలను మైత్రీ మూవీ డిస్ట్రిబ్యూటర్స్ ప్రేక్షకుల ముందుకు తీసుకొచ్చింది. ప్రెస్టీజియస్ మూవీ 'కంగువ'ను నైజా ఏరియాలో మైత్రీ మూవీ డిస్ట్రిబ్యూటర్స్ పంపిణీ చేస్తుండటంతో మరింత ఎగ్జైట్‌మెంట్ ఏర్పడుతుంది. 'కంగువ' చిత్రాన్ని భారీ పీరియాడిక్ యాక్షన్ ఫిల్మ్‌గా దర్శకుడు శివ రూపొందిస్తున్నారు. దిశపటానీ, బాబీ డియోల్ కీలక పాత్రల్లో నటిస్తున్నారు. 'కంగువ' సినిమాను హ్యూజ్ బడ్జెట్‌తో ప్రముఖ నిర్మాణ సంస్థలు స్టూడియో గ్రీన్, యూవీ క్రియేషన్స్ బ్యానర్స్‌పై కేఈ జ్ఞానవేల్ రాజా, వంశీ, ప్రమోద్ నిర్మిస్తున్నారు. 'కంగువ' నుంచి ఇప్పటిదాకా రిలీజ్ చేసిన సిజిల్ టీజర్, పోస్టర్స్ సినిమా మీద క్యూరియాసిటీ క్రియేట్ చేస్తున్నాయి. పీరియాడిక్ యాక్షన్ జానర్‌లో ఇప్పటిదాకా తెరపైకి రాని ఒక ఒక కొత్త కాన్సెప్ట్‌తో ప్రేక్షకుల్ని ఆకట్టుకోబోతోంది సినిమా. పది భాషల్లో తెరకెక్కుతున్న 'కంగువ' త్రీడీలోనూ ప్రేక్షకుల ముందుకు రానుంది. పలు అంతర్జాతీయ భాషల్లోనూ ఈ సినిమాను రిలీజ్ చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారు. ఇండియన్ ఫిలిం ఇండస్ట్రీ నుంచి వస్తున్న బిగ్గెస్ట్ మూవీగా 'కంగువ' సినిమాపై అటు ట్రేడ్ వర్గాల్లో, ఇటు ప్రేక్షకుల్లో భారీ అంచనాలు ఏర్పడుతున్నాయి.



నటీనటులు: సూర్య, దిశాపటాని, యోగి బాబు, బాబీడియోల్ తదితరులు. టెక్నికల్ టీమ్: ఎడిటర్: నిశాద్ యూసుఫ్, సినిమాటోగ్రఫీ: వెట్రి పళనిస్వామి, యాక్షన్: సుప్రీమ్ సుందర్, డైలాగ్స్: మదన్‌కార్కే, కథ: శివ, ఆది నారాయణ, పాటలు: వివేక్, మదన్‌కార్కె, కాస్ట్యూమ్ డిజైనర్: అనువర్ధన్, దష్టపిల్లై, కాస్టూమ్స్: రాజన్, కొరియోగ్రఫీ: శోభి
ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్: ఏజే రాజా.

# బ్లాక్ బస్టర్ సక్సెస్ 'అ రి'

మైథాలజీ ఇప్పుడుసక్సెస్ ఫుల్ ట్రెండ్‌గా మారింది. పురాణాలు, ఇతిహాసాలు, దైవిక అంశాలతో కూడిన సినిమాలు బ్లాక్ బస్టర్ హిట్స్ అవుతున్నాయి. ఈ ట్రెండ్ పాన్ ఇండియా స్థాయిలో ప్రతి చిత్ర పరి శ్రమలోనూ కనిపిస్తోంది. కార్తికేయ 2, హనుమాన్, కాంతార, ఓ మైగాడ్ సినిమాలు మైథాలజీ, దేవుడి నేపథ్యంతో ఘనవిజయాలు అందుకున్నాయి. రీసెంట్‌గా మహాభారత ఇతిహాసాన్ని, అందులోని పాత్రలను బ్యాక్ డ్రాప్‌గా తీసుకున్న ప్రభాస్ కల్కి 2898 ఎడి సినిమా కూడా గ్లోబల్ బాక్సాఫీస్ వద్ద రికార్డులు క్రియేట్ చేస్తోంది. ఇదే క్రమంలో అరిషడ్వర్గాలు, శ్రీకృష్ణుడి గొప్పతనం వంటి అంశాలతో తెరకెక్కిన 'అరి'సినిమా త్వరలో ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. అరిషడ్వార్గాలను కాన్సెప్ట్‌గా తీసుకుని ఇప్పటి దాకా ఇండియన్ స్క్రీన్ మీద సినిమా రాలేదు. దీంతో 'అరి' సినిమాపై అందరిలో ఆసక్తి ఏర్పడుతోంది. మైథాలజీ బ్యాక్ డ్రాప్ సూపర్ హిట్ సినిమాల్లాగా 'అరి' మూవీ మీద భారీ అంచనాలు ఏర్పడుతున్నాయి. ఈ చిత్రాన్ని ఆర్‌వీ రెడ్డి సమర్పణలో ఆర్వీ సినిమాస్ పతాకంపై శ్రీనివాస్ రామిరెడ్డి, తిమ్మప్ప నాయుడు పురిమెట్ల, శేషు మారంరెడ్డి నిర్మిస్తున్నారు. 'మై నేమ్ ఈజ్ నో బడీ' అనేది ఉపశీర్షిక. వినోద్ వర్మ, సూర్య పురిమెట్ల, అనసూయ భరద్వాజ్, సాయి కుమార్, శ్రీకాంత్‌అయ్యంగార్ కీలక పాత్రల్లో నటిస్తు న్నారు. 'పేపర్ బాయ్' చిత్రంతో సూపర్‌హిట్ కొట్టిన జయశంకర్ దర్శకత్వంలో ఈ సినిమా రూపొందుతోంది. 'అరి' సినిమా విడుదలకు సిద్ధమవుతోంది. 'అరి' మూవీలో ఓ ప్రముఖ నిర్మాణ సంస్థ భాగస్వామి కానుంది.



# ఐడల్ సీజన్ 3 చీఫ్ గెస్ట్‌గా విజయ్ దేవరకొండ

గ్రాండ్ గాలా ఎపిసోడ్స్‌తో తెలుగు రియాల్టీ షోలలో కొత్త బెంచ్‌మార్క్ సెట్ చేసిన తెలుగు ఇండియన్ ఐడల్ సీజన్ 3 ఇప్పుడు ఎంటర్‌టైన్మెంట్‌ని రెట్టింపు చేస్తూ ఆడియన్స్ అలరించడానికి సిద్ధమైయింది. ఈ వారం ఎపిసోడ్స్‌కి స్పెషల్ గెస్ట్‌గా 'కల్కి 2998ఏ.డీ'లో అర్జునుడిగా కనిపించి సరికొత్త చరిత్ర సృష్టించిన యూత్ సెన్సేషన్, రౌడీ బాయ్ విజయ్ దేవరకొండ వస్తున్నారు. విజయ్ ఎలక్ట్రిఫైయింగ్ ప్రజెన్స్‌తో కూడిన ప్రోమో ఇప్పుడు సోషల్ మీడియాలో తుఫాన్‌గా మారింది. 'ఈ షోకి రావడం చాలా ఆనందంగా వుంది ఆహా మన ప్లాట్ఫామ్. మన తెలుగు కంటెస్టెంట్స్‌కి సపోర్ట్ ఇవ్వాలి, మీ జర్నీలో వుండాలని వచ్చాను' అని ప్రమోలో చెప్పారు విజయ్. విజయ్ షోకి రావడంతో ఈ వారం ఎపిసోడ్స్ డబుల్ మ్యూజికల్ ట్రీట్‌గా ఉండబోతున్నాయని అర్థమౌతోంది. టీజర్‌లో చూపించిన గ్లింప్స్ ఎపిసోడ్‌పై చాలా క్యూరియాసిటిని పెంచాయి. ఈ వారం నుంచి ఓటింగ్ కూడా స్టార్ట్ కాబోతోంది.
హైలీ యాంటిసిపేటేడ్ తెలుగు ఇండియన్ ఐడల్ 3 ఆహాలో ప్రతి శుక్రవారం, శనివారం రాత్రి 7 గంటలకు ప్రసారం అవుతుంది.



# 'సరిపోదా శనివారం' సెకండ్ లుక్ రిలీజ్

'సరిపోదా శనివారం' మేకర్స్ ఇప్పటి వరకు రిలీజ్ చేసి న ప్రతి ప్రమోషనల్ మెటీరియల్ సూర్య అకా నేచురల్ స్టార్ నానిని ఎగ్రెసివ్ కుర్రాడిగా ప్రజెంట్ చేసింది. అయితే తను శనివారాల్లో మాత్రం వైలెంట్‌గా ఉంటాడు మిగతా రోజులలో సూర్య కొత్త డైమన్షన్‌ని ప్రెజెంట్ చేస్తూ సెకండ్ లుక్‌ను రిలీజ్ చేశారు.
నాని ఈ పోస్టర్‌లో బాయ్ - నెక్ట్స్- డోర్ అవతార్‌లో బైక్ నడుపుతూ చిరునవ్వుతో కనిపిం చారు. ఫస్ట్‌లుక్ పోస్టర్, టీజర్, ఫస్ట్ సింగిల్‌లో సూర్య కనిపిం చిన తీరుకు ఇది కంప్లీట్ డిఫరెం ట్‌గా వుంది. ఈ యూనిక్ అడ్రినలిన్‌తో నిండిన అడ్వెం చర్‌లో క్యారెక్టర్‌కి డిఫరెంట్ షెడ్స్ వున్నాయి. వివేక్ ఆత్రేయ దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమా షూటింగ్ చివరిదశకు చేరుకుంది. మేకర్స్ రెగ్యులర్ ఆప్‌డేట్‌లతో ముందుకు వస్తారు.
డివివి ఎంటర్‌టైనర్‌మెంట్ బ్యానర్‌పై డివివి దానయ్య, కళ్యాణ్ దాసరి హై బడ్జెట్, భారీ కాన్వాస్‌తో నిర్మించిన ఈ చిత్రంలో ప్రియాంక మోహన్ హీరోయిన్ నటిస్తుండగా, ఎస్‌జె సూర్య కీలక పాత్రలో కనిపించనున్నారు. మురళి జి డీవోపీ కాగా, జేక్స్ బిజోయ్ సంగీతం సమకూర్చారు. కార్తీక శ్రీనివాస్ ఎడిటర్.
ఈ పాన్ ఇండియా చిత్రం ఆగస్టు 29, 2024న తెలుగు, తమిళం, కన్నడ, మలయాళం, హిందీ భాషల్లో విడుదల కానుంది.
నటీనటులు: నాని, ప్రియంక అరుల్ మోహన్, ఎస్‌జె సూర్య, సాయికుమార్.
సాంకేతిక సిబ్బంది: రచన, దర్శకత్వం: వివేక్ ఆత్రేయ, నిర్మాతలు: డివివి దానయ్య, కళ్యాణ్ దాసరి, బ్యానర్: డివివి ఎంటర్‌టైన్‌మెంట్స్, సంగీతం: జేక్స్ బిజోయ్, డీవోపీ : మురళి జి, ఎడిటర్: కార్తీక శ్రీనివాస్, ఫైట్స్: రామ్-లక్ష్మణ్, పీఆర్వో: వంశీ-శేఖర్, మార్కెటింగ్: వాల్స్ అండ్ ట్రెండ్.



## పూజా హెగ్డే న్యూ లుక్



6-7pg5.qxd:6-7pg5.qxd 01/01/01 6:52 AM Page 1



# కాశ్మీర్‌పై వివాదాస్పద వైఖరితో కీర్ స్టార్మర్

## భారత్ వ్యతిరేకతను అధిగమించేందుకు ప్రత్యేక వ్యూహం

**లండన్,జులై 5:** బ్రిటన్‌లో ఘనవిజయం సాధించిన లేబర్‌పార్టీ అధినేతగా కీర్‌స్టార్మర్ ప్రధా నిగా బాధ్యతలుచేపట్టనున్నారు. లేబర్‌పార్టీ విజయంతో ఇపుడు భారత్‌తో బ్రిటన్ సంబంధాలపై చర్చలు జోరుగా నడుస్తున్నాయి. గడచిన కన్సర్వేటివ్స్ పాలనలో భారత్‌తో బ్రిటన్ సంబంధాలు స్నేహపూర్వకంగా కొనసాగాయి. అయితే లేబర్ పార్టీపరంగా కాశ్మీర్‌పై పార్టీ అధినేత కీర్‌స్టార్మం చేసిన వ్యాఖ్యలు ఇపుడు చర్చకు తావిస్తున్నాయి. కాశ్మీర్ భారత్ పాకిస్తాన్‌లమధ్య ద్వైపాక్షిక అంశమని లేబర్‌పార్టీ భావించింది. ఆనాడు 2019లో జెరెమీ కోర్బిన్ ఆధ్వర్యంలో ఒక అత్యవసర తీర్మానం కూడా చేస్తూ కాశ్మీర్‌లోకి




అంతర్జాతీయ పరిశీలకులను పంపించాలని, అక్కడి ప్రజల మనోగతాన్ని తీసుకోవాలని భావించింది. ఇందుకు సంబంధించి కోర్బిన్ భారత్ పాకిస్థాన్ హైకమిషనర్లను కూడా కలిసి అణు వివాదంతోపాటు జమ్ముకాశ్మీర్‌ప్రాంతంలో శాంతి సామరస్యవాతావరణం పునరుద్ధరించేందుకు కూడా చర్యలు చేపట్టాలని భావించారు. అయితే ఆనాడు చేసిన తీర్మానాన్ని భారత్ తీవ్రంగా వ్యతిరేకించింది. ఓటుబ్యాంకు రాజకీయాల కోసమే ఈ తీర్మానం చేసారని విమర్శించింది. అయితే ఆ భావననుంచి భారత్‌ను బయటికి తెచ్చేందుకుగాను స్టార్మర్ తన ఎన్నికల ప్రచారంలో కాశ్మీర్ భారత్ అంతర్గత వ్యవహారమని భారత్ పాకిస్థాన్‌లే పరిష్కరించుకుంటాయని చెపుతూ వచ్చారు. అంతేకాకుండా హిందూ ఓటర్లను ఆకర్షించేందుకు స్వామినారాయణ్ దేవాలయం సందర్శన, దీపావళి, హోలి వంటి పండుగల్లో పాలుపంచుకోవడం ద్వారా వారి దృష్టిని ఆకర్షించారు. ఇపుడు భారత్‌తో స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం, దౌత్యబంధంతోపాటు భద్రత, రక్షణ, విద్య, టెక్నాలజీ, వాతావరణ మార్పుల్లో పరస్పర సహకారం వంటివి పెంపొందించుకునే దిశగా ఇపుడు కీర్ స్టార్మర్ అడుగులు వేయాలి. ఇప్పటికే ప్రధాని మోడీ కీర్‌స్టార్మర్ అనూహ్య విజయంపై స్పందిస్తూ లేబర్ పార్టీ అధినేతకు అభినందనలు తెలిపారు.

# క్షమించండి..ఓటమికి బాధ్యత వహిస్తున్నా

## బ్రిటన్ ప్రధాని పదవికి రిషి సునాక్ రాజీనామా

**లండన్, జులై 5:** బ్రిటన్ పార్లమెంట్ ఎన్నికల్లో కన్జర్వేటివ్ పార్టీ ఓటమి పాలైంది. దీంతో ఆ పార్టీ నేత, భారత సంతతికి చెందిన ప్రధాని రిషి సునాక్ ఓటమిని అంగీకరించారు. ఈ పరాజయానికి బాధ్యత వహిస్తున్నట్లు చెప్పారు. ప్రధానమంత్రి పదవికి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. 'ఈ సార్వత్రిక ఎన్నికల్లో లేబర్ పార్టీని విజయం వరించింది. ఈ సందర్భంగా ఆ పార్టీ నేత కీర్ స్టార్మర్‌కు అభినందనలు తెలియజేస్తున్నాను. అధికారం శాంతియుతంగా చేతులు మారుతుంది. అది మన దేశ భవిష్యత్తు, స్థిరత్వంపై అందరికీ విశ్వాసం కలిగిస్తుంది' అని సునాక్ తెలిపారు. ఫలితాల అనంతరం తన సొంత నియోజకవర్గం రిచ్‌మండ్ అండ్ నార్తర్న్ అలర్టన్‌లో పార్టీ మద్దతుదారుల్ని ఉద్దేశించి ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా వారిని క్షమించమని కోరుతూ.. ఓటమికి బాధ్యత వహిస్తున్నట్లు ప్రకటించారు. కాగా, సునాక్ మరో దఫా ఎంపిగా విజయం సాధించారు. ఇంగ్లాండ్, స్కాట్లాండ్, వేల్స్, నార్తర్న్ ఐర్లాండ్ వ్యాప్తంగా 650 స్థానాల్లో ఎన్నికలు జరిగాయి. అధికారం కోసం 326 సీట్లలో గెలుపొందాల్సి




ఉంటుంది. గత 14 యేళ్లుగా బ్రిటన్‌లో కన్జర్వేటివ్ పార్టీ అధికారంలో ఉంది. రెండేళ్ల క్రితం ప్రధానిగా రిషి సునాక్ ఎన్నికై.. ఈ పదవి చేపట్టిన తొలి భారత సంతతి వ్యక్తిగా చరిత్ర సృష్టించారు. అయితే, ఇటీవల కాలంలో ఆయన పాపులారిటీ తగ్గుతూ వచ్చింది. వలసల కట్టడి, ఇతర అంశాల్లో ఆయన తీసుకున్న నిర్ణయాలపై సొంత పార్టీ నేతల నుంచి విమర్శలు వచ్చాయి. ఇటీవల ఎన్నికల ప్రచారం సమయంలోనూ సునాక్ పలుమార్లు వివాదాల్లో చిక్కుకున్నారు. ప్రజాభిప్రాయ సేకరణల్లో సునాక్, ఆయన కన్జర్వేటివ్ పార్టీ రేటింగ్‌లు పడిపోతూ వచ్చాయి.


# భోలే బాబాకు 100 కోట్ల ఆస్తులు, 24 ఆశ్రమాలు,లగ్జరీ కార్లు..

**లక్నో (హాథ్రస్), జులై 5 :** భోలే బాబా నిర్వహించిన సత్సంగ్‌కు హాజరై అనంతరం తొక్కిసలాటలో మరణించిన ఘటనలో ఆసక్తికర విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. ఉత్తరప్రదేశ్‌లోని హత్రాస్ జిల్లాలో జరిగిన తొక్కిసలాటకు కేంద్ర బిందువుగా మారిన భోలేబాబా ఆచూకీ ఇప్పటి వరకూ లభించలేదు. 121 మంది మృతికి కారణమైన ఈ ఘటనలో ఇప్పటి వరకు ఆరుగురిని అరెస్టు చేశారు. ఈ దుర్ఘటనపై జ్యుడిషియల్ విచారణ జరుపుతామని ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ హామీ ఇచ్చారు. ఎఫ్ఐఆర్‌లో పేర్కొన్న సూరజ్‌పాల్ అలియాస్ నారాయణ్ సాకార్ హరి అలియాస్ భోలే బాబా దొరికితే ప్రశ్నిస్తామని అలీగఢ్ ఐజీ శలభ్ మాథుర్ తెలిపారు. కేసులో ఆయన్ని నిందితుడిగా చేర్చలేదని వెల్లడించారు. ఈ క్రమంలో భోలే బాబాకు సంబంధించి ఆసక్తికర విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. ఆయన ఆస్తులు, విలాసవంతమైన ఓ జాతీయ మీడియా ఛానెల్ విస్తుపోయే నిజాలు వెల్లడించింది. ఆయన ఆశ్రమంలోని విశ్వసీయ వర్గాల ద్వారా సమాచారం సేకరించినట్లు వెల్లడించింది. భోలే బాబాకు దేశవ్యాప్తంగా 24 ఆశ్రమాలు ఉన్నాయని సమాచారం. వీటిలో అత్యధికంగా యూపీలోనే ఉన్నాయి. ఆయన ఆస్తుల విలువ దాదాపు రూ. 100 కోట్లవరకు ఉంటుందని ఆశ్రమంలో విశ్వసనీయ వర్గాలు తెలిపాయి. శ్రీ నారాయణ్ హరి సాకార్ ఛారిటబుల్ ట్రస్ట్ పేరిట వీటిని నిర్వహిస్తున్నారు. ఆయనకు అత్యంత సన్నిహితంగా ఉండేవాళ్లే వీటి నిర్వహణ కార్యకలాపాలు చూస్తుంటారు. నిత్యం తెలుపు రంగు దుస్తులు, టై, కళ్లద్దాల్లో కనిపించే ఆయన అనుచరులకు దర్శనమిచ్చే సమయంలో భారీ పరేడ్‌తో వస్తారు. దాదాపు 16 మంది వ్యక్తిగత కమాండోలు ఆయన కారుకు ముందు 350 మంది సీసీ బైక్‌లపై ప్రయాణిస్తూ దారిని క్లియర్



చేస్తారు. వెనుక 15-30 కార్లతో ఆయన కాన్వాయ్ ఉంటుంది. దీంట్లో తెల్లటి టయోటా ఫార్చునర్ కారులో ఆయన ప్రయాణిస్తారు. కారు సీట్లతో సహా ఇంటీరియల్ సైతం పూర్తిగా తెలుపు రంగుతో ఉంటుందని ఆయన అనుచరుల్లో కొంతమంది తెలిపారు. సూరజ్‌పాల్ మెయిన్‌పురిలోని ఆశ్రమంలో నివాసముంటారు. హరి నగర్‌గా పిలిచే ఈ ఆశ్రమం 13 ఎకరాల్లో విస్తరించి ఉంది. భోలే బాబా, ఆయన భార్య కోసం అందులో దాదాపు ఆరు విలాసవంతమైన గదులు ఉంటాయని సమాచారం. ఆశ్రమంలోకి ప్రవేశిస్తుండగానే దానికి విరాళిచ్చిన 200 మంది పేర్లు కనిపిస్తాయని తెలుస్తోంది. వాటిపై రూ. 10 వేల నుంచి రూ.2.5 లక్షల వరకు ఇచ్చిన దాతల వివరాలు ఉంటాయని సమాచారం. ఇటావాలో మరో కొత్త ఆశ్రమం నిర్మాణంలో ఉంది. ఈ దుర్ఘటనలో బాధిత కుటుంబాలను కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభలో ప్రతిపక్షనేత రాహుల్ గాంధీ శుక్రవారం పరామర్శించారు. ప్రమాదం జరిగిన తీరును అడిగి తెలుసుకున్నారు. దీన్ని రాజకీయం చేయడం తన ఉద్దేశం కాదని.. బాధితులకు భరోసా ఇవ్వడం కోసమే వచ్చినట్లు తెలిపారు.అయితే, సత్సంగ్ నిర్వహణలో అధికార యంత్రాంగంవైపు లోపాలు ఉన్నట్లు తెలుస్తోందన్నారు.

# నిద్ర సరిపోవడం లేదు..రాత్రి 8 తర్వాత ప్రచారానికి రాలేను: జోబైడెన్



**వాషింగ్టన్, జులై 5:** అమెరికా అధ్యక్ష ఎన్నికల తేదీ దగ్గరపడుతున్న కొద్దీ అభ్యర్థులు నిర్విరామంగా ప్రచారం నిర్వహిస్తున్నారు. 81 యేళ్ల వయసున్న అధ్యక్షుడు జో బైడెన్ ఈ ప్రచారపర్వంతో అలసిపోతున్నారట. ఆ విషయాన్ని ఆయనే స్వయంగా అంగీకరించారు. తాను నిద్రపోవడానికి మరింత సమయం కావాలని, రాత్రి ఎనిమిది తర్వాత ఎలాంటి ప్రచారంలో పాల్గొనలేనని, అర్థరాత్రి కార్యక్రమాలు వద్దని చెప్పారు. డెమొక్రాటిక్ పార్టీకి చెందిన గవర్నర్లతో జరిగిన సమావేశంలో మాట్లాడుతూ.. ఈ విధంగా వెల్లడించినట్లు అంతర్జాతీయ మీడియా కథనం వెల్లడించింది. గత రిపబ్లికన్ పార్టీ అభ్యర్థి, మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌తో జరిగిన సంవాదంలో బైడెన్ తడబడిన సంగతి తెలిసిందే. దాంతో ఆయన ఇంకా రేసులో ఉండటంపై పలువురు గవర్నర్లు అసంతృప్తిగా ఉన్నప్పటికీ.. ఎవరూ ఆ విషయాన్ని నేరుగా మాత్రం ప్రస్తావించలేదని తెలుస్తోంది. మరోవైపు రాబోయే అధ్యక్ష ఎన్నికల్లో పోటీ చేసేది తానేనని బైడెన్ స్పష్టం చేసిన సంగతి తెలిసిందే. 'అధ్యక్ష ఎన్నికల్లో పోటీకి డెమొక్రాటిక్ పార్టీ నామినీని నేనే. నన్నెవరూ తప్పుకోమనడం లేదు. నేను పోటీ నుంచి వైదొలగడం లేదు. తుదివరకు పోరాడతా.. మనమే గెలవబోతున్నాం. దానికి మీ మద్దతు కావాలి' అని తన మద్దతుదారులకు రాసిన లేఖలో ఆయన విజ్ఞప్తి చేసిన సంగతి తెలిసిందే. సంవాదంలో తడబాటుకు గల కారణాన్ని బైడెన్ ఇదివరకే వెల్లడించారు. తన సిబ్బంది ఎంత వారించినా చర్చకు ముందు తాను పలు విదేశీ పర్యటనలకు వెళ్లానని తెలిపారు. దాని వల్ల వచ్చిన అలసట కారణంగానే వేదికపై దాదాపు నిద్రపోయినంత పనైందని పేర్కొన్నారు. అందుకే సంవాదంలో సరిగా వాదించలేకపోయినట్లు చెప్పారు.



# ఆప్ పార్లమెంటరీ చైర్‌పర్సన్‌గా సంజయ్‌సింగ్

**న్యూఢిల్లీ, జులై 5:** ఆమ్ ఆద్మీ పార్టీ సీనియర్ నేత, రాజ్యసభ సభ్యుడు సంజయ్‌సింగ్‌ను ఆప్ పార్లమెంటరీ చైర్‌పర్సన్‌గా ఆ పార్టీ నియమించింది. సంజయ్‌సింగ్ 2018లో తొలిసారిగా రాజ్యసభ సభ్యుడిగా ఎన్నికయ్యారు. ఇటీవల జరిగిన రాజ్యసభ ఎన్నికల్లో ఆయనను ఆప్ రెండో దఫా ఎంపిగా పంపింది. పార్టీ పార్లమెంటరీ చైర్‌పర్సన్‌గా బాధ్యతలు చేపట్టిన వారు పార్టీ ఎంపిలకు నాయకత్వం వహించాల్సి ఉంటుంది. ఇటీవల జరిగిన పార్లమెంట్ సమావేశాల్లో సంజయ్‌సింగ్ పాల్గొన్నారు. రాష్ట్రపతి ప్రసంగానికి కృతజ్ఞతలు తెలిపిన ఆయన ఎన్డీయే ప్రభుత్వం తమపై ప్రతీకార రాజకీయాలకు పాల్పడుతోందని ఆరోపించారు. తమను వంద ముక్కలు చేసినా కేంద్రం ముందు తలవంచబోమని పేర్కొన్నారు. మద్యం కుంభకోణానికి సంబంధించిన మనీలాండరింగ్ కేసులో సంజయ్‌సింగ్ ప్రస్తుతం బెయిల్‌పై బయట ఉన్నారు. సుప్రీంకోర్టు ఏప్రిల్‌లో ఆయన కు బెయిల్ మంజూరు చేసింది. ఇదే కేసులో ఢిల్లీ సిఎం అరవింద్ కేజ్రీవాల్, మాజీ డిప్యూటీ సిఎం మనీష్ సిసోడియా, మాజీ ఆరోగ్యశాఖ మంత్రి సత్యేందర్‌జైన్ జ్యుడీషియల్ కస్టడీలో ఉన్నారు. ఆప్ అధినేత కేజ్రీవాల్ జైల్లో ఉన్నందున పార్టీ కార్యకలాపాలను సంజయ్ సింగ్ పర్యవేక్షిస్తున్నారు.

# హత్రాస్ తొక్కిసలాట బాధితులను పరామర్శించిన రాహుల్ గాంధీ

**లక్నో (హథ్రాస్),జులై 5 :** యూపీలో హాథ్రస్‌లో చోటు చేసుకున్న తొక్కిసలాట ఘటన బాధితులను కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ పరామర్శించారు. బాధితుల ఇళ్లకు వెళ్లి ధైర్యం చెప్పారు. ఉత్తరప్రదేశ్‌లోని హాథ్రస్‌లో భోలే బాబా సత్సంగ్ కార్యక్రమంలో జరిగిన తొక్కిసలాట యావత్‌దేశాన్ని దిగ్భ్రాంతికి గురిచేసింది. ఈ దుర్ఘటనలో బాధిత కుటుంబాలను కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభలో ప్రతిపక్షనేత రాహుల్ గాంధీ శుక్రవారం పరామర్శించారు. ప్రమాదం జరిగిన తీరును అడిగి తెలుసుకున్నారు. ఈ ఉదయం ఢిల్లీ నుంచి మార్గంలో బయల్దేరిన రాహుల్ గాంధీ తొలుత అలీగఢ్ చేరుకున్నారు. అక్కడ బాధితుల ఇళ్లకు వెళ్లి కుటుంబ సభ్యులతో మాట్లాడారు. అండగా ఉంటామని వారికి ధైర్యం చెప్పారు. అనంతరం హాథ్రస్ చేరుకుని తొక్కిసలాట బాధితులను పరామర్శించారు. ఆయన వెంటన యూపీ కాంగ్రెస్ అధ్యక్షుడు అజయ్‌రాయ్, పార్టీ అధికార ప్రతినిధి సుప్రియా శ్రీనేత్ తదితరులున్నారు.



జులై 2న హాథ్రస్‌లోని ఫుల్‌రయిలో జరిగిన భోలే బాబా సత్సంగ్ కార్యక్రమంలో ఈ పెనువిషాదం చోటు చేసుకున్న సంగతి తెలిసిందే. బాబా దర్శనానికి భక్తులు పోటెత్తడంతో తొక్కిసలాట జరిగి 121 మంది మృతి చెందారు. ఈ ఘటనపై దర్యాప్తు చేపట్టిన పోలీసులు ఆరుగురిని అరెస్టు చేశారు. వీరిలో ఇద్దరు మహిళలు ఉన్నారు. వీరు భోలే బాబా సత్సంగ్‌లో సేవకులుగా వ్యవహరించారు. తొక్కిసలాట జరిగిన సమయంలో వేదికలోపల వీరే జనాన్ని నియంత్రించే బాధ్యతలను చేపట్టారు. వారు విఫలం కావడంతో తోపులాట జరిగింది. కాగా ఘటన తర్వాత నుంచి భోలే బాబా పరారీలో ఉన్నాడు.

# ఎయిర్‌పోర్టులో గ్యాస్ లీక్, 39 మందికి అస్వస్థత

**కౌలాలంపూర్, జులై 5 :** విమానాశ్రయంలో గ్యాస్ లీక్ కావడంతో సుమారు 39 మంది ప్రయాణికులు అస్వస్థతకు గురైన ఘటన మలేషియాలోని కౌలాలంపూర్ అంతర్జాతీయ విమానాశ్రయంలో చోటు చేసుకుంది. అధికారులు తెలిపిన వివరాల ప్రకారం ఎయిర్‌పోర్ట్‌లోని సదరన్ సపోర్ట్ జోన్ సెపాంగ్ ఎయిర్‌క్రాఫ్ట్ ఇంజనీరింగ్ ఫెసిలిటీ వద్ద గ్యాస్‌లీకైంది. సమాచారం అందుకున్న సెలంగోర్ అగ్నిమాపక విభాగం లీకేజీని నివారించింది. ఈ ఘటనలో దాదాపు 39 మంది ప్రయాణికుల అస్వస్థతకు గురయ్యారు. 14మందిని చికిత్సకోసం ఎయిర్ డిజాస్టర్ యూనిట్ పంపామని, ఒకరు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారని అధికారులు తెలిపారు. ఎవరికి ఎటువంటి ప్రమాదం జరగలేదని పేర్కొన్నారు.

విడుదలైన గ్యాసను మిథైల్ మెర్ కాప్టాన్‌గా గుర్తించామన్నారు. విమాన రాకపోకల సమయాల్లో ఎటువంటి మార్పులు ఉండవని అధికారులు స్పష్టం చేశారు.

## గంగోత్రికి దగ్గరలో కుప్పకూలిన తాత్కాలిక వంతెన

# నిలిచిపోయిన యాత్రికులు

**డెహ్రాడూన్, జులై 5:** ఉత్తరాఖండ్‌ను ఎడతెరిపి లేని వానలు, పొంగిపొర్లుతున్న నదులు వణికిస్తున్నాయి. గోముఖ్ ఫుట్‌పాత్‌పై గంగోత్రికి 8 నుంచి 9 కిలోమీటర్ల దూరంలో శుక్రవారం విషాదఘటన చోటుచేసుకుంది. ఇక్కడ ఏర్పాటు చేసిన తాత్కాలిక వంతెన కుప్పకూల డంతో 30 నుంచి 40మంది యాత్రికులు చిక్కుకుపోయారు. ఇద్దరు యాత్రికులు దేవగఢ్‌లోని నదీ ప్రవాహం ఉధృతికి కొట్టుకుపోయారు. సమాచారం తెలిసిన వెంటనే ఎస్‌డిఆర్‌ఎఫ్ సిబ్బంది ఘటనా స్థలికి చేరుకుని యాత్రికులు సురక్షితంగా నది దాటించే ప్రయత్నాలు చేస్తు న్నారు. ఇంతవరకు 16మంది యాత్రికులను కాపాడామని, సహాయక చర్యలు కొనసాగుతు న్నాయని ఎస్‌డిఆర్‌ఎఫ్ అధికారులు తెలిపారు. దీనికి ముందు డెహ్రాడూన్‌లోని రాబర్స్ కేవ్ సమీపం



లోని ఐలాండ్‌లో చిక్కుకుపోయిన 10 మంది యువకులను ఎస్‌డిఆర్‌ఎఫ్ సిబ్బంది రక్షించారు. హరిద్వార్‌లో గత వారంలో భారీ వర్షాలు కురవడంతో గంగానదిలో ప్రవాహం పెరిగింది. వరద నీటిఉధృతికి పలు వాహనాలు కొట్టుకుపోగా, రోడ్డు జలదిగ్బంధంలో చిక్కుకుంది. ప్రతికూల పరిస్థితుల నేపథ్యంలో స్థానికులు, పర్యాటకులు ఎవరూ కూడా నదీస్నానానికి వెళ్లవద్దని స్థానిక యంత్రాంగం హెచ్చరించింది.

# నీట్ పరీక్షను రద్దు చేయడం హేతుబద్ధం కాదు..

## 'సుప్రీం'లో కేంద్రం అఫిడవిట్

**న్యూఢిల్లీ, జులై 5:** దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన నీట్ యుజి పేపర్ లీకేజీ వ్యవహారంపై కేంద్ర ప్రభుత్వం సుప్రీంకోర్టులో అఫిడవిట్ దాఖలు చేసింది. నీట్ పరీక్షను రద్దు చేయడం హేతుబద్ధం కాదని, ఈ చర్య నిజాయతీ కలిగిన అభ్యర్థుల ప్రయోజనాలను దెబ్బతీస్తుందని స్పష్టం చేసింది. పారదర్శకంగానే పోటీ పరీక్షల నిర్వహణకు కట్టుబడి ఉన్నట్లు తెలిపింది. నీట్ ప్రశ్నాపత్రం లీకేజీ కేసులో ఇప్పటికే పలువురు నిందితులను అరెస్టు చేసినట్లు పేర్కొంది. నీట్ అక్రమాలపై సిబిఐతో సమగ్ర దర్యాప్తునకు ఆదేశించామన్న కేంద్రం భారీ స్థాయిలో అక్రమాలు జరిగినట్లు ఆధారాల్లేవని తెలిపింది. అలాంటప్పుడు మొత్తం పరీ



క్షను, ఇప్పటికే ఫలితాలు విడుదలైన ఫలితాలను రద్దు చేయడం సహేతుకం కాదని అఫిడవిట్‌లో పేర్కొంది. నీట్‌ను రద్దు చేస్తే నిజాయతీగా పరీక్ష రాసిన లక్షల మంది నష్టపోతారని తెలిపింది. దేశంలోని వైద్య విద్య కోర్సుల్లో ప్రవేశాలకు మే 5న నిర్వహించిన నీట్ యుజి 2024 పరీక్షలో అవకతవకలు, లీకేజీ ఆరోపణల నేపథ్యంలో ఆ పరీక్షను రద్దుచేసి మళ్లీ కొత్తగా నిర్వహించాలనే డిమాండ్లు వస్తున్న విషయం తెలిసిందే. నీట్ అభ్యర్థుల్లో 1563 మందికి గ్రేస్ మార్కులు కలపడం, ఓఎంఆర్ షీట్లు అందకపోవడం, న్యాయస్థానం పర్యవేక్షణలో దర్యాప్తు సహా నీట్‌ను రద్దు చేయాలన్న డిమండ్లతో సుప్రీం కోర్టులో దాదాపు 26 పిటిషన్లు దాఖలయ్యాయి. వీటన్నింటిని సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డివై చంద్రచూడ్ నేతృత్వంలో జస్టిస్ జేబీ పార్థీవాలా, జస్టిస్ మనోజ్ మిశ్రాలతో కూడిన ధర్మాసనం జులై 8న విచారించనుంది. పలు కోచింగ్ సెంటర్లు, నీట్ అభ్యర్థులు, వారి తల్లి దండ్రులు దాఖలు చేసిన పిటిషన్లపై సుప్రీంకోర్టు సమాధానం కోరుతూ ఇటీవల ఇచ్చిన ఆదేశాల మేరకు శుక్రవారం కేంద్రం అఫిడవిట్ దాఖలు చేసింది. మరోవైపు నీట్ పరీక్ష రద్దు చేయవద్దని కోరుతూ 56మంది నీట్ ర్యాంకర్లు సుప్రీంకోర్టులో పిటిషన్ వేశారు. ఈ పిటిషన్లపై జులై 8 సిజెఐ ధర్మాసనం విచారణ జరపనుంది.

# వరదలతో అసోం అస్తవ్యస్తం..

## 52కు పెరిగిన మృతులు..21 లక్షల మందిపై ప్రభావం



**గౌహతీ, జులై5:** అసోంలో వరద భీభత్సం కొనసాగు తోంది. గత కొన్ని రోజులుగా ఎడతెరిపి లేకుండా వర్షాలు కురుస్తున్న వరద నీరు పోటెత్తుతోంది. కుండపోతతో గ్రామాలకు గ్రామాలే నీట మునిగాయి. ఇక మరిగావ్ జిల్లాలో బ్రహ్మపుత్ర నది ఉధృతంగా ప్రవహిస్తుండటంతో పరీవాహక ప్రాంతాల్లో పరిస్థితి ఆందోళనకరంగా మారింది. అస్సాం డిజాస్టర్ మేనేజ్‌మెంట్ అథారిటీ ప్రకారం గత 24 గంటల్లో వరదల కారణంగా ఆరుగురు ప్రాణాలు కోల్పోయారు. దీంతో ఈ ఏడాది వరదలు,కొండ చరియలు విరిగి పడటం, తుఫానుల కారణంగా రాష్ట్రంలో మృతి చెందిన వారి సంఖ్య 52కు పెరిగింది. అదే విధంగా, ఈ వరదలకు 3,208 గ్రామాలు వరదలకు తీవ్ర ప్రభావితమయ్యాయి. 29 జిల్లాలలోని 21లక్షల మంది ప్రజలు ప్రభావితమయ్యారు.

# 12వంతెనలు కూలిపోవడంపై బీహార్‌లో 16 మంది ఇంజినీర్ల సస్పెన్షన్



**పాట్నా,జులై 5:** రాష్ట్రంలో వివిధ జిల్లాల్లో పక్షంరోజుల్లోనే పది వంతెనలు కూలిపోవడంతో నిర్మాణపనుల్లో నాణ్యతను శంకించేపరిస్థితి ఏర్పడింది. ఈసందర్భంగా అధికారులు చర్యలు షురూచేసారు. గ్రామీణ జలనవరుల శాఖకు సంబంధించి 16 మంది ఇంజనీర్లను సస్పెండ్ చేసారు. బీహార్ డెవలప్‌మెంట్ కార్యదర్శిచైతన్య ప్రసాద్‌మాట్లాడుతూ ప్రభుత్వం ఈ వంతెనుల కూలిపోతున్న సంఘటనలు తీవ్రంగా పరిగణిస్తోందని వంతెనల నిర్మాణంలో లోపాలకు కాంట్రాక్టర్లదే బాధ్యత అని ఆయన అన్నారు. వారిని అందరినీ గుర్తించి ఈ నాణ్యతకు వారే బాధ్యులుగా నమోదు చేస్తామన్నారు. సారన జిల్లాలో ముందురోజే మరో బ్రిడ్జి కూలిపోయింది. కేవలం 24 గంటల వ్యవధిలోనే సారన్‌జిల్లాలో మూడు వంతెనలు కూలిపోవడంపై బీహార్‌ప్రభుత్వం తీవ్రంగా పరిగణించింది. సివాన్, సారన్, మధుబని, ఆరారియా, తూర్పు చంపారన్; కషన్‌గంజ్ జిల్లాలో ఈ మొత్తం వంతెనలు కూలిపోయాయి. ముఖ్యమంత్రి నితీష్ కుమార్ ఈ సంఘటనలపై అధికారులతో సమీక్ష నిర్వహించి రాష్ట్రంలో ఉన్న మొత్తం పాత వంతెనలను సర్వేచేసి తక్షణ మరమ్మతులు నిర్వహించాలని ఆదేశించారు. పక్షంరోజుల్లోనే పది వంతెనలు కూలిపోవడంతో ఇక వంతెనలపై నుంచి వెళ్లాలంటేనే ప్రాణాలు అరచేత పట్టుకుని వెళ్లాల్సి వస్తోందని బిజెపి నాయకులు ఆందోళన వ్యక్తంచేసారు. గతనెల 18వ తేదీనుంచి నేటివరకూ మొత్తం 12 వంతెనలు కూలిపోయాయి. అటుప్రధాని నరేంద్రమోడీ, ఇటు ముఖ్యమంత్రి నితీష్‌కుమార్ ఇద్దరూ కూడా మౌనంగానే ఉన్నారని సుపరిపాలన సందేశం ఏమయింది? అవినీతి రహిత ప్రభుత్వం ఇదేనా? అంటూ ఆర్జేడి అధినేత తేజస్వియాదవ్ సోషల్‌మీడియా ఎక్స్‌లో పోస్టుచేసారు. ఈ వంతెనలు కూలిపోతున్న సంఘటనలు చూస్తుంటే బీహార్‌లో అవినీతి ఏస్థాయిలో కొనసాగుతున్నదో తెలిసిపోతున్నదన్నారు. బీహార్ రోడ్ల నిర్మాణ శాఖ వంతెనల నిర్వహణ ప్రణాళికను రూపొందించింది. అంతే కాకుండా గ్రామీణ పనులశాఖ ఈ ప్రణాళికను ఖరారుచేస్తే ఇక వంతెనల మరమ్మతులు ప్రారంభిస్తామని చెపుతోంది. గ్రామీణ పనులశాఖ మంత్రి అశోక్‌చౌదరి తేజస్విపై ప్రతి విమర్శలు చేస్తూ 15 నెలలపాటు ఈ పోర్టుఫోలియో నిర్వహించినసమయంలో ఏంచేసారని విమర్శించారు. ఆర్జేడి నేత తేజస్వి 15నెలలపాటు ఈ మంత్రిత్వశాఖ నిర్వహించినట్లు మరిచిపో కూడదని,మహాఘటబంధన్ ప్రభుత్వంలో ఆయనే ఈశాఖకు మంత్రి అని అప్పుడు ఏంచేసారని, ఆర్జేడి ఆధ్వర్యంలోని బీహార్ ప్రభుత్వం ఈ నిర్మాణ లోపాలకు బాధ్యత వహించాలని చౌదరి తేజస్వి విమర్శలను తిప్పికొట్టారు.

# యుకె ఎన్నికల్లో తెలుగువారి ఓటమి


**లండన్, జులై 5:** బ్రిటన్ పార్లమెంట్ ఎన్నికల్లో లేబర్ పార్టీ అఖండ విజయం సాధించింది. ప్రస్తుత ప్రధాని రిషి సునాక్ నేతృత్వంలోని కన్జర్వేటివ్ పార్టీని గద్దెదించి 14 ఏళ్ల తర్వాత అధికారం చేజిక్కించుకుంది. అయితే ఈ ఎన్నికల బరిలో నిలిచిన పలువురు భారత సంతతి అభ్యర్థులకు మిశ్రమ ఫలితాలు ఎదురయ్యాయి. ముఖ్యంగా తెలుగు వ్యక్తులిద్దరూ ఓటమిపాలవడం గమనార్హం. అంతర్జాతీయ వక్తగా, రచయితగా పేరొందిన ఉదయ్ నాగరాజు ఈ ఎన్నికల్లో లేబర్ పార్టీ తరఫున నార్త్ బెడ్‌ఫోర్డ్‌షైర్ స్థానం పోటీ చేశారు. తాజాగా వెలువడిన ఫలితాల్లో ఆయన ఓడిపోయారు. ఈ స్థానంలో కన్జర్వేటివ్ పార్టీకి చెందిన రిచర్డ్ ఫుల్లర్ 19,981 ఓట్లతో విజయం సాధించగా, నాగరాజు 14,567 ఓట్లతో రెండవ స్థానానికి పరిమితమయ్యారు. ఈయన స్వస్థలం తెలంగాణలోని సిద్దిపేట జిల్లా కోహెడ మండలంలోని శనిగరం. యుకెలోని ప్రఖ్యాత యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ లండన్‌లో పాలనా శాస్త్రంలో పిజి పూర్తి చేశారు. భారత మాజీ ప్రధాని పివి



నరసింహారావుకు ఈయన బంధువు. తెలుగు సంతతి చెందిన మరో వ్యక్తి చంద్ర కన్నెగంటి కూడా ఓటమిపాలయ్యారు. ఈయన కన్జర్వేటివ్ పార్టీ తరఫున స్టోక్ ఆన్ ట్రెంట్ సెంట్రల్ స్థానం నుంచి పోటీ చేశారు. ఫలితాల్లో చంద్ర 6,221 ఓట్లతో మూడో స్థానానికి పరిమితమయ్యారు. ఇక్కడ లేబర్ పార్టీకి చెందిన గారెత్ స్నెల్ విజయం సాధించారు. నిజామాబాద్ జిల్లా కోటగిరికి చెందిన చంద్ర చదువు పూర్తయిన తర్వాత లండన్ వెళ్లి అక్కడే స్థిరపడ్డారు. జనరల్ ప్రాక్టీషనర్‌గా సేవలందిస్తూనే రాజకీయాల్లోకి అడుగుపెట్టారు. స్టోక్ ఆన్ ట్రెంట్ నగరంలో రెండుసార్లు కౌన్సిలర్‌గా, ఒకసారి మేయర్ గానూ పనిచేశారు.

# సరోగసీ తల్లులకు 180 రోజుల ప్రసూతి సెలవు ఇవ్వాల్సిందే: ఒడిశా హైకోర్టు

**భువనేశ్వర్,జులై 5:** కృత్రిమపద్ధతుల్లో బిడ్డలకు జన్మనిచ్చిన తల్లులు కూడా ప్రసూతి శెలవులకు అర్హులేనని ప్రసూతి శెలవులతోపాటు ఇతర అందరు మహిళలకు ఇస్తున్న ప్రయోజనాలు వీరికి కూడా వర్తిస్తాయని ఒడిశా హైకోర్టు తీర్పు చెప్పింది. జస్టిస్ ఎస్‌కె పాణిగ్రాహి ఆధ్వర్యంలోని సింగిల్‌బెచ్ గతనెల 25వ తేదీ ఈతీర్పు చెప్పింది. సుప్రియా జెనా అనే ఒడిశా ఆర్థికసేవల అధికారి 2020లో ఈ పిటిషన్ దాఖలు చేసారు. కృత్రిమ గర్భంతో జెనా తల్లి అయ్యారు. అయితే అమెకు 180 రోజులప్రసూతి శెలవును ప్రభుత్వం తిరస్కరించింది.దీనితో ఆమె ప్రభుత్వ వైఖరికి వ్యతిరేకంగా ఒడిశా హైకోర్టులో పిటిషన్ దాఖలుచేసారు. ప్రసవించిన బిడ్డ ఒక ఏడాది వయసు వచ్చేంతవరకూ ప్రసూతిశెలవు తోపాటే ఇతర మహిళలకు ఇచ్చే సదుపాయాలు కృత్రిమగర్భంతో పిల్లలకు జన్మనిచ్చిన తల్లులకు కూడా వర్తిస్తాయని చెప్పింది.సహజ గర్భధారణతో మాతృమూర్తులయిన మహిళలతోపాటే వీరికి సైతం అవే సమాన సదుపాయాలు వర్తింపచేయాలని ఆదేశించారు. అయితే దత్తత తీసుకున్న పసికందు ఏడాది వయసు వచ్చే వరకూ కూడా తల్లులకు 180 రోజుల ప్రసూ తిశెలవు సదుపాయం ఉంది. కృత్రిమగర్భ ధారణలోనే ఈ సదుపాయం లేకపోవడంతో జెనా ఉన్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించింది. దత్తత తీసుకున్న తల్లులకు ప్రసూతి శెలవులు ఇవ్వగా లేనిది భర్త సెమనుతోనే కృత్రిమ పిండం తయారుచేసి ఆ పిండాన్నే తల్లి గర్భంలోకి ప్రవే శపెట్టే విధానంతో తల్లి అయిన వారికి ఈశెలవు ఎందుకు ఇవ్వకూడదని హైకోర్టు అభిప్రాయ పడింది. అందువల్లనే సరోగసీ ద్వారా పిల్లల్ని కన్న తల్లులకు సైతం 180 రోజులప్రసూతి శెలవులు ఇవ్వాలని ఆదేశించింది. అంతేకాకుండా పిటిషనర్ సుప్రియా జెనాకు 180 రోజుల ప్రసూతి శెలవును ఉత్తర్వులు వెలువడిన మూడు




నెలల్లోపు శెలవు మంజూరు చేయాలని ఆదేశించింది. అంతేకాకుంబా సంబంధిత శాఖ ఇకపై సరోగసి తల్లులకు కూడా ప్రసూతి శెలవులు మం జూరయ్యేవిధంగా తమ నియమనిబంధనలను మార్చాలని సూచించింది. అలాగే శెలవుతో పాటు అన్ని ప్రయోజనాలను సరోగసీ తల్లులకు వర్తింపచేయాలని ఒడిశా హైకోర్టు ఆదేశించింది.

6-7Pg6exHMNWJQE.qxd:6-7Pg6exHMNWJQE.qxd 01/01/01 7:41 AM Page 1



# చిత్తూరులో వైఎస్సార్సీకి ఝలక్


ఎమ్మెల్యే గురజాల సమక్షంలో తెలుగుదేశం పార్టీ తీర్థం పుచ్చుకున్న మేయర్ అముద, డిప్యూటీ మేయర్ రాజేష్‌కుమార్‌రెడ్డి, ఇతర కార్పొరేటర్లు.

**ఎమ్మెల్యే గురజాల సమక్షంలో మేయర్, డిప్యూటీ మేయర్ టిడిపిలో చేరిక**

**వైఎస్సార్సీ నుండి మేయర్, డిప్యూటీ మేయర్‌తో పాటు 24 మంది కార్పొరేటర్లు, కో-ఆప్షన్ సభ్యులపై సస్పెన్షన్ వేటు**

**చిత్తూరు, జులై 5 ప్రభాతవార్త:** జిల్లా కేంద్రం చిత్తూరులో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి పెద్ద షాక్ తగిలింది. వైకాపా నుండి కార్పొరేటర్‌గా ఎన్నికై మేయర్‌గా బాధ్యతలు నిర్వర్తిస్తున్న అముద, డిప్యూటీ మేయర్‌గా బాధ్యతలు నిర్వహిస్తున్న ఎన్.రాజేష్‌కుమార్‌రెడ్డిలతో పాటు 22 మంది కార్పొరేటర్లు, ఇద్దరు కో-అప్షన్ సభ్యులు ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్‌రెడ్డి సమక్షంలో తెలుగుదేశం పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్‌నాయుడు నివాసంలో మాజీ ఎమ్మెల్సీ బిఎన్.రాజసింహులు, ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్‌నాయుడు, మాజీ మేయర్ కఠారి హేమలతలు మేయర్ అముద, డిప్యూటీ మేయర్ ఎన్.రాజేష్‌కుమార్‌రెడ్డి, మరో 20 మంది కార్పొరేటర్లు, ఇద్దరు కో-అప్షన్ సభ్యులను తెలుగుదేశం పార్టీ కండువా కప్పి పార్టీలో ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జగన్మోహన్‌నాయుడు మాట్లాడుతూ రాష్ట్రంలో తెలుగుదేశం ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధిని చూసి ఇక్కడి మేయర్ అముద, డిప్యూటీ మేయర్ ఎన్.రాజేష్‌కుమార్‌రెడ్డిలతో పాటు 22 మంది కార్పొరేటర్లు, ఇద్దరు కో-అప్షన్ సభ్యులు తెలుగుదేశం పార్టీ తీర్థం పుచ్చుకున్నారన్నారు. త్వరలో సిఎం నారా చంద్రబాబునాయుడు సమక్షంలో మేయర్ అముద, డిప్యూటీ మేయర్ ఎన్.రాజేష్‌కుమార్‌రెడ్డి, ప్రస్తుతం తెలుగుదేశం పార్టీలో చేరిన కార్పొరేటర్లు, కో-అప్షన్ సభ్యులు అధికారికంగా తెలుగుదేశం పార్టీలో చేరుతారని ప్రకటించారు. రెండున్నర సంవత్సరాల క్రితం జరిగిన మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో చిత్తూరు మున్సిపల్ కార్పొరేషన్‌లో అప్పట్లో అధికారంలో వున్న వైకాపా హవా నడిచింది. అప్పట్లో వైకాపాలో క్రియాశీలంగా వున్న మాజీ ఆర్టీసీ వైస్ ఛైర్మన్ ఎంసి విజయనందరెడ్డి, రాష్ట్ర మొదలియార్ కార్పొరేషన్ ఛైర్మన్ బుల్లెట్ సురేష్‌లు అత్యధిక కార్పొరేటర్ స్థానాలను వైకాపాకు ఏకగ్రీవం చేశారు. ఈ మేరకు చిత్తూరు మున్సిపల్ కార్పొరేషన్‌లో మొత్తం 50 కార్పొరేటర్ స్థానాలు వుండగా ఇందులో 46 కార్పొరేటర్ స్థానాలు వైకాపా, ఒక ఇండిపెండెంట్, ముగ్గురు తెలుగుదేశం కార్పొరేటర్లుగా ఎన్నికయ్యారు. ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో రాష్ట్రంలో అధికార మార్పిడి జరుగడం అప్పటి వరకు సిఎంగా వున్న వైఎస్ జగన్మోహన్‌రెడ్డి పార్టీ ఓడిపోవడం, అప్పటి వరకు ప్రతిపక్షంగా వున్న తెలుగుదేశం పార్టీ భారీ విజయం సాధించి సిఎంగా చంద్రబాబునాయుడు బాధ్యతలు స్వీకరించడంతో చిత్తూరు మున్సిపల్ రాజకీయాల్లో సైతం పెనుమార్పులు చోటు చేసుకున్నాయి. చిత్తూరు మేయర్, డిప్యూటీ మేయర్‌లను తెలుగుదేశం పార్టీలోకి తీసుకురావడానికి ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్‌నాయుడు చేసిన ప్రయత్నాలు ఫలించాయి. ఈ మేరకు మేయర్ అముద, డిప్యూటీ మేయర్ ఎన్.రాజేష్‌కుమార్‌రెడ్డిలతో పాటు 22 మంది వైకాపా కార్పొరేటర్లు, ఇద్దరు కో-అప్షన్ సభ్యులు వైకాపాను వీడి తెలుగుదేశం పార్టీ తీర్థం పుచ్చుకున్నారు.

# గణనాథుని దర్శించుకున్న అమరావతి రాజధాని రైతులు


కాణిపాకం ఆలయ దర్శనార్థం వచ్చిన అమరావతి రైతులు

**కాణిపాకం, జూలై 5 ప్రభాతవార్త:** అమరావతి రక్షకుడు నారా చంద్రబాబునాయుడు రాష్ట్ర ముఖ్య మంత్రిగా బాధ్యతలు చేపట్టడంతో రాజధాని అమరావతికి భూములు ఇచ్చిన రైతులు సుమారు 150 మంది శుక్రవారం సత్య ప్రమాణాలకు నెలవైన కాణిపాకం శ్రీవరసిద్ది వినాయకస్వామి వారిని దర్శించుకున్నారు. అమరావతి ఏకైక రాజధాని కావాలని కోరుతూ 1630 రోజుల పాటు వివిధ రూపాల్లో ఉద్యమాలు చేసిన అమరావతి ప్రాంత రైతులు రాష్ట్రంలో ఎన్డీఏ కూటమి అధికారంలోకి రావడంతో రాష్ట్రంలోని ఆలయాల్లో మొక్కులు తీర్చుకోవడంలో భాగంగా తిరుమల దర్శనానంతరం ఆలయ దర్శనార్థం కాణిపాకం స్వామివారిని దర్శించుకున్నారు. ఆలయ వచ్చిన వారికి ఆలయ మాజీ ఛైర్మన్ మణినాయుడు, మాజీ సర్పంచ్ మధుసూధన్ రావుల ఆధ్వర్యంలో టీడీపీ నాయకులు ఆలయంలో దర్శన ఏర్పాట్లు చేశారు. అనంతరం వారు స్వామివారిని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. ఈకార్యక్రమంలో స్థానిక టీడీపీ నాయకులు పూర్ణచంద్రరావు, శేషాద్రినాయుడు, దనంజయ యాదవ్, హేమాద్రినాయుడు, నరసింహులునాయుడు, జయచంద్రలతో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు. అమరావతి రక్షకుడు నారా చంద్రబాబునాయుడు ఆధ్వర్యంలో ఎన్డీఏ కూటమి ఎన్నికల్లో అఖండ మెజారిటీతో విజయం సాధించడంతో రాజధాని అమరావతిలో చీకటి పోయి వెలుగులు వచ్చాయని అమరావతి రైతు ఉద్యమ నాయకులు తెలిపారు. కాణిపాకం ఆలయ దర్శనార్థం వచ్చిన వారు విలేకరులతో మాట్లాడుతూ అమరావతి రాజధాని నిర్మాణం కోసం అప్పటి సీఎం చంద్రబాబు పిలుపుమేరకు తమకు జీవనాధారమైన సుమారు 32 వేల ఎకరాలను భూమిని అందజేసినట్లు తెలిపారు. అయితే గత సీఎం జగన్ తీసుకున్న మూడు రాజధానుల ఏర్పాటు నిర్ణయాల కారణంగా అమరావతి ప్రాంత రైతులు 1630 రోజుల పాటు నిరాంతరాయంగా ఎన్నో ఉద్యమాలు చేయాల్సి వచ్చిందని తెలిపారు. ఉద్యమ కాలంలో జగన్ ప్రభుత్వం తమపై ఎన్నో రకాల నిర్భందాలు, వేధింపులకు పాల్పడిందని తెలిపారు. ప్రభుత్వ వేధింపుల కారణంగా 272 మంది అమరావతి ప్రాంత రైతులు అసువులు బాశారన్నారు.

# సిబిఐ దాడులతో ఉలిక్కిపడ్డ డిఆర్ఎం కార్యాలయం

**- అవినీతి పరుల గుండెల్లో దడ - సాంస్కృతిక పోటీలు ధమాల్**

**గుంతకల్లు రైల్వే, జులై 5 ప్రభాతవార్త** దక్షిణ మధ్య రైల్వే గుంతకల్లు డివిజనల్ కేంద్రంలో గురువారం సిబిఐ నిర్వహించిన దాడులతో అవినీతికి, అక్రమాలకు పాల్పడే కొందరు ఉద్యోగుల గుండెల్లో దఢ మొదలు కాగా, ఈ నెల 03 నుంచి శుక్రవారం వరకు స్థానిక రైల్వే ఇన్స్‌ట్యూట్‌లో నిర్వహిస్తున్న ఇంట్రా డివిజనల్ సాంస్కృతిక పోటీలు డమాల్ అయ్యాయి. ప్రతి ఏటా నవంబర్‌లో జరిగే విజిలెన్స్ అవగాహన వారోత్సవాల సందర్భంగా అవినీతి రహితంగా పనిచేస్తామని ప్రతిజ్ఞ/ప్రమాణం చేసే రైల్వే సిబ్బందిలో కొందరు ప్రమాణానికి తిలోదకాలు ఇచ్చి తమ తమ అవినీతి కార్యకలాపాలను యదావిధిగా కొనసాగుతూనే ఉన్నారనడానికి గురువారం నాటి సిబిఐ దాడులే నిదర్శనం. ఇటీవల స్థానిక డిఆర్ఎం కార్యాలయంలో మజ్దూర్ యూనియన్ పిఎన్ఎం సమావేశం జరిగింది. ఈ సమావేశంలో పాల్గొన్న మజ్దూర్ యూనియన్ డివిజనల్ కార్యదర్శి విజయకుమార్.. పలువురు వెల్ఫేర్ ఇన్స్‌పెక్టర్‌లు, కార్మికుల కుటుంబాలను తీవ్రంగా వేదిస్తున్నారని ముఖ్యంగా సెకండరీ ఫ్యామిలీ పెన్షన్, కారుణ్య నియామకాలు వంటి సమస్యలు ఎదుర్కొంటున్న బాధజతుల ఇళ్లకు వెళ్లి మహిళలతో ప్రత్యేకంగా మాట్లాడాలని, పుట్టుమచ్చలు చెక్ చేసేది ఉందని చెబుతూ వేరేగదిలోకి తీసుకెళ్లి ఆలస్యంగా ప్రవర్తిస్తున్నారని సమావేశం దృష్టికి తీసుకువచ్చారు. ఇటీవల వెల్ఫేర్ ఇన్స్‌పెక్టర్ బాధిత కుటుంబాలకు తాను రాత్రి తొమ్మిది గంటలకు ఇంటికి వస్తానని తనకోసం బాగా నేయితో చేసిన చపాతీలు, నాటుకోడి పులుసు చేసి పెట్టమని ఫోన్‌లో హుకుం జారీ చేశాడని తెలియచేయడంతో డిఆర్ఎం వినీత్ సింగ్ సహా సమావేశంలో పాల్గొన్న ప్రతి ఒక్కరూ అవాక్కయ్యారు. స్థానిక రైల్వే స్టేషన్‌లో సఫాయివాలాగా పనిచేస్తూ 2021 జూన్ 14న, మృతి చెందిన ఆయన ఓ కార్మికుడి కుమారుడు చంద్రశేఖర్‌కు కారుణ్య నియామకం కల్పించేందుకు అతని నుంచి 3 లక్షల రూపాయలు తీసుకుని మూడేళ్లు అయినా ఇంత వరకు నియామకాలకు సంబంధించిన ఊసేలేక పోవడంతో బాధజతుల పరిస్థితి వర్ణనాతీతంగా ఉందని సమావేశంలో వెల్లడించారు. ఈ హఠాత్ పరిణామానికి సమావేశంలో పాల్గొన్న ప్రతి ఒక్కరూ ఒక్క సారిగా ఏమి చేయాలో తోచక మిన్నకుండి పోయినట్లు అభిజ్ఞవర్గాల సమాచారం. ముగ్గురు వెల్ఫేర్ ఇన్స్‌పెక్టర్లు కూడా తమకు కావాల్సిన బాధజతులతో డిమాండ్ చేసి మరీ తెప్పించుకుంటున్నారని సమావేశంలో పటాపంచలు చేస్తూ ఆగ్రహం వ్యక్తం చేశారని అధికార విశ్వసనీయ వర్గాల సమాచారం. సదరు వెల్ఫేర్ ఇన్స్‌పెక్టర్ తమ పద్దతులు మార్చుకోని పక్షంలో రాబోయే రోజుల్లో నిరసన కార్యక్రమాలను ఉదృతం చేస్తామని ఆయన ప్రకటించడం గమనార్హం. అలాగే వివిధ కీలక విభాగాలలో పని చేస్తున్న సిబ్బందిలో అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న కొందరు సిబిఐ దాడుల నేపథ్యంలో మెల్లగా జారుకుంటున్నారు. అవినీతి రహిత పాలనకై కేంద్ర ప్రభుత్వం 1964లో సిబిఐను ఏర్పాటు చేసింది.

# పింఛన్ల పంపిణీలో అధికారుల దగా

**- తప్పుడు నివేదికలతో లబ్దిదారుల విల విల :బిజెపి కార్యదర్శి కొమ్మినేని**

సచివాలయం,జూలై 5,ప్రభాతవార్త : రాష్ట్ర వ్యాప్తంగా పేదలకు.....పింఛన్ల పంపిణీకి సంబంధించి రాష్ట్రంలో తప్పుడు నివేదికలతో అధికారులు బాధ్యతారాహిత్యంగా వ్యవహ రించారని భాజపా కార్యదర్శి సత్యనారాయణ విమర్శించారు.ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రభుత్వం తలపెట్టిన ఫించన్ల పంపిణీ కార్యక్రమం లబ్ధిదారులను ఆవేదనకు గురిచేసింది.ప్రభాతవార్త సేకరించిన వివరాల ప్రకారం రాష్ట్ర ముఖ్యమంత్రిగా నారా చందద్రబాబు నాయుడు బాధ్యతలు చేపట్టిన అనంతరం పండుగ వాతావరణంలో గతంలో వచ్చే ఫించన్ల అదనంగా రూ.1000లు కలిపి మొత్తం రూ.7000లు లబ్దిదారులకు అందించాలన్న ప్రభుత్వ సంకల్పానికి అధికారులు తప్పుడు నివేదికలతో అబాసుపాలు చేశారు.జూలై1 మొదలైన పింఛన్ల పంపిణీ రెండో తారీఖుతో ముగించేసినట్లు అప్పటికే 95శాతం పంపిణీ చేశామని తప్పుడు నివేదికలతో అధికారులు లబ్దిదారులను మోసం చేశారు.వయస్సు పైబడిన పెద్దలంతా వారి రక్తసంబంధీకుల వద్ద ఉండడం జరుగుతుంది వారు స్వగ్రామాలకు వచ్చి ఫించన్ అందుకోవాలంటే కేవలం ఒక్కరోజు మాత్రమే ఉండడంతో 3లక్షల మంది పింఛన్లు అందుకోలేదని తెలియవచ్చింది,మరి ముఖ్యంగా రాయలసీమ ప్రాంతాలకు చెందిన వలస కూలీలు వేల సంఖ్యలో గుంటూరు,కృష్ణ పరిసర ప్రాంతాల్లో పనుల నిమిత్తం వచ్చి నివాసం ఉంటున్నారు.వారు తమ స్వగ్రామాలకు వెళ్ళి ఫించన్లు అందుకోలేక పోయారని తెలిసింది.జూలై రెండో తారీఖు సాయంత్రం సైట్‌క్లోజ్ అయిందంటూ అధికారులు పింఛను నిలిపివేశారు.దీంతో లక్షలాదిమంది లబ్దిదారులు కొత్త ప్రభుత్వ ఫించన్ల తీరుపై అసహనం వ్యక్తం చేస్తున్నారు.దీనికితోడు వికలాంగులకు గతంలో ఇచ్చిన పెన్షన్లను పెంచుతూ మూడు నెలలుగా పెరిగిన పింఛన్ ఇస్తామని గతంలో ప్రకటించి కేవలం ఒక ౽ నెల పింఛను మాత్రమే అందజేశారు.అయితే మొదటి రోజే 95శాతం ఫించన్లు పంపిణీ కార్యక్రమం చేశామని గొప్పలు కొట్టిన అధికారుల ప్రభుత్వాన్ని తప్పుదారి పట్టించారని లబ్ధిదారులు వాపోతున్నారు.

# కాణిపాకం సన్నిధిలో కాకినాడ కలెక్టర్


కాణిపాకం ఆలయ దర్శనార్థం వచ్చిన కాకినాడ కలెక్టర్ షగిలి షన్మోహన్

**కాణిపాకం, జూలై 5 ప్రభాతవార్త:** కాకినాడ జిల్లా కలెక్టర్ షగిలి షన్మోహన్ శుక్రవారం కాణిపాకం శ్రీవరసిద్ది వినాయకస్వామివారిని దర్శించుకున్నారు. ఆలయ దర్శనార్థం వచ్చిన వారికి ఆలయ ఈఓ వెంకటేశు,అర్చకులు ఆలయ మర్యాదలతో రాజగోపురం వద్ద ఘనంగా స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. అనంతరం ఆయనస్వామివారి సేవలో పాల్గొన్నారు. ఆయనకు వేదమంపడపంలో వేదపండితులు ఆశీర్వచనం చేసి స్వామివారి శేషవస్త్రాలను, ప్రసాదాలను అందజేశారు. అనంతరం శ్రీవీరాంజనేయస్వామి ఆలయం, నవగ్రహ ఆలయంలలో కూడా పూజలు నిర్వహించారు. ఆలయ వెంట ఏఈఓ విద్యా సాగర్‌రెడ్డి, ఆలయ సూపరెండెంట్ వాసు,స్థానిక రెవెన్యూ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాలలకు అందించే గుడ్లు, చిక్కిల్లో నాణ్యత ఉండాలి

**సమగ్ర శిక్షా ఎస్పీడి, ఎండిఎం డైరెక్టర్ బి.శ్రీనివాసరావు**

**సచివాలయం. జూలై 5. ప్రభాతవార్త.** మధ్యాహ్న భోజన పథకంలో భాగంగా విద్యార్దులకు అందించే గుడ్లు, చిక్కీలు నాణ్యతతో ఇవ్వాలని, పాడైనవి అందిస్తే సంబంధిత సరఫరాదారులపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని సమగ్ర శిక్షా రాష్ట్ర పథక సంచాలకులు మరియు మధ్యాహ్న భోజన పథకం డైరెక్టర్ బి.శ్రీనివాసరావు అన్నారు. శుక్రవారం సమగ్ర శిక్షా రాష్ట్ర కార్యాలయంలో మధ్యాహ్న భోజన పథక అధికారులు, గుడ్లు, చిక్కీల సరఫరాదారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మధ్యాహ్న భోజన పథకం డైరెక్టర్ శ్రీనివాసరావు మాట్లాడుతూ పాఠశాలల్లో మధ్యాహ్న భోజన పథకానికి ఆటంకం కలగకుండా విద్యార్థులకు గుడ్లు, చిక్కీలు అందించాలన్నారు. పెండింగ్‌లో ఉన్న బిల్లులు అతి త్వరలో చెల్లిస్తామన్నారు. గుడ్లు, చిక్కీలు సరఫరాలో నాణ్యత పరిశీలించడానికి క్వాలిటి చెకింగ్ కమిటి ఏర్పాటు చేస్తామన్నారు. ఈ సమావేశంలో ఎండిఎం అడిషనల్ డైరెక్టర్ ఆర్.ఎస్.గంగాభవాని తదితర అధికారులు పాల్గొన్నారు.

# చిల్లకల్లు, షేర్‌మహ్మద్‌పేట, మక్కపేటల్లో కొనసాగుతున్న డయేరియా వైద్య శిబిరాలు


జగ్గయ్యపేట ప్రభుత్వ ఆసుపత్రిలో డయేరియా బాధిత కుటుంబాలకు వైద్య సేవలు కొనసాగిస్తున్న వైద్యఆరోగ్యశాఖ సిబ్బంది, డిఎం అండ్ హెచ్ఓ సుహాసిని

**జగ్గయ్యపేట, జూలై 5, ప్రభాతవార్త :** ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట ప్రాంతంలోని చిల్లకల్లు, షేర్‌మహ్మద్‌పేట, మక్కపేటల్లో డయేరియా వైద్య శిబిరాలను కొనసాగిస్తున్నట్లు జిల్లా వైద్యఆరోగ్యశాఖ అధికారిణి డాక్టర్ ఎం సుహాసిని తెలిపారు. శుక్రవారం మూడు డయేరియా కేసులు నమోదుకాగా జగ్గయ్యపేట కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌లో చికిత్స అందిస్తున్నట్లు చెప్పారు. నిరంతర పర్యవేక్షణ, మంచినీటి సరఫరా, పారిశుద్ధ్య నిర్వహణలను సంబంధిత శాఖల సిబ్బందితో సమన్వయంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. డయేరియా బాధితుల సంఖ్య క్రమంగా తగ్గుముఖం పట్టిందని, వాంతులు-విరోచనాల సమస్యతో ఆసుపత్రికి వచ్చే బాధితులు చికిత్స పొంది ఒక్కరోజులోనే తిరిగి ఇంటికి వెళ్ళగలుగుతున్నారన్నారు. ఈకార్యక్రమాల్లో జిల్లా ఎయిడ్స్ అండ్ లెప్రసి, టిబి అధికారిణి డాక్టర్ జె ఉషారాణి, జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డాక్టర్ అమృత, డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ ఇందుమతి, సిహెచ్‌సి ఇన్‌ఛార్జి సూరింటెండెంట్ డాక్టర్ హరీష్, ఎన్‌హెచ్ఎం డిసిఎంఓ డాక్టర్ నవీన్, ఏపి డిమియాలజిస్ట్ డాక్టర్ స్నేహ సమీర, డాక్టర్ విద్యాసాగర్, డాక్టర్ సునీల్, డాక్టర్ పవన్, బూచవరం ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి డాక్టర్ నోముల అనిల్‌కుమార్, డాక్టర్ స్రవంతి, వత్సవాయి వైద్యాధికారి డాక్టర్ సుష్మా, డాక్టర్ వాసంతి, ఆయా సిహెచ్‌సిల పర్యవేక్షకులు, ఏఎన్ఎంలు, ఆశాకార్యకర్తలు విధులు నిర్వర్తిస్తున్నట్లు తెలిపారు. జగ్గయ్యపేట మున్సిపల్ పట్టణంలో దోమల సమస్య పెరిగిపోవటంతో ప్రత్యేక ఫాగింగ్ కార్యక్రమాలను చేపట్టినట్లు కమిషనర్ నాగమల్లేశ్వరరావు తెలిపారు. ప్రధాన డ్రైన్స్‌లో పూడిక తీత పనులు కూడా చేపట్టినట్లు చెప్పారు. ప్రతిరోజూ సాయంత్రం చీకటిపడేవేళల్లో పలు వీధుల్లో ఫాగింగ్ ధూపాన్ని స్ప్రే చేస్తున్నామని ముఖ్యంగా మురికివాడలను లక్ష్యంగా చేసుకుని దోమల వ్యాప్తి నివారణ కార్యక్రమాల పారిశుధ్య విభాగం ఆధ్వర్యంలో కొనసాగిస్తున్నామని వివరించారు.

# జగన్ తీరు మారటం లేదు ప్రజల్లే మళ్లీ బుద్ధిచెబుతారు

**-ఐదేళ్లు రాష్ట్రాన్ని నాశనం చేసి విధ్వంసకారులను వెనకేసుకొస్తున్న జగన్**

**-మీడియా సమావేశంలో రాష్ట్ర టిడిపి అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు**


శుక్రవారం మీడియాతో మాట్లాడుతున్న పల్లా శ్రీనివాసరావు

**అమరావతి, జూలై 5, ప్రభాతవార్త ప్రతినిధి:** బాబాయి చనిపోతే పట్టించుకోని జగన్‌రెడ్డి, రూ.25 లక్షలు ఖర్చుపెట్టి మాచర్లలో అరాచకం సృష్టించి కటకటాల్లోకి వెళ్లిన ఖైదీని పరామర్శించటానికి వెళ్లటం సిగ్గుచేటని రాష్ట్ర టిడిపి అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు అన్నారు. శుక్రవారం టిడిపి కేంద్ర కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లిని పరామర్శించటానికి వచ్చిన జగన్‌రెడ్డి టిడిపి అధినేత చంద్రబాబుపై విమర్శలు చేయటాన్ని ఆయన ఖండించారు. ఇకనైనా జగన్‌రెడ్డి బుద్ధి తెచ్చుకుని మారాలని సూచించారు. లేదంటే ప్రజలే మళ్లీ బుద్ధిచెబుతారని అన్నారు. ఒక పార్టీని నడిపే వ్యక్తి అందరికీ ఆదర్శకంగా ఉండాలని..కానీ జగన్‌రెడ్డి తీరు దీనికి విరుద్ధంగా ఉందన్నారు. పోలింగ్ బూత్‌లోకి వెళ్లి ఈవిఎం బాక్సును ధ్వంసం చేసి మాచర్లలో విధ్వంసం సృష్టించిన వ్యక్తి ఒక నేరస్తుడిని జగన్‌రెడ్డి వెనకేసుకురావటం సిగ్గుచేటన్నారు. ఏ నాయకుడైనా ప్రజలకు ఆదర్శంగా ఉండాలనుకుంటాడని, ప్రజల్లో నమ్మకాన్ని నెలకొల్పుకోవాలని చూస్తారన్నారు. కానీ ఒక క్రిమినల్‌ను జగన్ వెనకేసుకురావటం బాధాకరమని అన్నారు. జగన్‌రెడ్డి వెళ్లే తీరు చూస్తే జగన్ మారడని అర్థమవుతోందన్నారు. మళ్లీ జగన్‌రెడ్డికి ప్రజలే బుద్ధిచెబుతున్నారని అన్నారు. మోసపూరిత హామీలతో గెలిచారని సిగ్గులేకుండా మాట్లాడుతున్నారని అన్నారు. గడచిన ఐదేళ్లు ప్రజలను మోసం చేసింది జగన్‌రెడ్డి అని గత ఐదేళ్లలో నిత్యావసరాల ధరలు పెంచి పేదల పొట్టకొట్టారన్నారు. మీ ధనదాహానికి కల్తీ మద్యం అమ్మి ప్రజల ప్రాణాలు తీశారన్నారు. జాబ్ క్యాలెండర్ అన్నారని, నిరుద్యోగులకు వంచించారన్నారు. రివర్స్ పీఆర్సీ తో ఉద్యోగులను మోసం చేశారన్నారు. డ్వాక్రా మహిళలను దగా చేశారని, మిమ్మల్ని నమ్మి ఓట్లు వేసినందుకు ఎస్సీ, ఎస్టీల ప్రాణాలు తీశారని ఆయన ధ్వజమెత్తారు. అంతేకాకుండా అన్నా క్యాంటీన్లను మూసివేశారని, సుమారు 14 లక్షల ఎకరాల అసైడ్డ్ భూములను కబ్జా చేశారని అన్నారు. రాష్ట్రానికి జీవనాడి అయిన పోలవరంను పక్క రాష్ట్రాలకోసం విధ్వంసం చేశారని అన్నారు.

# పాఠశాలలను ఆకస్మికంగా తనిఖీ చేసిన హోంమంత్రి అనిత




**నక్కపల్లి, జూలై 5, ప్రభాతవార్త** పాయకరావుపేట , ఎస్ రాయవరం మండలాల్లో ఉన్న కసూకతరిభా గాంధీ పాఠశాల తోపాటు స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల మంగవరం రోడ్డులో ఉన్న బాలికల పాఠశాలలను రాష్ట్ర హోం మంత్రి అనిత వంగలపూడి ఆకస్మిక శుక్రవారం తనిఖీలు చేశారు. విద్యార్థుల వసతి సౌకర్యాలను పరిశీలించారు. అసౌకర్యాలపై ఆరా తీశారు. మధ్యాహ్నం భజన పథకం పనితీరుపై పర్యవేక్షించారు. అప్పటికే భజన సమయం అయిపోవడంతో ఉన్న వంట పదార్థాలనురుచి చూసి అసంతృప్తి వ్యక్తం చేశారు విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందించాలని ఆదేశించారు. పాఠశాల బోధన గదుల్లోకి వెళ్లి విద్యార్థులతో ముచ్చటించారు సమస్యలపై అడిగి తెలుసుకున్నారు. ఇది ఇలా ఉండగా ఎస్ రాయవరం మండలం తిమ్మాపురం వద్దఉన్న కస్తూరిభా గాంధీ పాఠశాలను శుక్రవారం రాత్రి పరిశీలించిన విద్యార్థులకు సిద్ధం చేసిన భోజనాన్ని రుచి చూసి నాణ్యత ప్రమాణం పెంచాలని నిర్లక్ష్యంగా ఉంటే క్షమించేది లేదని హెచ్చరించారు. భవిష్యత్తులో భవిష్యత్తులో ఏమైనా సమస్యలు ఉంటే ఏమైన తన దృష్టికి తీసుకురాలని చెప్పారు. ఈకారయక్రమంలో టీడీపీమండల పార్టీ అద్యక్షులు పెదిరెడ్డి చిట్టిబాబు, పట్టణ పార్టీ అధ్యక్షులు చింతకాయల రాంబాబు, జిల్లా రూరల్ పార్టీ మాజీ ఉపాధ్యక్షుడు గొర్రెల రాజబాబు, మాజీ పట్టణ పార్టీ అధ్యక్షులు మజ్జూరి నారాయణరావు, పాండురంగ దేవస్థానం మాజీ ఛైర్మన్ యాళ్ల వరహాలు బాబు, బొందు కాశీవిశ్వనాథం కురందాసు శివ,

అది దుర్గాప్రసాద, పడాల కోటి, ముంజులూరి దుర్గాప్రసాద్ చక్రవర్తి లక్ష్మీనారాయణ, పేట ఎస్‌హెచ్ఓ సీ ఐ అప్పలరాజు, ఎమ్మార్వో సూర్యనారాయణ

ఎండిఓ స్వప్న ఈఓపిఆర్‌డి చంద్రశేఖర్ ఎంఈఓ గాంధీ వినోద్ రాజు అమలకంటి అబద్ధం గుర్రం రామకృష్ణ వంగల పూడి గోవిందు ప్రభుత్వ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నాయకుడు ప్రతినాయకుడు.. అంటూ లోకేష్ ట్వీట్

**- సిఎం చంద్రబాబు, మాజీ సిఎం జగన్ పర్యటనలను పోలుస్తూ ప్రకటన**

**అమరావతి, జూలై 5, ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్ర ప్రయోజనాల కోసం సిఎం చంద్రాబునాయుడు ప్రయత్నాలు.. హింసా రాజకీయాలను జగన్ ప్రోత్సహిస్తున్నారంటూ..మంత్రి నారా లోకేష్ శుక్రవారం సాయంత్రం ఆసక్తికరమైన ట్వీట్ చేశారు. సిఎం తొలి ఢిల్లీ పర్యటన, మాజీ సిఎం తొలి జిల్లా పర్యటనలను పోలుస్తూ ట్వీట్ చేశారు. నాయకుడి తొలి ఢిల్లీ పర్యటన- అధికారులు, ఎంపిలు, రాష్ట్ర మంత్రులతో కలిసి కేంద్ర మంత్రులతో సమావేశం. రాష్ట్రానికి రావాల్సిన ప్రాజెక్టులు, నిధులపై చర్చ, ప్రధానిని కలిసి ఇవీ నిర్దిష్టంగా రాష్ట్ర తక్షణ అవసరాలు అని విన్నవించగా.. ప్రతినాయకుడి తొలి జిల్లా పర్యటన- అక్రమాలు, అరాచకాలతో ఆరితేరి, పల్నాడును రావణకాష్టం చేసి, చివరకు పాపం పండి జైల్లో ఉన్నమాజీ ఎమ్మెల్యేకు పరామర్శ.. అంటూ పేర్కొన్నారు. ఎన్నికల ఫలితాల తర్వాత మాజీ సిఎం పెట్టుకున్న తొలి పర్యటన నెల్లూరుజిల్లా జైలు అని పేర్కొన్నారు. ఎపి సిఎం మలిపర్యటన: తెలంగాణ సిఎంతో భేటీ, విభజన చట్టంలో ఉన్న పెండింగ్ సమస్యల పరిష్కారంపై ప్రయత్నం. రాష్ట్ర హక్కుల కోసం పోరాటం అని తెలిపారు. 1ప్లస్6ప్లస్4 సీట్లు వచ్చిన పార్టీ అధ్యక్షుడి మలి పర్యటన- బాలికను లైంగికంగా వేధించి ఫోక్సో చట్టం కింద అరెస్టై కర్నూలు జైలులో ఉన్న మాజీ ఎమ్మెల్యే పరామర్శ.. అంటూ లోకేష్ ఆసక్తికరంగా చేసిన ట్వీట్ వైరల్‌గా మారింది.

# నకిలీ హాల్‌మార్కింగ్ పట్టుకున్న బిఐఎస్

**విజయవాడ, జూలై 5, ప్రభాత'వార్త' :** బిఐఎస్ తాడిపత్రిలో నకిలీ హాల్ మార్కింగ్ మరియు పరీక్షా కేంద్రం అయిన శ్రీ సుదర్శన్ అస్సెయింగ్ మరియు హాల్‌మార్కింగ్ కేంద్రం మరియు సిరిపురి హాల్‌మార్కింగ్ సెంటర్లపై దాడులునిర్వహించి నకిలీ హాల్‌మార్క్ చేస్తున్న ఆభరణాలను స్వాధీనం చేసుకున్నట్లు బిఐఎస్ విజయవాడ బ్రాంచ్ ఆఫీస్ జాయింట్ డైరెక్టర్ సైంటిస్ట్ రమాకాంత్ సాగర్ సైంటిస్ట్ తెలిపారు. తమకు అందిని ఫిర్యాదుల మేరకు ఆయా సంస్థలపై దాడులు నిర్వహించి నకిలీ ఆభరణాలు, ఆభరణాల తయారీకి మార్కింగ్‌కు ఉపయోగించే యంత్రాలను స్వాధీనం చేసుకున్నామన్నారు. బిఐఎస్ 2016 సెక్షన్ 14 మరియు 15ల ను ఉల్లంఘించినందున సంబంధిత సంస్థలు, వాటి యాజమాన్యాలపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. ఈ దాడుల్లో డిప్యూటి డైరెక్టర్‌లు దరూరు అఖిల్, సాయికౌశిక్, డి వివేక్‌రెడ్డి మరియు టీం పాల్గొని మాలేపాటి సుదర్శన్‌బాబు, షేక్ మహమ్మద్ అల్తాఫ్‌లపై కేసులు నమోదు చేశామన్నారు.

# రాష్ట్రాభివృద్ధే అజెండాగా బిజెపి పనిచేస్తుంది: జాతీయ కార్యవర్గ సభ్యుడు సోము వీర్రాజు




**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, జూలై 5, ప్రభాతవార్త :** జూలై 8వ తేదీన రాష్ట్ర కార్యవర్గ సమావేశం రాజమండ్రి హోటల్ మంజీరలో ఏర్పాటు చెయ్యడం జరిగిందని కేంద్రమంత్రి ఎల్ మురుగన్ ముఖ్య అతిథిగా రాజ్యసభ సభ్యులు జాతీయ ప్రధాన కార్యదర్శి పాల్గొంటారని బిజెపి జాతీయ కార్యవర్గ సభ్యుడు సోము వీర్రాజు తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా 2250 మండల స్థాయి అధ్యక్షులు నుండి ఆపై స్థాయి వారి అందరిని ఆహ్వానించడం జరుగుతుందన్నారు. ఏపి అభివృద్దే ప్రధాన అజెండాగా రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో చర్చిస్తామని ప్రజల అభీష్టం మేరకే బిజెపి వైఖరి ఉంటుందని విడిపోయిన రాష్ట్రానికి అభివృద్ధి కోసం బిజెపి పనిచేసు_ందని వీర్రాజు చెప్పారు. విభిన్న ఆలోచనలు కల్గిన పార్టీ బిజెపి...! సంస్కృతి సంప్రదాయాల గురించి కాంగ్రెస్ వివరించడం మానుకోవాలి విజయం సాధించాం అన్నట్లుగా ప్రసంగాలు వద్దు జగన్ అవినీతి దందాలు వెలుగులోకి రాష్ట్రానికి నిధులు తేవడంలో బిజెపిది సమర్థ పాత్ర రాహుల్‌కి 100 స్థానాలు వచ్చాయని ఆయన మాట్లాడే భాష , విజయం సాధించాం అన్నట్లుగా ప్రధాని మోడీని గెలిచేసే విధంగా మాట్లాడుతున్నారన్నారు. విభిన్నమైన ఆలోచన గల పార్టీ బిజెపి అని క్రైస్తవులు కొన్ని రాష్ట్రాల్లో ఉపముఖ్యమంత్రిగా ఉన్న బిజెపిపై భిన్న అభిప్రాయాలు ఉన్నాయన్నారు. కాశ్మీర్‌లో జాతీయ పతాకం ఎగురవెయ్యలేనటు వంటి పార్టీ కాంగ్రెస్ అని భారతీయ సంస్కృతి, సంప్రదాయాలు బిజెపికి కాంగ్రెస్ చెప్పాల్సిన అవసరం లేదని వీర్రాజు విమర్శించారు. రాముడే ఏ హీరో, అలాంటిది కాంగ్రెస్ రాముడి గుడి కాకుండా బాబర్ గుడి నిర్మించాలని రాహుల్ అంటున్నారన్నారు. రాముడు ప్రజల మనిషి, బిజెపి వారు కాదు, స్వభిమానానికి చిహ్నం రాముడు. డబుల్ ఇంజన్ సర్కార్ పెట్టుబడులు వచ్చే పరిస్థితికి వచ్చి, అభివృద్ధి జరగాలని కోరుకుం టున్నా నన్నారు. జగన్ వేసిన అవినీతి బీజాలు ఒక్కొక్కటిగా బయటకు వస్తున్నాయన్నారు. కాకినాడ పోర్టులో రేషన్ దందా చాలా జరిగిందని మంత్రి నాదెండ్ల మనోహర్ అవినీతిని బయటపెట్టా _రన్నారు. జగన్ ప్రతిపక్షంలో బాధ్యతగా వ్యవహరించాలన్నారు. జగన్ అధికారంలో ఉన్నప్పుడు టిడిపి కార్యాలయాన్ని ధ్వంసం చేశారని గుర్తు చేశారు. దాన్ని నేను ఖండించానని తెలిపారు. ఇప్పుడు వైఎస్సార్‌సిపి నేతలను అరెస్టు చేస్తుంటే వారు గగ్గోలు పెడుతున్నారన్నారు. పోలవరం ప్రాజెక్టు ప్రజల పాలిట వరమన్నారు. బిజెపి నిర్మించడానికి సిద్ధంగా ఉన్నామన్నారు. గతంలో 15వేల కోట్ల రూపాయలు పోలవరం నిర్మాణానికి ఇచ్చామని తెలిపారు. రాష్ట్రానికి నిధులు తేవడంలో బిజెపి సమర్థ పాత్ర వహిస్తుందని సోము వీర్రాజు తెలిపారు. ఈ సమావేశంలో బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

6-7Pg7exHMNWJQE.qxd:6-7Pg7exHMNWJQE.qxd 01/01/01 7:47 AM Page 1



# వ్యాధి ప్రబలకుండా చర్యలు చేపట్టండి: కలెక్టర్ ప్రశాంతి



ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, జూలై 5, ప్రభాతవార్త : మండలంలో వ్యాధులు ప్రబలకుండా పటిష్టమైన చర్యలు చేపట్టాలని తూర్పుగోదావరి జిల్లా కలెక్టర్ ప్రశాంతి అధికారులను ఆదేశించారు. సీతానగరం మండలం లంకూరు గ్రామంలో డయేరియా సోకి ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ పలువురు రోగులను పరామర్శించారు. గత నాలుగు రోజులుగా డయేరియాతో సీతానగరం, రాజమహేంద్రవరం ప్రభుత్వ, ప్రైవేటు ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు. సీతానగరం సచివాలయంలో అధికారులతో సమీక్ష అనంతరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వరకూ నడుచుకుంటూ వెళ్ళి గ్రామంలో పారిశుద్ధ్యంను పరిశీలించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం రోగులకు అందుతున్న వైద్య సేవలు అడిగి తెల్సుకున్నారు. అనంతరం వైద్య, పంచాయతీరాజ్, త్రాగునీటి సరఫరా అధికారులతో మట్లాడుతూ అధికారులు పూర్తి అప్రమత్తంగా ఉండాలని నిర్లక్ష్యం వహిస్తే కుదరదని అన్నారు. వ్యాధి వ్యాప్తి చెందకుండా శానిటేషన్, త్రాగునీరు, పారిశుద్ధ్యం, డ్రైనేజీ వ్యవస్థ మెరుగుపర్చడం వంటి చర్యలు తీసుకోవాలని, నిరంతరంగా బ్లీచింగ్ చల్లుతూ పారిశుద్ధ్యంపై పర్యవేక్షణ ఉండాలని అధికారులను ఆదేశించారు. డయేరియా నియంత్రణ కొరకు గ్రామంలో ప్రతీ ఒక్కరూ కాచి చల్లార్చిన సురక్షితమైన మంచి నీటిని మాత్రమే త్రాగాలని, నిల్వ ఉన్న ఆహార పదార్థాలు, తినరాదని ప్రజల్లో అవగాహన కలిగించాలని పిహెచ్‌సి సిబ్బందికి సూచనలు చేశారు. ఆ మేరకు చికిత్స పొందుతున్న రోగులకి అవగాహన కల్పించాలన్నారు. ఇప్పటికే అంగన్వాడీ కేంద్రాల్లో కాచి చల్లార్చిన నీటిని పిల్లలకి, గర్భిణీలకు, బాలింతలకు అందించేలా ఆదేశాలిచ్చారు.

పరిస్థితి పూర్తి స్థాయిలో అదుపులోకి వచ్చే వరకూ వైద్య శిబిరాలు కొనసాగించాలన్నారు. అనంతరం సీతానగరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం భవనానికి సంబంధించి వివరాలు తీసుకురావాలని అన్నారు. కలెక్టర్ వెంట ఆర్డీఓ ఏ చైత్ర వర్షిణి, జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ కె.వెంకటేశ్వరరావు, జిల్లా గ్రామ పంచాయతీ అధికారి డి.రాంబాబు, వైద్యాధికారి డాక్టర్ చైతన్య, జిల్లా ఎపిడమిక్ అధికారులు డాక్టర్ రాజీవ్, పిహెచ్‌సి, పంచాయతీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు. జనసేన నాసేన నావంతు కోఆర్డినేటర్ బత్తుల వెంకటలక్ష్మి, కూటమి నాయకులు పాల్గొన్నారు.

# ఆషాఢమాసంలో దుర్గమ్మకు ప్రత్యేక పూజలు

## - 19 నుండి శాకంబరి ఉత్సవాలు



పోస్టర్లు ఆవిష్కరిస్తున్న ఇఓ

ఇంద్రకీలాద్రి, జూలై 5, ప్రభాత'వార్త' : అమ్మలగన్నమ్మ బెజవాడ దుర్గమ్మ ఆలయంలో జూలై 6 నుండి ఆగస్టు 4 వ తేదీవరకు ఆషాఢమాసం సందర్భంగా ఆషాఢమాస పూజలు నిర్వహిస్తామని శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం ఇఓ కెఎస్ రామారావు తెలిపారు. శుక్రవారం ఆలయ ప్రాంగణంలో సమావేశంలో ఆయన ఆషాఢమాసంకు సంబంధించిన కార్యక్రమాల వివరాలకు సంబంధించిన పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయనమాట్లాడుతూ ఆషాడ సారె సమర్పించే కార్యక్రమాన్ని పలువురు భక్తులు, భక్తబృందాలు పాల్గొంటారన్నారు. పలు దేవాలయాలనుండి సారె తీసుకొచ్చి శ్రీ అమ్మవారికి సమర్పిస్తారని, ప్రతిసంవత్సరం మాదిరిగా మహామండపం 6వ అంతస్తులో ఉత్సవమూర్తి వద్ద పూజలు నిర్వహిస్తామన్నారు. భక్తులు పెద్ద ఎత్తున రానున్నందున తగిన ఏర్పాట్లు చేస్తున్నామన్నారు.

**- జూలై 19 నుండి 21 వరకు శ్రీ శాకంబరి ఉత్సవాలు:**

దుర్గమ్మకు ఏటా నిర్వహించే శాకంబరి ఉత్సవాలను జూలై 19 నుండి 21 వరకు నిర్వహిస్తామని ఇఓ కెఎస్ రామారావు తెలిపారు. ఆషాడ శుద్ధ త్రయోదశి నుండి ఆషాడ శుద్ధ పౌర్ణమి వరకు శాకంబరి ఉత్సవాలు నిర్వహిస్తామన్నారు. శ్రీ అమ్మవారికి శాకంబరి దేవిగా కూరగాయలు, ఆకుకూరలు, పండ్లతో విశేషంగా అలంకారం చేసి పూజవేదిక కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. శాకంబరిగా దుర్గమ్మను ఆరాధిస్తే సమృద్ధిగా వర్షాలు కురిసి, పాడిపంటలు, సుఖశాంతులతో మానవాళి వర్ధిల్లుతుందన్నారు. 19వ తేదీ ఉదయం విఘ్నేశ్వర పూజతో శాకంబరి ఉత్సవాలుప్రారంభించి, 21న పూర్ణాహుతితో స్వస్తి పలుకుతామన్నారు.

**- జూలై 14న మహంకాళి బోనాలు:**

దుర్గమ్మకు గత 15 ఏళ్ళుగా బోనాలుసమర్పిస్తున్న భాగ్యనగర్ మహంకాళి దేవాలయం వారు ఈ సంవత్సరం జూలై 14వ తేదీన బోనాలు సమర్పిస్తారని ఇఓ తెలిపారు. 14వ తేదీన వెయ్యిమంది ఊరేగింపుగా బ్రాహ్మణవీధి నుండి దుర్గమ్మ ఆలయానికి చేరుకుని దుర్గమ్మకు బోనాలు, పట్టువస్త్రాలు, సారె మేళతాళాలు, మంగళవాయిద్యాలు, వివిధ రకాల కళాకారుల వేషధారణల నడుమ సమర్పిస్తారన్నారు. ఈ మేరకు మహంకాళి దేవాలయం కమిటీ తమను కలిసి వివరాలు తెలిపారన్నారు. ఈ కార్యక్రమానికి సంబంధించిన ఏర్పాట్లను చేస్తున్నట్లు ఇఓ తెలిపారు.

**- హైదరాబాద్ పాతబస్తీ అమ్మవారికి దుర్గమ్మ ఆషాఢం సారె:**

హైదరాబాద్‌లోని పాతబస్తీలో నెలవైయున్న అమ్మవారికి బోనాల సందర్భంగా జరిగే జాతర ఉత్సవాల్లో పట్టువస్త్రాలను సమర్పిస్తున్నామని ఇఓ కెఎస్ రామారావు తెలిపారు. విజయవాడ శ్రీ దుర్గామల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానం తరపున పట్టువస్త్రాలను సమర్పిస్తామన్నారు.

**- జూలై 19 నుండి శ్రీ కనకదుర్గాదేవి మహిమలు ఆధ్యాత్మి ప్రసంగాలు:**

బ్రహ్మశ్రీ వద్దిపర్తి పద్మాకర్ చే జూలై 19 నుండి 20వ తేదీ వరకు రెండురోజుల పాటు శ్రీ కనకదుర్గాదేవి మహిమలు ప్రవచనామృత కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఇఓ కెఎస్ రామారావు తెలిపారు. విజయవాడ తుమ్మలపల్లి కళాక్షేత్రం లో సాయంత్రం 6 నుండి 8గంటలవరకు ఈ కార్యక్రమం జరుగుతుందన్నారు.

భక్తులు పాల్గొని దుర్గమ్మ కృపకు పాత్రులుకాగలరని ఇఓ పేర్కొన్నారు.

- జూలై 6 నుండి 15 వరకు నవరాత్రోత్సవాలు: దుర్గమ్మ ఆలయంలో జూన్ 6 నుండి 15 వరకు నవరాత్రోత్సవాలు నిర్వహిస్తామని ఇఓ కెఎస్ రామారావు తెలిపారు. శ్రీ అమ్మవారికి వారాహి మంత్రములు, బృహద్‌వారాహి, లఘు వారాహి, స్వప్న వారాహి, ధూమ్ర వారాహి, కిరాత వారాహి మరియు చండీ పారాయణలు, రుద్రపారాయణ, మంత్ర హోమములు, ఉదయం, సాయంత్రం మండపపూజలు, మంత్రపుష్పములు, నివేదనలు నిర్వహిస్తామన్నారు. 15న జరిగే పూర్ణాహుతితో కార్యక్రమం ముగిస్తామన్నారు.



పలు ప్రభుత్వశాఖల యంత్రాంగం, నాయకులతో సమీక్షిస్తున్న జగ్గయ్యపేట ఎంఎల్ఏ శ్రీరాం రాజగోపాల్.

# గ్రామసీమల్లో సమగ్రాభివృద్ధే లక్ష్యంగా ప్రభుత్వం కృషి

## - టిడిపి జాతీయ కోశాధికారి, ఎమ్మెల్యేన శ్రీరాం రాజగోపాల్

జగ్గయ్యపేట, జూలై 5, ప్రభాతవార్త : ఆంధ్రరాష్ట్రంలో గ్రామసీమల్లో సమగ్రాభివృద్ధే లక్ష్యంగా తెలుగుదేశం ప్రభుత్వం కృషిచేస్తుందని, ప్రభుత్వంలోని సంబంధిత శాఖలన్నీ సమన్వయంతో పనిచెయ్యాలని టిడిపి జాతీయ కోశాధికారి, ఎంఎల్ఏ శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) అన్నారు. ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట మండల కేంద్రమైన చిల్లకల్లు మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం పలు ప్రభుత్వశాఖల యంత్రాంగం, నాయకులతో ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు. ప్రధానంగా మౌళిక సదుపాయాల కల్పన, మంచినీరు, పారిశుద్ధ్య సమస్యల పరిష్కారంలో ప్రత్యేక దృష్టిసారించాలన్నారు.

# అమరావతి నిర్మాణానికి ఒక్క అడుగు.. హోం మంత్రి అనిత

నక్కపల్లి, జూలై 5, ప్రభాతవార్త రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనితమ మ్మను కలుసుకోవడానికి వచ్చే నాయకులు కార్యకర్తలు అధికారులు శ్రేయోభిలాషులకు మనవి ఒక పిలుపు నిచ్చారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయడు తన ఆశయం అమరావతి రాజధాని అందుకోసం అందరం చేయి చేయి కలిపి మన రాజశాని నిర్మించుకుందామని మనకున్న ధనాన్ని వృధా చేసుకోవద్దని ఆమె పిలుపునిస్తూ తనను కలిసే సమయంలో పూల బోకేలు , శాలువాలకు మీధనం వృధా చేయవద్దు వాటిని తీసుకురావద్దని చెబుతూ మన అమరావతి అభివృద్ధికి మీవంతు సాయం చేయండి అని సూచించారు. నా ఇటుక- నా అమరావతి అని అదే నాకు మీరు ఇచ్చే అభినందన గౌరవం అందరూ ముందడుగు వేయాలని కోరారు.



# ద్వారంపూడిపై కేసు నమోదు

ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, జూలై 5, ప్రభాతవార్త : మాజీ కాకినాడ ఎమ్మెల్యే ద్వారంపూడి చంద్రశేఖర్‌రెడ్డి పై కేసు నమోదైంది. కాకినాడలో వైసీపీ మాజీ కార్పొరేటర్, ఆయన ప్రధాన అనుచరుడు బళ్ల సూరిబాబు నిర్మించిన బిల్డింగు అక్రమమంటూ అధికారులు కూల్చేస్తుండగా, ద్వారంపూడి అడ్డు పడ్డారు. దీంతో మున్సిపల్ అధికారులు, సిబ్బంది విధులకు ఆటంకం కలిగించారని వీరందరిపై అధికారులు ఫిర్యాదు చేశారు.

# 'ప్రజాదర్బార్'తో సరికొత్త సాంప్రదాయానికి శ్రీకారం

## -12వ రోజున మంత్రి లోకేష్‌కు ప్రజల వినతి



శుక్రవారం ప్రజల నుంచి వినతులు స్వీకరించి వారి సమస్యలను ఆలకిస్తున్న మంత్రి లోకేష్

అమరావతి, జూలై 5, ప్రభాతవార్త ప్రతినిధి: ప్రజా ప్రతినిధి అంటే సేవకుడని నిరూపిస్తూ,. కష్టాల్లో ఉన్న ప్రజలకు నేనున్నానని మంత్రి లోకేష్ ప్రజలకు భరోసా నిచ్చారు. తొలుత మంగళగిరి నియోజకవర్గ ప్రజల కోసం అని మొదలుపెట్టిన ప్రజాదర్బార్‌కు ఇపుడు రాష్ట్ర వ్యాప్తంగా వినతులు వెల్లువెత్తుతున్నాయి. కేవలం వినతిపత్రాలు తీసుకోవటంతోనే తమ బాధ్యత తీరినట్టుగా భావించకుండా, సంబంధిత వినతిపత్రాలను ఆయా శాఖలకు పంపి పరిష్కరించేందుకు ప్రత్యేకమైన యంత్రాంగాన్ని ఏర్పాటు చేశారు. దీంతో మంత్రి లోకేష్ నిర్వహిస్తున్న ప్రజాదర్బార్‌కు వెళితే తమ సమస్యలకు పరిష్కారం లభిస్తుందని ప్రజలకు బలమైన నమ్మకం ఏర్పడింది. ఉండవల్లి నివాసంలో శుక్రవారం 12వ రోజుకు చేరుకుంది. ప్రజాదర్బార్‌కు మంగళగిరితోపాటు రాష్ట్రవ్యాప్తంగా ప్రజలు తమ సమస్యలను చెప్పుకునేందుకు భారీగా తరలివస్తున్నారు. లోకేష్‌ను నేరుగా కలిసి తమ కష్టాలు ఏకరవు పెట్టారు. పెన్షన్ల కోసం వృద్ధులు, వికలాంగులు, మహిళలు, ఉద్యోగాల కోసం సామాన్యులు, తాము ఎదుర్కొంటున్న కష్టాల నుంచి గట్టెక్కేందుకు బాధితులు పెద్దఎత్తున తరలివచ్చారు. ఆయా సమస్యలను విన్న మంత్రి లోకేష్ పరిష్కారానికి కృషిచేస్తాని హామీనిచ్చారు. తాడేపల్లి పట్టణం , సీతానగరం గోరా కాలనీకి చెందిన పలువురు యువకులు గంజాయి మత్తులో దాడులకు పాల్పడుతూ స్థానికులను భయబ్రాంతులకు గురిచేస్తున్నారని, వారిపై తగు చర్యలు తీసుకోవాలని బాధితులు కె.ఆంజనేయప్రసాదన, మాచర్ల అఖిల్ మంత్రి లోకేష్‌ను కలిసి విజ్ఞప్తి చేశారు. స్థానికంగా ఉండేకట్టా భరత్ అనే వ్యక్తి గంజాయి మత్తులో కత్తితో దాడి చేయగా, తాను తీవ్రంగా గాయపడినట్టు తెలిపారు. ఇరుగుపొరుగు వచ్చి ప్రాణాలు రక్షించారని ఆంజనేయప్రసాద్ ఆవేదన వ్యక్తం చేశారు. గంజాయి మత్తులో తనపై దాడి చేసిన కట్టా భరత్, సెల్‌ఫోన్, నగదు లాక్కున్నాడని, తన తల్లిదండ్రులను హతమారుస్తానని బెదిరించాడని మాచర్ల అఖిల్ వాపోయారు. పోలీసులకు ఫిర్యాదు చేసినా స్పందన లేదన్నారు. గంజాయి బ్యాచ్ నుంచి తమకు భద్రత కల్పించాలని విజ్ఞప్తి చేశారు. సమస్యను విన్న మంత్రి లోకేష్, గంజాయి బ్యాచ్ ఆగడాలు పూర్తిస్థాయిలో అరికడతామని హామీనిచ్చారు. విద్యుత్ బిల్లు కారణంగా గత ప్రభుత్వం తొలగించిన రేషన్ కార్డు, పెన్షన్ పునరుద్ధరించాలని మంగళగిరికి చెందిన వి.వీరభద్రరావు లోకేష్‌ను కోరారు. భర్తచనిపోయిన తనకు వింతంతు పెన్షన్ మంజూరు చేసి ఆదుకోవాలని మంగళగిరికి చెందిన పిన్నిక పార్వతి కోరారు. అంగవైకల్యం బారిన పడిన తనకు దివ్యాంగ పెన్షన్ మంజూరుచేయాలని మంగళగిరికి చెందిన డి.శ్రీనివాసరావు కోరారు. అనారోగ్యంతో బాధపడుతున్నానని, తన ఇద్దరు పిల్లల చదువు భారంగా మారిందని, ఆర్థికసాయం చేయాలని ఉండవల్లికి చెందిన వై.దుర్గ కోరారు. డిగ్రీ చదివిన తనకు ఉద్యోగం లేక కుటుంబ పోషణ భారంగా మారిందని, ఏదైనా ఉద్యోగం కల్పించాలని విజయవాడకు చెందిన మడక రమ్య విజ్ఞప్తి చేశారు. మంచానికే పరిమితమైన తన కుమార్తెకు దివ్యాంగ పెన్షన్ మంజూరుచేయాలని గుంటుపల్లికి చెందిన వెలమాటి శ్రీనివాస్‌కుమార్ కోరారు. రాజీవ్ గాంధీ యూనివర్సిటీ ఆఫ్ నాల్డే అండ్ టెక్నాలజీస్‌లో పనిచేస్తున్న బోధన, బోధనేతర సిబ్బందికి మినిమమ్ టైం స్కేల్ వర్తింపజేయాలని సిబ్బంది మంత్రి లోకేష్‌కు విజ్ఞప్తి చేశారు. ఆయా సమస్యల పరిష్కారానికి కృషిచేస్తానని మంత్రి లోకేష్ వారికి భరోసానిచ్చారు.

# నేడు, రేపు ఉమ్మడి అనంతపురం జిల్లాలో రాష్ట్రస్థాయి శాస్త్రవేత్తల బృందం పర్యటన

అనంతపురం, జూన్ 5 ప్రభాతవార్త బ్యూరో ఉమ్మడి అనంతపురం జిల్లాలో శనివారం, ఆదివారం రోజుల్లో రెండు రోజులు పాటురాష్ట్రస్థాయి శాస్త్రవేత్తల బృందం పర్యటిస్తోంది. వివిధ రాష్ట్రాలకు చెందిన పదిమంది గల బృందం తోటలను, నర్సరీలను పరిశీలించి సూచనలు సలహాలు ఇవ్వనుంది. ఈ బృందం అనంతపురం జిల్లాలోని, శ్రీ సత్యసాయి జిల్లాలను పర్యటిస్తోందని అనంతపురం జిల్లా విద్యాశాఖ అధికారి ఫిరోజ్ ఖాన్, శ్రీ సత్యసాయి జిల్లా ఉద్యాన శాఖ అధికారి చంద్రశేఖర్ తెలియజేశారు. ఈ బృందంలో వివిధ రాష్ట్రాలకు చెందిన పలువురు శాస్త్రవేత్తలు ఉన్నారు. డాక్టర్ వైఎస్ హార్టికల్చర్ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ డాక్టర్ రాజేశ్వర్ సింగ్, ఢిల్లీలోని ఐసిఏఆర్ మాది అసిస్టెంట్ డైరెక్టర్ జనరల్ వాస్కో సింగ్ దిల్లోన్, బెంగుళూరులోని ఐసిఏఆర్ సాయిల్ సైన్స్ మాజీ హెడ్ గణేష్ మూర్తి, న్యూ ఢిల్లీలోని ఏఎస్ఆర్‌బి మాజీ సభ్యుడు పీకే చక్రవర్తి, సోలాపూర్‌లోని ఐసిఏఆర్ మాజీ డైరెక్టర్ ప్రొఫెసర్‌రామకృష్ణ పాల్, నాగపూర్‌చెందిన ప్రిన్సిపాల్ సంటిస్ట్ డాక్టర్ఏకె దాస్,

అనంతపురంలోని రేగులకుంట హార్టికల్చర్ పరిశోధన కేంద్రం ప్రిన్సిపాల్ సైంటిస్ట్ డాక్టర్ సుబ్రహ్మణ్యం, తిరుపతి, కడప ప్రాంతానికి చెందిన సీనియర్ సైంటిస్ట్‌లు డాక్టర్ శ్రీనివాస్‌రెడ్డి, కేటి వెంకటరమణ తదితరులు ఈ బృందంలో ఉన్నారు. శాస్త్రవేత్తల బృందం రైతులకు మేలైన సూచనలు సలహాలు ఇవ్వనుంది.

# సాంకేతిక విద్యా శిక్షణామండలి కార్యదర్శిగా విజయకుమార్ నియామకం

విజయవాడ, జులై 5, ప్రభాతవార్త : రాష్ట్ర సాంకేతిక విద్యా శిక్షణామండలి కార్యదర్శిగా వి.విజయకుమార్ నియమితులయ్యారు. ఈమేరకు సాకేతిక విద్యా సంచాలకులు డాక్టర్ బి.నవ్య ఉత్తర్వులు జారీ చేసారు. ఇప్పటి వరకు ఈపదవిలో ఉన్న డాక్టర్ రమణబాబు పదవీవిరమణ చేయగా, నెల్లూరు ప్రభుత్వ మహిళా పాలిటెక్నిక్ కళాశాల ప్రన్సిపల్‌గా పనిచేస్తున్న విజయకుమార్‌ను కార్యదర్శిగా నియమించారు. సాంకేతిక విద్యా శాఖలో 1982లో లెక్చరర్‌గా చేరిన విజయకుమార్ కందుకూరు. గూడూరు, ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలల్లో ప్రిన్సిపాల్‌గా పనిచేసారు. సాంకేతిక విద్యాశాఖ ఆధ్వర్యంలో జరిగే విభిన్న కోర్సుల అడ్మిషన్‌ల ప్రక్రియకు ఛీఫ్‌క్యాంప్ ఆఫీసర్‌గా ఆయన ప్రత్యేక విధులు నిర్వహిస్తున్నారు.

# విజయవాడలో అదృశ్యం, సికింద్రాబాద్ రైల్వేస్టేషన్లో ప్రత్యక్షం, ముగ్గురు మైనర్ విద్యార్థుల ఘనకార్యం

విజయవాడ, జూలై 5, ప్రభాతవార్త ప్రతినిధి: విజయవాడలో అదృశ్యమైన ముగ్గురు విద్యార్థులు హైదారాబాద్‌లో ప్రత్యక్షమయ్యారు. విజయవాడకు చెందిన ఇద్దరు విద్యార్థిని,వారితో సన్నిహితంగా ఉండే మరో విద్యార్థిని సెల్‌పోన్ తెగవాడుతున్నారన్న తల్లిదండ్రులు తీవ్రంగా మందలించారు. అంతే తమ ఇళ్ళల్లో ఉన్న 9 తులాల బంగారం,15 తులాల వెండి అభరణాలు అపహరించి, తల్లిదండ్రులకు చెప్పకుండా విజయవాడ రైల్వే జంక్షన్‌లో జన్మభూమి ఎక్స్‌ప్రెస్ రైలెక్కి సికింద్రబాద్‌కు చేరుకున్నారు. అయితే అక్కడ ప్లాట్‌పాం 8వద్ద తనిఖీలు చేస్తున్న రైల్వే పోలీసులకు ఇద్దరు విద్యార్థినిలు,వారితో మరో విద్యార్థి అనుమానస్పదంగా కన్పించారు. గట్టిగా ప్రశ్నిస్తే బావురుమన్నారు. అసలు విషయం చెప్పారు.వీరంతా హౌసింగ్ బోర్డు కాలనీ నివాశితులు,వెంటనే రైల్వే పోలీసులు సమాచారం వారి తల్లిదండ్రులకు అందిరెచారు.ఈ ముగ్గురు విద్యార్థులు మైనర్లే ఒక విద్యార్థిని ఇంటర్‌లో ఈ మధ్యనే చేరింది.మరో విద్యార్థిని 9వ తరగతి,విద్యార్థి 8క్లాస్ చదువుతున్నారు.ఇక ఈ విద్యార్థులు అదృశ్యమయ్యారని ఇప్పటికే వారి తల్లిదండ్రులు భవానిపురం పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేసారు.

# గోల్కొండలో రేపు బోనాల ఉత్సవాలు ప్రారంభం

## ఏర్పాట్లను సమీక్షించిన కొత్వాల్ కొత్తకోట శ్రీనివాస్‌రెడ్డి



గోల్కొండ కోటలో బోనాల ఉత్సవాల ఏర్పాట్లను పరిశీలిస్తున్న కొత్వాల్ కొత్తకోట శ్రీనివాస్‌రెడ్డి. చిత్రంలో అదనపుసిపి (ట్రాఫిక్) విశ్వప్రసాద్, కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, దక్షిణ, పశ్చిమ మండల డిసిపి ఉదయ్ కుమార్‌రెడ్డి తదితరులు

హైదరాబాద్, జులై 5, ప్రభాతవార్త: జంట నగరాల్లో ఆదివారం నుంచి ప్రారం భం కానున్న బోనాల వేడుకల ఏర్పాట్లను కొత్వాల్ కొత్తకోట శ్రీనివాస్‌రెడ్డి శుక్రవారం క్షేత్రస్థాయిలో పర్యటించి సమీక్షించారు. కమిషనర్ శ్రీనివాస్‌రెడ్డి వెంట హైదరాబాద్ కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, సిటీ ట్రాఫిక్ చీఫ్ విశ్వప్రసాద్, పశ్చిమ మండల డిసిపి ఉదయ్ కుమార్‌రెడ్డితోపాటు రెన్యూ, విద్యుత్, అర్ అండ్ బి, ఆర్కియాలజీ విభాగాల అధికారులు పలువురు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగరంలో బోనాల ఉత్సవాలు ఆది వారం మొదలవుతున్నాయని నెల రోజులపాటు ఇవి కొనసాగుతాయని, మొదటగా ప్రసిద్ధమైన గోల్కొండ కోటలో గల అమ్మవారి దేవాలయంలో ఈ ఉత్సవాలు మొదలవుతాయని తెలిపారు. ఈ ఉత్సవాల కోసం పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. గోల్కొండ కోటలో జరిగే బోనాల ఉత్సవాలకు హైదరాబాద్‌తో పాటు ఇతర ప్రాంతాల నుంచి కూడా పెద్ద సంఖ్యలో ప్రజలు తరలివచ్చే వీలుందని, ఇందుకోసం ఎలాంటి ఇబ్బం దులు లేకుండా రెవెన్యూతో పాటు ఇతర విభాగాల అధికారులు ఏర్పాట్లు చేస్తారని ఆయన అన్నారు. ఉత్సవాల సమయంలో పారిశుద్య సమస్య తలెత్తకుండా వుండేం దుకు ఏర్పాట్లు చేయాలని, ఉత్సవాలు జరిగే ప్రాంతంలో వున్న చెత్త చెదారాన్ని ముందుగానే తొలగించాలని బల్దియా అధికారులను ఆయన కోరారు. ఉత్సవాలకు వ చ్చే వారి కోసం ఆర్టీసీ నడిపే బస్సులు పార్కింగ్ కేంద్రాలలోనే నిలపాలని, ఎక్కడా ట్రాఫిక్‌కు ఇబ్బందులు లేకుండా చూడాలని ఆయన కోరారు. ఆర్టీసీ బస్సులతో పా టు ఇతర వాహనాలు సైతం పోలీసుల సూచనలను పాటించాలని కమిషనర్ కోరారు. వేల మంది వచ్చే బోనాల ఉత్సవాలలో జేబు దొంగలతో పాటు స్నాచర్లు చేతివాటం ప్రదర్శించే వీలున్నందున వీరిపై ప్రత్యేక నిఘా వుంచాలని బందోబస్తులో వున్న పోలీసులను ఆయన ఆదేశించారు. బోనాల వేడుకలు ముగిసే వరకు గోల్కొండ కోటతో పాటు పరిసర ప్రాంతాలలో కొత్తగా సిసి కెమెరాలు ఏర్పాటు చేస్తున్నామని, మహిళలను వేధించే వారి భరతం పట్టేందుకు ప్రత్యేకంగా షీ బృందాలను ఏర్పాటు చేస్తున్నామని కొత్వాల్ శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. వేడుకలు సాఫీగా సాగేందుకు అన్ని సర్కారీ విభాగాలు సమన్వయంగా కలిసి పనిచేస్తాయని ఆయన అన్నారు. శాంతి భద్రతల పరంగా ఎలాంటి ఘటనలకు తావులేకుండా చూడాలని పోలీసులను ఆయన ఆదేశించారు. కమిషనర్ వెంట దక్షిణ, పశ్చిమ అదనపు మండల డిసిపి అశ్వాక్ తో పాటు పీస్ కమిటీ, వెల్ఫేర్ కమిటీ నాయకులు పలువురు పాల్గొన్నారు. అనంతరం జరిగిన ఓ కార్యక్రమంలో గోల్కొండ బోనాల ఉత్సవాల నిర్వహాక కమిటీ కమి షనర్ శ్రీనివాస్ రెడ్డితో పాటు కలెక్టర్ అనుదీప్ దురిశెట్టిలను సన్మానించి అమ్మవారి ఫోటోలను బహుకరించారు.

# సొంత రాష్ట్రాల్లో ఉద్యోగ బదలీలకు అవకాశం కల్పించండి

## విభజనలో ఆప్షన్‌లేని, బదలీ కోరుకునే ఉద్యోగులు

### తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులకు విజ్ఞప్తి

హైదరాబాద్, జులై 5, ప్రభాతవార్త: ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లోని స్థానికేతర ఉద్యోగులను వారి స్థానిక రాష్ట్రాలకు పంపించేలా చర్యలు తీసుకోవాలని నాన్ లోకల్ టీచర్స్ అసోసియేషన్(ఎన్ఎల్‌టీఏ), టీఎన్ ఈఎస్‌ఏ ఉద్యోగులు రెండు రాష్ట్రాల ముఖ్యమంత్రులకి విజ్ఞప్తి చేశాయి. నేడు(జులై 6) రాష్ట్ర విభజన సమస్యలపై రెండు రాష్ట్రాల ముఖ్యమంత్రులు కలిసి పరిష్కారం చేసుకోవడానికి అడుగులు వేస్తున్న తరుణంలో.. 2014 ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విభజనలో అంతరాష్ట్ర బదలీలకి ఆప్షన్ ఇవ్వని జిల్లా, జోనల్, మల్టీజోనల్ క్యాడర్‌కి చెందిన ఉద్యోగులు తమ సొంత రాష్ట్రాలకి బదలీలు చేయాలని.. మానవతా దృక్పథంతో ఇద్దరు ముఖ్యమంత్రులు వ్యవహరించాలని ఎన్ఎల్‌టీఏ అధ్యక్షులు ఎం మోహన్‌రావు, ప్రధాన కార్యదర్శి వి సూర్యనారాయణ కోరారు. 2014 రాష్ట్ర విభజన సమయంలో కేవలం రాష్ట్రస్థాయి పోస్టులకి అవకాశం కల్పించారని.. జిల్లా, జోనల్, మల్టీజోనల్‌కి చెందిన స్థానికత ఉద్యోగులకు అవకాశం కల్పించలేదని వారు ఆయా రాష్ట్రా ల్లో స్థానికేతరులుగా విధులు నిర్వహించడం వలన వారి పిల్లలు రిజర్వేషన్ కోల్పోవడం, స్థానికత కోల్పోవడం, స్థానికేతర రాష్ట్రాల్లో తల్లితండ్రులు హెల్త్ కార్డులు పనిచేయకపోవడం వంటి పలు సమస్యలు ఎదుర్కొంటున్నారని సీఎంల దృష్టికి తీసుకొచ్చారు. రెండు రాష్ట్ర ప్రభుత్వాలు అంతరాష్ట్ర ఉద్యోగ బదలీల కొరకు రెండు రాష్ట్రాల్లో సర్క్యులర్లు ఇచ్చినట్టే ఇచ్చి.. బదలీలను కాలరాశాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పుడు నేరుగా రెండు రాష్ట్రాల ముఖ్యమంత్రులు నేరుగా సమావేశం అవుతున్న నేపథ్యంలో స్థానికత కలిగిన రెండు రాష్ట్రాలకి చెందిన జిల్లా, జోనల్, మల్టీజోనల్ ఉద్యోగులను ఏ రాష్ట్రం వారిని.. ఆ రాష్ట్రానికి బదలీకి అవకాశం ఇచ్చేట్లు ముఖ్య మంత్రులు మానవతా దృక్పథంతో ఆలోచన చేసి పరిష్కరించాలని కోరారు.

# యువహీరో రాజ్‌తరుణ్‌పై పోలీసులకు ప్రేయసి ఫిర్యాదు

## పెళ్లి చేసుకుంటానని మోసం చేస్తున్నాడంటూ ఆరోపణ

హైదరాబాద్ (నార్సింగి), జులై 5, ప్రభాతవార్త : యువ హీరో రాజ్‌తరుణ్‌పై ఆయన ప్రేయసి లావణ్య నార్సింగి పోలీ సులకు ఫిర్యాదు చేశారు. శారీరకంగా వాడుకొని ఇప్పుడు దూరం పెడుతున్నాడని, మరో అమ్మాయితో తిరుగుతు న్నా డని, ఆయనపై చర్యలు తీసుకొని తనకు న్యాయం చేయాలని నార్సింగి పోలీసులకు ఫిర్యాదు చేశారు. 11 సంవత్సరాలుగా ప్రేమిస్తున్నానని, పెళ్లి చేసుకుంటానని ఇప్పుడు మొహం చాటేస్తున్నాడని ఆవేదన వ్యక్తం చేశారు. తనను దూరం పెట్టాలనే కుట్రతోనే డ్రగ్స్ కేసులో ఇరికిం చాడని ఆరోపించారు. అమ్మాయిలను నమ్మించి మోసం చేస్తున్న రాజ్‌తరుణ్‌పై కఠినమైన చర్యలు తీసుకోవాలని లావణ్య పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ విషయంపై నార్సింగి ఇన్‌స్పెక్టర్ హరికృష్ణారెడ్డి మాట్లాడుతూ లావణ్య అనే యువతి హీరో రాజ్‌తరుణ్ తనను పెళ్లి చేసుకుంటానని, మరో యువతితో తిరుగుతూ నన్ను మోసం చేస్తున్నాడని, ఆయనపై కఠినమైన చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేసిందని వివరించారు. ఆమె ఫిర్యాదుతో కేసు నమోదు చేశామని, దర్యాప్తు చేసి అసలు విషయాలు వెల్లడిస్తామని తెలిపారు. మస్తాన్ సాయి తనను రేప్ చేశాడని, పెళ్లి చేసుకోవడం లేదని, న్యాయం చేయాలని లావణ్య అనే యువతి గుం టూరులో కేసు పెట్టిందని, ఆమె ఫిర్యాదు చేసిన ఎఫ్ఐఆర్ కాఫీ నా దగ్గర ఉందని రాజ్ తరుణ్ వివరించారు. లీగల్ అడ్వైజర్ ఉన్నప్పుడే ఆమెతో తాను మాట్లాడుతానని అన్నారు.

6-7pg10exHNWMJQE.qxd:6-7pg10exHNWMJQE.qxd 01/01/01 7:02 AM Page 1



# ప్లేయర్ల శాలరీ క్యాప్ రూ.100 కోట్లకు పెంపు





## ఒక్కో ఫ్రాంచైజీ 25 మంది కొనుగోలుకు వీలు

## ఐపిఎల్ వేలానికి బిసిసి ఊహించని ట్విస్ట్

**న్యూ ఢిల్లీ:** ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపిఎల్)-2025, సీజను 18 కోసం సన్నాహాలు ప్రారంభమయ్యాయి. ఈలోపే ఎడిషన్‌కు ముందుగా జరిగే ఆటగాళ్ల మెగా వేలం సన్నాహాలు జరుగుతున్నాయి. ఇందులో తొలి అడుగుగా ఇప్పుడు ఆటగాళ్ల శాలరీ క్యాప్, రిటైన్ తదితర అంశాలపై చర్చలు మొదలయ్యాయి. ఐపిఎల్ మెగా వేలం కోసం నిబంధనలను రూపొందించడానికి భారత్ క్రికెట్ కంట్రోల్ బోర్డు (బిసిసిఐ) ఈ నెలాఖరులో సమావేశం కానుంది. ఇప్పటికే ఫ్రాంచైజీలు తమ డిమాండ్లను క్రికెట్ బోర్డు ముందుంచాయి. ఇందులో ప్రధాన డిమాండ్లను పరిశీలిస్తే జట్టులో 8 మంది ఆటగాళ్లను ఉంచుకోవడం, ఆర్‌టిఎం కార్డ్‌ను కూడా ఉపయోగించడం, వేలం మొత్తాన్ని (శాలరీ క్యాప్) 100 కోట్ల నుండి 120 కోట్ల రూపాయలకు పెంచడం వంటి అంశాలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో డిసెంబరులో జరగనున్న ఈ మెగా ఆక్షన్‌కు బోర్డు ఇప్పటికే కొన్ని షరతులు పెట్టింది. ఫ్రాంచైజీలతో జర్చలు జరిపిన క్రికెట్ బోర్డు ఆటగాళ్ల రిటైన్, శాలరీ క్యాప్ విషయంలో స్పష్టత తీసుకుంది. ఇండియన్ ప్రీమియర్ లీగ్ మొదలైనప్పటి నుండి ఇప్పటి వరకూ ప్లేయర్ల శాలరీ క్యాప్ విషయంలో స్థిరంగా పెరుగుదల కనిపిస్తూ వచ్చింది.

2008లో ఈ మొత్తం 5 మిలియన్ డాలర్లుగా (41.75 కోట్ల రూపాయలు) ఉంటే ప్రస్తుతం అది 100 మిలియన్ డాలర్లకు (835.07 కోట్ల రూపాయలు) చేరింది. 2025 ఐపిఎల్ వేలానికి సంబంధించి ఫ్రాంచైజీల శాలరీ క్యాప్ 20 శాతం పెంచేందుకు భారత్ క్రికెట్ కంట్రోల్ బోర్డు దాదాపు ఒక నిర్ణయానికి వచ్చినట్లు తెలుస్తోంది. అన్ని ఫ్రాంచైజీల సిఇఒలు ప్లేయర్ల శాలరీ క్యాప్ పరిమితిని పెంచాలని క్రికెట్ బోర్డును ఇప్పటికే కోరాయి. ఇండియన్ ప్రీమియర్ లీగ్ 2023 నుండి 2024 మధ్య కాలానికి ఫ్రాంచైజీలకు 5 శాతం శాలరీ క్యాప్ పెరగగా అంటే 95 కోట్ల రూపాయల నుండి 100 కోట్ల రూపాయలకు పెరగ్గా, ఇప్పుడు ఐపిఎల్-2025 మెగా వేలానికి ముందు జీతం పరిమితిని కనీసం 10 నుండి 20 శాతం పెంచాలని ఫ్రాంచైజీల హెడ్‌లు ప్రతిపాదించారు. ఇండియన్ ప్రీమియర్ లీగ్ నిబంధనల ప్రకారం ఒక్కో ఫ్రాంచైజీ గరిష్టంగా 25 మంది ఆటగాళ్లను, 8 మంది విదేశీ ప్లేయర్లు కొనుగోలు చేసే అవకాశం ఉంటుంది.

అంటే ఈ ఆటగాళ్లను కొనుగోలు చేయడానికి ఫ్రాంచైజీలకు 110కోట్ల రూపాయల నుండి 120 కోట్ల రూపాయల వరకూ వ్యయం అవుతుంది. ఆమేరకు ఐపిఎల్- 2025 వేలానికి శాలరీ క్యాప్ నిర్ణయించేందుకు దాదాపు ఒక అంగీకారానికి వచ్చినట్లు తెలుస్తోంది. ఇక కొనుగోలు పరిమితికి సంబంధించి ఆటగాళ్లలో కొంత మందిని అలాగే ఫాంచైజీలు ఉంచుకుం టాయి.



శుక్రవారం టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మను సత్కరిస్తున్న మహారాష్ట్ర సిఎం షిండే

## రోహిత్ మరో ముగ్గురికి ఘనసత్కారం

### రూ.11 కోట్ల నజరానా అందించిన మహారాష్ట్ర సిఎం షిండే

**ముంబయి,జులై 4:** టి20 ప్రపంచకప్‌ను సాధించిన టీమిండియాను మహారాష్ట్ర ముఖ్యమంత్రి సత్కరించారు. వర్షా బంగ్లాలో శుక్రవారం టీమిండియా కెప్టెన్ రోహిత్‌శర్మ మరో ముగ్గురు టీమ్ సభ్యులను సత్కరించారు. రోహిత్‌శర్మతోపాటు యశస్విజైస్వాల్, శివమ్‌దూబే, సూర్యకుమార్‌యాదవ్‌లను కూడా మహారాష్ట్ర ప్రభుత్వం తరపున సత్కరించి ప్రభుత్వ గౌరవాన్ని, భారత్‌ప్రతిష్టను మరింత ఇనుమడింప చేసారని ప్రశంసించారు. వర్షాబంగ్లాలో టీమ్ కెప్టెన్ రోహిత్‌శర్మను దుశ్శాలువ జ్ఞాపికతో సత్కరించారు. అలాగే టీమ్ సభ్యులు యశస్విజైస్వాల్, శివమ్‌దూబే, సూర్యకుమార్‌యాదవ్‌లను కూడా సత్కరించి వారి విజయపటిమను అభినందించారు. సిఎం షిండే సూర్యకుమార్‌యాదవ్ ప్రతిభను ప్రత్యేకించి ప్రశంసించారు. టి20 ఫైనల్‌మ్యాచ్‌లో సూర్యకుమార్ క్యాచ్‌తో మ్యాచ్ విజయం వరించిందని,అద్భుత ప్రతిభతో ఎస్కైవై పట్టిన క్యాచ్‌తీరును ప్రశంసించారు. అంతేకాకుండా షిండే ప్రభుత్వం టీమిండియా ప్రపంచకప్‌ను 17 ఏళ్ల తర్వాత సాధించి ప్రతిష్టను ఇనుమడింపచేసిందని చెపుతూ రూ.11 కోట్ల రూపాయలు నగదు పురస్కారాన్ని కూడాప్రకటించారు. చిరకాల ప్రత్యర్థి పాకిస్థాన్‌ను ప్రపంచకప్‌లో టీమిండియా ఓడించడం తనకెంతో సంతోషం కలిగించిందని అన్నారు. దక్షిణాఫ్రికాతోఫైనల్‌లోసూర్యకుమార్‌యాదవ్ బౌండరీలైన్ వద్ద పట్టిన అద్భుతక్యాచ్ మ్యాచ్ మలుపు తిప్పేసిందన్నారు. మహారాష్ట్ర క్రికెట్‌కు చెందిన పరాస్ మాంబ్రే, అరుణ్ కనాడేలు టీమిండియా సహాయక సిబ్బందిగా తమ పాత్రను విజయవంతంగా నిర్వర్తించారని సీఎం షిండే అభినందించారు. ఈకార్యక్రమంలో డిప్యూటిసిఎం దేవేంద్ర ఫడ్నవిస్ మరికొందరు మంత్రులు, ఎమ్మెల్యేలు కూడా పాల్గొన్నారు.

## కెనడా ఓపెన్‌లో రాణిస్తున్న భారత్ షట్లర్ ప్రియాన్షు

**న్యూ ఢిల్లీ:** కెనడా ఓపెన్ కప్-2024లో భారత్ యువ షట్లర్ తన్యా హేమంత్ రాణిస్తోంది. ఈ నేపథ్యంలో రెండో రౌండ్‌కు చేరింది. కెనడాలోని కల్గరిలో జరుగుతున్న మహిళల సింగిల్స్‌లో తన్యా హేమంత్ 21-11, 21-11తో ఐర్లాండ్‌కు చెందిన రాచెల్‌ను చిత్తు చేసి రెండో రౌండ్‌కు చేరింది. ఇక పురుషుల సింగిల్స్ మరో భారత్ యువ షట్లర్ ప్రియాన్షు రజావత్ రెండో రౌండ్‌లోకి ప్రవేశించాడు. తొలి రౌండ్‌లో డెన్మార్క్‌పై గెలిచి రెండో రౌండుకు చేరాడు. 39వ ర్యాంక్ రజావత్ 1721, 2116, 2114తో తన కంటే మెరుగైన ప్రత్యర్థి అయిన డెన్మార్క్‌కు చెందిన ఆటగాడు, 8వ సీడ్ రాస్మస్ జెమ్కేను ఓడించాడు.

## పారిస్ ఒలింపిక్స్‌కు ఇండియా అథ్లెటిక్స్ రెడీ



### మొత్తం 28 మందితో కూడిన ట్రాక్ అండ్ ఫీల్డ్ బృందం

### 26 నుండి ఆగస్టు 11 వరకూ క్రీడలు

**న్యూ ఢిల్లీ:** ప్రతిష్టాత్మక పారిస్ ఒలింపిక్స్-2024 కోసం ఇండియా అథ్లెటిక్స్ టీమ్ సిద్ధమైంది. అథ్లెటిక్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా పారిస్ ఒలింపిక్స్ కోసం 28 మంది సభ్యులతో కూడిన భారతీయ ట్రాక్ అండ్ ఫీల్డ్ బృందాన్ని శుక్రవారం ప్రకటించింది. భారత్ బృందానికి జావెలిన్ త్రోయర్, టోక్యో ఒలింపిక్స్ గోల్డ్ మెడలిస్ట్ నీరజ్ చోప్రా నాయకత్వం వహించనున్నాడు. ఈ విశ్వ క్రీడలు ఈ నెల 26 వ తేదీ నుండి ఆగస్టు 11 వరకూ జరగనున్నాయి. ఈ ఒలింపిక్స్‌లో భారత్‌నుండి 28మంది అథ్లెట్లు పాల్గొంటున్నారు. ఈ బృందంలో 17 మంది పురుషులు, 11 మంది మహిళలు ఉన్నారు. ఈట్రాక్ ఫీల్డ్ కంటెంజెంట్‌లో భారత్ గోల్డెన్ బాయ్ మరియు పురుషుల జావెలిన్ త్రో డిఫెండింగ్ ఛాంపియన్ నీరజ్ చోప్రా కీలక పాత్ర వహించనున్నాడు. 26 ఏళ్ల నీరజ్ పారిస్‌లో ఆసియా క్రీడల రజత పతక విజేత కిషోర్ జెనాతో కలిసి పాల్గొననున్నాడు.అతను పురుషుల జావెలిన్ త్రో ఈవెంట్‌లో ఒలింపిక్స్‌లో అరంగేట్రం చేయబోతున్నాడు. అలాగే గత ఏడాది ఆసియా క్రీడల్లో బంగారు పతకంసాధించిన అన్నూరాణి మహిళల జావెలిన్ త్రోఈవెంట్‌లో పాల్గొననుంది. నీరజ్, అన్నుతో పాటు, అవినాష్ సేబుల్, ఆసియాలోని టాప్ పురుషుల షాట్‌పుట్ అథ్లెట్లలో ఒకరైన తజిందర్ పాల్ సింగ్ తూర, మహిళల రేస్ వాకర్ ప్రియాంక గోస్వామి, ముహమ్మద్ అనాస్, అమోజ్ జాకబ్ గత ఒలింపిక్స్ ఎడిషన్‌లో పోటీ పడ్డారు.

## కెనడా ఓపెన్ క్వార్టర్స్‌లోకి త్రిసా, జాలీ ద్వయం



**న్యూ ఢిల్లీ:** ప్రతిష్టాత్మక కెనడా ఓపెన్ కప్ మహిళల డబుల్స్‌లో భారత్ యువ షట్లర్ ద్వయం త్రిసా జాలీ, గాయత్రి గోపీచంద్‌లు క్వార్టర్స్‌లోకి దూసుకెళ్లింది. అలాగే పురుషుల విభాగంలో ప్రియాన్షు రజావత్ ముందంజలో ఉన్నాడు. శుక్రవారం జరిగిన మహిళల డబుల్స్‌లో త్రిసా జాలీ-గాయత్రి గోపీచంద్ జోడీ అదరగొట్టింది. తమ కంటే తక్కువ ర్యాంక్ ద్వయమంఐన నటస్జా అంథోనిసెన్-అలిస్సా ట్రిస్టోనెటోనో జోడీపై త్రిసా, గాయత్రీ ద్వయం విక్టరీ సాధించింది. తొలి సెట్ కోల్పోయినా పట్టు విడవక పోరాడిన త్రిసా, గాయత్రి జంట 17-21, 21-7, 21-8తో అలవోకగా గెలుపొందింది. మరో మ్యాచ్‌లో కృష్ణ సాయి-అనుమ ద్వయం, మిక్స్‌డ్ డబుల్స్‌లో రోహన్-రుత్విక జంట ఓటమి పాలయింది. ఇక పురుషుల విభాగంలో భారత్ యువ షట్లర్ ప్రియాన్షు రజావత్ సైతం క్వార్టర్స్‌లోకి అడుగుపెట్టాడు. జపాన్‌కు చెందిన తకుమా ఒబయశినితో జరిగిన రెండో రౌండ్ మ్యాచ్‌లో రజావత్ తన రాకెట్ పవర్ చూపించాడు. తన కంటే మెరుగైన ర్యాంకర్ అయిన తకుమాకు రజావత్ వరుస సెట్లలో చుక్కలు చూపించాడు. వరు సెట్లలో 21-19, 21-11తో జయభేరి మోగించి క్వార్టర్స్‌లోకి కాలు మోపాడు. తర్వాత రౌండ్‌లో నాలుగో సీడ్ అండర్స్ అంటోన్సెన్‌తో భారత్ షట్లర్ తలపడనున్నాడు.

## 'అదానీ'పై హిండెన్‌బర్గ్ ఆరోపణల్లో చైనా హస్తం?:

### మహేశ్ జెఠ్మలానీ ఆరోపణలు!

**న్యూఢిల్లీ, జులై 5:** అదానీ గ్రూప్, హిండెన్‌బర్గ్ వివాదంపై ప్రముఖ న్యాయవాది మహేశ్ జెఠ్మలానీ కీలక వ్యాఖ్యలు చేశారు. హిండెన్‌బర్గ్ నివేదిక వెనక చైనా వర్గాల హస్తం ఉందని ఆరోపించారు. అమెరికాకు చెందిన వ్యాపారవేత్త మార్క్ కింగ్‌డన్, అదానీ గ్రూప్‌పై నివేదికను సిద్ధం చేసేందుకు హిండెన్‌బర్గ్‌ను నియమించుకున్నారని తెలిపారు. అదే సమయంలో దానీ షేర్లలో ట్రేడ్ చేసేందుకు కోటక్ ఇన్వెస్ట్‌మెంట్స్ లిమిటెడ్‌ను కూడా సంప్రదించారని ఆరోపించారు. హిండెన్‌బర్గ్‌కు భారత మార్కెట్ల నియంత్రణాధికార సంస్థ సెబి గతవారం షోకాజ్ నోటీసులు జారీ చేసిన విషయం విదితమే. అదానీ గ్రూప్ కంపెనీల షేర్ల విషయంలో 'సహేతకం కాని ట్రేడింగ్' జరిపిందని ఆరోపణలు చేసింది. నివేదిక విడుదలకు ముందే కింగ్‌డన్‌తో హిండెన్‌బర్గ్ అనుబంధం మొదలైందని అందులో పేర్కొంది. తద్వారా అదానీ కంపెనీల షేర్లలో షార్ట్ పొజిషన్లు తీసుకుని నివేదిక విడుదల చేశాక వాటిని వదిలించుకోవడం ద్వారా కింగ్‌డన్ సొమ్ము చేసుకున్నారని ఆరోపించింది. ఇది హిండెన్‌బర్గ్, కింగ్‌డన్ కుట్రలో భాగమని పేర్కొంది. ఈ పరిణామాల ఆధారంగా మహేశ్ జెఠ్మలానీ తాజాగా ఎక్స్‌లో సుదీర్ఘ పోస్ట్ చేశారు. అది జెఠ్మలానీ మాటల్లోనే..హిండెన్‌బర్గ్‌ను అదానీ గ్రూప్‌పై నివేదికను రూపొందించడానికి అమెరికన్ వ్యాపారవేత్త మార్క్ కింగ్‌డన్ నియమించారు. అదానీ షేర్లలో ట్రేడింగ్ కోసం ఆఫ్‌షోర్ ఫండ్, ఆఫ్‌షోర్ ఖాతాల ఏర్పాటుకు కోటాక్ మహీంద్రా ఇన్వెస్ట్‌మెంట్‌ని కింగ్‌డన్ సంప్రదించారు. అలా కోటాక్ ఇండియా ఆపర్చునిటీ ఫండ్ (కెఐఒఎఫ్) ఉనికిలోకి వచ్చింది. హిండెన్‌బర్గ్ నివేదిక తయారీకి ముందే మారిషస్ మార్గంలోఅదానీ షేర్లలో కెఐఒఎఫ్ పెద్ద షార్ట్ పొజిషన్‌లను తీసుకుంది. దీని కోసం 'కింగ్‌డన్ మాస్టర్ ఫండ్' నిధులు అందించింది. ఈ ఫండ్‌లో కింగ్‌డన్ భార్య అన్లాచెంగ్‌తో సహా ఆయన కుటుంబానికి గణనీయ వాటాలున్నాయి. అన్లా చెంగ్ ఒక చైనీస్ అమెరికన్. అమెరికాలో చైనీస్ ప్రయోజనాల కోసం పనిచేస్తోంది. ఆమె చైనా ప్రాజెక్ట్ అనే చైనా అనుకూల మీడియా సంస్థలను నిర్వహించారు. వీటికి అక్కడి కమ్యూనిస్ట్ పార్టీతో సంబంధం ఉందని ఆరోపణలు రావడంతోఅవి మూతపడ్డాయి అంటూ హిండెన్‌బర్గ్ వెనక చైనా వర్గాల హస్తం ఉందని జెఠ్మలానీ ఆరోపించారు.





## వరల్డ్‌లోనే ఫస్ట్ సిఎన్‌జి బైక్..

**ముంబై, జులై 5:** ప్రపంచంలోనే తొలి సిఎన్‌జి బైక్‌ను ప్రముఖ ఆటో దిగ్గజం బజాజ్ ఆటో శుక్రవారం విడుదల చేసింది. ఫ్రీడమ్ 125 పేరుతో దీన్ని లాంచ్ చేసింది. అట్టహాసంగా నిర్వహించిన ఈ కార్యక్రమానికి కేంద్ర ఉపరిత రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కరీ హాజరయ్యారు. సిఎన్‌జితో పాటు పెట్రోల్‌తో కూడా నడిచే విధంగా ట్విన్ ట్యాంక్‌ను అమర్చారు. పెరిగిన పెట్రోల్ ధరల నుంచి వాహనదారులకు ఈ బైక్ ఊరట నిస్తుందని బజాజ్ ఆటో తెలిపింది. ఫ్రీడమ్ 125 బైక్ మూడు వేరియంట్లలో లభిస్తుంది. ఫ్రీడమ్ డిస్క్ ఎల్ఇడి, ఫ్రీడమ్ డ్రమ్ ఎల్ఇడి, ఫ్రీడమ్ డ్రమ్ వేరియంట్లలో ఈ బైక్ లభిస్తుందని బజాజ్ ఆటో పేర్కొంది. డ్యూయల్ టోన్ కలర్‌తో ఏడు రంగుల్లో ఈ బైక్ లభిస్తుందని తెలిపింది. 125 సిసి ఇంజిన్ కలిగిన ఫ్రీడమ్ 125లో 2 కేజీల సిఎన్‌జి ట్యాంక్, 2 లీటర్ల పెట్రోల్ ట్యాంక్ ఉంటుంది. రెండూ కలిపి 330 కిలోమీటర్ల రేంజ్ ఇస్తుందని కంపెనీ వెల్లడించింది. ఈ ఇంజిన్ 9.5 పిఎస్ పవర్, 9.7 ఎన్ఎం టార్క్‌ను ఉత్పత్తు చేస్తుంది. సిఎన్‌జి, పెట్రోల్ ట్యాంక్‌ను సీటు కింద అమర్చారు. ఈ బైక్ 11 రకాల సేఫ్టీ టెస్టుల్లో పాస్ అయ్యిందని కంపెనీ తెలిపింది. ప్రమాదాలు జరిగినప్పుడు సిఎన్‌జి లీక్ కాకుండా భద్రతా పరమైన ఏర్పాట్లు చేసినట్లు తెలిపింది. సాధారణ పెట్రోల్ బైక్‌తో పోలిస్తే 50శాతం తక్కువ ఆపరేటింగ్ ఖర్చుతో ఈ బైక్ నడుస్తుందని, కేవలం ఐదేళ్లలోనే రూ.75 వేల వరకు దీంతో ఆదా చేసుకోవచ్చని బజాజ్ ఆటో పేర్కొంది. సిఎన్‌జి, పెట్రోల్ మోడల్ ఎప్పుడు కావాలంటే అప్పుడు మార్చుకోవచ్చని కంపెనీ చెబుతోంది. బైక్‌ను ఆపకుండానే ఫ్యూయెల్ ఆప్షన్‌ను మార్చుకోవచ్చని తెలిపింది. బ్లూటూత్ కనెక్టివిటీతో కన్సోల్, మోనో షాక్ సస్పెన్షన్, పొడమైన సీటుతో ఈ బైక్ వస్తోంది. ఎల్ఇడి రౌండ్ హెడ్‌ల్యాప్ అమర్చారు.



## గ్యాస్ సిలిండర్లకు క్యూఆర్ కోడ్!


**న్యూఢిల్లీ, జులై 5:** లిక్విఫైడ్ పెట్రోలియం గ్యాస్ (ఎల్‌పిజి) సిలిండర్లకు త్వరలో క్యూఆర్ కోడ్‌లతో వస్తాయని కేంద్ర వాణిజ్యం, పరిశ్రమల మంత్రి పియూష్ గోయల్ తెలిపారు. సిలిండర్లకు క్యూఆర్ కోడ్ చర్చ కొనసాగుతోందని చెప్పారు. క్యూఆర్ కోడ్ ఇవ్వడం వల్ల సిలిండర్ల సరఫరాలో అవకతవకలు తగ్గుతాయని అన్నారు. వంటగ్యాస్ సిలిండర్‌ల ట్రాకింగ్, ట్రేసింగ్, ఇన్వెంటరీ నిర్వహణను మెరుగుపరచడంలో సహాయపడతాయని వివరించారు. సిలిండర్ల క్యూఆర్‌కోడ్ ముసాయిదా గ్యాస్ సిలిండర్ రూల్స్ (జిసిఆర్)లో పొందుపరిచినట్లు వివరించారు. తుది నోటిఫికేషన్ త్వరలో వెలువడుతుందని వాణిజ్య అండ్ పరిశ్రమల మంత్రిత్వ శాఖ విడుదల చేసిన ప్రకటనలో తెలిపారు. పెట్రోలియం పేలుడు పదార్థాల భద్రతా సంస్థ పనితీరులో సామర్థ్యాన్ని పెంపొందించే లక్ష్యంతో పెట్రోలియం, పేలుడు పదార్థాలు, బాణసంచా, ఇతరసంబంధిత పరిశ్రమల ప్రముఖులనుంచి అభిప్రాయాలను కోరేందుకు దేశ రాజధానిలో జరిగిన వాటాదారుల సంప్రదింపులలో మంత్రి ఈ ప్రకటన చేశారు. ఈసమావేశాన్ని పరిశ్ర మల ప్రోత్సాహం, అంతర్గత వాణిజ్య విభాగం (డిపిఐఐటి) ఏర్పాటు చేసింది. డిపిఐఐటి కింద పనిచేసే పెసో, 1884 ఎక్స్‌ప్రోజిన్స్ చట్టం, 1934పెట్రోలియం చట్టం నిబంధన లను నియంత్రించే కీలక బాధ్యతను పర్యవేక్షిస్తుంది. సమావేశంలో గోయల్ పిఇఎస్ఒ ద్వారా మంజూరు చేయబడిన లైసెన్సుల కోసం లైసెన్సింగ్ ఫీజులో మహిళా పారిశ్రామిక వేత్తలకు 80శాతం, ఎంఎస్ఎంఇలకు 50శాతం రాయితీని ప్రకటించారు.



# వాణిజ్యం

## ఫ్లాట్‌గా ముగిసిన స్టాక్ మార్కెట్లు


**ముంబై, జులై 5:** దేశీయ స్టాక్ మార్కెట్లు శుక్రవారం ఫ్లాట్‌గా ముగిసాయి. అంతర్జాతీయ మార్కెట్లనుంచి ప్రతికూల సంకేతాలతో నష్టాల్లో ప్రారంభమైన సూచీలు, చివరికి కొనుగోళ్ల మద్దతుతో కాస్త గట్టెక్కాయి. ముఖ్యంగా హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు షేర్లలో అమ్మకాలు సూచీలను పడేయగా, జియో ఐపిఒ వార్తల నేపథ్యంలో రిలయన్స్ ఇండస్ట్రీస్‌లో కొనుగోళ్లు సూచీలను కొంతవరకు నిలబెట్టాయి. సెన్సెక్స్ ఉదయం 79,778.98 పాయింట్ల వద్ద ఆరంభంలోనే నష్టాలతో ప్రారంభమైంది. ఇంట్రాడేలో 79,478.96 పాయింట్ల వద్ద కనిష్టానికి చేరింది. చివర్లో కోలుకుని చివరికి 53.07 పాయింట్ల లాభంతో 79,996.60 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 21.70 పాయింట్ల లాభంతో 24,323.85 పాయింట్ల వద్ద నిలిచింది. డాలరుతో మారకంలో రూపాయి విలువ రూ.83.48 గా ఉంది. స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా, రిలయన్స్ ఇండస్ట్రీస్, ఎన్‌టిపిసి, హిందుస్థాన్ యూనిలీవర్, ఎల్‌అండ్‌టి, నెస్లే ఇండియా, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, ఐటిసి, కోటాక్ మహీంద్రా బ్యాంకు, జెఎస్‌డబ్ల్యూ స్టీల్, సన్‌ఫార్మా, భారతీ ఎయిర్‌టెల్ వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు, టైటాన్ కంపెనీ, టాటా స్టీల్, మహీంద్రా అండ్ మహీంద్రా, ఇండస్ ఇండ్ బ్యాంకు, అల్ట్రాటెక్ సిమెంట్, ఇన్ఫోసిస్, హెచ్‌సిఎల్ టెక్నాలజీ, టాటా మోటార్స్, ఏసియన్ పెయింట్స్, టిసిఎస్, బజాజ్ ఫిన్‌సర్వ్, అదానీ పోర్ట్స్ అండ్ సెజ్, టెక్ మహీంద్రా, ఐసిఐసిఐ బ్యాంకు వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి.




అంతర్జాతీయ మార్కెట్లో బ్రెంట్ క్రూడాయిల్ బ్యారెల్ ధర 87.30 డాలర్లు, బంగారం ఔన్సు 2371 డాలర్ల వద్ద ట్రేడయింది.

## ఎయిర్‌టెల్ కస్టమర్ల డేటా లీక్!

**ముంబై, జులై 5:** ప్రముఖ టెలికం సంస్థ భారతీఎయిర్‌టెల్ ఓ వివాదం చుట్టుముట్టింది. దాదాపు 37.5 కోట్ల మంది కస్టమర్ల వ్యక్తిగత వివరాలు హ్యాకింగ్‌కి గురైనట్లు వార్తలు వచ్చాయి. తాజాగా వీటిని ఎయిర్‌టెల్ తీవ్రంగా ఖండించింది. 'న్యూజెన్' పేరుతో ఉన్న హ్యాకర్, ఓ డేటాబేస్‌ను ఉంచాడు. దాన్ని ఎయిర్‌టెల్ కస్టమర్లకు సంబంధించిన డేటాగా పేర్కొన్నాడు. దాంట్లో యూజర్ల పేర్లు, ఫోన్ నంబర్లు, చిరునామా, ఇ-మెయిల్ ఐడి తదితర వివరాలు ఉన్నాయని తెలిపాడు. కావాల్సిన వారు 50 వేల డాలర్లు చెల్లించి యాక్సెస్ చేసుకోవచ్చని చెప్పుకొచ్చాడు. అయితే ఆ డేటా బేస్‌లో నిజంగానే కస్టమర్ల వ్యక్తిగత వివరాలు ఉన్నాయా? అనేది ఎవరూ ధ్రువీకరించలేదు. ఈ వార్తల్ని ఎయిర్‌టెల్ అధికార ప్రతినిధి తీవ్రంగా ఖండించారు. తమ సెక్యూరిటీ వ్యవస్థలోకి ఇతరులు చొరబడిన ఆనవాళ్లు లేవని స్పష్టం చేశారు. ఇప్పటికే ప్రాథమిక విచారణ పూర్తి చేశామని తెలిపారు. ఎలాంటి లోసుగులు గుర్తించలేదన్నారు. సంస్థ ప్రతిష్టను దిగజార్చడానికి కొంతమంది చేస్తున్న కుట్రగా ఆయన అభివర్ణించారు.




## క్షీణించిన హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు షేరు

**ముంబై, జులై 5:** ప్రైవేట్ రుణదాత హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు తన మొదటి వ్యాపార అప్డేట్స్ నివేదించిన తర్వాత, అడ్వాన్సులు, డిపాజిట్లు రెండింటిలో వరుస పతనాన్ని చూపించిన తర్వాత శుక్రవారం ప్రారంభ ఒప్పందాలలో హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు షేర్ దర 4శాతానికిపైగా క్షీణించింది. దేశంలో అతిపెద్ద ప్రైవేట్ రంగ రుణదాత హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు అడ్వాన్సులు 0.8శాతం క్వార్టర్ ఆన్ క్వార్టర్ (క్యూఒక్యూ) మార్చి 2024 చివరి నాటికి రూ.25.1 లక్షల కోట్ల నుంచి జూన్ 2024 చివరి నాటికి రూ.24.87 లక్షల కోట్లకు పడిపోయాయి. ఏదేమైనా, బ్యాంకు అడ్వాన్సులు సంవత్సరానికి ఆధారంగా రూ.16.30 లక్షల కోట్ల నుంచి 52.6శాతం పెరిగాయి. 2025 మొదటి త్రైమాసికంలో డిపాజిట్లు రూ.23,79,000 కోట్లు, రూ.19,13,100 కోట్ల నుంచి 24.4శాతం వృద్ధిని నమోదు చేశాయి. మార్చి 31, 2024 నాటికి ఊ.23,79,800 కోట్లతో పోలిస్తే డిపాజిట్లు ఒకేస్థాయిలో ఉన్నాయి. జులై 2023 విలీన ప్రభావం మినహా బ్యాంకు డిపాజిట్లు జూన్ 30, 2023 కంటే 16.5శాతం పెరిగాయని హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు రెగ్యులేటరీ ఫైలింగ్‌లో తెలిపింది. హెచ్‌డిఎఫ్‌సిబ్యాంకు తక్కువ ధర డిపాజిట్ల కరెంట్, సేవింగ్స్ ఖాతాల నిష్పత్తి మొత్తం డిపాజిట్ల నిష్పత్తి మార్చి 2024చివరి నాటికి 38.2శాతంనుంచి జూన్ 2024 చివరినాటికి 36.3 శాతం తగ్గింది. మొదటి త్రైమాసికంలో లిక్విడిటీ కవరేజ్ నిష్పత్తి మునుపటి త్రైమాసికంలో 115 శాతంతో పోలిస్తే 123 శాతానికి మెరుగుపడింది.




Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., and printed at Sy No.658/A , NH-5, Ankireddy Palem, Guntur Dist-522005. Ph:2355939, 2512322(0863), 9848812526. RNI No. 64861/96 , Editor : *Damerla Sai Baba, Postal Licence/AP/Vj/GTR/57/08-10 *Responsible for selection of News under the PRBAct. Regd.: No.H/SD/337/12-14